సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 88

సోమవారం 19-6-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL




'ప్రజల జీవన ప్రమాణాలు ఇంకా మెరుగు పడాలి. అందుకు అధికారులు నిబద్ధత, పారదర్శకత, కార్యదీక్షతో పనిచేయాలి.'



డా॥ బి.ఎస్. రావు
ఫౌండర్-చైర్మన్

# తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాం.. విద్యార్థుల మనోస్థైర్యాన్ని పెంచాం

# సాధారణ విద్యార్థుల్ని సైతం IIT టాపర్స్‌గా మార్చాం

## ఆలిండియా ఓపెన్ కేటగిరీ 2nd ర్యాంక్ శ్రీచైతన్య విజయవాడ జోన్-ఆంధ్రప్రదేశ్ విద్యార్థిదే!



శ్రీమతి సుష్మ
అకడమిక్ డైరెక్టర్

## ఆలిండియా టాప్ 10 లోపు ర్యాంకులు (ఆల్ కేటగిరీ)

| All India Rank | Name | H.T. No. |
|---|---|---|
| 1 | DESHANK PRATAP SINGH | H.T. No. 232006139, DLP, SC |
| 2 | RAMESH SURYA THEJA | H.T. No.236131371,OBC- NCL |
| 3 | BONIGALA ABHISHEK | H.T. No.236063043,SC |
| 4 | SUTHAR HARSHAL | H.T. No. 231005060, (DLP),OBC |
| 5 | KUNSOTH CHANDRASHEN NAYAK | H.T. No.236159219,ST |
| 6 | N SREEVAMSHI MADHAV | H.T. No. 236132927,ST |
| 7 | NENAVATH KALYAN | H.T. No. 236130689, ST |
| 8 | KANDADI TRILOK REDDY | H.T. No.236048004,EWS |
| 9 | SUTHAR HARSH | H.T. No.232100028, DLP, OBC |

## ఆలిండియా ఓపెన్ కేటగిరీలో శ్రీచైతన్య సాధించిన టాప్ ర్యాంకులు

| RANK | Name | H.T. No. |
|---|---|---|
| 101 | NADIPALLI SIDDARDHA | H.T. No. 236052245 |
| 104 | ADITI SINGH | H.T. No. 231003230(DLP) |
| 105 | V KRISHNA SAMEER | H.T. No. 236131335 |
| 113 | PARTH AGRAWAL | H.T. No. 232065255(DLP) |
| 118 | AADITYA SHARMA | H.T. No. 237055086(DLP) |
| 119 | MALINENI DATHA RISHYANTH | H.T. No. 236057103 |
| 121 | T SUBHASH RAM | H.T. No. 236064014 |
| 125 | NADELLA MOHITH SAI | H.T. No. 236049137 |
| 130 | TUSHAR JAI(DLP) | H.T. No. 231022076 |
| 137 | ADITYA ANAND SAWANT(DLP) | H.T. No. 231092249 |
| 139 | Y RAMA MANOJ KUMAR REDDY | H.T. No. 236059031 |
| 140 | REUBEN LAWRENCE | H.T. No. 236054225 |
| 146 | SHRAVYA KARNA | H.T. No. 236128553 |
| 150 | ANIRUDDH KOMMAJOSYULA | H.T. No. 236129519 |
| 161 | SAI SAKETH M | H.T. No. 236134052 |
| 163 | NARULA SIMAR(DLP) | H.T. No. 232059086 |
| 173 | VYSYARAJU SRIKAR NIHAL | H.T. No. 236049028 |
| 181 | SAKSHAM VERMA | H.T. No. 231090350 |
| 183 | DANGI YATHARTH(DLP) | H.T. No. 232101024 |
| 190 | CH V SAI KOUSHIK | H.T. No. 236131290 |
| 198 | P DHRUV SHIVKANT | H.T. No. 231035130 |
| 201 | MARALA SAI PRAGNAAN | H.T. No. 236135284 |
| 203 | B ANIRUDH SRIVATSA | H.T. No. 236133044 |
| 210 | DEVANGAM KISHAN TEJA | H.T. No. 236054060 |
| 214 | M PRANATHI SREEJA | H.T. No. 236053164 |
| 218 | VANGURI ESHWAR | H.T. No. 236131521 |
| 225 | CH RAKESH KUMAR REDDY | H.T. No. 236048395 |
| 228 | VADDE SHANVITHA REDDY | H.T. No. 236056067 |
| 229 | GUDURU ADARSH | H.T. No. 236050284 |
| 233 | POPURI ANIRUDH | H.T. No. 236049153 |
| 234 | SAMMETA AVANEESH SAI | H.T. No. 236050476 |
| 235 | SHAIK ASIM SHAREEF | H.T. No. 236048077 |
| 239 | SOHAM DAS(DLP) | H.T. No. 235063551 |
| 245 | D V V ABHINAV TEJA | H.T. No. 236048350 |
| 258 | T N KUMAR REDDY | H.T. No. 236133299 |
| 262 | VAKA SRI VARSHITHA | H.T. No. 236049362 |
| 263 | R HARSHA VARDHAN | H.T. No. 236053116 |
| 267 | MACHARLA HARIHARA VARMA | H.T. No. 236133401 |
| 268 | KOKKILIGADDA MANASWI | H.T. No. 236057019 |
| 270 | KOMRELLY SNIGDHA REDDY | H.T. No. 236128289 |
| 273 | MALPANI TUSHAR | H.T. No. 236131408 |
| 274 | SANAPALA ANIRUDH | H.T. No. 236049657 |
| 279 | THOTA RITHVIK | H.T. No. 236130136 |
| 282 | BOYINA SANJANA | H.T. No. 236049495 |
| 284 | P PRAMOD KUMAR REDDY | H.T. No. 236063036 |
| 285 | DUDIGANI LATHIK ABHINAY | H.T. No. 236199056 |
| 292 | GINJALA SRIVARDHAN | H.T. No. 236160009 |
| 297 | V AJAY KUMAR REDDY | H.T. No. 236064069 |
| 302 | DOLA SURYA SAI | H.T. No. 236049426 |
| 311 | SARTHAK TOSHNIWAL | H.T. No. 231130057 (DLP) |
| 330 | G MAHENDRA REDDY | H.T. No. 236059056 |
| 331 | T CHARAN KUMAR REDDY | H.T. No. 236152109 |
| 346 | KANITHI SRI KARTHIK | H.T. No. 236049301 |
| 362 | DAKSH KANSIL | H.T. No. 237021047 |
| 374 | SATHVIK REDDY BHAVANAM | H.T. No. 236132069 |
| 382 | KALLAKURI SREEMANTH | H.T. No. 236048082 |
| 383 | PEDDINENI HARSHITH | H.T. No. 236177134 |
| 387 | ETTE HASINI | H.T. No. 236057045 |
| 389 | Y H NIHAR CHOWDARY | H.T. No. 236049625 |
| 391 | MEDA SADVIK | H.T. No. 236128370 |
| 407 | JAIN PRATYAKSH | H.T. No. 231041159 |
| 412 | NAMA SRI SHASHANK | H.T. No. 236163104 |
| 421 | ANNAJI SAI DHEERAJ | H.T. No. 236049744 |
| 427 | NEELKANTH MISHRA | H.T. No. 232018266 (DLP) |
| 428 | C KETHAN | H.T. No. 236129758 |
| 432 | GUNVEEN GILL | H.T. No. 237001076 (DLP) |
| 435 | MUDUGURU MAHEDAR REDDY | H.T. No. 236157062 |
| 447 | Y V SAI RAGHU VARDHAN | H.T. No. 236133928 |
| 457 | MORISETTY SAI VARSHITHA | H.T. No. 236051031 |
| 461 | KAKANI SINDHURA | H.T. No. 236129446 |
| 462 | M BOGADI SUSHANTH | H.T. No.236048134 |
| 474 | EDUBILLI KARTHIK | H.T. No.236049414 |
| 478 | P LOKESWARA REDDY | H.T. No.236048367 |
| 500 | SOMA KOUSHIK | H.T. No.236132534 |
| 523 | M LEKHYA REDDY | H.T. No.231048050 |
| 526 | DIVI POTHUKUCHI | H.T. No.236150067 |
| 527 | S MANISH KUMAR | H.T. No.236054198 |
| 528 | VARALA CHARISHMA | H.T. No.236165089 |
| 533 | BASWA DHANUSH SAI | H.T. No.236053059 |
| 537 | JAYESH NARAYANAN | H.T. No.236129517 |
| 550 | ADITHYA K ANIL | H.T. No.231037062 |
| 558 | BV SAI SHARMIL KUMAR | H.T. No.236051102 |
| 559 | MANOJ N H | H.T. No.231038007 |
| 566 | GAMPA RESHWIK | H.T. No.236162021 |
| 572 | E SAI VISHESH SHARMA | H.T. No.236132898 |
| 574 | P HARSHA SAI SRINIVAS | H.T. No.236058081 |
| 583 | GUNTI MURALI KRISHNA | H.T. No.236055179 |
| 590 | NALI VIVEK VARDHAN | H.T. No.236053214 |
| 608 | G SREE RAM CHARAN | H.T. No.236130563 |
| 630 | UDTYAVATH SAI LIKHITH | H.T. No.236131195 |
| 636 | DONDETI SAMHITHA | H.T. No.236187032 |
| 640 | G SRIMANNADH REDDY | H.T. No.236060105 |
| 648 | GAUTAM HEMANG | H.T. No.232079185(DLP) |
| 650 | JAMI RITHVIK | H.T. No.236135743 |
| 652 | N AASISH VARMA | H.T. No.236151041 |
| 657 | T.V.KAVISIVAKUMAR | H.T. No.231039045 |
| 660 | VIPUL TEJWANI | H.T. No.231047032 |
| 665 | DEVYANSH GUPTA | H.T. No.232058471 (DLP) |
| 669 | K VENKATA SAI VIVEK | H.T. No.236133400 |
| 670 | S JAMEEL UR RAHAMAN | H.T. No.235007214 |
| 672 | MATHI KARTHIK | H.T. No.236049577 |
| 674 | MADISHETTY ADITYA NATH | H.T. No.236138026 |
| 675 | PRANAV REDDY NAMGA | H.T. No.236132763 |
| 688 | YERNAGULA LAVANYA VANI | H.T. No.236052178 |
| 693 | VEMURI SAI LOKESH | H.T. No.236050202 |
| 695 | GONA SANJANA | H.T. No.236139058 |
| 702 | MONICA REDDY NAREM | H.T. No. 236129549 |
| 708 | K CHANDRASHEN NAYAK | H.T. No. 236159219 |
| 711 | DEGALA AMAN | H.T. No. 236130052 |
| 720 | SEEMALA VARSHA | H.T. No. 236150013 |
| 734 | VAASU KANSAL | H.T. No. 237022101 |
| 740 | MIRYALA AVINASH KUMAR | H.T. No. 236050266 |
| 744 | NRY SRIKAR ADITHYA REDDY | H.T. No. 236160073 |
| 748 | PRAKHAR AGRAWAL | H.T. No. 232055422 (DLP) |
| 754 | CY SREE NARAYANA | H.T. No. 236063083 |
| 757 | SANJAY RAGHAV VANGALA | H.T. No. 236130628 |
| 760 | S MOHAMMED SHANAWAZ | H.T. No. 236048254 |
| 763 | DASARI PARDHA SARADHI | H.T. No. 236060194 |
| 765 | SUNKI NAGARJUN REDDY | H.T. No. 236048247 |
| 766 | MARADANI NITIN SAI | H.T. No. 236130138 |

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice

ఇంతటి అద్భుత ఫలితాలను అందించిన మా విద్యార్థుల తల్లిదండ్రులు, మా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి పేరు పేరునా ఇవే మా అభినందనలు

- శ్రీచైతన్య యాజమాన్యం

**JEE-MAIN | JEE-ADVANCED**

**LONG-TERM 2024**

అడ్మిషన్లు జరుగుచున్నవి

Sri Chaitanya
Scan QR Code for Website

## క్లాసులు 19 జూలై 2023 నుండి ప్రారంభం

**ప్రతిభావంతమైన విద్యార్థులకు ఆకర్షణీయమైన ఫీజు రాయితీ కలదు**

# శ్రీచైతన్య విద్యాసంస్థలు

www.srichaitanya.net

**వివరాలకు సంప్రదించండి:** HYDERABAD: MADHAPUR - NARSINGI BOYS - 9177736808 / 9100589991 | VAISHNAVI KONDAPUR GIRLS - IPL 9177046533 | MADHAPUR BOYS - 8712600768 / 69 | BHASKAR BHAVAN: KUKATPALLI BOYS & GIRLS - 9100484443 / 9177525540 | NKT IPL: NALLAKUNTA / DD COLONY BOYS & GIRLS - 8639633187 / 9948676603 | VIJAYAWADA: RAMAN BHAVAN-I: GUDAVALLI BOYS & GIRLS - 9652699222 / 6305170575 / 9704065666 / 9701911666 | VIZAG: ASILMETTA IIT ACADEMY: ASILMETTA BOYS & GIRLS - 9908785220

Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION
Sri Chaitanya Educational Institutions

**NEET 2024 COACHING CENTERS**

www.srichaitanyaknowledgehub.com

KUKATPALLY : 91774 44352
DILSUKHNAGAR : 91774 44326
AMEERPET : 91774 44350
HIMAYATNAGAR : 91774 44341
KONDAPUR : 95151 11428
KARKHANA : 91774 44837
VISAKHAPATNAM:
91774 44307 | 95151 11047

సత్యమేవ జయతే
# సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16+4 వెల: ₹ 5.50
సంపుటి: 16 సంచిక: 88
సోమవారం 19-6-2023
SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



# నారాయణ విద్యాసంస్థలు-ఇండియా

## JEE ADV. 2023 ఆల్ కేటగిరీ 200లోపు ర్యాంకులు

51 54 55 56 58 58 61 61 63 67 68

69 69 70 71 72 75 78 78 79 80 82

84 87 90 92 93 93 93 94 98 98 99

99 101 102 102 103 105 108 108 109 111 112

113 117 118 119 120 124 124 126 128 130 130

131 132 132 133 135 136 137 137 137 137 138

141 143 145 145 147 149 152 152 153 154 155


156 157 164 165 166 167 167 170 174 175 176

177 181 183 185 188 191 193

and many more...

**TOTAL SELECTIONS**
**3907**




| | |
|---|---|
| వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 10 లోపు | 20 |
| వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 100 లోపు | 108 |
| వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 1000 లోపు | 721 |

JEE-MAIN / ADV. LONG TERM NEW BATCH COMMENCES ON **29-06-2023**

**NARAYANA EDUCATIONAL INSTITUTIONS**

Scan above to find your nearest branch

Call: 1800 102 3344

SUBSCRIBE www.narayanagroup.com

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 88

సోమవారం 19-6-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'



**అభిషేక్ 'పసిడి' గురి**

ఆర్చరీ ప్రపంచకప్ టోర్నీలో సత్తా చాటిన భారత క్రీడాకారుడు - 10లో




**యజమాని అవుతారా..!**


వాణిజ్య ప్రాపర్టీల్లో రూ. 300తోనూ పెట్టుబడికి అవకాశం - 11లో



**వడగాడ్పులకు 100 మంది బలి!**

ఉత్తర భారతదేశంలో వడగాడ్పులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. 3 రోజుల్లోనే యూపీ, బిహార్‌లో దాదాపు 100 మంది మరణించారు.


వివరాలు 6లో ▸



**యువత ఆశల్ని చిదిమేసింది**

పెట్టుబడిదారులైన కొందరు మిత్రుల కోసం కేంద్రం లక్షలాది మంది యువత ఆశల్ని చిదిమేసిందని కాంగ్రెస్ నేత రాహుల్ ధ్వజమెత్తారు.

వివరాలు 6లో ▸



**ఎమర్జెన్సీ.. ఒక చీకటి యుగం**

'దేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి యుగం. ప్రజాస్వామ్యవాదుల్ని ఇందిరాగాంధీ క్రూరంగా వేధించారు' అని ప్రధాని మోదీ అన్నారు.

వివరాలు 6లో ▸



**18 దేశాల్లో ఆకలి తీర్చిన భారత్**

18 దేశాలకు భారత్ గోధుమలు ఎగుమతి చేసి, పేదల ఆకలి తీర్చిందని ఐరాస విభాగమైన ఐఎఫ్‌పీడీ కొనియాడింది.

వివరాలు 6లో ▸

## న్యూస్‌రీల్

**20 నుంచి వర్షాలు!**



రాయలసీమను తాకినా మిగిలిన ప్రాంతాలకు విస్తరించకుండా ఆగిపోయిన రుతుపవనాలు ముందుకు కదిలేందుకు అనువైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీని ప్రభావంతో ఈనెల 20 నుంచి రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

వివరాలు 7లో ▸

**పాలిటెక్నిక్‌తో.. కొలువు పక్కా!**



పదో తరగతి తర్వాత మూడేళ్ల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సు అభ్యసిస్తే చాలు మంచి ఉద్యోగావకాశాలు తలుపు తడుతున్నాయి. దీంతో ఈ కోర్సులపై విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ కోర్సులు చదివేవారికి సత్వర ఉద్యోగావకాశాలు దక్కేలా ప్రత్యేక దృష్టి సారించింది.

వివరాలు 5లో ▸

# మినీ పోర్టులా ఉప్పాడ!

## మత్స్య సంపదకు కేరాఫ్‌గా మారనున్న ఫిషింగ్ హార్బర్

## శరవేగంగా సాగుతున్న నిర్మాణ పనులు

- ఒకేసారి 2,500 బోట్లు నిలుపుకునే సౌకర్యం
- 24 మీటర్ల పొడవున్న బోట్లు సైతం సులువుగా లంగర్
- ట్యూనా చేపల కోసం హ్యాండ్లింగ్, ప్యాకేజింగ్ సదుపాయాలు
- ఏటా 1,10,600 టన్నుల మత్స్య సంపద వస్తుందని అంచనా
- బ్రేక్ వాటర్ పనులు పూర్తి.. డ్రెడ్జింగ్ పనులు వేగవంతం
- డిసెంబర్ నాటికి అందుబాటులోకి తీసుకొచ్చేలా ప్రణాళిక
- మినీ పోర్టు స్థాయిలో నిర్మాణంపై మత్స్యకారుల్లో ఆనందం



చురుగ్గా సాగుతున్న ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ పనులు

(ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ నుంచి సాక్షి ప్రతినిధి చంద్రశేఖర్ మైలవరపు)

ఉప్పాడ వద్ద రాష్ట్ర ప్రభుత్వం రూ.361 కోట్లతో భారీ ఫిషింగ్ హార్బర్‌ను వేగవంతంగా నిర్మిస్తుండటం పట్ల స్థానిక మత్స్యకారుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న మంచి రోజులు కనుల ముందు కనిపిస్తున్నాయి. అన్ని పనులూ పూర్తి చేసుకుని డిసెంబర్ నాటికి అందుబాటులోకి రానుండటంతో మత్స్యకార కుటుంబాల్లో సంతోషం అంతా ఇంతా కాదు. ఇక్కపై తమ కష్టం వృథా కాదన్న ధీమా ఏర్పడిందని ఆత్మవిశ్వాసంతో చెబుతున్నారు. రాష్ట్రంలోని సముద్ర తీరాల్లో కాకినాడ వద్ద అత్యంత విలువైన ట్యూనా, సార వంటి చేపలు ఉన్నా.. సరైన వసతులు లేకపోవడంతో మత్స్యకారులు ఆ అవకాశాన్ని వినియోగించుకోలేకపోతున్నారు. నడి సముద్రంలోకి వెళ్లి పది రోజుల వరకు ఉండి చేపలు పట్టుకునే భారీ స్థాయి బోట్లను నిలుపుకునే

మిగతా 5వ పేజీలో ▶



"గతంలో ఎంతటి భారీ చేప తీసుకొచ్చినా పొద్దున రూ.1,000 ధర ఉంటే సాయంత్రం రూ.500కు పడిపోయేది. దీంతో బాగా నష్టపోయే వాళ్లం. ఇప్పుడు ఈ హార్బర్ రావడం.. ఇక్కడ శీతల గిడ్డంగులు ఉండటంతో ఆ భయం ఉండదిక. నచ్చిన ధర వచ్చినప్పుడే అమ్ముకునే వెసులుబాటు కలుగుతుంది. గతంలో హార్బర్ లేకపోవడం వల్ల పోటు సమయంలో బోటు నిలుపుకోవడానికి కష్టంగా ఉండేది. సరుకు దింపే సమయంలో ప్రమాదాలు జరిగేవి. మనుషులు గల్లంతైన సందర్భాలూ ఉన్నాయి. ఇప్పుడా భయాలు మాకు ఉండవు. సునామీ వచ్చినా మా పడవలు భద్రంగా నిలుపుకోవచ్చు.

- ఉమ్మడి యోహాను, మత్స్యకారుడు, ఉప్పాడ

ట్రోఫీలతో సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి




# అద్భుత జోడి... అపూర్వ విజయం

## ఇండోనేసియా ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్ కైవసం

సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి(భారత్) జోడి ఇండోనేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నీలో అపూర్వ విజయం సాధించింది. పురుషుల డబుల్స్ విభాగంలో తొలిసారి చాంపియన్‌గా నిలిచింది. జకార్తాలో జరిగిన ఫైనల్లో సాత్విక్–చిరాగ్ జోడీ 21–17, 21–18తో ప్రపంచ మూడో ర్యాంక్ జోడీ ఆరోన్–సో వుయ్ యిక్ (మలేసియా)పై గెలుపొందింది. భారత్ జోడీకి 92,500 డాలర్ల (రూ.75 లక్షల 77 వేలు) ప్రైజ్‌మనీతో పాటు 12,000 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. కాగా, విజేతలుగా నిలిచిన ఏపీ క్రీడాకారుడు సాత్విక్‌తో పాటు చిరాగ్‌ను సీఎం జగన్ అభినందించారు.

10లో

## ఫ్యాక్ట్ చెక్

**మామిడి రైతును ఆదుకున్నదెవరు?**



- నాలుగేళ్లుగా విదేశాలకు మన మధుర ఫలం రుచులు
- రైతన్నలకు కవర్లతో సహా అన్నిరకాల ప్రోత్సాహకాలు, రాయితీలు.. ఈదఫా గరిష్టంగా టన్ను రూ.1.30 లక్ష.. గతంలో రూ.50 వేల లోపే
- ఏటా రైతులు, వ్యాపారులు, ఎగుమతిదారులతో సమావేశాలు
- ఉద్యాన పంటల ఉత్పత్తులతో ఢిల్లీకి ప్రత్యేకంగా 'కిసాన్ రైలు'
- మామిడి రైతుకు సర్కార్ దెబ్బ అంటూ 'ఈనాడు' రోత రాతలు

2లో



# మనోళ్లు దుమ్మురేపారు..

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన తెలుగు తేజాలు

## జాతీయ స్థాయిలో టాప్ టెన్ ర్యాంకుల్లో 6 మన వారికే

- మొదటి రెండు ర్యాంకులూ తెలుగు విద్యార్థులవే
- బాలికల్లో మొదటి ర్యాంకు తెలుగు విద్యార్థినిదే.. జనరల్ బాలుర కేటగిరీలో వావిలాల చిద్విలాసరెడ్డికి ఫస్ట్ ర్యాంక్
- 360కు గాను 341 మార్కులు
- బాలికల్లో 298 మార్కులతో టాప్ ర్యాంకర్‌గా నాయకంటి భవ్యశ్రీ
- ఏపీ నుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థులకు ర్యాంకులు
- 2022లో జనరల్ కటాఫ్ 55 మార్కులు.. ఈసారి 86
- రిజర్వుడ్ కేటగిరీల్లోనూ భారీగా పెరిగిన కటాఫ్.. 1.83 లక్షల మందిలో 43,773 మందికి అర్హత
- నేటి నుంచి ఐఐటీ అడ్మిషన్ల రిజిస్ట్రేషన్లు ప్రారంభం



చిద్విలాసరెడ్డి ఫస్ట్ ర్యాంక్



సూర్యతేజ సెకండ్ ర్యాంక్

సాక్షి, అమరావతి: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) వంటి జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశానికి నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో తెలుగు విద్యార్థులు విజయఢంకా మోగించారు. జాతీయ స్థాయిలో 1, 2 ర్యాంకులు రెండూ తెలుగు విద్యార్థులే చేజిక్కించుకున్నారు. టాప్ 10 ర్యాంకుల్లో ఏకంగా 6 ర్యాంకులు మనోళ్లే కైవసం చేసుకుని చరిత్ర సృష్టించారు. మహిళల్లో జాతీయ టాప్ ర్యాంకు కూడా తెలుగు అమ్మాయే దక్కించుకోవడం విశేషం. మొత్తం ర్యాంకుల్లో

మిగతా 8వ పేజీలో ▶



# గెలుస్తాననే నమ్మకం నాకు లేదు

## నన్ను చంపేస్తామని బెదిరింపులు వస్తున్నాయి

## నోటా ఓట్లు జనసేనకు వేయండి

## కాకినాడ సభలో పవన్‌కళ్యాణ్

సాక్షి ప్రతినిధి, కాకినాడ: 'నేను గెలుస్తాననే నమ్మకం నాకు లేదు. కానీ, పోరాటం మాత్రం ఆపేది లేదు'.. అని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. 'కీడెంచి మేలెంచాలనే ఈ విషయం మీకు చెబుతున్నాను. నన్ను చంపేస్తామని బెదిరింపులు వస్తున్నాయి. అయినా భయపడేదిలేదు. కులాన్ని చూడకండి. తెలంగాణ ప్రజల మాదిరిగా కులం కంటే నా ఆంధ్రా అనే భావన అందరిలోనూ రావాలి'.. అని ఆయన అన్నారు. వారాహి యాత్రలో భాగంగా ఆదివారం రాత్రి జిల్లా కేంద్రమైన కాకినాడలోని సర్పవరం జంక్షన్‌లో జరిగిన బహిరంగ సభలో పవన్ మాట్లాడారు. 'మీరు అండగా నిలబడితే

మిగతా 7వ పేజీలో ▶

# అదే డైలాగ్ వన్స్‌మోర్!

## ఎన్నికలప్పుడే ప్రాణహాని అంటున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్

- నన్ను చంపేస్తారేమో అంటూ సానుభూతి పొందే యత్నం
- గత అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు ఇవే మాటలు
- కాపుల ఓట్లు వైఎస్సార్‌సీపీకి పడకుండా చూసే వ్యూహం
- ఆ ఎన్నికల్లో ఏ మాత్రం పనిచేయని సానుభూతి డ్రామా
- అయినా మళ్లీ అవే మాటలతో తాజాగా బాబుకు లబ్ధి చేకూర్చే యత్నం.. పవన్ తీరుపై జన సైనికుల్లోనే ఆందోళన
- స్క్రిప్టు, మాటలు, చేతలకు పొంతన కుదరడం లేదని ఆవేదన

7లో




**ఒంటిపూట బడులు**

# 24 వరకు పొడిగింపు

**పాఠశాల విద్యా కమిషనర్ ఉత్తర్వులు**

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో నెలకొన్న వేసవి తాపం దృష్ట్యా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందిపడకూడదన్న ఆలోచనతో ఒంటిపూట బడులను మరో వారం రోజులపాటు పొడిగిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్. సురేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24 వరకు అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల యాజమాన్యాలు ఈ ఆదేశాలను విధిగా పాటించాలన్నారు. ఉ.7.30 నుంచి 11.30 గంటల వరకు పాఠశాలలు పనిచేస్తాయని.. ఉ.8.30 నుంచి 9 గంటల వరకు రాగిజావ.. మ.11.30 నుంచి 12 వరకు మధ్యాహ్న భోజనం అందించాలని ఆయన ఆదేశించారు.

## ఇదండీ సంగతి




ఐడియా! ముందుగా పడని పార్టీల కోసం ఒక భేటీ పెడితే..!!

# కౌలు రైతులకు చకచకా కార్డుల పంపిణీ

## రైతు భరోసా కేంద్రాల స్థాయిలో ప్రత్యేక సీసీఆర్‌సీ మేళాల నిర్వహణ

- ప్రతి కౌలు రైతును గుర్తించడమే లక్ష్యం
- ఇప్పటికే 1.10 లక్షల మందికి కౌలు కార్డుల జారీ
- జోరుగా.. మిగిలిన వారికి జారీ చేసే ప్రక్రియ



విజయనగరంలో కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డు అందిస్తున్న ఆర్బీకే సిబ్బంది

సాక్షి, అమరావతి: కౌలు రైతులకు పెద్దఎత్తున కౌలు కార్డులు జారీ చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సీసీఆర్‌సీ (క్రాప్ కల్టివేషన్ రైట్స్ కార్డ్స్) మేళాలు నిర్వహిస్తోంది. ఆర్బీకే స్థాయిలో మేళాలు నిర్వహించేలా వ్యవసాయ, రెవెన్యూ శాఖలు చర్యలు చేపట్టాయి. కౌలు రైతులకు నూరు శాతం పంట రుణాలు ఇవ్వాలన్న సంకల్పంతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల(పీఏసీఎస్‌ల)ను ప్రభుత్వం ఇప్పటికే ఆర్బీకేలతో అనుసంధానించింది. ప్రతి కౌలు రైతుకు రుణంతోపాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్న భావనతో కౌలుదారులందరికీ పంట సాగు హక్కు పత్రాలు (కౌలు కార్డులు) జారీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించింది. ఈ ఏడాది ఇప్పటికే 1.10 లక్షల మంది కౌలు రైతులకు కౌలు కార్డులను అధికారులు జారీ చేశారు. మిగిలిన వారికి జారీ చేసే ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఈ ప్రక్రియ

మిగతా 5వ పేజీలో ▶

**రూ.4 వేల కోట్ల రుణాలిచ్చేలా**

గతేడాది 2.19 లక్షల మంది కౌలుదారులకు రూ.1,803 కోట్ల రుణాలు అందించగా.. ఈ ఏడాది కనీసం రూ.4వేల కోట్ల రుణాలివ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వాణిజ్య బ్యాంకులతోపాటు పీఏసీఎస్‌ల ద్వారా పెద్దఎత్తున రుణాలు అందించాలన్న సంకల్పంతో ఆర్బీకేలతో అనుసంధానిస్తోంది. భూ యజమాని సమ్మతి ఇవ్వని కౌలుదారులకు కూడా లబ్ధి చేకూర్చేలా 5 నుంచి 10 మందితో జాయింట్ లయబిలిటీ గ్రూపు, రైతుమిత్ర గ్రూపులు ఏర్పాటు చేస్తున్నారు. సీసీఆర్‌సీ కార్డులు పొందలేని వాస్తవ సాగుదారులందరికీ పంట నమోదు (ఈ–క్రాప్) ప్రామాణికంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో పాటు భూ యజమానులతో సమానంగా సంక్షేమ ఫలాలు అందించేలా చర్యలు చేపట్టారు.

## సీఎంపై మాకు నమ్మకముంది



- ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తున్నారు
- 30 ఏళ్ల నుంచి కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణే జరగలేదు.. కానీ సీఎం జగన్ క్రమబద్ధీకరణ చేసి ఎంతో మేలు చేశారు
- పాత పెన్షన్ విధానానికి జీపీఎస్ దగ్గరగా ఉంది
- ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు

2లో

# మామిడి రైతును ఆదుకున్నదెవరు?

## మామిడి రైతుకు సర్కార్ దెబ్బ అంటూ 'ఈనాడు' రోత రాతలు

**సాక్షి, అమరావతి:** మామిడి సహా వివిధ రకాల ఉద్యాన, వ్యవసాయ పంట ఉత్పత్తులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. కరోనా విపత్తులో సైతం రైతన్నలు విక్రయించుకునేలా, పొరుగు రాష్ట్రాలకు తరలించేలా రవాణా సౌకర్యాలను కల్పించింది. అనంతపురం నుంచి ఉద్యాన ఉత్పత్తులతో ఢిల్లీకి ఏకంగా ప్రత్యేక కిసాన్ రైలును అందుబాటులోకి తెచ్చింది. కొత్తగా మామిడి తోటలు విస్తరించేలా నాలుగేళ్లుగా ప్రోత్సహిస్తోంది. ఫ్రూట్ కవర్లకు రాయితీలతోపాటు తోట బడులతో ఆర్బీకేల ద్వారా రైతన్నలకు శిక్షణ ఇస్తోంది. వైపరీత్యాల్లో పంట నష్టపోయిన మామిడి రైతులకు పంట నష్ట పరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ) అందిస్తోంది. బంగినపల్లి, ఇమామ్ పసంద్ లాంటి ఫైన్ వెరైటీ మామిడి పండ్లకు టీడీపీ హయాంలో గరిష్టంగా టన్ను రూ.40 వేలు – రూ.50 వేలు మాత్రమే ధర పలుకగా ప్రస్తుతం రూ.90 వేల నుంచి రూ.1.30 లక్షల వరకు పలకడం గమనార్హం. తోతాపురి మామిడి పండ్లకు టీడీపీ హయాంలో గరిష్టంగా టన్ను రూ.12 వేలు పలుకగా ప్రస్తుతం రూ.23 వేలకు పైగా దక్కుతోంది. వాస్తవాలు ఇలా ఉండగా తన పాఠకులను తప్పుదోవ పట్టిస్తూ మామిడి రైతుకు సర్కార్ దెబ్బ అంటూ ఈనాడు విషం కక్కింది.

■ **ఆరోపణ:** తోటల పునరుద్ధరణ, విస్తరణ జాడేది?

**వాస్తవం:** రాష్ట్రంలో 9.95 లక్షల ఎకరాల విస్తీర్ణంలో మామిడి సాగవుతోంది. నాలుగేళ్లలో రూ.14.53 కోట్లతో 20,682.50 ఎకరాలలో కొత్తగా మామిడి తోటలు విస్తరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అధిక సాంద్రత విధానంలో తోటలు పెంచటాన్ని ప్రోత్సహిస్తోంది. సూక్ష్మ నీటి సాగు పథకం కింద పెద్ద ఎత్తున డ్రిప్ పరికరాలను



నాణ్యమైన దిగుబడులే లక్ష్యంగా మామిడి తోటల్లో కాయలకు కవర్లు కట్టిన దృశ్యం

సమకూర్చడంతో పాటు పాత తోటలను పునరుద్ధరిస్తున్నారు. గత నాలుగేళ్లలో 20,585 ఎకరాల విస్తీర్ణంలో మామిడి తోటల పునరుద్ధరణ పథకం కింద రూ.14.41 కోట్ల రాయితీని అందించారు.

■ **ఆరోపణ:** చీడపీడల నివారణ చర్యలేవి?

**వాస్తవం:** గత నాలుగేళ్లలో 883 తోట బడుల ద్వారా సమీకృత తెగులు, ఎరువు యాజమాన్య పద్ధతులపై మామిడి రైతులకు ఆర్బీకే స్థాయిలో శిక్షణ ఇచ్చారు. శాస్త్రవేత్తలు, అధికారులతో కూడిన బృందాలను మామిడి సాగయ్యే జిల్లాలకు పంపి చీడపీడలు, తెగుళ్ల నివారణ చర్యలపై రైతులను అప్రమత్తం చేస్తున్నారు. నల్ల తామరతో సహా వివిధ రకాల చీడపీడలు, తెగుళ్ల నివారణకు రైతు క్షేత్రాల్లో సామూహిక నివారణ చర్యలు చేపట్టారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు అందించారు. తద్వారా నాణ్యత ప్రమాణాలను పెంచి దేశీయంగానే కాకుండా విదేశాలలో కూడా మన మామిడికి గిరాకీ కల్పించారు.

■ **ఆరోపణ:** కానరాని మౌలిక సౌకర్యాలు

**వాస్తవం:** రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా కోత అనంతర యాజమాన్య పద్ధతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున కల్పించారు. రూ.35.04 కోట్ల రాయితీతో 1,752 ప్యాక్ హౌస్‌లను రైతుల పొలాల్లో నిర్మించారు. రూ.39.02 కోట్ల రాయితీతో 347 కలెక్షన్ సెంటర్లు మామిడి రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా నిర్మించారు. వాతావరణం అనుకూలించని పరిస్థితుల్లో కూడా కలెక్షన్ సెంటర్లలో గ్రేడింగ్, ప్యాకింగ్‌తో దూర ప్రాంత మార్కెట్లకు తరలించి మంచి ధరలు పొందే వెసులుబాటు కలిగింది. 2023–24లో మామిడి రైతుల అభివృద్ధి కోసం రూ.22.50 కోట్ల రాయితీతో మామిడి ఎఫ్‌పీఓల ద్వారా 200 కలెక్షన్ సెంటర్లు, రూ.10.50 కోట్ల రాయితీతో రైతు క్షేత్రాల్లో 525 ప్యాక్ హౌస్‌లు నిర్మించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. రూ.కోటి రాయితీతో 2,802.50 ఎకరాల విస్తీర్ణంలో కొత్తగా మామిడి సాగు, రూ.3.50 కోట్ల రాయితీతో 6,250 ఎకరాల విస్తీర్ణంలో పండ్ల నాణ్యత ప్రమాణాలు పెంచే కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు ఆమోదించారు.

■ **ఆరోపణ:** పెద్దల చేతుల్లో చిత్తూరు రైతు చిత్తు

**వాస్తవం:** చిత్తూరు జిల్లాలో ఎక్కువగా సాగయ్యే తోతాపురి రకం ధర టీడీపీ హయాంలో 2017–18లో టన్ను రూ.5 వేల కంటే తక్కువకు పడిపోయింది. గుజ్జు పరిశ్రమలు కొనుగోలుకు ముందుకు రాలేదు. ఇప్పుడు ఆ పరిస్థితి ఎక్కడా ఉండకూడదన్న సంకల్పంతో మామిడి ధరల స్థిరీకరణ కోసం కలెక్టర్ నేతృత్వంలో గుజ్జు పరిశ్రమల యాజమాన్యం, రైతులు, ఉద్యాన, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. వారం వారం ఈ కమిటీ సమావేశమై ధరల క్రమబద్ధీకరణకు చర్యలు చేపడుతుంది. మామిడి తోటలను సమీప గుజ్జు పరిశ్రమలకు అనుసంధానం చేశారు. తోతాపురి మామిడి ధరలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ధరలు పతనం కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆధునిక కోత పరికరాలతో పాటు పండు ఈగ నివారణకు ఆకర్షణ బుట్టల పంపిణీని రాష్ట్రంలో తొలిసారిగా చిత్తూరు జిల్లాలో చేపట్టారు. కోయడం, నాణ్యతపై రైతులకు మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. గుజ్జు తయారీ పరిశ్రమలకు చేరవేయడంపై ఆర్బీకే సిబ్బందికి శిక్షణ అందించారు. బలవంతపు అమ్మకాలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టారు. మొత్తం పండ్లను ఒకేసారి కోసి నష్టపోకుండా దశల వారీగా పండ్ల కోతలు జరిగేలా చర్యలు తీసుకున్నారు. ప్రతిరోజు ధరల స్థిరీకరణ చర్యలు చేపట్టడంతో ఏ దశలోనూ టన్ను రూ.10 వేలకు తగ్గకుండా ఉంది. ఈ సీజన్‌లో గరిష్టంగా రూ.23 వేలకు కొనుగోలు చేయగా ప్రస్తుతం రూ.11 వేలు పలుకుతోంది. రానున్న నెల రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది. గతంలో మామిడి రైతులకు ఈ స్థాయిలో అండగా నిలిచిన దాఖలాలే లేవు.

■ **ఆరోపణ:** ఎగుమతులకు ఏదీ ప్రోత్సాహం?

**వాస్తవం:** ఎగుమతులను ప్రోత్సహించేందుకు ఏటా అపెడా ఆధ్వర్యంలో అమ్మకం, విక్రయదారుల సదస్సులు నిర్వహిస్తున్నారు. దక్షిణ కొరియా, జపాన్, న్యూజిలాండ్, అమెరికా, బ్రిటన్ తదితర దేశాలకు పెద్ద ఎత్తున ఎగుమతులు జరిగాయి. నాలుగేళ్లలో 1,103.78 టన్నుల పండ్లతో పాటు 8 లక్షల టన్నుల మామిడి గుజ్జును విదేశాలకు ఎగుమతి చేయడం గమనార్హం.

■ **ఆరోపణ:** కవర్ల రాయితీలో కోత

**వాస్తవం:** నాణ్యతకు పెద్ద పీట వేస్తూ రైతులకు శిక్షణ ఇవ్వడమే కాకుండా డిమాండ్ మేరకు కవర్లను రాయితీపై అందిస్తున్నారు. గత నాలుగేళ్లలో రూ.1.80 కోట్ల రాయితీతో ఫ్రూట్ కవర్లను రైతులకు పంపిణీ చేసి మామిడి పండ్ల నాణ్యత పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినది. 2023–24లో కూడా డిమాండ్ మేరకు రాయితీపై కవర్ల పంపిణీకి చర్యలు చేపట్టారు.

# ఉప్పాల రాంప్రసాద్‌కు సీఎం ఘన నివాళి

## కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన వైఎస్ జగన్



రాంప్రసాద్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**పెడన:** కృష్ణా జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఉప్పాల రాంప్రసాద్ (60) మృతి పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనారోగ్యంతో శనివారం రాత్రి రాంప్రసాద్ మృతి చెందారనే విషయం తెలుసుకుని, ఆదివారం మధ్యాహ్నం ఆయన పెడన మండలం కూడూరు పంచాయతీలోని కృష్ణాపురం వచ్చారు. రాంప్రసాద్ నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. రాంప్రసాద్ భార్య నాగమణి, తనయుడు ఉప్పాల రాము, కోడలు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారికను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుమార్తెలు అనురాధ, అనితలకు ధైర్యం చెప్పారు. సీఎం వెంట రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు, ఎంపీ బాలశౌరి, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మేరుగ మూడి విక్టర్ ప్రసాద్, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ఎమ్మెల్సీ, సీఎం ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్ తలశిల రఘురాం, వైఎస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని), ఎమ్మెల్యేలు కొడాలి వెంకటేశ్వరరావు (నాని), కొక్కిలిగడ్డ రక్షణ నిధి, సింహాద్రి రమేష్, కైలే అనిల్‌కుమార్, దూలం నాగేశ్వరరావు, వల్లభనేని వంశీ, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.



# ముఖ్యమంత్రిపై మాకు నమ్మకముంది

- ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు




సమావేశంలో మాట్లాడుతున్న బొప్పరాజు

**మహారాణిపేట(విశాఖ దక్షిణ):** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై తమకు పూర్తి నమ్మకముందని.. ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగుల సమస్యలన్నీ వరుసగా పరిష్కరిస్తున్నారని ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు చెప్పారు. ఆదివారం విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం, ఉద్యోగులు వేర్వేరు కాదన్నారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగస్వాములని పేర్కొన్నారు. ఏపీలో 30 ఏళ్ల నుంచి కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ జరగలేదని చెప్పారు. కానీ సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరణ చేసి.. వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేయబోతున్న జీపీఎస్ విధానం.. పాత పెన్షన్ విధానానికి చాలా దగ్గరగా ఉందన్నారు. ప్రభుత్వం చొరవ వల్లే కారుణ్య నియామకాలు జరుగుతున్నాయని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న డీఏ, సరెండర్ లీవ్ తదితర సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించిందని తెలిపారు. మరి కొన్ని నెలల్లో ఉద్యోగులకు నగదు చెల్లిస్తామని ప్రభుత్వం మాట ఇచ్చిందన్నారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఏపీ అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ పరిధిలోకి తీసుకువస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని చెప్పారు. పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ఉద్యోగ సంఘాల పోరాటాలను రాజకీయ ఆందోళనలు, ట్రేడ్ యూనియన్ల ఉద్యమాలతో ముడిపెట్టి చూడడం సరికాదన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో చొరవ చూపిన సీఎం జగన్‌కు బొప్పరాజు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు సత్తి నాగేశ్వర రెడ్డి, పలిశెట్టి దామోదరరావు, ఫణి పేర్రాజు, కంచరాన శ్రీరాములు, యస్.వి.రమణ, కె.వి.రమణరాజు, జి.విజయకుమార్, త్రినాథ్, సీహెచ్‌వీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పరిశ్రమలకు పెద్దపీట

- ఎంఎస్‌ఎంఈలలో విద్యుత్ ఆదాకు అంతర్జాతీయ సాంకేతికత
- సహకారం అందించనున్న 'ఈఈఎస్‌ఎల్'
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి



సీఎస్ జవహర్‌రెడ్డితో ఈఈఎస్‌ఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విశాల్ కపూర్

**సాక్షి, అమరావతి:** పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామంగా మారిందని, రాష్ట్రంలో చిన్న పరిశ్రమలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఈ)లో ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించడానికి సహకారం అందించేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ పరిధిలోని పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్ (పీఎస్‌యూ) జాయింట్ వెంచర్ అయిన ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్‌ఎల్) ముందుకువచ్చింది. ఎంఎస్‌ఎంఈలకు ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే అవకాశాన్ని ఈఈఎస్‌ఎల్ పరిశీలిస్తోంది. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖలు, ఈఈఎస్‌ఎల్ అధికారులతో జవహర్ రెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు, గృహ అవసరాలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను అందించాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం నెరవేరడానికి పరిశ్రమల్లో విద్యుత్ పొదుపు చర్యలు దోహదపడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పారదర్శక పారిశ్రామిక విధానాల కారణంగా ప్రపంచవ్యాప్తంగా పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రంగా ఎంచుకుంటున్నారని తెలిపారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఎంఎస్‌ఎంఈలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం రూ.1,110 కోట్లతో 'రీ స్టార్ట్' పాలసీ తీసుకొచ్చి ఆదుకుందని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్‌ఈడీ ప్రోగ్రామ్‌లలో ఒకటైన ఉజాల పథకం ఏపీలో అద్భుత విజయం సాధించిందని ఈఈఎస్‌ఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విశాల్ కపూర్ వెల్లడించారు. ఇంధన సామర్థ్య కార్యక్రమాల అమలు కోసం ఎంఎస్‌ఎంఈలకు ఆర్థిక చేయూతనందించేలా స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎస్‌ఐడీబీఐ)ను కోరతామన్నారు. రాష్ట్రంలో పంప్‌డ్ హైడ్రో స్టోరేజీ ప్రాజెక్టుల స్థాపన సాహసోపేత నిర్ణయమని అభినందించారు.

# విస్తృత నైపుణ్యాలు పెంపొందించేలా డిగ్రీలో మార్పులు

- ఈ ఏడాది నుంచి సింగిల్ మేజర్ సబ్జెక్ట్ డిగ్రీ, నాలుగేళ్ల హానర్స్ డిగ్రీ ప్రారంభం
- విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు
- ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ రామమోహనరావు



**సాక్షి, అమరావతి:** విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం విస్తృత నైపుణ్యాలు పెంపొందించేలా డిగ్రీ కోర్సులను రీడిజైన్ చేసినట్లు ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ కె.రామమోహనరావు తెలిపారు. ఆయన ఆదివారం విజయవాడలోని లయోలా కాలేజీలో మీడియాతో మాట్లాడుతూ 2023–24 విద్యా సంవత్సరం నుంచి సింగిల్ మేజర్ సబ్జెక్ట్ డిగ్రీ, నాలుగేళ్ల హానర్స్ డిగ్రీలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. వీటిపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. సోమవారం నుంచి డిగ్రీ ప్రవేశాలకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో లయోలా కాలేజీలో సదస్సు ఏర్పాటు చేసినట్లు వివరించారు. నూతన విద్యా విధానం అమలులో ఏపీ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. విద్యార్థులను ఒక సబ్జెక్ట్‌లో నిపుణులుగా తీర్చిదిద్దడంతోపాటు మల్టీడిసిప్లినరీ విద్యను అందించేలా డిగ్రీ కోర్సులు రూపొందించామన్నారు. మేజర్ (ప్రధాన) సబ్జెక్ట్‌తో డిగ్రీలో చేరిన విద్యార్థి రెండో సెమిస్టర్ నుంచి మైనర్ (రెండో ప్రాధాన్యం) సబ్జెక్ట్‌ను ఎంచుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ మేజర్, మైనర్ సబ్జెక్టుల్లో ఏదో ఒకదానిపై డిగ్రీ అనంతరం పీజీ స్పెషలైజేషన్ చేయవచ్చని తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం ఉత్తీర్ణత అనంతరం చదువు ఆపేస్తే 'సర్టిఫికేషన్ కోర్సు', రెండో ఏడాది తర్వాత ఆగిపోతే 'డిప్లొమా', మూడేళ్లు పూర్తి చేస్తే 'డిగ్రీ', నాలుగో ఏడాది చదివి ఉత్తీర్ణత సాధిస్తే 'డిగ్రీ విత్ హానర్స్'ను ప్రదానం చేస్తామని వివరించారు. విద్యార్థులు మూడేళ్ల డిగ్రీలో 75 శాతం మార్కులతో ఉత్తీర్ణులైతే నాలుగో సంవత్సరం 'రిసెర్చ్ హానర్స్' కోర్సు చేయవచ్చని చెప్పారు. ఈ కోర్సు పూర్తిచేస్తే నేరుగా పీహెచ్‌డీ చేసేందుకు అర్హత సాధిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా మూడేళ్ల డిగ్రీ పాసైన విద్యార్థులు నాలుగో ఏడాది హానర్స్ డిగ్రీని చేయవచ్చని, ఇది పూర్తిచేసిన వారు నేరుగా పీజీ రెండో ఏడాదిలో చేరవచ్చని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచే 150 మేజర్ సబ్జెక్టులు, ఇందులో 90 వరకు మైనర్ సబ్జెక్టులతో డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టామన్నారు. డేటాసైన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ క్రైమ్, ఏఐ, మెషీన్ లెర్నింగ్, బిజినెస్ ఎనలిటిక్స్, అగ్రికల్చర్, ఫుడ్‌ప్రాసెసింగ్, టూరిజం వంటి అనేక మైనర్ సబ్జెక్టుల్లో డిగ్రీ విద్యను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో అభ్యసించవచ్చన్నారు. ఆర్ట్స్ విద్యార్థులు కూడా సాంకేతిక విద్యలో నైపుణ్యం సాధించేలా డిగ్రీ కోర్సులను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆయా కోర్సుల వివరాలు, సిలబస్‌ను ఉన్నత విద్యా మండలి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని చెప్పారు.

# లైంగికదాడి కేసులో 8 మంది అరెస్ట్

**నెల్లూరు(క్రైమ్):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో సంచలనం రేకెత్తించిన యువతిపై లైంగికదాడి కేసులో 8 మంది నిందితులను పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. నగర డీఎస్పీ డి.శ్రీనివాసరెడ్డి తన కార్యాలయంలో నిందితుల వివరాలను వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఓ యువతి కోవూరు మండలంలోని ఓ గ్రామంలో నివాసముంటున్న తన అక్క ఇంటికొచ్చింది. ఆమె అక్క గర్భిణి కావడంతో నెల్లూరులోని ఆస్పత్రిలో సిజేరియన్ చేశారు. అక్కకు తోడుగా ఆమె ఆస్పత్రిలో ఉంటున్నారు. ఈ నెల 10న యువతి మందుల కోసం గాంధీబొమ్మ సెంటర్ వద్దకొచ్చింది. నెల్లూరుకి చెందిన పాతనేరస్తులైన భాను విష్ణువర్ధన్ అలియాస్ లడ్డసాయి, జగదీష్ అలియాస్ డి యో సాయి, యుగంధర్ అలియాస్ యుగి, ఎ.సుజన్‌కృష్ణ అలియాస్ చింటూ ఆమెను బలవంతంగా ఆటోలో ఎక్కించుకుని..కత్తితో బెదిరించి కొండాయపాళెంలోని ఖాళీ స్థలంలో లైంగికదాడి చేశారు. అనంతరం వారి స్నేహితులైన భాను సాయివర్ధన్, షేక్ హుస్సేన్‌బాషా అలియాస్ కేటీఎం, సాయిసాత్విక్, కె.అజయ్, రేవంత్‌లను పిలిపించి వారితో కూడా లైంగికదాడి చేయించారు. యువతి కేకలను గమనించిన స్థానికులు 'దిశ'కు కాల్ చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకోగా దుండగులు పారిపోయారు. ఘటనాస్థలిలో బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీసులు కేసు నమోదు చేశారు. బైక్‌లు, ఆటో నంబర్ల ఆధారంగా నిందితులను గుర్తించారు. ఆదివారం గొలగమూడి క్రాస్ రోడ్డు సమీపంలో నిందితుల్లో 8 మందిని అరెస్ట్ చేశారు. డియోసాయి పరారీలో ఉన్నాడు.




# తెలుగు ఐటీ సమ్మిట్‌కు 'పల్సస్' సహకారం

### పల్సస్ గ్రూప్ సీఈవో డాక్టర్ శ్రీనుబాబు గేదెల వెల్లడి


మాట్లాడుతున్న శ్రీనుబాబు

**సాక్షి, విశాఖపట్నం/బీచ్ రోడ్డు (విశాఖ తూర్పు):** త్వరలో జరగనున్న ప్రపంచ తెలుగు ఐటీ సమ్మిట్‌ను ప్రోత్సహించడానికి అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్తా)తో కలిసి పల్సస్ గ్రూప్ వాల్తేర్ క్లబ్‌లో ఆదివారం సమావేశాన్ని నిర్వహించింది. ఆంధ్రా, తెలంగాణ ప్రభుత్వ, వివిధ సంస్థల సహకారంతో ప్రపంచ తెలుగు ఐటీ నిపుణులు, ఇతర పారిశ్రామిక నిపుణులను ఒకచోట చేర్చడం ఈ సమ్మిట్ లక్ష్యమని పల్సస్ గ్రూప్ సీఈవో డాక్టర్ శ్రీనుబాబు గేదెల తెలిపారు. పల్సస్ గ్రూప్ గత నాలుగేళ్లలో వైజాగ్‌లో సుమారు 5,000 ఉద్యోగాలను సృష్టించి, ఏపీలో అతి తక్కువ కాలంలో అతి ఎక్కువ ఉద్యోగాలు కల్పించిన సంస్థగా ఎదిగిందని చెప్పారు. పల్సస్ గ్రూప్ 2023 జూలై, అక్టోబర్‌ల్లో న్యూయార్క్‌లో ఈవెంట్‌తో సహా జీ20 దేశాలలో హెల్త్‌కేర్, ఫార్మా, టెక్ సమ్మిట్‌లను షెడ్యూల్ చేసింది. దాదాపు 50 లక్షల తెలుగు ఐటీ నిపుణులను ఒక తాటి మీదకు తెచ్చేందుకు ప్రపంచ తెలుగు ఐటీ సమ్మిట్ నిర్వహించి తద్వారా వ్యాపార అభివృద్ధికి, ఏపీకి మరిన్ని పెట్టుబడులను తీసుకురావడానికి ప్రణాళికలు జరుగుతున్నాయని శ్రీనుబాబు వివరించారు.

**అట్లాంటాలో పదిహేనేళ్ల 'ఆప్తా' కన్వెన్షన్**

ఆప్తా15 ఏళ్ల కన్వెన్షన్ వేడుకలు అట్లాంటాలో నిర్వహించనున్నట్లు ఆప్తా కన్వీనర్ విజయ్ గుడిసేవ తెలిపారు. విశాఖలోని సిరిపురంలో ఆదివారం కన్వెన్షన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. విజయ్ విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో అమెరికాలోని అట్లాంటాలో జరగనున్న ఈ వేడుకల్లో పలు రంగాల్లో విశేష సేవలందించిన తెలుగు ప్రముఖులను సత్కరించనున్నట్టు తెలిపారు. దేశానికి రక్షణ కల్పిస్తున్న ఆర్మీ నుంచి 10 మందిని ప్రత్యేకంగా సత్కరిస్తామన్నారు. సినీ, రాజకీయ, విద్య, వైద్య, సేవ, వ్యాపారం, ఆటలు, ఇలా అనేక రంగాల వారిని సన్మానిస్తామన్నారు. ఈ వేడుకలకు సినీ నటులు చిరంజీవి, పవన్ కల్యాణ్, మంత్రి బొత్స సత్యనారాయణ తదితరులను ఆహ్వానించినట్లు తెలిపారు. ఆప్తా పూర్వ అధ్యక్షుడు గోపాల్ గూడపాటి, మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# 'ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సేవలు వినియోగించుకోండి'

**సాక్షి, అమరావతి:** ప్రభుత్వ పాఠశాలల్లో 100% ప్రవేశాలు సాధించే దిశగా అధికారులు కృషిచేయాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ చెప్పారు. ఇందుకోసం ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌ల సేవలను వినియోగించుకోవాలని సూచిస్తూ ఆదివారం కలెక్టర్లు, డీఈవోలకు లేఖ రాశారు. 'జగనన్న గోరుముద్ద', విద్యాకానుక అమలు, 100% విద్యార్థుల హాజరు నమోదు, పాఠశాలల నిర్వహణకు సచివాలయాల్లోని 10వేల మంది విద్యా సహాయకుల సేవలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.







# అంతర్జాతీయ సంస్థలతో ఏపీ ఒప్పందం

### యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

**సాక్షి, అమరావతి:** విదేశీ అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ వేగంగా అడుగులు వేస్తోంది. విదేశీ సంస్థలకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్ది అందించేలా పలు అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. ఇందులో భాగంగా బ్రిటన్‌కు చెందిన టీఏకేటీ ఇంటర్నేషనల్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. టీఏకేటీ తక్షణం 150 మంది నర్సులను అందించాల్సిందిగా ఒప్పందం చేసుకోగా.. అందులో ఇప్పటికే 15 మందికి శిక్షణ ఇచ్చామని, ప్రస్తుతం వీరి వీసా ప్రక్రియ నడుస్తున్నట్లు ఏపీఎస్ఎస్‌డీసీ అధికారులు వెల్లడించారు. జర్మనీకి చెందిన మాజిక్ బిలియన్, డొమస్టిక్ వర్కర్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్, కేరళ ప్రభుత్వానికి చెందిన ఓవర్‌సీస్ డెవలప్‌మెంట్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ కన్సల్టెంట్స్ లిమిటెడ్, ఎన్ఎస్‌డీసీకి చెందిన ఇంటర్నేషనల్ కౌశల్ మహోత్సవ్, వెస్ట్రన్ ఆస్ట్రేలియాతో పాటు క్వీన్‌ల్యాండ్ ప్రభుత్వంతో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. ఆయా దేశాలకు అవసరమైన మానవ వనరులను గుర్తించి దానికి తగ్గట్టుగా జిల్లాల్లో నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్టు ఏపీఎస్ఎస్‌డీసీ ఈడీ రామకోటిరెడ్డి 'సాక్షి'కి తెలిపారు. ఎల్డర్లీ కేర్ టేకర్స్, ఇంటి వద్ద, చిన్న వ్యాపార సముదాయల హౌస్ కీపింగ్, కుకింగ్ వంటి వాటికి విదేశాల్లో అధిక డిమాండ్ ఉందని, దీని కోసం శ్రీకాకుళం, అనకాపల్లి, చిత్తూరు, సత్యసాయి, అనంతపురం, పశ్చిమగోదావరి, అన్నమయ్య, కాకినాడ, వైఎస్సార్ జిల్లాల్లో నైపుణ్య శిక్షణ కోర్సులను ఏపీఎస్ఎస్‌డీసీ అందిస్తోంది. ఇందుకోసం సుమారు 270 మందికి శిక్షణ ఇవ్వనున్నారు. కేంద్ర ప్రభుత్వ నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తొలిసారిగా ప్రవేశపెట్టిన ఇంటర్నేషనల్ కౌశల్ మ హోత్సవ్‌లో ఏపీ కూడా భాగస్వామ్యమైంది. కార్యక్రమంలో భాగస్వామ్యం కావడానికి 3,647 మంది నమోదు చేసుకోగా.. వారిలో 827 మంది ఇంగ్లిష్ టెస్ట్ రాస్తే అందులో 675 మంది ఎంపికయ్యారు.

# ఏపీ మున్సిపల్ కమిషనర్ల అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**తాడేపల్లిరూరల్/కాకినాడ:** ఏపీ మున్సిపల్ కమిషనర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం గుంటూరు జిల్లా తాడేపల్లి బైపాస్‌రోడ్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో గౌరవ అధ్యక్షులు, అడిషనల్ డైరెక్టర్ కె.శివపార్వతి అధ్యక్షతన నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా సీహెచ్ నాగనరసింహారావు (కాకినాడ), జనరల్ సెక్రటరీగా బాలస్వామి (రాజమహేంద్రవరం), ట్రెజరర్‌గా బి.శివారెడ్డి (మంగళగిరి ), ఉపాధ్యక్షులుగా సీహెచ్ ఓబులేసు, పి.భవాని ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బి.మల్లికార్జున్, ఎం.యేసుబాబు, టి.రాంకుమార్, జి.సృజన, జాయింట్ సెక్రటరీలుగా ఎల్. రామలక్ష్మి, కె.వెంకటేశ్వరరావు, బి.వెంకటరామయ్య, షేక్ ఫజురుల్లా, ఎస్.అమరయ్య, ఎస్వి.రమణారెడ్డిని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా పి.శ్రీనివాసరావు, పి.శ్రీహరి బాబు, నయీమ్ అహ్మద్, ఎస్.మనోహర్, జి.శ్రావణ్‌కుమార్, కె.శ్రీకాంత్‌రెడ్డి, డి.టి.వి. కృష్ణారావు, రామఅప్పలనాయుడు, ఎ. దాదా బాషా, కేవీఆర్ఆర్ రాజాను ఎన్నుకున్నారు.





ప్రేమిక చెంత ప్రతి ఒక్కరూ కవిగా మారుతారు.
– ప్లేటో



సాక్షి

సోమవారం, 19 జూన్ 2023

# పుస్తక మర్యాద

ఒక పుస్తకాన్ని చదవడం వేరు, ఆ పుస్తకాన్ని అపురూపంగా చూడటం వేరు. చాలామంది పుస్తకాలను అమర్యాదగా చదువుతారు. అంతే సమానంగా వాటిపట్ల అజాగ్రత్తగా ఉంటారు. పుస్తకాలను వాటి మర్యాదకు తగినట్టుగా గౌరవించడం కూడా ఒక సంస్కృతి! పుస్తకం పేజీలు తీయడం కూడా కొందరు సుతారంగా తీస్తారు; పేజీలు నలగకుండా దాన్నొక పువ్వులా హ్యాండిల్ చేస్తారు. కొందరు నీటుగా బుక్ మార్క్స్ సిద్ధం చేసుకుంటారు. కొందరు చదవడం ఆపిన చోట పేజీ కొసను చిన్నగా మడుచుకుంటారు. ఇక కొందరి పుస్తకం చదవడం పూర్తయ్యేసరికి ఒక బీభత్సం జరిగి వుంటుంది. అలాగని పుస్తకం చదువుతూ రాసుకునే నోట్సు దీనికి భిన్నం. అది పుస్తకంతో ఎవరికి వారు చేసుకునే వ్యక్తిగత సంభాషణ. కొందరు కేవలం అండర్‌లైన్ చేసుకుంటారు. కొందరు పుస్తకం చివర నచ్చిన పేజీ తాలూకు నంబర్ వేసుకుని దానికి సంబంధించిన వ్యాఖ్యో, పొడి మాటో రాసుకుంటారు. ఇలాంటివారికి పుస్తకంలో చివర వచ్చే తెల్ల కాగితాలు చాలా ఉపయుక్తం. పఠనానుభవాన్ని పెంపు చేసుకునేది ఏదైనా పుస్తకాన్ని గౌరవించేదే. అయితే, పుస్తకాన్ని గౌరవిస్తున్నారని చూడగానే ఇట్టే తెలియజేసే అతి ముఖ్యమైన భౌతిక రూప చర్య– దాన్ని బైండు చేయడం. ఈ బైండు చేయించడంలో, స్వయంగా తామే చేసుకోవడంలో కూడా ఎవరి అభిరుచి వారిది. అలాగే పుస్తకం తరహాను బట్టి కూడా ఇది మారొచ్చు. అలాగే బైండింగుకు వాడే మెటీరియల్, అది చేసే పద్ధతులు కూడా చాలా రకాలు. ఏమైనా బైండింగు కూడా దానికదే ఒక కళ. అది కొందరికి బతుకుదెరువు అనేది కూడా ఒక వాస్తవమే. కానీ ప్రపంచంలో గొప్ప బైండింగు కళాకారుల పనితనాన్ని తెలియజేసే పుస్తకాలు కూడా కొన్ని చోట్ల ప్రదర్శనకు ఉన్నాయి. పుస్తకం లోపల వ్యక్తమయ్యే భావాలకు అనుగుణంగా దాన్ని తీర్చిదిద్దాలంటే ఆ బైండరు కూడా మంచి కళాకారుడు అయివుండాలి.

ఫ్యోదర్ దోస్తోవ్‌స్కీ నవల 'ద పొసెస్డ్'లో జరిగే ఈ ఆసక్తికర సంభాషణ పుస్తకాల పట్ల ప్రపంచం ఇంకా ఎక్కడుందో తెలియజేస్తుంది. ఈ నవలకే వాటి అనువాదకులను బట్టి 'డెమన్స్', 'డెవిల్స్' అని మరో రెండు పేర్లున్నాయి. జీవితంలో ఎన్నో దెబ్బలు తిని, వాస్తవాల చేదును గ్రహించి, బండి బాడుగ కూడా ఇవ్వలేని స్థితిలో చివరకు తానే వదిలేసిన భర్త దగ్గరకు మళ్లీ చేరుతుంది మేరీ. బతకడానికి ఏదైనా మార్గం గురించి ఆలోచిస్తూ, 'పోనీ పుస్తకాల బైండింగు చేస్తాను' అంటుంది. అప్పుడు ఆమె భర్త, నవలలో అన్నివిధాలా సంయమనం కలిగిన మనిషి, 'ఆదర్శాల్లోని' నిగ్గును తేల్చుకున్న ఇవాన్ షతోవ్ ఆమె భ్రమలు తొలిగేలా ఇలా చెబుతాడు: ''పుస్తకాలను చదవడం, వాటిని బైండు చేయించడం అనేవి అభివృద్ధికి సంబంధించిన రెండు పూర్తి భిన్న దశలు. మొదట, జనాలు నెమ్మదిగా చదవడానికి అలవాటు పడతారు. దీనికి సహజంగానే శతాబ్దాలు పడుతుంది; కానీ వాళ్లు తమ పుస్తకాలను కాపాడుకోరు. వాటిని నిర్లక్ష్యంగా పడేస్తారు. పుస్తకాలను బైండు చేయించడం అనేది పుస్తకాల పట్ల గౌరవానికి సంకేతం; అది ప్రజలు పుస్తకాలను చదవడానికి ఇష్టపడటమే కాదు, వాళ్లు దాన్ని ఒక ప్రధాన వృత్తిగా భావిస్తున్నారని సూచిస్తుంది. రష్యాలో ఎక్కడా అలాంటి దశకు చేరుకోలేదు. యూరప్‌లో కొంతకాలంగా తమ పుస్తకాలను బైండింగ్ చేయిస్తున్నారు.''

1871–72 కాలంలో రాసిన ఈ నవలలో, సాహిత్యం అత్యంత ఉచ్చస్థితిని అందుకొందనుకునే రష్యా సైతం ఒక దేశంగా చదివే సంస్కృతిలో వెనుకబడి ఉందన్నట్టుగా రాశారు దోస్తోవ్‌స్కీ. ఇంక మిగతా దేశాల పరిస్థితి?

ఒక సమాజపు అత్యున్నత స్థితిని కొలవగలిగే ప్రమాణాలు అక్కడి కళలు, వాటి పట్ల జనాల వైఖరి మాత్రమే. దీనికి కూడా ఈ నవలలో దోస్తోవ్‌స్కీ ద్వారా సమాధానం దొరుకుతుంది. అప్పటి కాలానికి తనను తాను అభ్యుదయ రచయితగా భావించుకొనే పీటర్ వెర్కోవెన్‌స్కీ ఇలా ఆవేశపడతాడు: ''బానిసల (సెర్ఫులు) దాస్య విమోచన కంటే కూడా షేక్‌స్పియర్, రఫేల్ అధికోన్నతులని నేను ఘోషిస్తున్నాను; జాతీయత కంటే అధికోన్నతులు, సామ్యవాదం కంటే అధికోన్నతులు, యువతరం కంటే అధికోన్నతులు, రసాయన శాస్త్రం కంటే అధికోన్నతులు, దాదాపు మానవాళి మొత్తం కంటే అధికోన్నతులు; ఎందుకంటే వాళ్లు ఇప్పటికే సమస్త మానవాళి సాధించిన ఫలం. నిజమైన ఫలం. బహుశా ఇంకెప్పటికీ సాధ్యం కానంతటి అత్యున్నత ఫలం!'' అలాంటి ఒక కళోన్నత స్థితి లేని సమాజంలో తాను జీవించడానికి కూడా సమ్మతించకపోవచ్చునంటాడు వెర్కోవెన్‌స్కీ. ఇది ఆర్ట్ అనేదానికి అత్యున్నత స్థానం ఇచ్చే సాంస్కృతిక కులీనుల అతిశయోక్తిలా కనబడొచ్చు. కానీ కళ అనేదాన్ని మినహాయిస్తే మన జీవితాల్లో మిగిలేది ఏమిటి? మహాశూన్యం. గాఢాంధకారం. అందుకే తమ జీవితాల్లో ఏదో మేరకు కళను సజీవంగా నిలుపుకొన్నవాళ్లు అదృష్టవంతులు. అది తమకు నచ్చిన సీరియళ్లను ఒక పుస్తకంగా కుట్టుకోవడం, తమకు నచ్చిన పుస్తకాలను బైండు చేయించుకోవడం కూడా కావొచ్చు.

ఏ రూపంలో ఉన్న అతివాదాన్నయినా దాని మూలాలను, అది పాతుకుపోవడానికి దారి తీసే పరిస్థితులను, ఒకప్పుడు తమ వర్గంవాడే అయినా కేవలం ఇప్పుడు ఆ వాదంలోంచి బయటపడ్డాడన్న కారణంగా చంపడానికీ వెనుకాడని మూక మనస్తత్వాన్ని– ఒక శక్తిమంతమైన సూక్ష్మదర్శినిలో చూసినట్టుగా చిత్రించిన నవల 'పొసెస్డ్'. విషాదాంతంగా ముగిసే ఈ సామాజిక, రాజకీయ వ్యాఖ్యాన నవల కూడా బైండు చేసుకుని దాచుకోవాల్సిన పుస్తకం. అదే అనితర సాధ్యుడైన దోస్తోవ్‌స్కీ లాంటి రచయితకు ఇవ్వగలిగే సముచిత మర్యాద!

# టీవీకి సరిగ్గా సరిపోయే ఆట!

కామెంట్



కరణ్ థాపర్

**ఫుట్‌బాల్, క్రికెట్ వ్యక్తిగతమైన ఆటలు కావు. అవి జట్టు ఆటలు. జట్టులోని ఏ ఆటగాడి ఆట తీరునైనా అర్థం చేసుకోవడానికీ, అతడి నైపుణ్యాన్ని గుర్తించడానికీ మిగతా ఆటగాళ్లు ఏ స్థానంలో ఉన్నారో తెలుసుకోవడం అవసరమౌతుంది. అందుకే అవి స్టేడియంలలో చక్కగా కనిపిస్తాయి. అదే టెన్నిస్‌లో కెమెరాలు విడిగా ఒక క్రీడాకారుడిని అత్యుత్తమంగా చిత్రీకరిస్తాయి. అతడు ఫ్రేము నిండుగా ఉన్నప్పుడు అతడి ప్రతి చర్య, ప్రతి కదలిక కనిపిస్తుంది. అతడి నిస్పృహ అయినా, అతడి విజయోద్వేగం అయినా స్పష్టంగా తెలిసిపోతుంది. దానికి తోడు, టెన్నిస్‌లో బంతిని అట్నుంచి ఇటు, ఇట్నుంచి అటు కొట్టడం లక్ష్యంగా ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్ల నడుమ బంతి ప్రయాణ మార్గాలను కెమెరా అలవోకగా అనుసరిస్తుంది.**

నేను క్రీడాకారుడిని కాదు. నిజం చెబుతున్నా, స్క్వాష్ తప్ప నేను ఏనాడూ ఏ ఆటా ఆడింది లేదు. క్రికెట్ అయితే నాకు ఒక దుర్భరమైన ధారావాహికలా తోస్తుంది. ఫుట్‌బాల్ మరీ అంత సాగతీతగా ఉండదు కనుక కొంచెం నయం అనుకుంటాను. ఎప్పుడైనా మర్యాద కోసం తప్ప ఆటల్ని నేను కనీసం చూడనైనా చూడను. కానీ టెన్నిస్... ఆహా! టెన్నిస్. అది నాకు మిగతా ఆటల్లా కాదు. మొత్తంగా అది వేరే కథ.

మొన్న నేను ఫ్రెంచి ఓపెన్ ఫైనల్స్‌లో నొవాక్ జొకోవిచ్‌ను చూసినప్పుడు టెన్నిస్ అన్నది టెలివిజన్ కోసం తయారైన ఆట అని గ్రహించాను. ఫుట్‌బాల్, క్రికెట్ అలా కాదు. బహుశా అందుకేనేమో ఎప్పుడో గాని గ్రాండ్ స్లామ్ ఫైనల్స్‌ని నేను చేజార్చుకోను. ఇతర ఆటల వరల్డ్ కప్పులు ఏమైపోయినా నాకు పట్టదు.

టెన్నిస్‌లో కెమెరాలు విడిగా ఒక క్రీడాకారుడిని అత్యుత్తమంగా చిత్రీకరిస్తాయి. అతడు ఫ్రేము నిండుగా ఉన్నప్పుడు అతడి ప్రతి చర్య, ప్రతి కదలిక కనిపిస్తుంది. అతడి నిస్పృహ అయినా, అతడి విజయోద్వేగం అయినా స్పష్టంగా తెలిసిపోతుంది. సంకల్ప బలం, స్థయిర్య క్షీణత వంటి అంతర్గత గుణాల విషయంలో కూడా ఇది నిజం. కెమెరా ఆ గుణాలను వెలికి తీస్తుంది. దానికి తోడు, టెన్నిస్‌లో బంతిని అట్నుంచి ఇటు, ఇట్నుంచి అటు కొట్టడం లక్ష్యంగా ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్ల నడుమ బంతి ప్రయాణ మార్గాలను కెమెరా అలవోకగా అనుసరిస్తుంది. ప్రతి విసురూ ఆట ఊపునుంచి వీక్షకుల చూపును తిప్పుకోనివ్వకుండా చేస్తుంది.

టెన్నిస్‌లా ఫుట్‌బాల్, క్రికెట్ వ్యక్తిగతమైన ఆటలు కావు. అవి జట్టు ఆటలు. అందువల్ల జట్టులోని ఏ ఆటగాడి ఆట తీరునైనా అర్థం చేసుకోడానికీ, అతడి నైపుణ్యాన్ని గుర్తించడానికీ మిగతా ఆటగాళ్లు ఏ స్థానంలో ఉన్నారో తెలుసుకోవడం మీకు అవసరమవుతుంది. అప్పుడు మాత్రమే మీరు బంతిని నియంత్రణలోకి తీసుకున్న ఆటగాడి మదిలోని వ్యూహాన్ని దృశ్యమానం చేయగలరు. అయితే ఒక ఆటగాడి మీద దృష్టిని నిలపడం అన్నది ఆటలోని తక్కిన భాగాన్నంతా కోల్పోయేలా చేస్తుంది. అందుకే ఏ ఆటగాడు ఏ స్థానంలో ఉన్నదీ ఒకేసారి చూడా లంటే మైదానం మీకు తగినంత దూరంగా ఉండాలి. ఆ దూరం ఆట గాళ్లందర్నీ కనిపించేలా చేస్తుంది. అందుకే



ఫుట్‌బాల్, క్రికెట్‌లు స్టేడియంలలో చక్కగా కనిపిస్తాయి. మానవ నేత్రం ఒక్క సారింపుతో అన్నిటినీ చూడగలదు. టీవీ కెమెరా అలా చూడలేదు. అనేక కెమెరాలు పని చేస్తున్నప్పటికీ ఏదైనా ఒక కెమెరాలో వచ్చిన పేలవమైన దృశ్యాన్ని కూడా అవి ఏవీ భర్తీ చేయలేవు.



నొవాక్ జొకోవిచ్

టెన్నిస్‌లో ఇందుకు భిన్నంగా ఉంటుంది. ఉదాహరణకు, మీరు రాయల్ బాక్స్ నుంచి వింబుల్డన్‌ను తిలకిస్తున్నట్లయితే దూరం నుంచి క్రీడా మైదానం సంతృప్తికరమైన వీక్షణను ఇవ్వదు. ఒక వేళ మీరు పక్కల నుంచి చూస్తున్నట్లయితే మీ మెడ ఎడమ నుంచి కుడికి, కుడి నుంచి మళ్లీ ఎడమకు మళ్లుతూ ఉంటుంది. బంతిని ఏ మాత్రం నేలను తాకనివ్వని పోటాపోటీ షాట్‌ల సుదీర్ఘమైన నిడివి కూడా మీకు అలసటను కలిగించవచ్చు. అదే టీవీలోనైతే రెండు మైదానాలు సమంగా కళ్ల ముందర ఉంటాయి. మీ మెడకు అసౌకర్యం కలుగదు. ఎందుకంటే మీరు స్క్రీన్‌కు ఎదురుగా కూర్చొని చూస్తుంటారు. బహుశా ఈ సదుపాయం వల్లనే దశాబ్దాలుగా నేను కొందరు టెన్నిస్ క్రీడాకారులను పిచ్చిగా అభిమానిస్తుండవచ్చు. వాళ్లు ఆడుతున్నప్పుడు ఉత్కంఠగా చూస్తుంటాను. వాళ్లు గెలిచి తీరాలని ఆశ పడతాను. ఓడిపోతే కలత చెందుతాను. వాళ్ల విజయాలను, వైఫల్యాలను నావిగా మనసులోకి తీసుకుంటాను. ఇలా వ్యక్తిగతంగా తీసుకోవడం 70 లలో బార్న్ బోర్గ్, మార్టినా నవ్రతిలోవాలతో మొదలైంది. వారి స్థానాన్ని 2000–2009 మధ్య రోజర్ ఫెదరర్ ఆక్రమించాడు. ప్రస్తుతం నొవాక్ జొకోవిచ్.

1980లో బోర్గ్ సాధించిన ఐదవ వింబుల్డన్ విజయాన్ని నేనెప్పటికీ మర్చిపోలేను. నాలుగో సెట్‌లో అతడి ప్రత్యర్థి జాన్ మెకెన్రో అతడికి ఏడు చాంపియన్‌షిప్ పాయింట్‌లను దక్కకుండా చేశాడు. అది అతడి ఆత్మను ఛిన్నాభిన్నం చేస్తుందని వ్యాఖ్యాతలు విశ్వసించారు. విజయానికి చేరువై కూడా విఫలం చెందిన విషయాన్ని మర్చిపోయి ముందుకు సాగిపోవడం సాధ్యం అయ్యే పని కాదు. అయితే ఆ వ్యాఖ్యాతల అంచనా తలకిందులైంది. ఆ ఆటలో దృఢనిశ్చయంతో తలపడిన బోర్గ్ తన మోకాళ్లపై కూలబడటానికి ముందు ఐదో సెట్‌లో 8–6 తేడాతో విజయం సాధించాడు. అతడు చూపేది ఆ ఒక్క భావోద్వేగమే. గెలిచిన ప్రతిసారీ అతడు అలాగే చేస్తాడు. అతడి వ్యక్తిత్వానికి సూచనప్రాయమైన సంకేతం ఇంకొకటి! టోర్నమెంటు జరుగుతున్నంత కాలం గడ్డం తీసేయకపోవడం!

1979లో సిమ్లాలో ఉండగా మా అమ్మమ్మ వాళ్ల ఇంట్లోని బ్లాక్ అండ్ వైట్ టీవీలో నేను బోర్గ్ ఆడుతున్న వింబుల్డన్ ఫైనల్ చూస్తున్నాను. పాకిస్తాన్ టీవీ దానిని ప్రసారం చేస్తోంది. ఐదో సెట్ చివరిలో ఆనాటి అత్యంత భయానక సర్వర్‌లలో ఒకరైన రాస్కో టానాతో పోరాడుతున్న బోర్గ్‌కు మూడు చాంపియన్ షిప్ పాయింట్‌లు చేతిలో ఉండగా పాకిస్తాన్ టీవీ చానల్ అకస్మాత్తుగా వార్తల ప్రసారంలోకి మళ్లింది. ఆ తర్వాత బోర్గ్ విజయం సాధించాడని తెలుసుకోడానికి ముందు అరగంట పాటు నేను తీరని వేదనతో టీవీ ముందు వేచి ఉన్నాను. ఆ నిర్దాక్షిణ్యమైన పీటీవీ, బులెటిన్‌లోకి ఆ వార్తను చేర్చడం సరికాదని భావించినట్లుంది.

ఇప్పుడు మళ్లీ నాలుగు వారాల తర్వాత వింబుల్డన్ నన్ను టీవీ తెర ముందుకు తీసుకురానుందా? మొన్నటితో 23 గ్రాండ్ స్లామ్ టైటిల్స్ గెలిచిన జొకోవిచ్ 24వ టైటిల్‌ను కూడా కోరుకుంటాడు. అందులో సందేహం లేదు. కానీ అది అతడికి ఎంత ముఖ్యమో నాకూ అంత ముఖ్యమా? 1981లో బోర్గ్‌ను ఓడించినందుకు నేను మెకెన్రోని ద్వేషించాను. ఎస్.డబ్ల్యూ18 మైదానంలో జొకోవిచ్ ఓడిపోతే నా ప్రతిస్పందన ఇప్పుడూ అలాగే ఉండబోతుందా?

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!




## సోషల్ మీడియా

### ఎందుకలా చూస్తాయి?



ఒక చిన్న ప్రశ్న. అద్దంలో కనబడేది వాటి ప్రతిబింబం అని కుక్కలకు తెలుసా? లేదా, అవి ఇంకో కుక్క అనుకుంటాయా?

– క్యాథెరీన్ షాఫీల్డ్, హిస్టారియన్

### ఏం ఆపుతోంది?



మణిపూర్‌లో కనీసం పది సైనిక దళాలు మోహరించివున్నాయి. ఆదేశాలు, అధికారం ఇస్తే, ఒక క్రమం నెలకొల్పడానికి వాటికి 24 గంటలు పట్టదు. ఎందుకు ఉపయోగించుకోవడం లేదో నాకు అర్థం కావడం లేదు.

– సందీప్ థాపర్, మాజీ సైనికాధికారి

### వన్ మ్యాన్ షో



దేశాన్ని 'ఛాయ్‌వాలా' నాశనం చేశాడని 67 శాతం మంది సరిగ్గానే అభిప్రాయపడుతున్నారు. నేననుకోవడం, దేశం కంటే ఎక్కువగా ఆయన బీజేపీకి నష్టం చేశారు. పార్టీ కార్యాచరణను 'ఒక్క మనిషి పార్టీ'గా మార్చేసి దాన్ని దెబ్బకొట్టారు. ఒక్కసారి ఆయన వెళ్లిపోతే, రెండు లోక్‌సభ సీట్లతో ప్రారంభమైన బీజేపీకి అవీ రావడం కష్టమే.

– రాజేంద్ర కుంభట్, కాంగ్రెస్‌వాది

### సరైన పని



నేను చేసిన ఒక ట్వీట్‌ను స్క్రీన్‌షాట్ తీసి, నన్ను తొలగించాలంటూ నేను పనిచేసే చోటుకు మెయిల్ చేశారు. అది చివరకు సీఈఓ డెస్కుకు చేరింది. నాతో నేను(సీఈఓ) సుదీర్ఘ చర్చ జరిపి, నన్ను ఉద్యోగంలోంచి తొలగించుకోకూడదని నిర్ణయించుకున్నాను.

– మొహమద్ సఫా, ఐరాస ఎకోసాక్ ప్రతినిధి

### పాపం... కదా!



తమ ఇంట్లో పనిచేసే వాళ్లకు కొందరు యజమానులు అప్పు ఇచ్చి దానికి వడ్డీ వసూలు చేస్తారని ఈమధ్యే తెలిసింది. ఎలాంటి మనుషులు ఇలా చేస్తారు? అసలే ఆర్థిక భారంతో ఉన్న మనుషుల మీద మరింత భారం మోపడమా?

– దీప్‌శిఖా ఘోష్, వైద్యురాలు

### ఏంటో తెలియకుండానే...



శ్వేతజాతి మహిళలు హిజాబ్‌ను ఆకర్షణీయమైనదిగా చూస్తుంటే దిగులు కలుగుతుంది. వాళ్లు ఎప్పుడూ దాన్ని ధరించనవసరం లేదు. పాశ్చాత్య దేశాల్లో గానీ, మధ్య ప్రాచ్య దేశాలకు యాత్రలకు వెళ్లినప్పుడు గానీ. ఎంత నష్టం కలిగించే ఆలోచనలకు వాళ్లు పాల్పడుతున్నారో కూడా వారు గుర్తించలేరు.

– జారా కే. యాక్టివిస్ట్

### జెంటిల్‌మన్



వాళ్లు పెళ్లిచేసుకున్నారు. ఆమెతో అతడు సంతోషంగా లేడు. దాని గురించి అడిగినప్పుడు అతనన్నాడు: మరొకరితో నేను నా భార్య గురించి మాట్లాడను. వాళ్లు విడాకులు తీసుకున్నాక, కారణం ఏమిటని మళ్లీ అడిగారు. అతడు మళ్లీ అన్నాడు: పరాయి మహిళ గురించి మాట్లాడను. ఇదీ అసలైన మనుష్యత్వం!


– అస్సీమ్ అల్‌హకీమ్, ఇస్లాం స్కాలర్

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com

ఇన్‌బాక్స్

## ఆయన జీవితం రామార్పణం

కీర్తి ప్రతిష్ఠలూ, ధనమూ ముఖ్యం కాదు, భక్తియే జీవిత పరమావధి అంటూ రామ భక్తికీ, రాముని సేవకూ తన సర్వస్వమూ వెచ్చించిన వారు– ఖమ్మం జిల్లా, జక్కేపల్లిలో జన్మించిన చందాల కేశవదాసు. తొలి తెలుగు సినీ కవి అయిన ఆయన 1930ల నాటికే ఆయన 'కనక్తార' నాటక రచయితగా తెలుగు నాట ప్రసిద్ధి పొందారు. సంస్కృతం గానీ, ఉన్నత విద్యలు గానీ అభ్యసించకపోయినా, ఏ గురువుల శిష్యరికమూ లేకపోయినా... నటన, నాటక రచన, సినీ రచన, హరికథా గానం, అష్టావధానం, పాడడం, ఆశుకవిత్వం, భక్తి తత్వం వారిలో సహజంగా పరిమళించాయి. అన్న వద్ద నారాయణ మంత్రోపదేశం, వంశ పారంపర్యంగా వస్తున్న ఆయుర్వేద వైద్యం, వాస్తు కొద్దికాలమే నేర్చుకొన్నారు.



చందాల కేశవదాసు

స్వప్నంలో ఇష్ట దైవమైన తమ్మర (కోదాడ వద్ద, నాటి నల్గొండ జిల్లా, నేటి సూర్యాపేట జిల్లా) శ్రీ సీతారామచంద్ర స్వామి ఆజ్ఞగా వామన చరిత్రను 'బలిబంధనం' నాటకంగా రాసినట్లు ముందుమాటలో ఆయనే పేర్కొన్నారు. తొలి తరం సినీ రచయితగా సినిమా స్క్రిప్టులూ, మాటలూ, పాటలూ రాశారు. అప్పట్లో కొల్హాపూర్, కలకత్తాలలో షూటింగులు జరుగుతూ ఉండేవి. దాసుగారు మటుకు సినిమాలకు వచ్చిన డబ్బుతో, అక్కడే రాముల వారికై ఛత్రాలు వంటివి కొని, నేరుగా తమ్మరకు వచ్చి స్వామికి సమర్పించేవారు. రామనామాన్ని రోజుకి ఎనిమిది గంటల చొప్పున చేస్తూ, ఆ సమయంలో వీరొక ప్రత్యేకమైన మందు 'రామబాణం' పేరిట తయారు చేసేవారు. ఆ మందు బాలింతలకు ధనుర్వాతానికీ, కొన్ని రకాల చర్మవ్యాధులకీ, తేలు నొప్పికీ, తల నొప్పికీ, ఫిట్స్‌కీ పనిచేసేది.

తమ్మర గుడి గాలిగోపుర నిర్మాణం ద్రవ్యం చాలక కట్టుబడి ఆగిపోయేలా ఉండగా, అప్పటికప్పుడే జక్కేపల్లి లోని తమ ఇంటికి మనిషిని పంపి, భార్య చిట్టెమ్మ చేతి బంగారు గాజులు తెప్పించి, అమ్మి ఆ ద్రవ్యాన్ని గాలి గోపుర నిర్మాణానికి వినియోగించారు. హరికథలు చెప్పడం, అష్టావధానాలు చేయడం ద్వారా వచ్చిన ధనాన్ని రాముల వారి సేవకే వినియోగించేవారు. శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలం వెళ్లే భక్తుల కోసం హరికథ, భాగవత సప్తాహాలు 'తిరువూరు'లో నిర్వహించేవారు. ఆ సందర్భంగా నిత్యాన్నదానం, భక్తులకు వసతీ కల్పించేవారు. భక్తుల సౌకర్యం కోసం తిరువూరులో ఒక మంచినీటి బావిని తవ్వించిన వితరణశీలి ఆయన. అటువంటి కేశవ దాసు 1956 జూన్ 14న తమ 80వ ఏట పంచమి తిథి నాడు తుదిశ్వాస విడిచారు.

– బోనాల అన్నపూర్ణ, చందాల కేశవదాసు మనుమరాలు
(జూన్ 20న చందాల కేశవదాసు జయంతి)

# వడి వడిగా నీలివిప్లవం దిశగా...

అభిప్రాయం



కన్నోజు శ్రీహర్ష


ఆంధ్రప్రదేశ్ అద్భుతమైన సహజ వనరులకు నిలయం. ప్రపంచంలోని చిన్న దేశాలైన సింగపూర్, మలేసియా, మారి షస్, ఐరోపా దేశాలు గొప్పగా అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం ఆ దేశాల్లో ఉన్న సహజ వనరులను సక్రమంగా ఉపయోగించుకోవడమే. ఆయా దేశాల స్థూల ఉత్పత్తిలో(జీడీపీ) దాదాపు 35 శాతం ఈ వనరుల ద్వారానే వస్తుంది. అలాంటి గొప్ప అవకాశం మన దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉంది. 2019లో అధికారం చేపట్టిన జగన్ మోహన్ రెడ్డి మన సముద్ర తీర వనరులను వినియోగించుకొని నీలి విప్లవం సృష్టించడానికి శ్రీకారం చుట్టారు.

భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ 2వ అతి పెద్ద తీర రేఖ కలిగిన రాష్ట్రం. ఎన్నో పోర్టులను అభివృద్ధి చేసే అవకాశం ఉంది. దీన్ని గమనించే జగన్ ప్రభుత్వం చిన్న మధ్య తరహా పోర్టుల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. 'ఆంధ్రప్రదేశ్ ఎగుమతుల విధానం 2022– 2027' ప్రకారం అద్భుతమైన మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. తీర రేఖ కలిగిన ప్రతీ జిల్లాలో ఎగుమతుల హబ్‌ని ఏర్పాటు చేస్తుంది. రాష్ట్ర పరిశ్రమల విధానాల్లో సైతం 'బ్లూ ఎకానమీ'కి సంబంధించిన అంశాలకే అధిక ప్రాధాన్యం ఇస్తుంది. ఇటీవల జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సులో సైతం బ్లూ ఎకానమీ పెట్టుబడులపై ప్రధానంగా చర్చ జరిగింది.

కేంద్ర ప్రభుత్వం రామాయపట్నం పోర్టు అభివృద్ధికి సహకరిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం చిన్న, మధ్య తరహా పోర్టుల అభివృద్ధికి కృషి చేస్తోంది. మేఘవరం పోర్టు (శ్రీకాకుళం), కాయష్ఠీన్ పోర్టు (కాకినాడ), ముళ్లపేట పోర్టు (మచిలీపట్టణం), నిజాంపట్నం, వాడరేవు లాంటి పోర్టులను రూ. 30,000 కోట్లతో నిర్మిస్తుంది. వీటి ద్వారా దాదాపు 100 మిలియన్ డాలర్ల ఎగుమతుల వ్యాపారం జరగబోతోంది. కడపలోని ఉక్కు, యురేనియం; నెల్లూరులో మైకా; కోస్తా జిల్లాల నుండి అరటి, కొబ్బరి, పంచదార, పండ్లు లాంటి భారీ ఆదాయాన్ని సమకూర్చే వాటిని మన రాష్ట్రం నుండే ఎగుమతి చేయొచ్చు.

కేంద్రం నిర్మిస్తున్న పారిశ్రామిక కారిడార్లలో మన రాష్ట్రం గుండా మూడు వెళ్తున్నాయి. అందులో ముఖ్యమైంది విశాఖపట్నం – చెన్నై పారిశ్రామిక కారిడార్. ఈ చిన్న మధ్య తరహా పోర్టుల అభివృద్ధి వలన విదేశీ పెట్టుబడులు పెరిగి రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుంది.

దేశంలో ఏపీ చేపల ఉత్పత్తిలో 2వ స్థానంలో ఉంది. బ్లూ ఎకానమీలో చేపల ఉత్పత్తి, ఎగుమతులు చాలా కీలకం. కేవలం చేపల ఉత్పత్తే కాకుండా దానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి కూడా చాలా ముఖ్యం. ఐరోపా దేశాల తరహాలో ఫిషింగ్ లాండింగ్ కేంద్రాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. 6 ఫిషింగ్ హార్బర్లతో వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా అభివృద్ధి చేస్తుంది. దేశంలోనే మొదటిసారిగా 'వైఎస్సార్ మత్స్యకార భరోసా' ద్వారా ప్రతి కుటుంబానికీ మత్స్యకారులు ఎవరైనా మరణిస్తే 10 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది.



రాష్ట్రంలో అద్భుతమైన ఖనిజ సంపద ఉంది. బ్లూ ఎకానమీలో సముద్రపు ఖనిజాల వెలికితీత చాలా ముఖ్యమైన లక్ష్యం. కృష్ణ – గోదావరి బేసిన్‌లోని సహజ వాయువు, విశాఖపట్నంలో పాలి మెటాలిక్ నొడ్యూల్స్ వెలికితీతకు మంచి అవకాశాలు ఉన్నాయి. మడ అడవుల అభివృద్ధి, సముద్రపు నీటిని మంచి నీటిగా మార్చడం వంటి విధానాలు కూడా బ్లూ ఎకానమీలో ప్రధానం. రాష్ట్రంలో పగడపు దిబ్బలు ఉన్నాయి. అరుదైన లోహాలు సముద్రాల్లో లభ్యం అవుతాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని చక్కటి ప్రణాళికలను రూపొందిస్తోంది.

విద్యారంగంలో సైతం బ్లూ ఎకానమీ ద్వారా మెరైన్ ఇంజనీరింగ్, షిప్ బిల్డింగ్, ఆఫ్ షోర్ ఇంజనీరింగ్ వంటి కోర్సులకు అధిక అవకాశం ఉంది. ఫిషింగ్ విశ్వ విద్యాలయం పూర్తయిన వెంటనే ఈ రంగాల్లో విద్య అవకాశాలు విరివిగా వస్తాయి. రాష్ట్రం కర్కటక రేఖ మీద ఉన్నందున మంచి సూర్యరశ్మి సముద్రంపై లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పవన విద్యుత్తును సముద్రాల్లో తయారు చేయాలని సంకల్పించింది. కేంద్రం ఇటీవల లక్షద్వీప్‌లో సముద్ర ఉష్ణ శక్తి ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. అదే తరహాలో మన రాష్ట్రంలో 3 సముద్రపు ఉష్ణ శక్తి ప్లాంట్లు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఈ విధంగా బ్లూ ఎకానమీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చక్కగా ముందుకు సాగుతోంది. వచ్చే 2030–2035 నాటికి ప్రభుత్వం తీసుకున్న విధానాల వలన రాష్ట్రంలో బ్లూ ఎకానమీ ద్వారా 10 బిలియన్ డాలర్ల ఆర్థిక సుస్థిరత్వం సాధ్యం అవుతుందనేది ఒక అంచనా.

వ్యాసకర్త సామాజిక విశ్లేషకుడు

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం, **తిథి:** శు. పాడ్యమి ఉ.9.46 వరకు, తదుపరి విదియ, **నక్షత్రం:** ఆరుద్ర రా.7.11 వరకు, తదుపరి పునర్వసు, **వర్జ్యం:** లేదు, **దుర్ముహూర్తం:** ప.12.26 నుండి 1.20 వరకు, తదుపరి ప.3.04 నుండి 3.54 వరకు, **అమృతఘడియలు:** ఉ.8.27 నుండి వరకు ; **రాహుకాలం:** ఉ.7.30 నుండి 9.00 వరకు, **యమగండం:** ఉ.10.30 నుండి 12.00 వరకు, **సూర్యోదయం:** 5.30, **సూర్యాస్తమయం:** 6.32.

## క్లుప్తంగా...

### శ్రీవారి దర్శనానికి 24 గంటలు


ఆలయం వెలుపల భక్తుల రద్దీ

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. క్యూ కాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు నిండాయి. క్యూలైన్ కృష్ణతేజ అతిథిగృహం వద్దకు చేరింది. శనివారం అర్ధరాత్రి వరకు 87,762 మంది శ్రీవారిని దర్శించుకున్నారు. 43,753 మంది తలనీలాలు ఇచ్చారు. కానుకల రూపంలో హుండీలో రూ.3.61 కోట్లు సమర్పించారు. దర్శన టికెట్లు లేని భక్తులకు 24 గంటల్లో దర్శనం లభిస్తోంది.

### సాత్విక్, చిరాగ్ జోడీకి గవర్నర్ అభినందనలు

సాక్షి, అమరావతి: ఇండోనేసియా ఓపెన్ బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో విజేతలుగా నిలిచిన సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టిలను రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అభినందించారు. ప్రతిష్టాత్మకమైన ఇండోనేసియా ఓపెన్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ గెలిచి ఈ జోడీ చరిత్ర సృష్టించిందని ఆయన ప్రశంసించారు. భవిష్యత్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ మరిన్ని విజయాలు సాధించాలని గవర్నర్ ఆకాంక్షించారని రాజ్‌భవన్ వర్గాలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నాయి.

### సీబీఐని మొన్న గోబ్యాక్ అన్నాడు.. నేడు కమింగ్ అంటున్నాడు..

- చంద్రబాబుపై బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి ఎద్దేవా

సాక్షి, అమరావతి/ వన్‌టౌన్(విజయవాడ పశ్చిమ): చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సీబీఐ తదితర కేంద్ర నిఘా సంస్థలను గోబ్యాక్.. గోబ్యాక్.. అన్నారని, నేడు కమింగ్.. కమింగ్.. అంటున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి విమర్శించారు. బీజేపీ బాపట్ల జిల్లా ఇన్‌చార్జి అడ్డూరి శ్రీరామ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనపై ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పాతబస్తీలోని నెహ్రూబొమ్మ సెంటర్‌లో ఆదివారం సాయంత్రం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ అవినాశ్‌రెడ్డిని అరెస్ట్ చేస్తేనే వైఎస్సార్‌సీపీకి బీజేపీ మద్దతు లేదని భావిస్తామంటూ చంద్రబాబు, అచ్చెన్నాయుడు చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. సీబీఐ, ఈడీ వంటి కేంద్ర నిఘా సంస్థలు స్వతంత్రంగా వ్యవహరిస్తాయని, వాటిపై కేంద్రం నుంచి ఎలాంటి ఒత్తిడీ ఉండదన్నారు. చంద్రబాబే ఆ నాడు సీబీఐ రాష్ట్రంలోకి రాకూడదంటూ ఉత్తర్వులిచ్చారని, నేడు అదే సీబీఐని అవినాశ్‌రెడ్డిని అరెస్ట్ చేయాలని కోరడం ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు నిధులివ్వలేదని.. నేడు జగన్ ప్రభుత్వానికి నిధులివ్వడమేంటని టీడీపీ ప్రశ్నించటంపై మండిపడ్డారు. అనంతరం జీవీఎల్, విష్ణువర్ధన్‌రెడ్డిని నేతలు సన్మానించారు.

**అమిత్‌షా ప్రసంగంతో వైఎస్సార్‌సీపీ నేతల్లో భయం: జీవీఎల్**

విశాఖపట్నం సభలో బీజేపీ సీనియర్ నేత అమిత్‌షా చేసిన ప్రసంగంతో వైఎస్సార్‌సీపీ నేతల్లో భయం మొదలైందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఆదివారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక ఎంపీ కుటుంబానికే విశాఖలో రక్షణ లేని పరిస్థితి ఉందని విమర్శించారు. బాపట్ల జిల్లాలో ఒక బాలుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన దారుణమన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# జనం పాలిట 'పగాకు'

## జీవితాల్ని హరిస్తున్న పొగాకు ఉత్పత్తులు

- దేశంలో ధూమపానం కంటే గుట్కా, ఖైనీ వినియోగమే ఎక్కువ
- ఏటా ప్రపంచ వ్యాప్తంగా 80 లక్షల మంది మృత్యువాత
- దేశంలో మరణాల సంఖ్య ఏటా 14 లక్షలు
- కమ్యూనిటీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'లోకల్ సర్కిల్' సర్వేలో వెల్లడి




సాక్షి, అమరావతి: పొగాకు మనుషుల పాలిట పగాకులా మారింది. విచ్చలవిడి ధూమపానం అనారోగ్య చీకట్లలోకి నెట్టేస్తుంటే.. పొగాకు గుట్కా, ఖైనీ మనుషుల ప్రాణాలను చిదిమేస్తున్నాయి. దేశంలో ప్రతి ఆరు కుటుంబాలకు ఒక కుటుంబంలోని ఒకరు అంతకంటే ఎక్కువ మంది పొగాకు ఉత్పత్తులను వినియోగిస్తున్నట్టు కమ్యూనిటీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ సంస్థ లోకల్ సర్కిల్ సర్వేలో వెల్లడైంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ధూమపానం, పొగాకు ఉత్పత్తులు విస్తృత స్థాయిలో అందుబాటులో ఉన్నట్టు గుర్తించింది. దశాబ్దం క్రితం దేశంలో గుట్కాను నిషేధించినప్పటికీ పాన్‌మసాలా ముసుగులో అనేక కంపెనీలు ఇప్పటికీ వాటిని తయారు చేస్తున్నట్టు పేర్కొంది. ఈ క్రమంలోనే సర్వేలో పాల్గొన్న ప్రతి ముగ్గురిలో ఇద్దరు తమ ప్రాంతంలో విరివిగా పొగాకు ఉత్పత్తులు లభిస్తున్నాయని.. దీనిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరడం గమనార్హం.

### ప్రపంచ వ్యాప్తంగా 80 లక్షల మంది మృత్యువాత

పొగాకు తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను.. మరీముఖ్యంగా నోటి క్యాన్సర్‌ను కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 80 లక్షల కంటే ఎక్కువ మంది పొగాకు ఉత్పత్తుల వినియోగంతో మృత్యువాత పడుతున్నారు. భారత్‌లో అయితే ఏటా మరణాల సంఖ్య 14 లక్షలుగా ఉంటోంది. వారణాసిలో ఇటీవల క్యాన్సర్ బాధితుల డేటా సేకరించగా.. 55 శాతం క్యాన్సర్లు పొగాకు వాడకంతో ముడిపడి ఉన్నాయని లాన్సెట్ నివేదిక పేర్కొంది.

### పర్యావరణానికి హానికరంగా..

పొగాకు మానవ ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా పర్యావరణంపై కూడా ప్రతికూలత చూపిస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రకారం ఏటా పొగాకు పరిశ్రమ వల్ల 600 మిలియన్ల చెట్లు, 2 లక్షల హెక్టార్ల అటవీ నిర్మూలన, 22 బిలియన్ టన్నుల నీటిని, 84 మిలియన్ టన్నుల కార్బన్‌ను కోల్పోవాల్సి వస్తోంది. విమానయాన పరిశ్రమ విడుదల చేసే హానికర వాయువుల్లో ఐదవ వంతు పొగాకు పరిశ్రమ నుంచి విడుదలవుతున్నాయి. పొగాకు సాగులో పెద్ద మొత్తంలో పురుగు మందులు, ఎరువులు వాడకం నేల నాణ్యతను దెబ్బతీస్తూ.. జీవవైవిధ్యానికి ముప్పును తీసుకొస్తోంది. కాల్చిపడేసిన సిగరెట్ పీకలు భూమిలో విచ్ఛిన్నం కావడానికి ఏళ్ల సమయం పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సిగరెట్ ఖాళీ ప్యాకెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల ప్యాకింగ్‌లతో ప్లాస్టిక్ కాలుష్యం పెరిగిపోతోంది. ఏటా చైనా 2.6 బిలియన్లు, భారత్ 766 మిలియన్లు, బ్రెజిల్, జర్మనీలు 200 మిలియన్ల డాలర్లకుపైగా పొగాకు ఉత్పత్తుల చెత్తను శుభ్రం చేయడానికి ఖర్చు చేస్తున్నాయి.

### పొగాకు ఉత్పత్తిలో మూడో స్థానం

భారతదేశం పొగాకు ఉత్పత్తుల్లో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఉత్పత్తిదారు, ఎగుమతిదారుగా ఉంది. ఇతర దేశాల మాదిరిగా కాకుండా భారత్‌లో సిగరెట్, చుట్ట(స్మోక్డ్ టుబాకో) కంటే గుట్కా, ఖైనీ (స్మోక్‌లెస్ టుబాకో) వినియోగం అధికంగా ఉంటోంది. దేశ జనాభాలో దాదాపు 21 శాతం (199.4 మిలియన్) ప్రజలు స్మోక్‌లెస్ టుబాకోను, 10.7 శాతం మంది (99.5 మిలియన్లు) పొగాకు ఉత్పత్తులను (స్మోక్డ్ టుబాకో) వినియోగిస్తున్నారు. ఇది ఊపిరితిత్తుల క్యాన్సర్, స్ట్రోక్, గుండె జబ్బులు, మధుమేహం వంటి అనారోగ్య ప్రమాదాలకు దారి తీస్తోంది. యూరోపియన్ హార్ట్ జర్నల్‌లో ప్రచురించిన అధ్యయనం ప్రకారం క్యాన్సర్ నిర్ధారణ తర్వాత కూడా ధూమపానం చేసిన రోగుల్లో గుండె జబ్బులు రెట్టింపు అవుతున్నాయని, ధూమపానం మానేసిన వారిలో స్ట్రోక్ ప్రమాదం చాలా తక్కువని పేర్కొంది.

## జీ-20 టూరిజం సమావేశాలకు గోవా సిద్ధం

- నేటి నుంచి నాలుగు రోజుల పాటు సమావేశాలు

సాక్షి, న్యూఢిల్లీ: జీ-20 టూరిజం సమావేశాలకు గోవా సిద్ధమైంది. సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు వరుస సమావేశాలు జరుగనున్నాయి. తొలి రెండు రోజులు జీ-20 టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరుగనుండగా, చివరి రెండ్రోజులు జీ-20 టూరిజం మినిస్టర్స్ కాన్ఫరెన్స్‌కు గోవా వేదిక కానుంది. కాగా, జీ-20 ప్రతినిధులు ఇప్పటికే గోవా చేరుకున్నారు. సుస్థిర, బాధ్యతాయుత క్రూయిజ్ టూరిజం ప్రోత్సహించే ఈవెంట్లతో జీ-20 సమావేశాల ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రపంచ పర్యాటక రంగంలో ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటికి పరిష్కారాలు అనే అంశంపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరుగనుంది. ఇది వరకు జరిగిన జీ-20 టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశాల ఫలితాలపై చర్చించి పరస్పర సహకారంపై ఉమ్మడి ప్రకటనను వర్కింగ్ గ్రూప్ ఆమోదించనుంది. గ్రీన్ టూరిజం, డిజిటలైజేషన్, నైపుణ్యాలు, పర్యాటక రంగంలో ఎంఎస్ఎంఈలు, టూరిజం డెస్టినేషన్ అనే ఐదు అంశాలతో పాటు 2030 నాటికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో పర్యాటక రంగం ప్రాధాన్యతల గురించి కూడా ప్రధానంగా చర్చించనున్నారు. జూన్ 20న ప్రారంభ సమావేశంలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రసంగించనున్నారు. సమావేశాల్లో భాగంగా ల్యాంప్ డాన్స్, కథక్, గోవా మాండో మ్యూజిక్ అండ్ డాన్స్, దేఖ్నీ డాన్స్, ముసల్ ఖేల్, గోమంత్ రంగ్ వంటి గోవా సాంస్కృతిక వారసత్వం చాటే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## మోదీ సుపరిపాలనతో రాష్ట్రంలో సంక్షేమం

- ఏలూరు బహిరంగ సభలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు



ఏలూరు (టూటౌన్): తొమ్మిదేళ్ల ప్రధాని మోదీ సుపరిపాలన కారణంగానే రాష్ట్రంలో సంక్షేమం అమలవుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏలూరులోని రామకోటి ప్రాంగణంలో ఆదివారం బీజేపీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి సోము వీర్రాజు మాట్లాడుతూ తొమ్మిదేళ్ల ప్రధాని మోదీ పాలనపై 13 రకాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు చెప్పారు. రాష్ట్రంలోని 25 జిల్లాల్లో 25 బహిరంగ సభలు నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా ఒక్క ఆదివారం రోజునే రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో బహిరంగ సభలు నిర్వహించినట్టు చెప్పారు. రాష్ట్రం ఇసుక, మట్టి దోపిడీలకు నిలయంగా మారిందని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయనేదానికి ఎంపీ భార్య, కొడుకు కిడ్నాప్ ఉదంతమే నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని 90 లక్షల మంది పేదలకు ప్రధాని.. బియ్యం అందిస్తున్నారని చెప్పారు. 60 లక్షల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేశారని, ఉపాధి హామీ పథకంలో ఐదేళ్లలో ఒక్కొక్కరికి రూ.2.50 లక్షలు అందించిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందన్నారు. పోలవరానికి నిధులిచ్చారని చెప్పారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిపై బీజేపీ బహిరంగ చర్చకు సిద్ధంగా ఉందని చెప్పారు. కొద్ది రోజుల్లో బీజేపీ నేతలు ప్రతి గడపకూ వచ్చి తొమ్మిదేళ్ల పాలనపై ప్రజలకు వివరిస్తారని చెప్పారు.

## కౌలు రైతులకు చకచకా కార్డుల పంపిణీ

▶ మొదటి పేజీ తరువాయి

పూర్తి కాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలుదారుల వివరాలను రైతు భరోసా పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో వైఎస్సార్ రైతు భరోసా కింద ఈ ఏడాది తొలివిడత సాయం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### రక్షణ కవచం సీసీఆర్‌సీ చట్టం

రాష్ట్రంలో 76.21 లక్షల మంది రైతులు ఉండగా.. వీరిలో కౌలు రైతులు ఎంతమంది ఉన్నారనే దానిపై వేర్వేరు అంచనాలు ఉన్నాయి. గతంలో కౌలుదారులు రుణాలు, ప్రభుత్వ సంక్షేమ ఫలాల కోసం నానాఅగచాట్లు పడేవారు. వీరికి ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.1.60 లక్షల వరకు పంట రుణం అందించే అవకాశం ఉన్నా.. బ్యాంకులు నిబంధనల పేరుతో మొండిచేయి చూపేవి. ఈ నేపథ్యంలో కౌలుదారులకు మేలు చేయాలన్న సంకల్పంతో 2019లో తెచ్చిన పంట సాగుదారుల హక్కు పత్రాల (సీసీఆర్‌సీ) చట్టంతో 11 నెలల కాల పరిమితితో ప్రభుత్వమే కౌలు కార్డులు జారీ చేస్తోంది. వీటిద్వారా కౌలు రైతులకు నాలుగేళ్లుగా పంట రుణాలతో పాటు వైఎస్సార్ రైతు భరోసా, సున్నా వడ్డీ రాయితీ, పంటల బీమా, పంట నష్టపరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ) వంటి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారు. వీరు పండించిన పంటలను ఈ క్రాప్ ఆధారంగా ఆర్బీకేల ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నారు.

### నూరు శాతం కౌలు కార్డుల జారీ లక్ష్యం

సీసీఆర్‌సీ మేళాలకు మంచి స్పందన వస్తోంది. ఇప్పటికే 1.10 లక్షల మందికి కౌలు కార్డులు జారీ చేశాం. భూయజమానులు సహకరిస్తే మరింత మందికి మేలుచేసే అవకాశం ఉంటుంది. సీసీఆర్‌సీ కార్డుల ఆధారంగా పంట రుణాలతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందచేస్తాం.

– చేవూరు హరికిరణ్, స్పెషల్ కమిషనర్, వ్యవసాయ శాఖ

# మినీ పోర్టులా ఉప్పాడ!

▶ మొదటి పేజీ తరువాయి



చోటు లేకపోవడమే ఇందుకు కారణం. ఇప్పుడు ఈ సమస్యకు రాష్ట్ర ప్రభుత్వం చక్కటి పరిష్కారాన్ని చూపిస్తూ రాష్ట్రంలోనే భారీ ఫిషింగ్ హార్బర్‌ను ఉప్పాడ వద్ద నిర్మిస్తోంది. మిగిలిన హార్బర్లలో సముద్రం నుంచి లోతైన కాలువను తవ్వి అక్కడ బోట్లు నిలుపుకోవడానికి జెట్టీలను నిర్మిస్తుంటే.. ఉప్పాడ వద్ద మాత్రం పోర్టు మాదిరిగానే సముద్ర ఒడ్డుకు ఆనుకునే బోట్లను నిలుపుకునే విధంగా హార్బర్‌ను నిర్మిస్తున్నారు. ఇప్పటికే 55 శాతం పనులు పూర్తి చేసుకున్న ఉప్పాడ ఫిషింగ్ హార్బర్‌ను ఈ సంవత్సరాంతానికి అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే ఉత్తర, దక్షిణ బ్రేక్ వాటర్ పనులు పూర్తి స్థాయిలో పూర్తవగా.. డ్రెడ్జింగ్ పనులు, ఒడ్డున బిల్డింగ్‌ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.



### 2,500 బోట్లు నిలుపుకునేలా..

- ➤ రెండ్రోజుల నుంచి 10 రోజుల వరకు ఏకబిగిన వేట కొనసాగించే విధంగా వివిధ పరిమాణాల బోట్లను నిలుపుకునేందుకు అనువుగా ఈ హార్బర్‌ను తీర్చిదిద్దుతున్నారు.
- ➤ సుమారు 2,500 బోట్లను నిలుపుకునేలా జెట్టీని నిర్మిస్తున్నారు.
- ➤ దాదాపు 58 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ హార్బర్‌లో ఫిషింగ్ హ్యాండ్లింగ్, వేలం కేంద్రం, పది టన్నుల ఐస్ ప్లాంట్, 20 టన్నుల శీతల గిడ్డంగి, పరిపాలన కార్యాలయాలతో పాటు ట్యూనా చేపల కోసం ప్రత్యేకంగా ట్యూనా ఫిష్ హ్యాండ్లింగ్, ప్యాకింగ్ హాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు.
- ➤ ట్యూనా చేపలు పట్టుకునేందుకు వీలుగా తొమ్మిది మీటర్ల నుంచి 24 మీటర్ల వరకు ఉండే లాంగ్‌లైన్ బోట్లను ఇక్కడ నిలుపుకునే అవకాశముంది.
- ➤ ఈ ఫిషింగ్ హార్బర్ ద్వారా ఏటా రూ.859 కోట్ల విలువైన 1,10,600 టన్నుల మత్స్య సంపద వస్తుందని అధికారుల అంచనా. 17,700 మందికి ఉపాధి లభించనుంది.

### హార్బర్ ద్వారా ఫిషింగ్ ఇలా..

| వివరం | బోట్ల రకాలు | | | | |
|---|---|---|---|---|---|
| | 9మీ. మోటార్ బోట్లు | 10మీ.గిల్‌నెట్టర్ | 12మీ.గిల్ నెట్టర్ | 17మీ.ట్రావెలర్ | 24మీ. ట్యూనా లాంగ్‌లైన్ |
| బోట్ల సంఖ్య | 500 | 400 | 1,000 | 350 | 250 |
| ప్రయాణించే రోజులు | 2 | 3 | 6 | 10 | 10 |
| చేపల వేట కొనసాగే రోజులు | 200 | 180 | 180 | 200 | 200 |
| ట్రిప్పుల సంఖ్య | 100 | 60 | 30 | 20 | 20 |
| ట్రిప్పుకు చేపల పరిమాణం | 200 కేజీలు | 400 కేజీలు | 1,333 కేజీలు | 2,400 కేజీలు | 6,000 కేజీలు |
| ఏడాదికి వచ్చే చేపలు | 10వేల టన్నులు | 9,600 టన్నులు | 40 వేల టన్నులు | 21 వేల టన్నులు | 30 వేల టన్నులు |



### పది ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం



రాష్ట్రంలోని మత్స్యకారులు వేట కోసం ఇతర రాష్ట్రాలు, దేశాలు వలస వెళ్లకుండా స్థానికంగానే చేపలు పట్టుకోవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏక కాలంలో 10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని చేపట్టారు. తొలి దశలో చేపట్టిన నాలుగు ఫిషింగ్ హార్బర్లయిన జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడలు ఈ సంవత్సరాంతానికి అందుబాటులోకి తీసుకొస్తున్నాం. సుమారు రూ.3,500 కోట్లకు పైగా నిధులతో 60,858 మత్స్యకార కుటుంబాలకు ప్రయోజనం కలిగేలా వీటిని నిర్మిస్తున్నాం. మినీ పోర్టు తరహాలో వీటి నిర్మాణం చేపట్టడమే కాక వీటిపక్కనే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటుచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

– ప్రవీణ్‌కుమార్, సీఈఓ, ఏపీ మారిటైమ్ బోర్డు

### త్వరలో మంచి రోజులు



ఇప్పటి వరకు బోట్లు నిలుపుకోవడానికే సరైన సదుపాయాల్లేక ఐదారుచోట్ల నిలుపుకునేందుకు నానా అవస్థలు పడుతుండేవాళ్లం. పాదయాత్ర సమయంలో మా పరిస్థితిని వైఎస్ జగన్ దృష్టికి తీసుకొస్తే మినీ ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తామన్నారు. కానీ, ఇప్పుడు ఏకంగా రూ.361 కోట్లతో రాష్ట్రంలోనే అతిపెద్ద హార్బరును మినీపోర్టు స్థాయిలో నిర్మిస్తున్నారు. బోట్లు నిలుపుకోవడం దగ్గర నుంచి రిపేర్లు, డీజిల్, వేలంపాటలు, అమ్మకాలు అన్నీ ఒకేచోట ఉండేలా నిర్మిస్తుండటంతో వ్యయం తగ్గి లాభాలు పెరుగుతాయి. దీని ద్వారా తొండంగి, కొత్తపల్లి, కాకినాడ రూరల్ మండలాలకు చెందిన 50,000 మత్యకార ప్రజలకు ప్రయోజనం లభిస్తుంది. ఈ స్థాయిలో హార్బర్ నిర్మాణ పనులు ఇంత వేగంగా జరుగుతాయని ఎవ్వరూ ఊహించలేదు. మేమంతా సీఎం వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటాం.

– ఎస్. మణికంఠబాబు, సర్పంచ్, అమినాబాద్

## నేటి భవితలో..

- పదితోనే..ఇంటిగ్రేటెడ్ బీటెక్: పదోతరగతి తర్వాత అత్యున్నత ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్యకు మార్గం.. రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్(ఆర్‌జీయూకేటీ). పల్లె ప్రాంతాలకు చెందిన పేద విద్యార్థులు సైతం నాణ్యమైన చదువులు చదవాలనే సమున్నత ఆశయంతో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వై.ఎస్.రాజశేఖరరెడ్డి 2008లో ఈ ట్రిపుల్‌ఐటీలకు అంకురార్పణ చేశారు. అలా ప్రారంభమైన ఈ విద్యాసంస్థలు.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని బాసర, ఆంధ్రప్రదేశ్‌లోని ఆర్కే వ్యాలీ, నూజివీడు, శ్రీకాకుళం, ఒంగోలుల్లోని క్యాంపస్‌ల్లో వేల మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిస్తున్నాయి. రెండు రాష్ట్రాల్లోనూ 2023-24 విద్యాసంవత్సరానికి ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది. ఈ నేపథ్యంలో.. ఆయా క్యాంపస్‌ల్లో సీట్లు, దరఖాస్తుకు అర్హతలు, ప్రవేశ ప్రక్రియ, విద్యావిధానం వివరాలు...
- గ్రూప్స్ ప్రత్యేకం-కరెంట్ అఫైర్స్: సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉపయోగపడేలా.. అంతర్జాతీయం, జాతీయం, రాష్ట్రీయం, వార్తల్లో వ్యక్తులు, ఎకానమీ, సైన్స్ అండ్ టెక్నాలజీ, అవార్డులు, నివేదికలు, క్రీడలు తదితర ముఖ్యాంశాలతో వీక్లీ కరెంట్ అఫైర్స్ రౌండప్..
- విద్య, ఉద్యోగ సమాచారం

నేటి భవిత పేజీ కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

# పాలిటెక్నిక్‌తో.. కొలువు పక్కా!

- ఉన్నత విద్యకు మంచి అవకాశాలు
- దీంతో డిప్లొమా కోర్సులపై విద్యార్థుల మొగ్గు
- వెబ్ ఆప్షన్లకు ముందే బ్రాంచ్‌లపై అవగాహన
- ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు సదస్సులు
- 24 వరకు నిర్వహణ
- రాష్ట్రవ్యాప్తంగా 84 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలు
- అందుబాటులో 17 వేల సీట్లు
- మరో 250కి పైగా ప్రైవేటు కాలేజీలు



విశాఖ విద్య: పదో తరగతి ఉత్తీర్ణత తర్వాత ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి మార్గం వేసే పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల వైపు విద్యార్థులు మొగ్గుచూపుతున్నారు. పదో తరగతి తర్వాత మూడేళ్ల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సు అభ్యసిస్తే చాలు మంచి ఉద్యోగావకాశాలు తలుపు తడుతున్నాయి. అంతేకాకుండా డిప్లొమా పూర్తి చేశాక ఏపీ ఈసెట్ రాసి నేరుగా బీటెక్ సెకండియర్‌లో చేరే అవకాశం కూడా ఉంది. ఈ నేపథ్యంలో ఈ కోర్సులు చదివేవారికి సత్వర ఉపాధి, ఉద్యోగావకాశాలు దక్కేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. 2023-24 విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 34 వేల మందికి పైగా విద్యార్థులు ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రాష్ట్రంలో 84 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో 17 వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రైవేటు యాజమాన్యాల ఆధ్వర్యంలో 250కి పైగా కాలేజీలు ఉన్నాయి. పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్-2023లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కూడా ఇటీవలే పూర్తయింది. విద్యార్థులు కళాశాలల్లో చేరికకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కోరుకున్న కాలేజీలో నచ్చిన బ్రాంచ్ ఎంచుకునేలా సాంకేతిక విద్యాశాఖాధికారులు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో 26 జిల్లాల్లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో ఈ నెల 12 నుంచి సదస్సులు నిర్వహిస్తున్నారు. వీటిని ఈ నెల 24 వరకు నిర్వహించాలని నిర్ణయించారు.

### పాలిటెక్నిక్‌తో దండిగా అవకాశాలు

రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవతో రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు తరలివస్తున్నాయి. పారిశ్రామికీకరణతో భవిష్యత్తులో సాంకేతిక కోర్సులు చేసిన వారికి దండిగా ఉపాధి, ఉద్యోగావకాశాలు దక్కనున్నాయి. మూడేళ్లలోనే చేతికొచ్చే డిప్లొమా సర్టిఫికెట్‌తో ఉపాధి లేదా ఉద్యోగం పొందే వీలు ఉండటం.. అలాగే ఏపీ ఈసెట్ రాసి నేరుగా బీటెక్‌లో సెకండియర్‌లో చేరే అవకాశం ఉండటంతో విద్యార్థులు పాలిటెక్నిక్ కోర్సులపై ఆసక్తి కనబరుస్తున్నారు.

### ప్రభుత్వ కాలేజీల బలోపేతం దిశగా..

పాలిటెక్నిక్ కోర్సులకు డిమాండ్ పెరగడంతో అధికారులు ప్రభుత్వ కాలేజీల్లో నూరు శాతం సీట్లు భర్తీ అయ్యేలా దృష్టి సారించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అర్హులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో ఇస్తుండటంతో గతంలో మూతపడిన కాలేజీలను సైతం ప్రైవేట్ యాజమాన్యాలు మళ్లీ తిరిగి ప్రారంభిస్తున్నాయి. అయితే ఇలాంటి ప్రమాణాలు లేని కళాశాలల్లో విద్యార్థులు చేరకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. అవగాహన సదస్సుల్లో భాగంగా కాలేజీల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ కాలేజీల్లో ఉన్న మౌలిక సౌకర్యాలు, క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వంటి అంశాలపై వివరిస్తున్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో చదివి.. ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను సైతం సదస్సులకు ఆహ్వానించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.

### ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన వసతులు..



ఉన్నత విద్య, ఉద్యోగాల పరంగా మంచి అవకాశాలు ఉండటంతో విద్యార్థులు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వ కాలేజీల్లో మెరుగైన వసతులున్నాయి. క్యాంపస్ ప్లేస్‌మెంట్ల ద్వారా ఉద్యోగాలు కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోంది. అవగాహన సదస్సుల ద్వారా మంచి ఫలితాలు ఉంటాయి.

– డాక్టర్ ఎస్.చంద్రశేఖర్, అధ్యక్షుడు, ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ పాలిటెక్నిక్ టీచర్స్ అసోసియేషన్, విశాఖపట్నం

## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు


బొడ్డవర వద్ద పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

శృంగవరపుకోట/తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తర): కిరండూల్ నుంచి విశాఖకు ఐరన్ ఓర్ లోడుతో వస్తున్న గూడ్స్ రైలు విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం బొడ్డవర వద్ద ఆదివారం సాయంత్రం పట్టాలు తప్పింది. పాయింట్ నంబరు 23ఏ వద్ద కిలోమీటరు 23 నుంచి 29 మధ్య ఆరు బోగీలు పక్కకు ఒరిగాయి. ఇటీవల కొత్తగా వేసిన ట్రాక్‌పై ఈ ప్రమాదం జరిగింది. డౌన్ ట్రైన్ 20 కి.మీ. వేగంతో రావాల్సి ఉండగా ప్రమాద సమయంలో 40 కి.మీ. వేగంతో ఉందని రైల్వే సిబ్బంది తెలిపారు. వాల్తేర్ డివిజన్, డివిజనల్ రైల్వే మేనేజర్ అనూప్ కుమార్ సత్పతి, సీనియర్ అధికారుల బృందం ఘటనా స్థలానికి చేరుకుని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఈ మార్గంలో ప్రయాణించే పలు రైళ్లను సోమ, మంగళవారాల్లో రద్దు చేస్తున్నట్టు వాల్తేర్ డివిజన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఏకే త్రిపాఠి ప్రకటనలో తెలిపారు. జూన్ 19న కిరండూల్‌లో బయల్దేరిన కిరండూల్-విశాఖపట్నం (18513) ఎక్స్‌ప్రెస్, జూన్ 19వ తేదీ విశాఖపట్నంలో బయల్దేరవలసిన విశాఖపట్నం-కిరండూల్ (08551) పాసింజర్ స్పెషల్, జూన్ 20న కిరండూల్‌లో బయల్దేరవలసిన కిరండూల్-విశాఖపట్నం (08552) పాసింజర్ స్పెషల్ రద్దయ్యాయి.



## 3 వేల ఏళ్లయినా 'కత్తి'లా ఉంది!

బెర్లిన్: సుమారు మూడు వేల ఏళ్లనాటి కంచు కత్తి జర్మనీలో తవ్వకాల్లో బయటపడింది. ఇప్పటికీ ఆ కత్తి పదును, మెరుపు ఏమాత్రం తగ్గలేదని పురాతత్వ నిపుణులు తెలిపారు. బవేరియా రాష్ట్రంలోని నోయెర్డ్‌లింజెన్‌లో జరిపిన తవ్వకాల్లో ఇది వెలుగు చూసింది. క్రీస్తుపూర్వం 14వ శతాబ్దం..కంచుయుగం మధ్య కాలం నాటి ముగ్గురు వ్యక్తుల సమాధిలోని అష్టభుజి పట్టీ కలిగిన ఈ కత్తి ఇప్పటికీ కొత్తదిగానే ఉండటం అద్భుతం, అరుదైన విషయమన్నారు. క్రీస్తు పూర్వం 3,300–12,00 సంవత్సరాల మధ్య మానవులు కంచు వాడిన కాలాన్ని చరిత్రకారులు కంచుయుగంగా గుర్తిస్తారు.



## 'బాహుబలి' సమోసా.. తింటే రూ. 71 వేల నజరానా!

మీరట్: బాహుబలి సమోసా..బరువు 12 కిలోలు..అరగంటలో పూర్తిగా తింటే రూ.71 వేల బహుమానం..! ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన కౌశల్ స్వీట్స్ దుకాణం ఈ ఆఫర్‌ను ప్రకటించింది. లాల్‌కుర్తిలోని దుకాణం యజమాని శుభమ్ కౌశల్ ఏమంటున్నారంటే.. 'బర్త్‌డేలప్పుడు కేక్‌కు బదులుగా పెద్ద సమోసాలను కట్ చేయడం ఫ్యాషనైంది. అందుకే 4, 8 కిలోల సమోసాలను తయారు చేశాం. ఇప్పుడు 12 కిలోల సమోసా తయారీకి పూనుకున్నాం 'అన్నారు. 'ఖరీదు రూ.1,500గా నిర్ణయించాం. దీనిని 30 నిమిషాల్లో తిన్న వారికి రూ.71 వేలు ఇస్తామనిప్రకటించాం. ఆర్డర్లు కూడా వస్తున్నాయి' అంటూ ఆనందం వ్యక్తం చేశారు.

ఆకాశహర్మ్యాలకు పారిస్ పెట్టింది పేరు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఈఫిల్ టవర్ దగ్గర్నుంచి ఎన్నో భవంతులు నింగికి నిచ్చెన వేసినట్టుగా ఆకర్షిస్తూ ఉంటాయి. పారిస్ ఇప్పుడు వాటి నిర్మాణానికి బ్రేక్ వేసింది. మొట్టమొదటి ఆకాశాన్నంటే భవనాన్ని నిర్మించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పారిస్ సిటీ కౌన్సిల్ ఈ నిర్ణయం తీసుకుంది. ఆకాశాన్నంటే భవన నిర్మాణాలు ఇంకా కొన సాగితే పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇకపై సాధారణ భవనాలదే భవిష్యత్ అన్నది పర్యావరణ వేత్తల మాట.

### ఎత్తయిన భవన నిర్మాణాలకు పారిస్ బ్రేక్




# ఆకాశానికి నిచ్చెనలు వద్దు

ప్రపంచ పర్యాటక స్వర్గధామం పారిస్. ఫ్యాషన్లకు పుట్టినిల్లయిన ఈ సుందర నగరాన్ని చూసేందుకు ప్రపంచవ్యాప్తంగా ప్రతీ ఏడాది కోట్లాదిమంది విదేశీయులు తరలివస్తుంటారు. ఈఫిల్ టవర్, మోపానాసే టవర్, లౌవ్రే పిరమిడ్ వంటి ఆకాశహర్మ్యాలను సంభ్రమాశ్చర్యాలతో చూస్తుంటారు. అంతస్తుల మీద అంతస్తులు నింగికి నిచ్చెనలా వేసుకుంటూ నిర్మించిన భవనాల అందాలు వర్ణించ వీల్లేదు.330 మీటర్ల ఎత్తైన ఈఫిల్ టవర్ , 210 మీటర్ల ఎత్తయిన మోపానాస్ టవర్ (689 అడుగులు) పారిస్‌కున్న సిటీ ఆఫ్ లైట్స్‌కి ప్రత్యామ్నాయంగా నిలిచాయి. పారిస్‌లో ఎత్తైన భవన నిర్మాణాలు మనకి ఇక కనిపించవు. వాటి నిర్మాణంపై పారిస్ నగర కౌన్సిల్ నిషేధం విధించింది. స్థానికంగా పర్యావరణాన్ని కాపాడుకోవడానికి కొత్తగా నిర్మించే భవనాలేవైనా 12 అంతస్తులు లేదంటే 37 మీటర్లకు మించకూడదని ఆంక్షలు విధించింది. ఇటీవల కాలంలో అంతటి అందాల నగరం మురికి కూపంలా మారిపోయింది. పారిస్‌కు తిరిగి పూర్వ వైభవం కల్పించాలంటే కాలుష్య కారకమైన ఆకాశహర్మ్యాల నిర్మాణాన్ని నిలిపివేశారు. 18వ శతాబ్దంలో పారిస్ అంటే చిన్న చిన్న ఇళ్లతో చూడముచ్చటగా ఉండేది. ఆ దేశ మొట్ట మొదటి అధ్యక్షుడు నెపోలియన్ –3 రాజధానిపై ఎన్నో కలలు కన్నారు. ఆధునిక, చైతన్యవంతమైన నగరంగా పారిస్‌ను రూపొందించడానికి ప్రత్యేకంగా కొందరు ఇంజనీర్లను నియమించారు. చిన్న చిన్న భవనాలు, ఉద్యాన వనాలు అండర్ డ్రైనేజీ వంటి వ్యవస్థలతో పారిస్ అత్యంత పరిశుభ్రంగా పచ్చదనంతో అలరారేలా మారింది. ఆరు అంతస్తుల రాతి నిర్మాణాలు చూడడానికి అందంగా , నివాస యోగ్యంగా ఉండేవి. ఈఫిల్ టవర్ మినహాయించి మరో ఎత్తైన భవనం లేదనే చెప్పాలి. రెండో ప్రపంచ యుద్ధంలో నగరం చాలా వరకు ధ్వంసం కావడంతో ఆ శిథిలాల నుంచి ఇప్పుడు మనం దరం చూస్తున్న సరికొత్త పారిస్ నగరం పుట్టింది. అప్పటికే ఆకాశాన్నంటే భవంతులతో అందరినీ ఆకట్టుకుంటున్న న్యూయార్క్, లండన్ వంటి నగరాల బాటలో పారిస్ నడిచింది. 40 అంతస్తులు, 50 అంతస్తులు, 59 అంతస్తులు ఇలా కట్టుకుంటూ వెళ్లిపోయింది. 1973లో తొలిసారిగా అత్యంత ఎత్తైన మోపానాస్ టవర్ నిర్మాణం జరిగింది. సరిగ్గా 50 ఏళ్ల తర్వాత ఓల్డ్ ఈజ్ గోల్డ్ అన్న సామెతలా మళ్లీ ఆ నాటి నిర్మాణాల వైపు చూస్తోంది.

### ప్రజలకి తగ్గిన మోజు

రానురాను ప్రజలకీ ఈ హంగు ఆర్భాటాల్లాంటి భవనాలపై మోజు తగ్గింది. మళ్లీ రెండో ప్రపంచ యుద్ధానికి ముందు నాటి పారిస్‌గా మారిపోవాలని వారు కోరుకుంటున్నారు. పైగా అన్నేసి అంతస్తులున్న భవనాల్లో నివాసం మా వల్ల కాదంటూ ఒక దండం పెట్టేస్తున్నారు. ఒకప్పుడు 50 అంతస్తుల భవనం నిర్మిస్తే పై అంతస్తులో నివాసం కోసం ప్రజలు పోటీ పడేవారు. కానీ ఇప్పుడు వాటికి డిమాండ్ బాగా తగ్గిపోయింది. దీనికి పలు కారణాలున్నాయి. పై అంతస్తుల్లో ఉండే వారిలో ఒంటరితనం వెంటాడుతోంది. సమూహం నుంచి దూరంగా ఉన్న భావన పెరిగిపోయి మానసిక సమస్యలు తలెత్తుతున్నాయి. అంత ఎత్తు నుంచి కిందకి రావడమే ఒక ప్రహసనంగా మారుతోంది. దీంతో నాలుగ్గోడల మధ్య అధికంగా కాలక్షేపం చేయడంతో శారీరక, మానసిక సమస్యలు వెంటాడుతున్నాయి. అందుకే ప్రజలు కూడా ఎత్తైన భవనాల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు.

### పర్యావరణానికీ దెబ్బే



అతి పెద్ద అంతస్తులు పర్యావరణానికి కూడా హానికరంగా మారుతున్నాయి. ఇంధనం వినియోగం విపరీతంగా ఉంటుంది. సాధారణ భవనంలో ప్రతీ చదరపు మీటర్‌కి ఖర్చు అయ్యే ఇంధనానికి ఆకాశహర్మ్యాలలో రెట్టింపు ఖర్చు అవుతుంది. కాలుష్యం 145% అధికంగా విడుదల అవుతుంది. పై అంతస్తులకి నీళ్లు పంప్ చెయ్యడానికి అధికంగా విద్యుత్ వినియోగించాలి. భవనాల నిర్వహణ ఖర్చు కూడా తడిసిమోపెడవుతోంది. ఈ భవన నిర్మాణాలతో ఇంధనం 48% , కర్బన ఉద్గారాలు విడుదల 45% , వ్యర్థాలు 25% వస్తూ ఉంటే నీటి వినియోగం 15% ఉంటోంది. భావితరాలు వినియోగించాల్సిన సహజ వనరుల్ని ఇప్పుడే మనం ఖర్చు చేసేయడంపై పర్యావరణవేత్తల్లో ఆందోళన కూడా నెలకొంది.అందుకే ఇక భవిష్యత్ అంతా సాధారణ భవనాలదేనని పర్యావరణవేత్తలు కూడా అభిప్రాయపడుతున్నారు. చైనా కూడా పారిస్ బాటలోనే నడుస్తూ ఎత్తయిన భవన నిర్మాణాలను నిలిపివేసింది. గ్లోబల్ వార్మింగ్ ఇంకా పెరుగుతూ ఉంటే ఇతర దేశాల్లో అతి పెద్ద నగరాలు కూడా పారిస్ బాటలో నడవక తప్పదు.

-సాక్షి, నేషనల్ డెస్క్

## భోజనానికి సగటున 96 నిమిషాలు!

- ఉద్యోగం, ఉపాధికి వారానికి 41 గంటలు వెచ్చిస్తున్న జనం



ఆధునిక యుగంలో మనిషి జీవితం యాంత్రికంగా మారిపోతోంది. పొద్దున నిద్ర నుంచి లేచింది మొదలు రాత్రి మళ్లీ పడకపైకి చేరేదాకా అంతా రొటీన్‌గా సాగిపోతోంది. పల్లె జీవితానికి, నగర జీవితానికి కొంత వ్యత్యాసం ఉంటోంది. పల్లె అయినా, నగరమైనా తినడం, పని చేయడం, నిద్రపోవడం.. ఇదే చక్రం పునరావృతం అవుతోంది. ప్రపంచవ్యాప్తంగా మనుషుల సగటు జీవితం ఎలా సాగుతోందన్న దానిపై కెనడాలోని మెక్‌గిల్ యూనివర్సిటీ పరిశోధకులు ఆసక్తికరమైన అధ్యయనం నిర్వహించారు. ప్రజల రోజువారీ జీవితం ఎలా ఉంటోంది? ఏ పనికి ఎంత సమయం కేటాయిస్తున్నారు? అనేది నిశితంగా పరిశీలించారు. ఇందుకోసం 58 దేశాల్లో వివిధ జాతీయ సర్వేల గణాంకాలను క్రోడీకరించారు. ప్రపంచ జనాభాలో 60 శాతం ఈ అధ్యయనం పరిధిలోకి వచ్చారు. అధ్యయనంలో ఏం తేలిందంటే..

- ఉద్యోగం, ఉపాధి కోసం మనుషులు వారానికి సగటున 41 గంటలు వెచ్చిస్తున్నారు.
- ఇంట్లో పరిశుభ్రతకు 2.5 గంటలు, తోట పనులు, ఇతర వ్యక్తిగత పనులకు 3.4 గంటలు వెచ్చిస్తున్నారు.
- స్నేహితులతో బయట ఆనందంగా గడపడానికి, టీవీ వీక్షించడానికి, ఆటలు ఆడడానికి సగటున 6.5 గంటలు వెచ్చిస్తున్నట్లు తమ అధ్యయనంలో వెల్లడయ్యిందని పరిశోధకుడు ఎరిక్ గాల్‌బ్రెయిత్ చెప్పారు.
- గిన్నెలు కడుక్కోవడం, వంట చేసుకోవడం, టేబుళ్లు శుభ్రం చేసుకోవడానికి జనం 55 నిమిషాలు ఖర్చు చేస్తున్నారు.
- భోజనం చేయడానికి 96 నిమిషాలు(1.6 గంటలు) వెచ్చిస్తున్నారు.
- చేపలు పట్టడం, పంటల సాగు, ఇతర వ్యవసాయ సంబంధిత పనులకు 52 నిమిషాల (0.9 గంటలు) సమయం ఖర్చవుతోంది.
- స్నానం, ఆరోగ్య సంరక్షణ వంటి పనుల్లో 2.5 గంటలు గడుపుతున్నారు.
- సర్వేలో చిన్న పిల్లలను కూడా చేర్చడంతో కొన్ని పనులకు పట్టే సమయం అధికంగా ఉన్నట్లు కనిపిస్తుందని అధ్యయనకర్తలు వెల్లడించారు.
- నిద్ర కోసం వెచ్చిస్తున్న సమయం 9 గంటలు కాగా, ఇందులో పిల్లల నిద్ర 11 గంటలు, పెద్దల నిద్ర 7.5 గంటలుగా ఉంది.
- కొన్ని విషయాల్లో దేశాల మధ్య చాలా వ్యత్యాసం కనిపిస్తోంది. మతపరమైన ప్రార్థనలు, పూజలకు నిత్యం 12 నిమిషాలు వెచ్చిస్తుండగా, కొన్ని దేశాల్లో ఈ సమయం మరింత ఎక్కువగా ఉంటోంది.
- వివిధ దేశాల నడుమ ఆదాయంలో తేడాలు, సాంస్కృతిక వ్యత్యాసాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. అలాగే ఆయా దేశాల్లో వివిధ పనులకు ప్రజలు వెచ్చించే సమయాల్లోనూ తేడాలు ఉంటాయని పరిశోధకులు వెల్లడించారు.
- ఉదాహరణకు సంపన్న దేశాలతో పోలిస్తే పేద దేశాల్లో వ్యవసాయం కోసం వెచ్చించే సమయం అధికం.
- ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రయాణించే సమయం విషయంలో దేశాల మధ్య పెద్దగా తేడాలు లేవని గుర్తించారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

## 18 దేశాల్లో పేదల ఆకలి తీర్చిన భారత్

ఐఎఫ్ఏడీ అధ్యక్షుడు అల్వారో లారియో



న్యూఢిల్లీ: ప్రపంచ ఆహార వ్యవస్థల్లో సానుకూల మార్పులు తీసుకురాగల సామర్థ్యం భారత్‌కు ఉందని ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగమైన అంతర్జాతీయ వ్యవసాయ అభివృద్ధి నిధి(ఐఎఫ్ఏడీ) అధ్యక్షుడు అల్వారో లారియో ప్రశంసించారు. జీ20 దేశాల వ్యవసాయ శాఖ మంత్రుల సదస్సులో పాల్గొనేందుకు భారత్‌కు వచ్చిన ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. గత ఏడాది ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాల్లో ఆహార కొరత ఏర్పడిందని గుర్తుచేశారు. అలాంటి సమయంలో 18 దేశాలకు భారత్ 10.8 లక్షల టన్నుల గోధుమలను ఎగుమతి చేసిందని, పేద ప్రజల ఆకలి తీర్చిందని కొనియాడారు. ఇటీవలి కాలంలో తృణధాన్యాల సాగుకు భారత్ అధిక ప్రాధాన్యం వేస్తుండడం ప్రశంసనీయమని చెప్పారు. ఆహార ఉత్పత్తి విషయంలో భారత్ ప్రాధాన్యతలు, ఐక్యరాజ్యసమితి ప్రాధాన్యతలను పోలి ఉన్నాయని పేర్కొన్నారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో భారత్ సాధించిన నైపుణ్యం 'గ్లోబల్ సౌత్'లోని ఇతర దేశాలకు సైతం ఉపకరిస్తుందని అల్వారో లారియో వివరించారు. వాతావరణ మార్పులు విపరీత ప్రభావం చూపిస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో తృణధాన్యాల సాగు చేపట్టడం రైతులకు లాభదాయకమని సూచించారు. కరువులను తట్టుకొనే శక్తి తృణధాన్యాలకు ఉందన్నారు. పేదలకు పౌష్టికాహారం అందించాలంటే తృణధాన్యాలతోనే సాధ్యమని స్పష్టం చేశారు.

## యువత ఆశల్ని కేంద్రం చిదిమేసింది

- పీఎస్‌యూల్లో రెండు లక్షల ఉద్యోగాలు గల్లంతు
- వాటిని ప్రైవేట్ పరం చేసేందుకు ప్రయత్నాలు
- కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ధ్వజం

న్యూఢిల్లీ: పెట్టుబడిదారులైన కొందరు మిత్రుల కోసం కేంద్ర ప్రభుత్వం లక్షలాది మంది యువత ఆశల్ని చిదిమేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. రెండేళ్ల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థ(పీఎస్‌యూ)ల్లోని 2 లక్షల ఉద్యోగాలను లేకుండా చేసిందని విమర్శించారు. దేశంలో నిరుద్యోగిత రికార్డు స్థాయికి చేరుకుందని తెలిపారు. దేశానికి గర్వకారణమైన ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగం సంపాదించడం ప్రతి నిరుద్యోగ యువతకు కల..అలాంటి వాటిని ప్రభుత్వం వదిలేసిందన్నారు. రాహుల్ గాంధీ ఆదివారం ఈ మేరకు పలు ట్వీట్లు చేశారు. '2014లో పీఎస్‌యూల్లో 16.9 లక్షల ఉద్యోగాలుండగా 2022 వచ్చే సరికి వాటి సంఖ్య 14.9 లక్షలకు పడిపోయింది.



బీఎస్ఎన్ఎల్‌లో 1,81,127 ఉద్యోగాలు, సెయిల్‌లో 61,928, ఎంటీఎన్ఎల్‌లో 34,997, ఎస్ఈసీఎల్‌లో 29,140, ఎఫ్‌సీఐలో 28,063, ఓఎన్జీసీలో 21,120 ఉద్యోగాలు తగ్గిపోయాయి. అభివృద్ధి చెందుతున్న దేశంలో ఉద్యోగిత పడిపోతుందా?'అని ఆయన ప్రశ్నించారు. ఏడాదికి రెండు కోట్ల మందికి ఉద్యోగాలిస్తామంటూ తప్పుడు వాగ్దానాలు చేసిన ప్రభుత్వం.. ఉద్యోగాల కల్పనను మరిచిపోయి 2 లక్షల ఉద్యోగాలను లేకుండా చేసిందన్నారు. ఇదే సమయంలో పీఎస్‌యూల్లో కాంట్రాక్టు నియామకాలు పెరిగిపోయాయి. ఇలా కాంట్రాక్టు ఉద్యోగాలకు ప్రాధాన్యం ఇవ్వడం రిజర్వేషన్ హక్కును లాగేసుకోవడం కాదా? ఇది ఈ సంస్థలను ప్రైవేట్‌పరం చేసే కుట్ర కాదా?'అని రాహుల్ ప్రశ్నించారు. ఒక వైపు పారిశ్రామిక వేత్తల రుణాల మాఫీ, మరోవైపు పీఎస్‌యూల్లో ప్రభుత్వ ఉద్యోగాల తొలగింపు! అమృత్‌కాల్ అంటే ఇదేనా'అని ప్రభుత్వాన్ని నిలదీశారు.

## వడగాడ్పులకు 100 మంది బలి!

- యూపీ, బిహార్‌ల్లో 98 మరణాలు నమోదు
- ఉత్తరాదిన కొనసాగుతున్న ఉష్ణోగ్రతలు

బలియా/పట్నా: ఉత్తరాదిన కొనసాగుతున్న అత్యధిక ఉష్ణోగ్రతలు, వడగాలులతో జనం పిట్టల్లా రాలుతున్నారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో మూడు రోజుల్లోనే 100 మంది వరకు ప్రజలు చనిపోయారు. భరించలేని ఎండలు, వడగాడ్పులకు తాళలేక యూపీలో 54, బిహార్‌లో 44 మరణాలు నమోదయ్యాయి. ఈ నెల 15, 16, 17 తేదీల్లో యూపీలోని బలియా ఆస్పత్రిలో చేరిన సుమారు 400 మంది జ్వర బాధితుల్లో 54 మంది వివిధ కారణాలతో చనిపోయారని అధికారులు తెలిపారు. ఎండలు విపరీతంగా ఉండడంతో ప్రజలు వివిధ ఆరోగ్య సమస్యలకు గురై ఆస్పత్రికి వస్తున్నారని బలియా ప్రధాన వైద్యాధికారి(సీఎంవో) డాక్టర్ జయంత్ కుమార్ తెలిపారు. మొత్తం 54 మందిలో 40 శాతం మంది జ్వరంతో, 60 శాతం మంది ఇతర వ్యాధులతో చనిపోయారని డాక్టర్ కుమార్ చెప్పారు. ఎక్కువ మంది 60 ఏళ్లకు పైబడిన వారేనన్నారు. మరణాలకు కచ్చితమైన కారణాలను కనుగొనేందుకు లక్నో నుంచి వైద్య బృందాలను పంపించింది. బల్లియా జిల్లా ఆస్పత్రిలో మరిన్ని ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను ఏర్పాటు చేశారు. వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది సంఖ్యను కూడా పెంచామని అధికారులు తెలిపారు.

ఆజంగఢ్ డివిజన్ ఆరోగ్య శాఖ అదనపు డైరెక్టర్ ఓపీ తివారీ శనివారం మీడియాతో మాట్లాడుతూ..లక్నో నుంచి రానున్న ఆరోగ్య శాఖ బృందం బల్లియాకు వచ్చి పరీక్షలు నిర్వహిస్తుందని, మరణాలకు కారణాలను నిర్ధారిస్తామని చెప్పారు. బహుశా గుర్తించని ఏదో ఒక వ్యాధి మరణాలకు కారణమై ఉండొచ్చు,



బలియాలో ఓ ఆస్పత్రి ఎదుటే బాధితురాలికి చికిత్స

ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు కూడా ఎక్కువగానే ఉంటున్నాయి. వేసవి, శీతాకాలాల్లో డయాబెటిక్ రోగులతోపాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, రక్తపోటు ఉన్నవారిలో మరణాల రేటు సాధారణంగా ఎక్కువగా ఉంటుంది'అని తివారీ చెప్పారు. శుక్రవారం బలియాలో 42.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైందని ఐఎండీ తెలిపింది. సాధారణం కంటే ఇది 4.7 డిగ్రీలు ఎక్కువని పేర్కొంది.

**సీఎంఎస్ తొలగింపు**

బలియా జిల్లా ఆస్పత్రి చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్(సీఎంఎస్) డాక్టర్ దివాకర్ సింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. ఆస్పత్రిలో మరణాలకు కారణాలపై నిర్లక్ష్యపూరితంగా వ్యాఖ్యలు చేశారంటూ ఆజంగఢ్‌కు బదిలీ చేసింది. డాక్టర్ ఎస్‌కే యాదవ్‌కు సీఎంఎస్ బాధ్యతలను అప్పగించింది. ఆయన మీడియాతో మాట్లాడుతూ..నిత్యం 125 నుంచి 135 మంది రోగులు ఆస్పత్రిలో చేరుతున్నారని తెలిపారు. 15న 23 మంది, 16న 20 మంది, 17న 11మంది వేర్వేరు కారణాలతో చనిపోయినట్లు తెలిపారు.

**బిహార్‌లో 44 మంది..**

బిహార్‌లోనూ ఎండలు మండిపోతున్నాయి. గత 24 గంటల్లో తీవ్ర వడగాల్పుల కారణంగా 44 మంది చనిపోయారు. వీరిలో ఒక్క పట్నాలోనే 35 మంది ప్రాణాలు కోల్పోయారు. పట్నా మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో వంద మంది వరకు వడదెబ్బ బాధితులు చేరినట్లు అధికారులు తెలిపారు. ఎండలకు తోడు రాష్ట్రంలోని 18 ప్రాంతాల్లో తీవ్రమైన వడగాడ్పులు, నాలుగు చోట్ల వడగాడ్పులు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయని అధికారులు తెలిపారు. షేక్‌పురాలో అత్యధికంగా 44.2 డిగ్రీలు, పట్నాలో 43.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ప్రభుత్వం పాఠశాలలు, అంగన్‌వాడీలకు వేసవి సెలవులను 24 వరకు పొడిగించింది.

## లండన్‌లో కత్తిపోట్లతో భారతీయుడు దుర్మరణం



లండన్: దక్షిణ లండన్‌లో భారతీయుడు ఒకరు వ్యక్తి కత్తిపోట్లకు గురై మరణించాడు. కేరళకు చెందిన అరవింద్ శశికుమార్ (38)ను సౌత్‌వార్క్‌లో ఆయన నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో కత్తితో పొడిచారు. తీవ్ర గాయాలతో పడి ఉన్న శశికుమార్ ఆస్పత్రికి తరలించే లోపు మరణించినట్టు పోలీసులు తెలిపారు. సల్మాన్ సలీమ్ (25) అనే అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన తేజస్విని రెడ్డిని కత్తితో పొడిచి చంపిన మూడు రోజుల్లోనే మరొక భారతీయుడు అదే విధంగా మరణించడం ఆందోళన కలిగిస్తోంది.

## ఖుష్బూపై వ్యాఖ్యలు.. డీఎంకే నేత అరెస్ట్

చెన్నై: సినీ నటి, తమిళనాడు బీజేపీ నేత, జాతీయ మహిళా కమిషన్(ఎన్‌సీడబ్ల్యూ) సభ్యురాలు ఖుష్బూ సుందర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికార డీఎంకే నాయకుడు శివాజీ కృష్ణమూర్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద కేసు పెట్టారు. ఆదివారం ఆయనను అరెస్టు చేశారు. శివాజీ కృష్ణమూర్తిని తమ పార్టీ నుంచి బహిష్కరించినట్లు డీఎంకే ప్రకటించింది.

## గీతా ప్రెస్‌కు గాంధీ శాంతి బహుమతి




న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో ఉన్న ప్రఖ్యాత గీతా ప్రెస్‌కు ప్రతిష్టాత్మక గాంధీ శాంతి బహుమతి–2021ను ప్రకటించారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని జ్యూరీ ఈ మేరకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సాంస్కృతి శాఖ తెలిపింది. అహింస, ఇతర గాంధేయ మార్గాల్లో సమాజంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ పరివర్తన కోసం చేసిన కృషికి గాను గీతా ప్రెస్‌కు ఈ బహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలియజేసింది. గాంధీ శాంతి బహుమతి విజేతకు రూ.కోటి నగదు, జ్ఞాపిక, సంప్రదాయ హస్తకళ లేదా చేనేత వస్త్రం అందజేస్తారు. ఈ బహుమతిని 2020లో బంగ్లాదేశ్‌కు చెందిన బంగబంధు షేక్ ముజీబుర్ రెహ్మాన్‌కు ప్రకటించారు. గోరఖ్‌పూర్‌లో గీతా ప్రెస్‌ను 1923లో స్థాపించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రచురణ సంస్థల్లో ఒకటిగా ప్రఖ్యాతిగాంచింది. 14 భాషల్లో 41.7 కోట్లకుపైగా పుస్తకాలను ప్రచురించింది. వీటిలో 16.21 కోట్ల భగవద్గీత గ్రంథాలు ఉన్నాయి. గీతా ప్రెస్‌కు అవార్డు రావడంపై ప్రధాని హర్షం వ్యక్తంచేశారు.

## భారత సంతతి వ్యక్తికి ఏడేళ్ల ఖైదు



లండన్: యూకేలో మద్యం మత్తులో ఉన్న మహిళపై అత్యాచారం చేసినందుకు గాను భారతీయ సంతతికి చెందిన విద్యార్థికి ఏడేళ్ల కారాగార శిక్ష పడింది. వేల్స్‌లోని కార్డిఫ్‌లో ఒక మహిళపై అత్యాచారం చేసినట్టుగా ప్రీత్ వికల్ (20) అనే విద్యార్థి అంగీకరించడంతో న్యాయస్థానం అతనికి ఆరేళ్ల తొమ్మిది నెలల ఖైదు విధించింది. గత ఏడాది జూన్ 4న ప్రీత్ వికల్ ఒక మహిళని తన భుజాలపై మోసుకుంటూ ఇంట్లోకి తీసుకువెళ్లిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డయ్యాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో బాధితురాలితో ప్రీత్ జరిపిన చాటింగ్ ద్వారా అతనిని గుర్తించి అరెస్ట్ చేశారు. ప్రీత్ నేరం అంగీకరించడంతో న్యాయమూర్తి అతనికి శిక్ష ఖరారు చేశారు.

## అమెరికాలో కాల్పుల ఘటనలు.. నలుగురు మృతి

వాషింగ్టన్: అమెరికాలో 24 గంటల వ్యవధిలో జరిగిన కాల్పుల ఘటనల్లో నలుగురు మృతి చెందగా 33 మంది గాయపడ్డారు. షికాగోకు 32 కిలోమీటర్ల దూరంలో ఉన్న విల్లోబ్రూక్ పట్టణంలోని షాపింగ్ మాల్ ఎదుట ఆదివారం ఉదయం జరిగిన కాల్పుల్లో ఒకరు చనిపోయారు. కనీసం 20 మంది గాయపడ్డారు. వాషింగ్టన్‌లోని గోర్జ్ ఆంఫిథియేటర్ వెలుపల మ్యూజిక్ ఫెస్టివల్‌లో జరిగిన తుపాకీ కాల్పుల్లో ఇద్దరు చనిపోగా ముగ్గురు గాయాలపాలయ్యారు. మిస్సోరిలోని సెంట్ లూయిస్‌లో శనివారం అర్ధరాత్రి జరిగిన కాల్పుల్లో ఒక మైనర్ చనిపోగా, మరో 10 మంది మైనర్లు గాయపడ్డారు.

## అయిదేళ్ల తర్వాత బీజింగ్‌కు బ్లింకెన్

చైనా విదేశాంగ మంత్రితో కీలక చర్చలు



బీజింగ్: అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఆదివారం ఉదయం చైనా రాజధాని బీజింగ్‌కు చేరుకున్నారు. చైనా విదేశాంగ మంత్రి క్విన్ గాంగ్‌తో ఆయన భేటీ అయ్యారు. తైవాన్ అంశం, ఉక్రెయిన్ యుద్ధం తదితర కీలక అంశాలపై వారు చర్చలు జరిపారు. అనంతరం అధికార విందులో పాల్గొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్లింకెన్ అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను కూడా కలుస్తారని సమాచారం. రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్న సమయంలో బ్లింకెన్ చేపట్టిన ఈ పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సాధారణ సంబంధాలపై ఇరుపక్షాలు ఆసక్తితో ఉన్నప్పటికీ, బ్లింకెన్ పర్యటనతో కీలక పరిణామాలకు అవకాశాలు తక్కువని 'సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' వ్యాఖ్యానించడం గమనార్హం.

అమెరికాలో ప్రవాస భారతీయులతో

## మోదీ సమావేశం కుదింపు

న్యూయార్క్: ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో ప్రవాస భారతీయులతో సమావేశాన్ని కుదించారు. క్షణం తీరిక లేకుండా ప్రధాని షెడ్యూల్ ఉండడంతో ప్రవాస భారతీయుల్లో అత్యంత ముఖ్యులతో వాషింగ్టన్‌లో చిన్న సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. దీనికి వెయ్యి మంది వరకు హాజరయ్యే అవకాశాలున్నాయి. తొలుత షికాగోలో భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేయాలని సన్నాహాలు చేసినప్పటికీ ప్రధాని బిజీ షెడ్యూల్‌తో తగ్గించాల్సి వచ్చిందని ఇండియన్ అమెరికన్ కమ్యూనిటీ ఫౌండేషన్ చైర్మన్ భరత్ బరాయ్ వెల్లడించారు. అధ్యక్షుడు బైడెన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ తొలిసారిగా అధికారిక హోదాలో ఈ నెల 21 నుంచి 24 వరకు అగ్రరాజ్యంలో పర్యటించనున్నారు.

## ఎమర్జెన్సీ.. ఒక చీకటి యుగం

- మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ
- ప్రజాస్వామ్యవాదులపై క్రూరంగా వ్యవహరించారని విమర్శలు



న్యూఢిల్లీ: దేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి యుగం అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.1975 జూన్ 25న అప్పట్లో దేశ ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు ప్రజాస్వామ్యవాదుల్ని అత్యంత క్రూరంగా వేధించారని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి అకృత్యాల వల్ల దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రమాదంలో పడతాయని ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆందోళన వ్యక్తం చేశారు. 'మన దేశంలో రాజ్యాంగమే అత్యుత్తమం. ప్రజాస్వామ్య విలువలున్న ఈ దేశంలో జూన్ 25ని ఎప్పటికీ మర్చిపోలేము. అది దేశ చరిత్రలో ఒక చీకటి యుగం'' అని ప్రధాని అన్నారు. కొద్ది రోజుల క్రితం ఎమర్జెన్సీపై రాసిన టార్చర్ ఆఫ్ పొలిటికల్ ప్రిజనర్స్ ఇన్ ఇండియా అనే పుస్తకం గురించి తెలుసుకున్నానని తెలిపారు. అందులో ఎన్నో కేస్ స్టడీల్లో ఇందిర ప్రభుత్వం ఎంత క్రూరంగా వ్యవహరించిందో తెలుస్తుందన్నారు. ప్రతీ నెల చివరి ఆదివారం జరగాల్సిన మన్‌కీ బాత్ ప్రధాని అమెరికా పర్యటనతో ముందే ప్రసారమైంది.

**యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి**

ఈ నెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని మోదీ ప్రతీ ఒక్కరూ యోగాని జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతీ రోజూ యోగా చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ ఏడాది యోగా దినోత్సవం రోజు యూఎన్ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనే అరుదైన అవకాశం వచ్చిందని ప్రధాని చెప్పారు. తుపాన్లను సమర్థంగా ఎదుర్కొనే స్థాయికి మనం చేరుకున్నామని ప్రధాని చెప్పారు. గుజరాత్‌లో బిపర్‌జోయ్ తుపాన్ బీభత్సం నుంచి కచ్ ప్రజలు వేగంగా కోలుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## కరువు ముంగిట ఉ.కొరియా

న్యూఢిల్లీ: ప్రపంచ దేశాల ఆంక్షలతో ఒంటరిగా మారిన ఉత్తరకొరియాలో కరువు రాజ్యమేలుతోంది. 1990ల నాటి కరువు కంటే తీవ్ర పరిస్థితులు అక్కడ కొనసాగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అప్పట్లో సుమారు 30 లక్షల మంది ప్రాణాలొదిలారు. దేశంలో పంటల సాగు తగ్గిపోవడంతో ప్రజలకు సరిపోను ఆహార పదార్థాలు లభ్యం కావడం లేదు. సరిహద్దులను పూర్తిగా మూసివేయడంతో పరిస్థితి విషమంగా మారింది. సరిహద్దుల వెంట ఉన్న ప్రాంతాల్లో ఇప్పటికే జనం ఆకలితోచనిపోతున్నట్లు సమాచారం. దేశంలో ఆహార కొరత ఏర్పడిన విషయాన్ని సాక్షాత్తూ అధ్యక్షుడు కిమ్ స్వయంగా అంగీకరించడం గమనార్హం. మరోవైపు, ప్రభుత్వం క్షిపణులు, అణ్వాయుధాల తయారీకి భారీగా ఖర్చు పెడుతోంది.

## క్లుప్తంగా...

### రేపటి నుంచి వర్షాలు

**నైరుతి రుతుపవనాలు రాష్ట్రమంతా విస్తరించే అవకాశం**

**సాక్షి, అమరావతి:** తీవ్రమైన ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు ఈ నెల 20 నుంచి ఉపశమనం లభించనుంది. 20వ తేదీ నుంచి రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రాయలసీమను తాకినా మిగిలిన ప్రాంతాలకు విస్తరించకుండా ఆగిపోయిన రుతుపవనాలు ముందుకు కదిలేందుకు అనువైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. శ్రీహరికోట, పుట్టపర్తి, కర్ణాటకలోని రత్నగిరి, కొప్పల్ ప్రాంతాల్లోనే పది రోజులుగా రుతుపవనాలు కేంద్రీకృతమై ఉన్నాయి. వచ్చే రెండు, మూడు రోజుల్లో ఇవి దక్షిణ ద్వీపకల్ప భారతదేశం, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బిహార్‌లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరిస్తాయని చెబుతున్నారు. అదే క్రమంలో మన రాష్ట్రంలోనూ విస్తరించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అరేబియా సముద్రంలో ఏర్పడిన పెనుతుపాను ప్రభావంతో రుతుపవనాలు బలహీనపడి ముందుకు కదల్లేదు. ఇప్పుడు తుపాను ప్రభావం తగ్గడంతో రుతుపవనాలు విస్తరించేందుకు అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలోనే బంగాళాఖాతంలో దట్టమైన మేఘాలు అలముకుని ఉన్నాయి. వీటి ప్రభావంతో రాయలసీమ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు తగ్గడంతోపాటు అక్కడక్కడా చిరు జల్లులు కూడా కురిశాయి. దీన్నిబట్టి రుతు పవనాలు కదిలి రెండు రోజుల్లో కోస్తా ప్రాంతంలోనూ ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.


### మాజీ ఎమ్మెల్యే తాడ్డి సన్యాసినాయుడు మృతి


సన్యాసినాయుడు (ఫైల్ ఫొటో)

**గజపతినగరం:** విజయనగరం జిల్లా గజపతినగరం మాజీ ఎమ్మెల్యే తాడ్డి సన్యాసినాయుడు (90) విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. ఆయన స్వగ్రామం మెంటాడ మండలంలోని చల్లపేట గ్రామం. తండ్రి తాడ్డి సన్యాసప్పలనాయుడు, తల్లి వరహాలమ్మకు మొదటి సంతానంగా 1934 జూన్ ఒకటో తేదీన సన్యాసినాయుడు జన్మించారు. ఆయన గజపతినగరం నియోజకవర్గం నుంచి 1959లో, 1962లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందారు. రెండుసార్లు సమితి ప్రెసిడెంట్‌గా, ఒకసారి కార్పొరేషన్ చైర్మన్‌గా గెలిచి ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. దివంగత నేత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డితో సన్యాసినాయుడు సన్నిహితంగా మెలిగారు. ఆయన మృతికి ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు సంతాపం తెలిపారు.

### రాష్ట్రం నేరాంధ్రప్రదేశ్‌గా మారింది

**చంద్రబాబు బహిరంగ లేఖ**



**సాక్షి, అమరావతి:** వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్రం నేరాంధ్రప్రదేశ్‌గా మారిందంటూ ప్రతిపక్ష నేత చంద్రబాబు ఆదివారం ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని, ఆస్తులకు రక్షణ లేదని, చట్ట సభల్లో గౌరవం లేదని, రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలో ఒక బాలుడిని అత్యంత పాశవికంగా సజీవ దహనం చేసిన ఘటన తనను కలిచివేసిందని తెలిపారు. దశాబ్దాల పాటు శ్రమించి ప్రజలు సంపాదించుకున్న ఆస్తిని వైఎస్సార్‌సీపీ రాక్షసులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కింది స్థాయి వార్డు మెంబర్ నుంచి రాష్ట్ర మంత్రుల వరకు వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని పేర్కొన్నారు. అధికార పార్టీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ భార్య, కుమారుడు, అతని ఆడిటర్ కిడ్నాప్ ఘటన విశాఖ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిందని తెలిపారు. విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర హోం మంత్రి విశాఖలో పరిస్థితులపై ఆవేదన వ్యక్తం చేసిన 48 గంటల్లోనే పార్లమెంటు సభ్యుడి కుటుంబ సభ్యుల కిడ్నాప్ జరిగిందని, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఇదేనని పేర్కొన్నారు.

### రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

**టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్**



**రాపూరు(తిరుపతి జిల్లా):** పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తామని టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ రైతులకు హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఆదివారం తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం తెగచర్ల గ్రామంలో రైతులతో ముఖాముఖీ నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న సోమశిల స్వర్ణముఖి కెనాల్‌ను పూర్తి చేస్తామని లోకేశ్ అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని తెలిపారు. చుక్కల భూముల సమస్యను పరిష్కరిస్తామని, ప్రతి ఎకరాకు సాగు నీరు, ప్రతి గడపకు తాగు నీరు అందిస్తామని చెప్పారు. విత్తనాలు, పురుగు మందులు సబ్సిడీపై అందిస్తామన్నారు. మామిడి, వరికి గిట్టుబాటు ధర కల్పిస్తామని, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని చెప్పారు. అనంతరం లోకేశ్ పాదయాత్ర రాపూరు మండలం పెనుబర్తి శివార్లలో ఏర్పాటు చేసిన శిబిరం వద్ద ముగిసింది.

# కాటేస్తున్న కాలుష్యం

| ప్రపంచంలో టాప్ 20 నగరాల్లో 14 మనవే | గాలి కాలుష్య నగరాల్లో బివాడీ, ఢిల్లీ, న్యూఢిల్లీ, గ్రేటర్ నోయిడా, పాట్నా | మొదటి స్థానంలో లాహోర్.. రెండో స్థానంలో హటన్ | 2019లో ప్రపంచవ్యాప్తంగా 66.67 లక్షల మంది మృతి | కలుషితమైన గాలిని పీలుస్తున్న 99 శాతం మంది ప్రజలు | ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనంలో వెల్లడి |
|---|---|---|---|---|---|

సాక్షి, అమరావతి


ప్రపంచవ్యాప్తంగా 99 శాతం మంది ప్రజలు కలుషితమైన గాలిని పీలుస్తున్నారు. ఒక్క ఏడాదిలో 66.67 లక్షల మంది శ్వాసకోశ వ్యాధుల బారిన పడి మృత్యువాత పడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా గాలి కాలుష్యం అత్యధికంగా ఉన్న 20 నగరాల్లో మన దేశానికి చెందిన 14 నగరాలు ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదిక వెల్లడించింది. అవన్నీ ఉత్తర భారత దేశ నగరాలే కావడం గమనార్హం. గాలి కాలుష్యంపై డబ్ల్యూహెచ్‌వో 2022లో నిర్వహించిన అధ్యయనంలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. డబ్ల్యూహెచ్‌వో ప్రమాణాల ప్రకారం క్యూబిక్ మీటర్ గాలిలో కలుషిత పదార్థాలు 2.5 మైక్రో గ్రాములకు మించకూడదు. అయితే అన్ని దేశాల్లో గాలిలో కలుషిత పదార్థాల తీవ్రత నిర్దేశించిన ప్రమాణాల కంటే నాలుగైదు రెట్లు అధికంగా ఉన్నట్లు తేలింది. కలుషితమైన గాలిని పీల్చడం వల్ల శ్వాసకోశ వ్యాధుల బారిన పడి తీవ్రమైన రక్తపోటుతో 2019లో ఏకంగా 66.67 లక్షల మంది మరణించినట్లు వెల్లడైంది.

**పట్టణాల్లో ప్రమాదకర స్థాయిలో..**

గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే పట్టణాలు, నగరాల్లో కాలుష్య తీవ్రత అధికంగా ఉంది. ప్రపంచంలో గాలి కాలుష్య తీవ్రత అధికంగా ఉన్న నగరాల్లో పాకిస్తాన్‌లోని లాహోర్ మొదటి స్థానంలో నిలవగా చైనాలోని హటన్ రెండో స్థానంలో ఉంది. రాజస్థాన్ ఆళ్వార్ జిల్లాలోని బివాడీ కాలుష్య తీవ్రత అత్యధికంగా ఉన్న నగరాల్లో మూడో స్థానంలో నిలిచింది. కాలుష్య తీవ్రత ప్రమాదకర స్థాయిలో ఉన్న నగరాల్లో ఢిల్లీ నాలుగో స్థానంలో ఉండగా న్యూఢిల్లీ తొమ్మిదో స్థానంలో ఉంది.

**పరిశ్రమలు, వాహనాల పొగ.. గడ్డి కాల్చివేతతో**

వాహనాల రద్దీ అధికంగా ఉండటం వల్ల వాటి నుంచి వెలువడే పొగ... ప్రమాణాలు పాటించని పరిశ్రమలు... వ్యర్థాలను అడ్డగోలుగా కాల్చేయడం... నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ చేయడం.. పంట కోతల తర్వాత గడ్డిని పొలాల్లోనే కాల్చేయడం వల్ల ఓజోన్ పొరకు తీవ్రనష్టం వాటిల్లుతోంది. కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్ లాంటి విష వాయువుల విడుదలతో గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నట్లు డబ్ల్యూహెచ్‌వో పేర్కొంది.




### పేదలను అణగదొక్కడమే చంద్రబాబు లక్ష్యం

**994వ రోజు రిలే దీక్షల్లో బహుజన నాయకులు**


రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

**తాడికొండ:** రాష్ట్రంలో పేదలను అణగదొక్కడమే లక్ష్యంగా బాబు అండ్ కో దొంగ రాజకీయాలు చేస్తున్నారని బహుజన పరిరక్షణ సమితి నాయకులు మండిపడ్డారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు ఆదివారం నాటికి 994వ రోజుకు చేరాయి. పలువురు మాట్లాడుతూ కులవాదమే అజెండాగా రాష్ట్రంలో రాజకీయాలు చేస్తూ బాబు ఆర్థిక ఉగ్రవాదిగా మారి బహుజనుల హక్కులను అణగదొక్కుతున్నాడనేది బహిరంగ సత్యమని తెలిపారు. ప్రతి పేదవాడికి ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని చూసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తుంటే కులవాదులకు వచ్చిన నష్టం ఏమిటో చెప్పాలన్నారు. విద్య ద్వారానే ఆర్థిక, సామాజిక విప్లవం వస్తుందని గ్రహించిన వైఎస్ జగన్ తీసుకుంటున్న నిర్ణయాలకు రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజల మద్దతు ఉందని తెలిపారు. అయితే బాబు ఆయన ఎల్లో మీడియా మాత్రం విష ప్రచారం చేస్తుండటం సిగ్గుచేటన్నారు. తన సీటు తాను గెలవలేని పవన్ కళ్యాణ్‌తోపాటు వందమంది లోకేశ్‌లు వచ్చినా బహుజనుల విజయాన్ని ఆపలేరని చెప్పారు. ఇప్పటికే రాజధాని ప్రాంతంలో 54 వేల ఇళ్లపట్టాలు సాధించిన తాము త్వరలో మూడు రాజధానుల విషయంలోనూ విజయ బావుటా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు మాదిగాని గురునాథం, నూతక్కి జోషి, పులి దాసు, ఈపూరి ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నుంచే పవన్‌కళ్యాణ్‌కు ముప్పు!

- ఓ కన్నేసి ఉంచు తమ్ముడూ!: డిప్యూటీ సీఎం సత్యనారాయణ
- రంగా హత్య సూత్రధారుల్లో చంద్రబాబు



**తాడేపల్లిగూడెం అర్బన్:** జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తనకు ప్రాణహాని ఉందని ఎందుకన్నారో తెలియదుగానీ అయితే అది చంద్రబాబు నుంచే ఉందని గ్రహించాలని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సూచించారు. 'తమ్ముడూ పవన్.. చంద్రబాబుపై ఓ కన్నేసి ఉంచు! ఆయన్ను ఓ కంట కనిపెడుతూ జాగ్రత్తగా ఉండాలి' అని హెచ్చరించారు. ఆదివారం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. టీడీపీ అధికారంలో ఉండగా పేదల నాయకుడు వంగవీటి మోహన్‌రంగా హత్యకు పన్నాగం పన్నిన వారిలో చంద్రబాబు హస్తం ఉందని చెప్పారు. పవన్ కళ్యాణ్‌కు ఏదైనా జరిగితే ఆ నెపాన్ని వైఎస్సార్‌సీపీ పైకి నెట్టి రాజకీయంగా లబ్ధి పొందేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ పాలిచ్చే ఆవును వదిలేసి తన్నే దున్నపోతు లాంటి చంద్రబాబును విశ్వసిస్తున్నారని వ్యాఖ్యానించారు. పవన్ వెనుక తిరుగుతున్న వారంతా తమ పరిస్థితి కుక్కతోక పట్టుకొని గోదారి ఈదినట్లు అవుతుందని భయపడుతున్నట్లు చెప్పారు.

**పవన్ సీఎం అభ్యర్థి అని ప్రకటిస్తారా?**

స్థిరత్వం లేని మాటలతో ప్రజల్లో చులకన కావద్దని పవన్‌కు మంత్రి సత్యనారాయణ హితవు పలికారు. గతంలో తనకు ముఖ్యమంత్రి అయ్యే సీన్ లేదన్న పవన్ ఇప్పుడు అందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో పవన్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించగలరా? అని చంద్రబాబుకు సవాల్ విసిరారు. మహానాడు అట్టర్ ఫ్లాప్ కావడంతో కాపు సామాజికవర్గం ఓట్ల కోసం పవన్ కళ్యాణ్‌ను పావులా వాడుకుంటున్నారని చెప్పారు. సొంతంగా పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్ 175 నియోజకవర్గాల్లో జనసేన అభ్యర్థులతో పోటీ చేయించాలన్నారు.

**జగన్ పాలనలో ప్రతి ఇంటా సిరులపంట**

సీఎం జగన్ పాలనలో ప్రతి ఇంటా సిరుల పంటగా ఉందని మంత్రి సత్యనారాయణ తెలిపారు. ప్రతి మహిళకూ లక్ష్మీ కటాక్షం లభిస్తోందన్నారు. పది కాలాల పాటు వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే తమ కుటుంబాలు నిలబడతాయని ప్రజలు భావిస్తున్నారన్నారు. పోలవరంలో రివర్స్ టెండర్లతో రూ.1,300 కోట్లు ఆదా చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. టీడీపీ పాలనలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను వెలికితీస్తుంటే శాంతి భద్రతలు లోపించాయంటూ విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ హయాంలోనే దేవాలయాలను కూల్చిన విషయం పవన్‌కళ్యాణ్ తెలుసుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రూ.281 కోట్లతో 250 దేవాలయాల పునర్నిర్మాణంతోపాటు 5,000 దేవాలయాల్లో నిత్య ధూపదీప నైవేద్యాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా మరో 2,000 ఆలయాలను నిర్మిస్తున్నామన్నారు.

# వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీపై హత్యాయత్నం

- కత్తులు, రాడ్‌లతో ఇంటిపైకి వచ్చిన దుండగులు
- పట్టుబడ్డ బౌన్సర్ హేమంత్
- తిరుపతి జిల్లాలో ఘటన


కర్రలు, కత్తితో దొరికిన బౌన్సర్ హేమంత్

**తిరుపతి రూరల్:** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఎ. రంగంపేట వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యుడు బోస్‌చంద్రారెడ్డిపై శనివారం రాత్రి కొందరు దుండగులు హత్యాయత్నానికి ప్రయత్నించారు. ఎంపీటీసీ సభ్యుడిని కత్తితో పొడిచేందుకు యత్నించడంతోపాటు అతని కారును కాల్చివేసేందుకు వేసిన పథకం విఫలమైంది. ఈ ఘటనలో కత్తితో సహా ఓ సినీహీరో వద్ద బౌన్సర్‌గా పనిచేసిన వ్యక్తి పట్టుబడ్డాడు. ఓ ప్రైవేటు యూనివర్సిటీ మాజీ పీఆర్వో సతీష్, ఓ సినీ హీరో అభిమాన సంఘం అధ్యక్షుడు సునీల్‌చక్రవర్తి సూచనల మేరకే ఈ ఘటనకు పాల్పడినట్లు పట్టుబడిన వ్యక్తి మీడియాతో చెప్పడం విశేషం. బాధితుడు బోస్‌చంద్రారెడ్డి తెలిపిన వివరాలు.. సతీష్, సునీల్‌చక్రవర్తి గతంలో బోస్‌చంద్రారెడ్డి, రంగంపేట ఉప సర్పంచ్ మౌనిష్‌రెడ్డితో గొడవపడ్డారు. ఓ భూమి, షాపు విషయంలోనూ ఎంపీటీసీ, ఉప సర్పంచ్‌తో సతీష్, సునీల్‌చక్రవర్తిలు ఘర్షణకు దిగారు. ఈ నేపథ్యంలో బోస్‌చంద్రారెడ్డిపై కక్ష పెంచుకున్న సతీష్, సునీల్‌చక్రవర్తిలు ఓ సినీహీరో వద్ద బౌన్సర్‌గా పనిచేసిన హేమంత్‌తో ఒప్పందం చేసుకున్నారు. దీంతో శనివారం రాత్రి హేమంత్ మరో ఐదుగురు కలిసి రాడ్‌లు, కత్తులు, పెట్రోల్ బాటిల్స్‌తో మారుతీనగర్‌లోని బోస్‌చంద్రారెడ్డి ఇంటికి వెళ్లారు. కత్తితో దాడి చేసేందుకు ప్రయత్నించి.. జన సంచారం ఉండటంతో ఆఖరి నిమిషంలో పరారయ్యారు. అనంతరం మళ్లీ రాత్రి 11 గంటలకు ఇలానే దాడి చేసేందుకు విఫలయత్నం చేశారు. ఆదివారం వేకువజామున 3 గంటలకు మళ్లీ కత్తులు, రాడ్‌లు, పెట్రోల్‌తో దాడికి రావడంతో వారిపై బోస్ చంద్రారెడ్డి అనుచరులు తిరగబడ్డారు. హేమంత్ కత్తితో సహా పట్టుబడగా.. మిగిలినవారు పారిపోయారు. అతన్ని పట్టుకుని విచారించిన బోస్‌చంద్రారెడ్డి వర్గీయులు, రంగంపేటలోనూ మరో బ్యాచ్ ఉన్నారని చెప్పడంతో కారులో అతన్ని ఎక్కించుకుని రంగంపేటకు వచ్చారు. అప్పటికే వారు కూడా పారిపోయారు. ఈ హత్యాయత్నానికి సతీష్ కీలకసూత్రధారి అని, అతనే బోస్‌చంద్రారెడ్డి, మౌనిష్‌రెడ్డిలపై దాడి చేయమన్నారని, దీనిలో సునీల్‌చక్రవర్తి పాత్ర కూడా ఉందని హేమంత్ మీడియాకు తెలిపాడు. హత్యచేయడం లక్ష్యం కాదని, కారును కాల్చివేసి భయపెట్టాలని యత్నించినట్టు చెప్పాడు. నిందితులకు సతీష్ ఫోన్‌పే ద్వారా నగదు పంపించడం, అర్ధరాత్రిళ్లు కూడా సునీల్‌చక్రవర్తి ఫోన్లో మాట్లాడుతుండటంతో బాధితులు నిజ నిర్ధారణకు వచ్చారు. హేమంత్‌ను చంద్రగిరి పోలీసులకు అప్పగించారు. ఘటన జరిగిన ప్రదేశం తిరుపతి యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉండటంతో బోస్‌చంద్రారెడ్డి అక్కడే ఫిర్యాదు చేసినట్టు సమాచారం. కాగా, కొన్ని మీడియాల్లో సినీనటులు మోహన్‌బాబు, విష్ణువర్ధన్‌బాబుపై అసత్య ప్రచారం చేయడాన్ని బోస్‌చంద్రారెడ్డి, మౌనిష్‌రెడ్డిలు ఖండించారు. చంద్రగిరిలో విలేకరుల సమావేశం పెట్టి జరిగిన ఘటనలతో వారికి ఎలాంటి సంబంధం లేదని, అసత్యప్రచారాలు మానుకోవాలని స్పష్టం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బోస్‌చంద్రారెడ్డి, మౌనిష్‌రెడ్డితోపాటు గ్రామస్తులు ధర్నా చేశారు.

## గెలుస్తాననే నమ్మకం నాకు లేదు

▶ మొదటి పేజీ తరువాయి

నేను, జనసేన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్తాం. నాకు ఫలానా కులం ఎక్కువ, మరో కులం తక్కువ అనేది లేదు. అధికారం లేకున్నా 2008 నుంచి మీకోసం పోరాడుతూనే ఉన్నాను'.. అని చెప్పారు. రాజకీయం వేరు, సినిమాలు వేరని అన్నారు. సభలకు రావడం కాదు.. ఎన్నికల్లో ఓటేసి సత్తా చాటాలని, గత ఎన్నికల్లో పార్టీలపై కోపంతో నోటాకు వేసిన 3–4 శాతం ఓట్లను ఈసారి జనసేనకు వేయాలని పవన్ వేడుకున్నారు. మధ్యతరగతి మేధావులు మౌనంగా ఉండటమే ప్రశాంత ఆంధ్రప్రదేశ్ క్రిమినల్స్‌కు అడ్డాగా మారడానికి కారణమని ఆయన ఆరోపించారు. అన్యాయం జరుగుతున్నప్పుడు యువత మేలుకోకపోతే అరాచకాలు పెరిగిపోతాయన్నారు.

**దళితులకు సీఎం అన్యాయం చేశారు**

దళిత యువతకు సంబంధించిన 18 పథకాలు రద్దుచేసిన ఈ ముఖ్యమంత్రిని ఏమనాలని పవన్ ప్రశ్నించారు. అంబేడ్కర్ విదేశీ విద్యను జగనన్న విదేశీ విద్యగా మార్చుకుని దళితులకు అన్యాయం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని డీజీపీ చెబుతున్న దానికి, వాస్తవ పరిస్థితికి అసలు పోలికేలేదన్నారు. నిన్నగాక మొన్న బాపట్ల జిల్లాలో సోదరిని వేధిస్తున్న వ్యక్తిని ప్రశ్నించినందుకు ఒక గౌడ యువకుడిని దహనం చేయడం.. ప్రొద్దుటూరులో ఒక యువతిపై సామూహిక అత్యాచారం వంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నా... రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని డీజీపీ చెబుతున్న తీరు సరికాదన్నారు. రాష్ట్రంలో క్రిమినల్ ఎంపైర్‌ను నేలమట్టం చేసి, సీఎంను రోడ్డు మీదకు తీసుకువస్తానన్నారు.

**నన్ను ఓడించడానికి రూ.200 కోట్లు ఖర్చు..**

ఇక భీమవరంలో ఉన్న ఓటింగ్ కంటే అధికంగా ఓటింగ్ జరిగిందని.. తనను ఓడించేందుకు రూ.200 కోట్లు ఖర్చుచేయాలనుకుంటున్నారని పవన్‌కళ్యాణ్ చెప్పారు. రాష్ట్రంలో రోడ్ల దుస్థితిపై గతంలో జనసైనికులు ఫొటోలు తీసి దేశం దృష్టికి తీసుకువెళ్లినట్లుగానే హ్యాష్‌ట్యాగ్ ద్వారా ఇక్కడ జరుగుతున్న అవినీతి, దోపిడీపై ఫొటోలు తీసి కేంద్ర హోంశాఖ, రాష్ట్ర డీజీపీ, జనసేన కార్యాలయాలకు ట్యాగ్ చేయాలని పవన్ తన ప్రసంగంలో పిలుపునిచ్చారు.

**ఎమ్మెల్యే ద్వారంపూడి లక్ష్యంగా..**

ఇక గంటంపావు సేపు సాగిన పవన్ ప్రసంగంలో మూడొంతుల సమయం కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిపై విమర్శలే లక్ష్యంగా సాగింది. కాకినాడ పోర్టులో అక్రమంగా బియ్యం ఎగుమతుల ద్వారా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. నాడు వీర మహిళలను దుర్భాషలాడి కొట్టించావని.. అందుకు మూల్యం చెల్లించుకుంటావని.. చంద్రశేఖర్ పతనం ఈరోజే మొదలైందని ఆయన అన్నారు. అంతేకాక.. 'నువ్వు చేసే భూకబ్జాలు, అక్రమాల చిట్టా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వద్ద ఉంది. నిన్ను, నీ ముఖ్యమంత్రిని ఓడించకపోతే నేను పవన్‌కళ్యాణ్‌నే కాదు.. మా పార్టీ జనసేనే కాదు.. మీ డి–గ్యాంగ్‌ను సాగనంపే సమయం ఆసన్నమైంది' అని పవన్ సవాల్ చేశారు.

## గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా రాజు నాయక్

**సాక్షి, అమరావతి:** సమస్యలపై పోరాడే తత్వమే ఎవరికైనా కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెడతాయని గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి.మల్లికార్జున అన్నారు. ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం విజయవాడలో జరిగింది. సమాఖ్య రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా కె.రాజు నాయక్‌ను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జుననాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజు నాయక్ అలుపెరగని పోరాటం చేస్తున్నారని ప్రశంసించారు. జీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి రవినాయక్, 26 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

# అదే డైలాగ్ వన్స్‌మోర్!

**ఎన్నికలప్పుడే ప్రాణహాని అంటున్న పవన్**

**సాక్షి, అమరావతి:** సరిగ్గా అసెంబ్లీ ఎన్నికలు జరిగే ఏడాది ముందు ప్రతిసారి సినీ నటుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 'నాకు ప్రాణహాని ఉంది' అంటూ వ్యాఖ్యానించడం అలవాటుగా మారింది. తాజాగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేన పార్టీ నాయకుల సమావేశంలోనూ అదే డైలాగ్ వల్లె వేశారు. 'నాకు ప్రాణహాని ఉంది. సుపారీ గ్యాంగులను ప్రత్యేకంగా దింపారనే సమాచారం ఉంది' అని ప్రకటించడం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందాలన్న వ్యూహం దాగి ఉందని ఇట్టే తెలుస్తోంది. గత (2019) అసెంబ్లీ ఎన్నికలకు సరిగ్గా ఏడాది ముందు అచ్చం ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. 2018 జూలై 7న విశాఖపట్నం జిల్లా పర్యటనలో 'నా కారు యాక్సిడెంట్ చేసి చంపేస్తామని, బాంబులు పెట్టి పేల్చేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు' అంటూ వ్యాఖ్యానించారు. ఆ తర్వాత పలు చోట్ల ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఇలానే మాట్లాడుతూ రాజకీయ ప్రచారం కొనసాగించారు.

**ఆ డైలాగ్ వర్కవుట్ కాకపోయినా...**

పవన్ కళ్యాణ్ ఏం చేసినా... అది తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు రాజకీయ ప్రయోజనం చేకూర్చేందుకే అనే విషయం రాష్ట్రంలో జన సైనికులతో సహా అందరికీ తెలుసు. ప్రత్యేకించి ఒక సామాజికవర్గం నుంచి మరింత సానుభూతి పొందడం ద్వారా వీలైనంత మేర ఆ సామాజిక వర్గం ఓట్లను అధికార వైఎస్సార్‌సీపీకి దూరం చేయాలన్న ఎత్తుగడతోనే గతంలో వర్క్ అవుట్ కాని డైలాగ్‌ను పవన్ మళ్లీ వల్లె వేశారు. 2019 ఎన్నికల సమయంలో కాపు రిజర్వేషన్ల ఉద్యమకారుడు ముద్రగడ పద్మనాభం పట్ల అప్పటి చంద్రబాబు ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ఆ సామాజికవర్గం తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా మారింది. ఆ కారణంగా ఆ వర్గం ఓట్లన్నీ గంపగుత్తగా అప్పటి ప్రతిపక్షం వైఎస్సార్‌సీపీకి పడకుండా ఉండేందుకు పవన్‌కళ్యాణ్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. 2014 ఎన్నికల ముందే జనసేన పార్టీని స్థాపించినప్పటికీ.. ఆ ఎన్నికల్లో ఒక్క సీటులో కూడా పోటీ చేయకుండా టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి కావడానికి పవన్ సహకరించిన విషయం బహిరంగ రహస్యం.

**తప్పులో కాలేయడమే!**

ఆ తర్వాత నాలుగేళ్లపాటు ప్రతి అంశంలో చంద్రబాబు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. తీరా ఎన్నికలకు ఏడాది ముందు.. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చడం ద్వారా చంద్రబాబుపై కోపంగా ఉన్న వారి ఓట్లు అప్పటి ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీకి పడకుండా చూసేందుకు విఫలయత్నం చేశారు. ఆ సమయంలో 'నాకు ప్రాణ హాని ఉంది' అనే డైలాగ్ పుట్టుకొచ్చింది. 'టీడీపీ ప్రభుత్వ దోపిడీని బయట పెడుతున్నానని నా కారుకు యాక్సిడెంట్ చేసి చంపేస్తామని, బాంబులు పెట్టి పేల్చేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు' అంటూ చిలక పలుకులు పలికారు. ఆ సానుభూతి డ్రామా ఆ ఎన్నికల్లో ఏ మాత్రం పనిచేయలేదు. అయినప్పటికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం లక్ష్యంగా మళ్లీ అదే డైలాగ్‌ను వదలడం పట్ల జన సైనికులే పెదవి విరుస్తున్నారు. తమ అధినేత స్క్రిప్టు, మాటలు, చేతలకు ఏమాత్రం పొంతన కుదరడం లేదని వాపోతున్నారు. 'అయినా పవన్ కళ్యాణ్‌కు ఏదైనా జరిగితే ఎవరికి ఉపయోగం? చంద్రబాబుకే కదా.. ఆ విషయాన్ని పదే పదే ఎల్లో మీడియాలో చూపించి లబ్ధి పొందడంలో చంద్రబాబును మించిన వారెవరూ ఉండరు కదా.. ఈ మాత్రం రాజకీయం అర్థం కాని వారెవరు? మా అధినేత మళ్లీ తప్పులో కాలేస్తున్నారు' అని జనసేన అభిమాని ఒకరు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆ అక్రమాలన్నీ బాబు హయాంలోనే 'కన్నా'..

- గండేపల్లి సొసైటీలో రూ.22 కోట్ల అవినీతి 2017–19 మధ్యలో జరిగిందే
- కృష్ణా డీసీసీబీలో రూ.1.80 కోట్ల అవినీతి కూడా 2018లోనే..
- మాజీమంత్రి 'కన్నా'పై ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీ ఫైర్



**సాక్షి, అమరావతి:** అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేని రీతిలో సహకార రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీ స్పష్టంచేశారు. సహకార రంగంలో రూ.5వేల కోట్ల దోపిడీ జరిగిందంటూ ఇటీవలే టీడీపీ పంచన చేరిన మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించడంలో వాస్తవం లేదన్నారు. నిరూపిస్తే దేనికైనా సిద్ధమని ఆదివారం ఆమె ఒక ప్రకటనలో సవాల్ చేశారు. అందులో ఝాన్సీ ఏం పేర్కొన్నారంటే...

- చంద్రబాబు ప్రాపకం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తేలేదు. కాకినాడ డీసీసీబీ పరిధిలోని గండేపల్లి సొసైటీలో రైతుల పేరిట రూ.22 కోట్ల బినామీ రుణాలు తీసుకుని దారిమళ్లించారు. ఇదంతా 2017–18, 2018–19లలో అప్పటి సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కలిసి చేశారు. ఈ అక్రమాలు వెలికితీసింది మా ప్రభుత్వ హయాంలోనే. సొసైటీలో జరిగిన అక్రమాలపై శాఖాపరమైన విచారణతో పాటు బాధ్యులైన బ్యాంకు సిబ్బందిపై సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేయడమేకాక అప్పటి గండేపల్లి మేనేజర్ ఎ.గణపతి, ఆర్.శ్యామలను సస్పెండ్ చేశాం.
- కృష్ణా డీసీసీబీ పరిధిలోని పెడన సొసైటీలో ఒక మహిళ 1.80 ఎకరాల వ్యవసాయ భూమిని ఇళ్ల స్థలాల భూమిగా చూపి 2018–19లో రుణం తీసుకోగా, వడ్డీతో సహా రుణ మొత్తాన్ని రాబట్టేందుకు లీగల్‌గా అన్ని చర్యలు తీసుకున్నాం.
- విశాఖపట్నం డీసీసీబీకి చెందిన రూ.4 కోట్లు సిక్కిం బ్యాంకులో డిపాజిట్ చేయగా, ఆ బ్యాంకును యూనియన్ బ్యాంకులో విలీనం చేశారు. ఇందులో ఇప్పటికే రూ.3 కోట్లు రాబట్టాం. మిగిలిన మొత్తం కోసం బ్యాంకు హైకోర్టులో రిట్ ఫైల్ చేసింది.
- ఇక గుంటూరు డీసీసీబీలో రూ.500 కోట్ల కుంభకోణం జరిగిందంటూ మాజీమంత్రి 'కన్నా' చేసిన ఆరోపణలో పసలేదు. ఈ బ్యాంకులో డ్వాక్రా సంఘాలకు ఇచ్చిన రూ.600 కోట్ల రుణాలలో రూ.470 కోట్లు ఔట్‌స్టాండింగ్‌గా ఉన్నాయి. అలాంటప్పుడు రూ.500 కోట్ల అవినీతి ఎలా జరిగిందో చెప్పాలి.
- వినుకొండ బ్రాంచిలో డ్వాక్రా రుణాలు రూ.1.40 కోట్లు దుర్వినియోగం కాగా.. యానిమేటర్‌గా ఉన్న తన తల్లి, మేనమామతో కలిసి బ్రాంచ్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఈ అవినీతికి పాల్పడినట్లుగా గుర్తించాం. పక్కదారి పట్టిన రూ.1.40 కోట్లు తిరిగి బ్యాంకుకి కట్టించడమే కాక విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న మేనేజర్‌ని సస్పెండ్ చేశాం.
- ఏలూరు డీసీసీబీ పరిధిలో టీ.నరసాపురం, చింతలపూడి, కామవరపుకోట, రంగాపురం, సరిపల్లి సొసైటీల్లో నిధులు మళ్లినట్లుగా ఆరోపణలు రావడంతో విచారణకు ఆదేశించాం. ఇప్పటికే చింతలపూడి సొసైటీ సెక్రటరీతో పాటు సొసైటీ పాలకవర్గాన్ని సస్పెండ్ చేశాం.
- వైఎస్సార్ జిల్లా డీసీసీబీలో ఎలాంటి అవినీతి జరగలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రూ.20 కోట్ల వరకు పేరుకుపోయిన నష్టాలు (ఎక్యుమలేటెడ్ లాసెస్) ఉన్న బ్యాంకును రూ.20 కోట్ల లాభాలను ఆర్జించే స్థాయికి తీసుకొచ్చాం. ఇలా.. ఈ నాలుగేళ్లలో అక్రమాలకు పాల్పడిన వారిని అణిచివేస్తూ పారదర్శకంగా రైతులకు సేవలందిస్తున్నాం. సహకార రంగానికి జవసత్వాలు కల్పించేందుకు సీఎం వైఎస్ జగన్ రూ.298 కోట్లు కేటాయించారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన శ్రీచైతన్య

గుంటూరు (ఎడ్యుకేషన్)/గుడివాడ రూరల్: జేఈఈ అడ్వాన్స్‌డ్‌-2023 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని సంస్థ ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్ తెలిపారు. ఆదివారం లక్ష్మీపురంలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1, 2, 3, 4, 7వ ర్యాంకులు కైవసం చేసుకున్నది శ్రీచైతన్య విద్యార్థులేనని చెప్పారు. కేటగిరీల వారీగా మొగిలి ఆదిత్య 58వ ర్యాంకు, బొల్లా లోకేశ్‌రెడ్డి 87వ ర్యాంకు, సూరా వెంకట శైలజ 216, బి.చక్రధర్ 340, ఆర్.దినేష్ 420వ ర్యాంకు, దేవర నిక్షిప్త 450, మహంకాళి మురారి 633వ ర్యాంకుతో పాటు వెయ్యిలోపు 16, 2వేలలోపు 28, 5వేల లోపు 57, 10వేల లోపు 100కు పైగా ర్యాంకులు సాధించినట్టు వివరించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ, ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్, డీన్‌లు కిషోర్, చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ బాలసుబ్రహ్మణ్యం అభినందించారు.

## నారాయణ విద్యార్థుల ప్రతిభ

జేఈఈ అడ్వాన్స్‌డ్‌-2023 ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్టు సంస్థ కోర్ డీన్ వీరగంధం శ్రీనివాసరావు, డీన్ వల్లభరావు తెలిపారు. బృందావన్ గార్డెన్స్‌లోని సంస్థ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో అకడమిక్ ఇన్‌చార్జ్ తార్నాక చంద్రశేఖర్, డీజీఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. జె.నితిన్ 232, ఆదిల్ అలీ మొహమ్మద్ 334, ఎం.చిరంజీవి 822, ఓంకార్ 837 ర్యాంకులతో పాటు 2వేలలోపు ఆరు ర్యాంకులు సాధించామని వివరించారు. విద్యార్థులను డీన్ కోటేశ్వరరావు, ఏజీఎం హనుమంతరావు, రాజు, ప్రిన్సిపాల్స్ సీహెచ్ శ్రీనివాస్, రమాదేవి, జి.శ్రీనివాస్ అభినందించారు.

## గౌతమ్ పూర్వ విద్యార్థుల ప్రభంజనం

జేఈఈ అడ్వాన్స్‌డ్‌-2023 పోటీ పరీక్ష ఫలితాల్లో డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్టు పాఠశాల చైర్మన్ డాక్టర్ కేకేఆర్ ఆదివారం తెలిపారు. ఓపెన్ కేటగిరీలో 100లోపు నలుగురు విద్యార్థులు ర్యాంక్‌లు సాధించారన్నారు. వి.ధీరజ్ సాత్విక్‌రెడ్డి ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 38వ ర్యాంక్, డి.ఫణీంద్రరెడ్డి 65వ ర్యాంక్, ఎస్.ధర్మతేజారెడ్డి 81వ ర్యాంక్, ఎస్.ప్రిన్స్ బ్రహ్మంరెడ్డి 97వ ర్యాంక్ సాధించారని పేర్కొన్నారు. మొదటి 100లోపు వివిధ కేటగిరీల్లో 5, 16, 17, 25, 28, 31, 36, 37, 38, 53, 54, 57, 59, 59, 65, 72, 79, 81, 86, 89, 97 మొత్తం 21 ర్యాంక్‌లు సాధించారని వివరించారు. మంచి ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలిపింది.

## 'ఆదిత్య'కు అత్యుత్తమ ర్యాంకులు

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు కైవసం చేసుకున్నారని ఆదిత్య కళాశాల సెక్రటరీ ఎస్.కృష్ణదీపక్‌రెడ్డి తెలిపారు. ఆర్.అశోక్ చంద్ర 51వ ర్యాంకు, కె.తేజస్విని 250వ ర్యాంకు, ఎం.రష్మిక 321వ ర్యాంకు సాధించారన్నారు. వీటితో పాటు 351, 381, 384, 384, 433, 713, 721, 733, 820, 828, 935, 989 ర్యాంకులు వచ్చాయని చెప్పారు. వెయ్యి లోపు 14 మంది, రెండు వేల లోపు 45 మంది, ఐదు వేల లోపు 103 మంది ర్యాంకులు సాధించారని తెలిపారు.

## తిరుమల ప్రభంజనం

రాజమహేంద్రవరం రూరల్: జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాల్లో తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. వివిధ కేటగిరీల్లో జాతీయ స్థాయిలో వి.శ్యామ్ శ్రీవర్ధన్ 5వ ర్యాంకు, కె.వివేక్ వర్ధన్ 17వ ర్యాంకు, డి.శివరామ్ 55వ ర్యాంకు, జీడీపీఎస్ఎస్ శరణ్ 60వ ర్యాంకు, పి.యశ్వంత్ శ్రీనివాస్ 73వ ర్యాంకు, కె.గంగా ధనశ్రీ 74వ ర్యాంకు, డి.యువన్ గేట్స్ 79వ ర్యాంకు, ఎస్.యశ్వంత్ 90వ ర్యాంకు, ఎం.రాహుల్ 100వ ర్యాంకు సాధించారని చెప్పారు. వీరితో పాటు 103, 107, 117, 122, 137, 139, 176, 179, 193, 208, 233, 234, 244, 249, 262, 262, 266, 271, 272, 277, 325, 327, 333, 349, 358, 402, 422, 424, 434, 434, 448, 450, 457 ర్యాంకులు వచ్చాయని తెలిపారు. 1,000 లోపు 71 ర్యాంకులు, 2,000 లోపు 142 ర్యాంకులు, 3,000 లోపు 205 ర్యాంకులు, 5,000 లోపు 282 ర్యాంకులు, 10,000 లోపు 361 ర్యాంకులు సాధించారన్నారు. మొత్తం 382 మంది కోచింగ్ తీసుకోగా, 361 మంది ర్యాంకులు సాధించి 94.5 శాతం సక్సెస్ రేటును పొందారని చెప్పారు. సుమారు 230 మంది విద్యార్థులు ఐఐటీల్లో సీట్లు సంపాదించగలరని ఆయన వివరించారు.

## 'శశి వేలివెన్ను' విజయకేతనం

ఉండ్రాజవరం:జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో శశి వేలివెన్ను విద్యార్థులు ఆలిండియా ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారని శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ ఆదివారం తెలిపారు. వివిధ కేటగిరీల్లో పి.జయచరణ్ 151వ ర్యాంకు, పి.మోహిత్ సాయి సత్య 391వ ర్యాంకు, డి.నితిన్ 443వ ర్యాంకు, ఎం.ఉమామహేశ్వరరావు 474వ ర్యాంకు, జి.విశ్వతేజ 567వ ర్యాంకు, వి.యశ్వంత్ నాయక్ 609వ ర్యాంకు, ఏవీఎస్ లక్ష్మీరాజేశ్వరి 648వ ర్యాంకు, డీఈఎస్ ఆదర్శవర్మ 697వ ర్యాంకు సాధించారని చెప్పారు. 500 లోపు నాలుగు, వెయ్యి లోపు 13, 5 వేల లోపు 69 ర్యాంకులు వచ్చాయని తెలిపారు. ర్యాంకర్లను శశి విద్యాసంస్థల వైస్ చైర్మన్ బూరుగుపల్లి లక్ష్మీసుప్రియ అభినందించారు.

## భాష్యం విజయభేరి

గుంటూరు ఎడ్యుకేషన్: జేఈఈ అడ్వాన్స్‌డ్‌-2023 ఫలితాల్లో భాష్యం ఐఐటీ-జేఈఈ అకాడమీ విద్యార్థులు అఖిల భారతస్థాయి ఓపెన్ కేటగిరీలో అత్యుత్తమ ర్యాంకులతో విజయభేరి మోగించినట్లు భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. గుంటూరు చంద్రమౌళీనగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో జరిగిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. ఓపెన్ కేటగిరీలో ఏవీ శివరామ్ 5వ ర్యాంకు, వైవీ మణీందర్‌రెడ్డి 10వ ర్యాంకు సాధించడం గర్వకారణమన్నారు. అలాగే వివిధ కేటగిరీల్లో వైవీ మణీందర్‌రెడ్డి 1వ ర్యాంకు, కె.లక్ష్మీపూర్య 6వ ర్యాంకు, పి.నిశ్చల్ సుభాష్ 7వ ర్యాంకు, ఆర్.అక్షయ్‌కార్తీక్ 8వ ర్యాంకు, ఎం.శ్రీవిఘ్నేష్ 21వ ర్యాంకు, వి.దీపేష్ 22వ ర్యాంకు, ఏ.మౌర్య నందన్ 28వ ర్యాంకు, ఐ.హర్షిత 29వ ర్యాంకు, పి.చంద్రహాస్ 32వ ర్యాంకు, సీహెచ్ కుందన్‌సాయి 39వ ర్యాంకుతో పాటు 50 లోపు 11 అత్యుత్తమ ర్యాంకులు వచ్చాయని చెప్పారు. 100 లోపు 16 ర్యాంకులు, 200 లోపు 23 ర్యాంకులు, వెయ్యిలోపు 59 ర్యాంకులు, రెండు వేల లోపు 99 ర్యాంకులు, ఐదు వేల లోపు 181 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. 62 ఏళ్ల ఐఐటీ చరిత్రలో గుంటూరు జిల్లా నుంచి ఓపెన్ కేటగిరీ టాప్-10లో రెండు ర్యాంకులు సాధించడం ఇదే ప్రథమమన్నారు.

## ఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ

సాక్షి, విద్యారణ్యపురి: జేఈఈ అడ్వాన్స్‌డ్‌-2023 ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రతిభను చాటారని ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాల్లో జాతీయ స్థాయి అన్ని కేటగిరీలు కలిపి సాత్విక్.జి 10వ ర్యాంకు, జె.శశివర్ధన్ 26, పెండెం శ్రీకరి 42, బి.సమీత్ 42, బి.సోనుశ్రీ 87, ఎల్.విశాల్ 114, బానోతు నితీష్ 135, సి.సోనికా 164, బి.అభిరామ్ నాయక్ 168, ఎ.మణిదీప్‌రెడ్డి 253 ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు.

# అమ్మ ఒడితో 100 శాతం సత్ఫలితాలు

## రాష్ట్రంలో వరుసగా నాలుగేళ్లుగా జీఈఆర్ పెరుగుదల

- ప్రాథమిక విద్యలో జాతీయ స్థాయిని మించి విద్యార్థుల చేరికలు
- విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే కారణం
- టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఫెయిలైనా రెగ్యులర్‌గా చేరేందుకు అనుమతి
- వారికి కూడా అమ్మ ఒడి, విద్యాకానుక, విద్యాదీవెన, వసతి దీవెన, గోరుముద్ద




సాక్షి, అమరావతి: విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పథకాలతో ముఖ్యంగా జగనన్న అమ్మఒడి ద్వారా నూటికి నూరు శాతం సత్ఫలితాలు కనిపిస్తున్నాయి. అమ్మ ఒడి ద్వారా ప్రాథమిక విద్యలో జాతీయ స్థాయిని మించి చేరికలు నమోదైనట్లు వెల్లడైంది. గతేడాది ప్రాథమిక విద్యలో జాతీయ స్థాయిలో స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) 100.13 ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో 100.80కి చేరింది. అమ్మ ఒడి ద్వారా ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, సెకండరీ విద్యలో జీఈఆర్ పెరిగినట్లు ఇటీవల కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి స్పష్టం చేశారు. మండల, జిల్లా స్థాయిల్లో నూరు శాతం జీఈఆర్ నమోదుకు కృషి చేయాలని సూచించారు.

రాష్ట్రంలో వరుసగా నాలుగేళ్లుగా ప్రాథమిక, సెకండరీ, ఉన్నత విద్యలో జీఈఆర్ పెరుగుతూ వస్తోంది. 2020 జనవరి 9వతేదీన జగనన్న అమ్మ ఒడి పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. అమ్మ ఒడి పథకం కింద ఇప్పటి వరకు 44,48,865 మంది తల్లుల ఖాతాల్లో రూ.19,674.34 కోట్లు జమ చేశారు. 2023-24కి సంబంధించి ఈ నెల 28న అమ్మ ఒడి నిధులను తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నారు.

- ప్రాథమిక విద్యలో 2018లో జాతీయ స్థాయిలో జీఈఆర్ 96.09 ఉండగా రాష్ట్రంలో 92.91 ఉంది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత అమ్మ ఒడితో పాటు పలు పథకాలను అమలు చేయడంతో 2019-20 నుంచి వరుసగా ప్రాథమిక విద్యలో జీఈఆర్ పెరుగుతూ 2022-23 నాటికి జాతీయ స్థాయిని మించి 100.80కి చేరింది. సెకండరీ విద్యలో 2018-19లో జీఈఆర్ 79.69 ఉండగా 2022-23 నాటికి 89.63కి చేరింది. ఉన్నత విద్యలో రాష్ట్రంలో 2018-19లో జీఈఆర్ 46.88 ఉండగా 2022-23 నాటికి 69.87 శాతానికి జీఈఆర్ పెరగడానికి ప్రధాన కారణం జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన తదితరాలు కారణమని స్పష్టం అవుతోంది.
- టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు చదువు మానేస్తున్నారు. ఉన్నత విద్యలో జీఈఆర్‌ను మరింత పెంచడంపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం అలాంటి వారిని రెగ్యులర్ తరగతుల్లో అవే కోర్సుల్లో తిరిగి చేర్చుకునేందుకు అనుమతించింది. ఈమేరకు మిషన్, విజన్ పేరుతో ఈ ఏడాది ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను వలంటీర్ల ద్వారా అమలు చేస్తోంది. అంతేకాకుండా పదో తరగతి, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఫెయిలై తిరిగి రెగ్యులర్ తరగతుల్లో చేరిన విద్యార్థులకు కూడా జగనన్న అమ్మ ఒడి, విద్యా కానుక, గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన పథకాలను వర్తింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# మనోళ్లు దుమ్మురేపారు..

▶ మొదటి పేజీ తరువాయి


మూడింట ఒక వంతు ర్యాంకులు తెలుగు రాష్ట్రాల నుంచి పరీక్ష రాసిన అభ్యర్థులకే దక్కాయి. వావిలాల చిద్విలాసరెడ్డి (నాగర్ కర్నూల్, తెలంగాణ) మొత్తం 360 మార్కులకు గాను 341 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించాడు. బాలికల్లో హైదరాబాద్ జోన్‌కు చెందిన నయకంటి నాగ భవ్యశ్రీ 298 మార్కులు సాధించి మహిళల కేటగిరీలో టాప్-1 ర్యాంకు సాధించింది. జనరల్ కేటగిరీలో ఆమెకు 56వ ర్యాంకు వచ్చింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ 2023 పరీక్ష ఫలితాలను ఐఐటీ గౌహతి ఆదివారం విడుదల చేసింది. మొత్తం టాప్ 10 ర్యాంకుల్లో హైదరాబాద్ జోన్‌కు 6 ర్యాంకులు రాగా, అందులో రెండు తెలంగాణకు, నాలుగు ఏపీ విద్యార్థులకు దక్కినట్లు ఆయా విద్యా సంస్థలు పేర్కొంటున్నాయి. టాప్ 500లోపు ర్యాంకుల్లోనూ ఏపీ, తెలంగాణ విద్యార్థులే ముందంజలో ఉన్నారు.



### ముందంజలో బాలురు

జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను ఐఐటీ గౌహతి కంప్యూటరాధారితంగా ఈనెల 4వ తేదీ ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లుగా పేపర్-1, పేపర్-2 నిర్వహించింది. ఈ పరీక్షకు దేశ వ్యాప్తంగా 1.95 లక్షల మంది రిజిస్టర్ చేసుకోగా, 1,83,072 మంది రాశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి 30 వేల మంది వరకు ఈ పరీక్ష రాశారు. ఈ పరీక్షల్లో మొత్తం 43,773 మంది అర్హత సాధించగా, వారిలో బాలురు 36,264, బాలికలు 7,509 మంది ఉన్నారు. టాప్ ర్యాంకుల సాధనలోనే కాకుండా అత్యధిక ర్యాంకులను సాధించడంలోనూ తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ముందంజలో ఉన్నారు. ఐఐటీ జోన్ల వారీగా చూస్తే తెలుగు రాష్ట్రాల పరిధి అధికంగా ఉన్న ఐఐటీ హైదరాబాద్‌లో 10,432 ర్యాంకులు వచ్చాయి. టాప్ 10 నుంచి టాప్ 500 ర్యాంకుల వరకు అత్యధికం ఈ జోన్‌కే దక్కాయి. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో గతంలో మాదిరిగానే బాలికల హాజరుతో పాటు వారి ఉత్తీర్ణత శాతం కూడా తక్కువగానే ఉంది. మొత్తం అభ్యర్థులలో బాలురు 1,46,111 మంది దరఖాస్తు చేసుకోగా, 1,39,727 మంది పరీక్ష రాశారు. వారిలో 36,264 మంది అర్హత మార్కులు సాధించారు. బాలికల్లో 43,633 మంది దరఖాస్తు చేయగా.. 40,645 మంది పరీక్ష రాశారు. వారిలో 7,509 మంది మాత్రమే అర్హత సాధించారు. ఈ పరీక్షలకు హాజరైన విదేశీ విద్యార్థుల్లో 13 మంది అర్హత మార్కులు సాధించగలిగారు. గత ఏడాదితో పోల్చి చూస్తే జేఈఈ పరీక్షల్లో ఈసారి పోటీ ఎక్కువగానే ఉంది. 2022లో జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షకు 1,60,038 మంది దరఖాస్తు చేయగా, వారిలో 1,55,538 మంది పరీక్ష రాశారు. ఇందులో 40,712 మంది అర్హత సాధించారు. ఈసారి దరఖాస్తుల సంఖ్య, పరీక్ష రాసిన వారి సంఖ్య, అర్హుల సంఖ్య కూడా పెరిగింది. ఈసారి టాప్-10 ర్యాంకుల్లో నిలిచిన వారిలో ఆరుగురు 100 పర్సంటైల్ స్కోరు సాధించడం విశేషం.

### ఈసారి కనీస అర్హత మార్కుల శాతం




### జూన్ 21న ఏఏటీ పరీక్ష

జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షలో ర్యాంకు సాధించిన వారిలో ఆర్కిటెక్టు కేటగిరీ అభ్యర్థులు ఆర్కిటెక్టు ఆప్టిట్యూడ్ టెస్ట్ రాయవలసి ఉంటుంది. ఈ అభ్యర్థులు నేటి నుంచి ఏఏటీకి దరఖాస్తు చేసుకోవచ్చు. వీరికి ఈనెల 21న పరీక్ష నిర్వహించి 24వ తేదీన ఫలితాలు ప్రకటించనున్నారు.

### టాప్ 10 ర్యాంకర్లు

| | |
|---|---|
| వావిలాల చిద్విలాసరెడ్డి | (తెలుగు విద్యార్థి) |
| రమేష్ సూర్యతేజ | (తెలుగు విద్యార్థి) |
| రుషి కర్లా | |
| రాఘవ్ గోయల్ | |
| అడ్డగడ వెంకట శివరామ్ | (తెలుగు విద్యార్థి) |
| ప్రభవ్ ఖండేల్‌వాల్ | |
| బిక్కిని అభినవ్ చౌదరి | (తెలుగు విద్యార్థి) |
| మలయ్ కేడియా | |
| నాగిరెడ్డి బాలాజీరెడ్డి | (తెలుగు విద్యార్థి) |
| వైపీవీ మనీంధర్ రెడ్డి | (తెలుగు విద్యార్థి) |

### గత ఐదేళ్లుగా క్వాలిఫై కటాఫ్ మార్కులు

| కేటగిరి | 2023 | 2022 | 2021 | 2020 | 2019 |
|---|---|---|---|---|---|
| జనరల్ | 86 | 55 | 63 | 69 | 93 |
| ఓబీసీ | 77 | 50 | 56 | 62 | 83 |
| ఈడబ్ల్యూఎస్ | 77 | 50 | 56 | 62 | 83 |
| ఎస్సీ | 43 | 28 | 31 | 34 | 46 |
| ఎస్టీ | 43 | 28 | 31 | 34 | 46 |
| పీడబ్ల్యూడీ | 43 | 28 | 31 | 34 | 46 |

### అత్యధిక ర్యాంకులు వచ్చిన ఐఐటీ జోన్లు

| జోన్ | టాప్10 | టాప్100 | టాప్200 | టాప్300 | టాప్400 | టాప్500 | క్వాలిఫైడ్ |
|---|---|---|---|---|---|---|---|
| బాంబే | 0 | 22 | 42 | 59 | 80 | 103 | 7,957 |
| ఢిల్లీ | 2 | 20 | 44 | 69 | 98 | 120 | 9,290 |
| గౌహతి | 0 | 1 | 2 | 2 | 4 | 4 | 2,395 |
| హైదరాబాద్ | 6 | 40 | 75 | 121 | 149 | 174 | 10,432 |
| కాన్పూర్ | 0 | 2 | 4 | 4 | 9 | 16 | 4,582 |
| ఖరగ్‌పూర్ | 0 | 5 | 11 | 20 | 25 | 37 | 4,618 |
| రూర్కీ | 2 | 10 | 22 | 25 | 35 | 46 | 4,499 |

### ఏపీ, తెలంగాణ నుంచి కొందరు ముఖ్య ర్యాంకర్లు

| పేరు | ర్యాంకు |
|---|---|
| వావిలాల చిద్విలాసరెడ్డి | 1 |
| రమేష్ సూర్యతేజ | 2 |
| అడ్డగడ వెంకట శివరామ్ | 5 |
| బిక్కిని అభినవ్ చౌదరి | 7 |
| నాగిరెడ్డి బాలాజీరెడ్డి | 9 |
| వైపీవీ మనీంధర్ రెడ్డి | 10 |
| దాసరి సాకేత్ నాయుడు | 12 |
| జి.అభిరామ్ | 14 |
| కౌశిక్‌రెడ్డి | 17 |
| డి.వెంకటయుగేష్ | 18 |
| మాలిక్ జిందాల్ | 19 |
| షేక్ సాహిల్ చందా | 23 |
| సోని మయాంక్ | 26 |
| ఎస్ఎస్ సుమేథ్ | 37 |
| వీడీఎస్ సాత్విక్‌రెడ్డి | 38 |
| సుతార్ హర్ష | 62 |
| డి.ఫణీంద్రనాథ్‌రెడ్డి | 65 |
| గుండా సుశాంత్ | 67 |
| హర్ష తాయ | 68 |
| కె.వివేక్ | 73 |
| తేజరెడ్డి | 81 |
| వెంకట కౌండిన్య | 84 |
| సమోట అపూర్వ | 92 |

### నేటి నుంచి జోసా రిజిస్ట్రేషన్లు ▶

ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశానికి సంబంధించిన జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ కౌన్సెలింగ్ ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభంకానుంది. జేఈఈ అడ్వాన్స్డ్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు ఐఐటీ ప్రవేశాల కౌన్సెలింగ్‌కు రిజిస్ట్రేషన్ ప్రక్రియను జోసా చేపట్టనుంది. ఈనెల 30వ తేదీన తొలి విడత సీట్ల కేటాయింపు చేయనుంది. మొత్తం 6 దశల్లో సీట్ల కేటాయింపు ఉంటుంది. ఈ కౌన్సెలింగ్‌లో దేశ వ్యాప్తంగా ఉన్న ఐఐటీ (23)లు, ఎన్ఐటీ, ఐఐఈఎస్టీ (31)లు, ఐఐఐటీ (26)లు, జీఎఫ్ఐటీ (38)లు.. మొత్తం 118 సంస్థల్లో సీట్లు కేటాయించనున్నారు. గత ఏడాది ఈ సంస్థల్లో 16,598 సీట్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈసారి ఈ సీట్ల సంఖ్య మరింత పెరగనుందని అంచనా. ఐఐటీలలోని మొత్తం సీట్లలో 20 శాతం మేర మహిళలకు సూపర్ న్యూమరరీ కింద కేటాయించనున్నారు. ఐఐటీ సీట్లకు జోసా తుది విడత కేటాయింపు జూలై 26తో ముగించనుంది. అనంతరం జూలై 31తో ఎన్ఐటీ, ఇతర ప్రవేశాలతో కౌన్సెలింగ్ ప్రక్రియ ముగియనుంది.

### పేదల విద్య కోసం సాఫ్ట్‌వేర్ రూపొందిస్తా

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో జాతీయ స్థాయిలో టాపర్‌గా నిలిచినందుకు చాలా సంతోషంగా ఉంది. మాది నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలం గోదల్ గ్రామం. నాన్న రాజేశ్వర్‌రెడ్డి, అమ్మ నాగలక్ష్మిలు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే. అమ్మానాన్నలు, సోదరుడి ప్రోత్సాహంతో ఐఐటీలో సీటు సాధించడమే లక్ష్యంగా చదివాను. టాప్ టెన్ ర్యాంకుల్లో ఉంటాననుకున్నా. ఫస్ట్ ర్యాంక్ వస్తుందని ఊహించలేదు. భవిష్యత్‌లో పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించేలా సాఫ్ట్‌వేర్ రూపొందించడమే లక్ష్యం. ఇష్టంగా కష్టపడితే ఏదైనా సాధించొచ్చు.

– ఫస్ట్ ర్యాంకర్ వావిలాల చిద్విలాసరెడ్డి

### పెద్ద కంపెనీకి సీఈఓ అవుతా

జాతీయ స్థాయిలో రెండవ ర్యాంక్ రావడం పట్ల ఆనందంగా ఉంది. మాది చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలం బీఎస్ఆర్ పేట. అమ్మానాన్నలు కృష్ణవేణి, రమేష్‌లు ఇద్దరూ ప్రభుత్వ టీచర్లు. అన్న పూర్ణతేజ ఐఐటీ బీహెచ్‌యూలో బీటెక్ నాలుగవ సంవత్సరం చదువుతున్నాడు. మంచి ర్యాంక్ వస్తుందనుకున్నా. ఏకంగా సెకండ్ ర్యాంక్ వస్తుందనుకోలేదు. ఐఐటీ బాంబేలో సీఎస్ఈ తీసుకుంటాను. పెద్ద కంపెనీకి సీఈఓ కావాలన్నదే నా లక్ష్యం. పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడేలా టెక్నాలజీని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తాను.

– సెకండ్ ర్యాంకర్ ఆర్.సూర్యతేజ

### మిట్‌లో ఎంఎస్ చేయాలనుంది



మా స్వస్థలం గుంటూరు జిల్లా చిలకలూరిపేట. నాన్న హనుమంతరావు రైతు. అమ్మ కళావతి నరసరావుపేటలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో సూపర్‌వైజర్. ముంబై ఐఐటీలో సీఎస్ఈలో చేరతాను. తర్వాత ఎంఐటీ (మస్సాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)లో ఎంఎస్ చదవాలనే లక్ష్యంతో ఉన్నాను. రోజుకు 12 గంటల ప్రిపరేషన్, ఎనిమిది గంటలపాటు విశ్రాంతి తీసుకోవడంతో ఒత్తిడి ఎదురు కాలేదు. వీక్లీ టెస్టులతో ఎప్పటి కప్పుడు సబ్జెక్టు పరంగా సామర్థ్యాన్ని పెంపొందించుకున్నాను. అధ్యాపకుల సహకారంతో ఏకాగ్రతతో చదవడం ద్వారా మెరుగైన ర్యాంకు సాధించాను.

– 5వ ర్యాంకర్ అడ్డగడ వెంకట శివరామ్

### బాంబే ఐఐటీలో సీఎస్ఈలో చేరతా



మా స్వస్థలం ప్రకాశం జిల్లా మార్కాపురం. ప్రస్తుతం గుంటూరు నగరంలో ఉంటున్నాము. నాన్న శ్రీనివాసరెడ్డి వ్యవసాయం చేస్తున్నారు. అమ్మ అనురాధ గృహిణి. ఏపీఈఏపీ సెట్‌లో 6వ ర్యాంకు, తెలంగాణ ఎంసెట్‌లో 2వ ర్యాంకు సాధించాను. దాదాపుగా అనుకున్న విధంగానే జేఈఈ అడ్వాన్స్‌డ్ జనరల్ కేటగిరీలో 10వ ర్యాంకు, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. ఐఐటీలో చదవాలనే లక్ష్యంతో కాలేజీలో ఇచ్చిన ప్రణాళిక ప్రకారం రోజుకు 12 గంటలపాటు చదివాను. ఎక్కడా ఒత్తిడికి లోను కాలేదు. అమ్మానాన్న, అధ్యాపకులు మంచి సహకారం అందించారు. బాంబే ఐఐటీలో సీఎస్ఈలో చేరతాను.

– 10వ ర్యాంకర్ యక్కంటి ఫణి వెంకట మణీందర్‌రెడ్డి

## సీఎం జగన్ చిత్రపటానికి ఉపాధ్యాయుల క్షీరాభిషేకం

ఒంగోలు: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసంలో ఉపాధ్యాయులు ఆదివారం క్షీరాభిషేకం నిర్వహించారు. దశాబ్దాలుగా జిల్లా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారిగా పదోన్నతులు పొందాలనే ఆకాంక్ష నేటికి నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పరిష్కారం చూపుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి డి.వెంకారెడ్డి, వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు జి.వెంకటేశ్వర్‌రెడ్డి, ఏకేయూ డీన్ డి.వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఉపాధ్యాయులు, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

## వర్షాకాలంలో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలి



సాక్షి, అమరావతి: రానున్న వర్షాకాలంలో ప్రజలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి అన్ని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు తమ సిబ్బందిని, సామగ్రిని సిద్ధం చేసుకోవాలని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. వర్షాకాలంలో విద్యుత్ సరఫరా సన్నాహక కార్యకలాపాలపై ఆదివారం డిస్కంలు, ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కో అధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. విజయానంద్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా విద్యుత్ సరఫరా చేయాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఇంధనశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచించారని తెలిపారు. అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో జిల్లాస్థాయి మానిటరింగ్ కంట్రోల్ రూమ్‌లు ఉన్నాయని చెప్పారు. ఈ కంట్రోల్ రూములు 24 గంటలు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యుత్ పునరుద్ధరణ కార్యకలాపాల కోసం సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు, బాధ్యుల పేర్లు ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఏపీ జెన్‌కో ఎండీ కేవీఎస్ చక్రధర్ బాబు, డిస్కంల సీఎండీలు ఐ.పృథ్వీతేజ్, జె.పద్మ జనార్దనరెడ్డి, కె.సంతోషరావు, ట్రాన్స్‌కో విజిలెన్స్, సెక్యూరిటీ జేఎండీ బి.మల్లారెడ్డి, డైరెక్టర్లు ఏవీకే భాస్కర్, వీరభద్రారెడ్డి పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్‌పై అసభ్య ప్రవర్తన

- నలుగురు యువకులపై కేసు నమోదు

**ఆరిలోవ (తూర్పు విశాఖ):** ట్రాన్స్‌జెండర్ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన నలుగురు యువకులపై ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆరిలోవ ప్రాంతంలోని పైనాపిల్ కాలనీకి చెందిన ట్రాన్స్‌జెండర్ ఈ నెల 9న సెకండ్ షో సినిమాకు వెళ్లి అర్ధరాత్రి ఆటోలో ఇంటికి బయలుదేరింది. అదే ఆటోలో ఉన్న నలుగురు ఆకతాయిలు ట్రాన్స్‌జెండర్‌తో అసభ్యకరంగా ప్రవర్తించారు. యువకులను వారించడానికి ప్రయత్నించగా ఆమెపై చేయిచేసుకున్నారు. దీంతో ఆ ట్రాన్స్‌జెండర్ ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది.

**రాష్ట్రంలో ఇదే తొలి కేసు**

కాగా.. ట్రాన్స్‌జెండర్ రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చింది. దీని ప్రకారం ఎవరైనా ట్రాన్స్‌జెండర్లను చులకనగా చూసినా, వారితో అసభ్యంగా ప్రవర్తించినా ఈ చట్టం కింద కేసు నమోదు చేస్తారు. ఈ చట్టం ప్రకారం ట్రాన్స్‌జెండర్ మహిళ లేదా పురుషుడా అనే విషయం సూచిస్తూ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే.. దాని ప్రకారం కలెక్టర్ వారికి ఆ విధమైన ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తారు. అటువంటి ధ్రువీకరణ పత్రాన్ని ఫిర్యాదు చేసిన ట్రాన్స్‌జెండర్ పొందింది. అందులో మహిళగా నమోదు చేసుకుంది. దీంతో ఆమె ఫిర్యాదును పరిశీలించిన ఆరిలోవ సీఐ సోమశేఖర్ ఈ విషయాన్ని పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాలతో సీఐ ఆటో నంబర్ ద్వారా ఆకతాయిలను గుర్తించారు. వారిపై ట్రాన్స్‌జెండర్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

## ఎన్‌ఐఏ అదుపులో మాజీ మహిళా మావోయిస్టు!

**గుంటూరు రూరల్:** నేషనల్ ఇన్వెస్టిగేషన్ అథారిటీ (ఎన్‌ఐఏ) అధికారులు ఆదివారం గుంటూరు మండలం వెంగళాయపాలెంలో ఓ మహిళను అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఆంధ్రజ్యోతి దినపత్రికలో సబ్‌ఎడిటర్‌గా పని చేసే జ్యోతి అనే మహిళ వెంగళాయపాలెంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని తల్లితోపాటు నివాసం ఉంటోంది. ఆమె ఇంటికి వారం రోజులుగా ఒక మహిళ వచ్చి వారితోపాటు ఉంటోంది. ఆమె జ్యోతికి స్నేహితురాలని, ఆమె పేరు బల్లల పద్మ అని తెలిసింది. కాగా, ఆదివారం మధ్యాహ్నం ఒక్కసారిగా సుమారు 20 మంది పోలీసులు, మహిళా పోలీసులు జ్యోతి ఇంటికి వచ్చి.. ఇంట్లో ఉన్న పద్మను పోలీస్ జీప్‌లో ఎక్కించుకుని విజయవాడ వైపు వెళ్లారు. ఆ సమయంలో జ్యోతి ఇంట్లో లేదని సమాచారం. సాయంత్రం జ్యోతి ఇంటికి వచ్చాక స్థానికులు ఈ విషయం ఆమెకు తెలిపారు. పద్మ మాజీ మావోయిస్టు అని జ్యోతి స్థానికులకు తెలిపినట్టు సమాచారం. దీంతో ఒక్కసారిగా వెంగళాయపాలెం ఉలిక్కిపడింది. పద్మ గతంలో సుదీర్ఘకాలం జైలులో ఉండి అన్ని కేసులు కొట్టివేసిన తరువాత డిగ్రీ పూర్తి చేసిందని సమాచారం. అనంతరం లా చదివిందని, ఇప్పుడు న్యాయశాస్త్రంలో పీజీ చేస్తోందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## గ్రామస్థాయిలోనే దంత వైద్యం



### పీహెచ్‌సీల్లో డెంటల్ క్లినిక్‌లు నిర్వహిస్తున్న వైద్యశాఖ

- రెండేళ్లలో 2.14 లక్షల మందికి వైద్యం
- నోటి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు కూడా..
- నిర్ధారణ అయితే ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం

**సాక్షి, అమరావతి :** గ్రామస్థాయిలోనే అన్నిరకాల వైద్య సేవలను అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు వ్యయ, ప్రయాసలను తగ్గిస్తోంది. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) స్థాయిలోనే వైద్యశాఖ దంత వైద్యసేవలు అందిస్తోంది. ఏపీ వైద్య విధాన పరిషత్ (ఏపీవీవీపీ) పరిధిలోని ఆస్పత్రుల్లో 245 దంత వైద్య విభాగాలు పనిచేస్తున్నాయి. ప్రజలకు దంత వైద్యసేవలను చేరువ చేసేందుకు ఏపీవీవీపీ ఆస్పత్రుల్లోని దంత వైద్యులకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,142 పీహెచ్‌సీలను అనుసంధానించారు. ఈ క్రమంలో దంత వైద్యులు నెలలో ఒకసారి ప్రతి పీహెచ్‌సీనీ సందర్శిస్తూ అక్కడే డెంటల్ క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు.

**2.14 లక్షల మందికి సేవలు..**

నిజానికి.. రెండేళ్ల క్రితం పీహెచ్‌సీల్లో డెంటల్ క్లినిక్స్ నిర్వహణను ప్రారంభించారు. ఇప్పటివరకూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పీహెచ్‌సీల్లో 35,151 డెంటల్ క్లినిక్‌లను నిర్వహించారు. వీటిల్లో 2,14,410 మంది పీహెచ్‌సీల్లో దంత వైద్యసేవలు అందుకున్నారు. పీహెచ్‌సీలకు వెళ్లే దంత వైద్యులు అక్కడే ప్రజలకు ఓరల్ స్క్రీనింగ్ చేస్తున్నారు. చిన్నపాటి దంత సమస్యలకు పీహెచ్‌సీలోనే చికిత్స అందిస్తున్నారు. మెరుగైన వైద్యం అవసరం ఉంటే దగ్గర్లోని సీహెచ్‌సీ, ఏరియా, జిల్లా ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారు.

**ప్రాథమిక దశలోనే సమస్యల గుర్తింపు**

చాలావరకూ ప్రజలు చిన్నచిన్న దంత సమస్యలను నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇవి దీర్ఘకాలం పెద్ద సమస్యలుగా మారుతుంటాయి. ప్రాథమిక దశలోనే దంత సమస్యలను గుర్తించి నివారించడానికి చర్యలు చేపడుతున్నాం. ఇందులో భాగంగా పీహెచ్‌సీ స్థాయిలోనే డెంటల్ క్లినిక్‌లు నిర్వహిస్తున్నాం. తద్వారా ప్రజలు సులువుగా వైద్యులను సంప్రదించడానికి వీలుంటుంది. ఓరల్ స్క్రీనింగ్‌పై పీహెచ్‌సీ వైద్యులకు ఇప్పటికే శిక్షణ ఇప్పించాం. దీంతో ఫ్యామిలీ డాక్టర్ విధానంలో గ్రామాలకు వెళ్తున్న పీహెచ్‌సీ వైద్యులు ఓరల్ స్క్రీనింగ్ చేస్తున్నారు.

– జె. నివాస్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్

**ప్రాథమిక దశలోనే క్యాన్సర్ గుర్తింపునకు..**

మరోవైపు.. ప్రాథమిక దశలోనే నోటి క్యాన్సర్ గుర్తించడానికి వైద్యశాఖ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా వైఎస్సార్ జిల్లా కడప, విజయవాడ డెంటల్ కళాశాలలు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంలోని బోధనాస్పత్రుల్లోని దంత విభాగాలకు అధునాతన వెల్‌స్కోప్ పరికరాలను సమకూర్చారు. వీటిద్వారా నోటి క్యాన్సర్ అనుమానిత లక్షణాలున్న వారికి పరీక్షలు నిర్వహించి వ్యాధిని నిర్ధారిస్తున్నారు. ఇలా ఈ ఏడాది జనవరి నుంచి మే నెల మధ్య ఐదుచోట్ల 1,676 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 61 మందిలో నోటి క్యాన్సర్ నిర్ధారణ అయింది. బాధితులకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందిస్తోంది.

## కుప్పంలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం బాబు వైఫల్యం కాదా?

- అక్కడ ఏం చేయలేని వారు పులివెందులకు చేశానంటే నమ్ముతారా?
- ఇలా అబద్ధాలు చెబుతూ ప్రజల దృష్టిని ఇంకెంతకాలం మళ్లిస్తారు?
- వైఎస్సార్‌సీపీ నేత విజయసాయిరెడ్డి



**సాక్షి, అమరావతి:** కుప్పం ప్రజలకు తాగునీరు, సాగునీరు లాంటి కనీస సౌకర్యాలు కల్పించకపోవడం పాలనా వైఫల్యం కాదా.. అని టీడీపీ అధినేత చంద్రబాబును ఉద్దేశించి వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌చార్జి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. పులివెందులలో కాలువలు పారించింది తానేనని అబద్ధాలు చెబుతూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుతూ పొంతనలేని మాటలు మాట్లాడటమే చంద్రబాబు రాజకీయమని విజయసాయిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు.

**అదీ సీఎం జగన్ బ్రాండ్..**

రాష్ట్ర ప్రజల గుండెల్లో సీఎం వైఎస్ జగన్ సుస్థిర స్థానం సంపాదించుకున్నారని.. మంచి చేశానని నమ్మితేనే ఓటువేయాలని ఆయన ప్రజల్ని అడుగుతున్నారని.. అదీ వైఎస్ జగన్ బ్రాండ్ అని పేర్కొన్నారు. అలా దేశంలో ఏ సీఎం అయినా చెప్పగలరా అని ప్రశ్నించారు. ఇప్పుడు రోడ్లపైకి వచ్చి మాట్లాడుతున్న వారు ప్రజలకు ఏనాడైనా, ఏమైనా చేశారా? చేసి ఉంటే ప్రజలకు తాము ఇది చేశామని ఎందుకు చెప్పలేకపోతున్నారు అని విజయసాయిరెడ్డి నిలదీశారు. ఇక దళితుల విషయానికొస్తే.. దళిత ఫిలాసఫీని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన సీఎం జగన్ అధికార బాధ్యతలు చేపట్టిన దగ్గర్నుంచి ఇప్పటివరకు ఆయన పరిపాలన ఏ విధంగా సాగుతోందో ప్రతిఒక్క దళితుడూ గమనిస్తున్నాడన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని.. విద్య ద్వారానే దళితుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చన్న ప్రగాఢ నమ్మకంతో విద్యారంగంలో ఆయన తెచ్చిన మార్పుల్ని అందరూ గమనించాలన్నారు. ఇక వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఇటీవల విజయవాడలో నిర్వహించిన 'జయహో బీసీ' సభ మాదిరిగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సభలను కూడా త్వరలో నిర్వహించనున్నట్లు విజయసాయిరెడ్డి వెల్లడించారు.

**నేటి నుంచి కేంద్ర కార్యాలయంలో విజయసాయిరెడ్డి..**

ఈనెల 19 నుంచి 23 వరకు విజయసాయిరెడ్డి కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉంటారని కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.

## బాలుడి కుటుంబానికి అండగా ఉంటాం

- రూ.10 లక్షల పరిహారం, ఇంటి పట్టా అందజేసిన మంత్రి జోగి రమేశ్
- మృతుడి సోదరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేశ్, ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు

**చెరుకుపల్లి:** బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పాలవారిపాలెంకు చెందిన పదో తరగతి విద్యార్థి ఉప్పాల అమర్‌నాథ్ హత్యోదంతం ప్రతి ఒక్కరినీ కలచివేసిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేశ్ అన్నారు. అమర్‌నాథ్ కుటుంబ సభ్యులను ఎంపీ మోపిదేవి వెంకట రమణారావుతో కలిసి పరామర్శించిన మంత్రి వారికి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉంటారని.. ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఘటన జరిగిన వెంటనే ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా.. అమర్‌నాథ్‌కు తక్షణ వైద్యసేవలు అందేలా చూడాలని, ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అమర్‌నాథ్ మృతికి కారకులైన నలుగురిలో ముగ్గురిని ఇప్పటికే అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారని, నాల్గవ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకోవటం జరిగిందన్నారు. బాధ్యులను కఠినంగా శిక్షించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల చెక్కు, ఇంటి స్థలం పట్టాను అందించారు. ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు వ్యక్తిగతంగా అందించిన రూ.లక్ష నగదును అందించారు. అమర్‌నాథ్ సోదరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవటంతో పాటు గృహ నిర్మాణం చేస్తామన్నారు.

**'తప్పు ఉంటే మన్నించండి'**

'బిడ్డ పోయిన బాధలో ఉన్న మాకు ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్నాం. మావల్ల ఏమైనా తప్పులు ఉంటే మన్నించండి' అంటూ మృతుడు అమర్‌నాథ్ కుటుంబ సభ్యులు ఎంపీ మోపిదేవి వెంకటరమణారావును కోరారు. ఎంపీ స్పందిస్తూ.. 'మీ బాధను అర్థం చేసుకోగలను, అటువంటివి ఏమీ పట్టించుకోలేదు. మీ కుటుంబానికి ఏ అవసరం ఉన్నా నా తలుపులు తెరిచే ఉంటాయి. మీకు అండగా ఉంటాను' అని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, రేపల్లె ఆర్డీవో పార్థసారథి పాల్గొన్నారు.

తెలంగాణ

## సుపారీ ఇచ్చి.. హత్య చేయించి..

- రిటైర్డ్ ఎంపీడీఓ నల్లా రామకృష్ణయ్య హత్య కేసులో వీడిన మిస్టరీ
- భూముల వివాదంలో కక్షగట్టి హత్య చేయించిన బీఆర్‌ఎస్ నేత అంజయ్య
- కిడ్నాప్ చేసి తీసుకెళ్లి.. గొంతుకు టవల్ బిగించి చంపి..
- సూత్రధారి సహా ముగ్గురు అరెస్టు.. పరారీలో మరో ఇద్దరు



వివరాలు వెల్లడిస్తున్న వరంగల్ సీపీ రంగనాథ్

**సాక్షి ప్రతినిధి, వరంగల్:** జనగామ జిల్లా బచ్చన్నపేటలో హత్యకు గురైన రిటైర్డ్ ఎంపీడీఓ నల్లా రామకృష్ణయ్య(70) కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. సుపారీ గ్యాంగ్ ఆయనను అపహరించి, హత్య చేసిందని.. క్వారీ నీటి గుంటలో మృతదేహాన్ని పడేసి వెళ్లిపోయిందని గుర్తించారు. భూముల వివాదం నేపథ్యంలో బీఆర్‌ఎస్ నేత, జనగామ జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి భర్త అంజయ్య ఈ హత్యకు సూత్రధారి అని తేల్చారు. ఈ మేరకు బచ్చన్నపేట, టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రధాన నిందితుడు గిరబోయిన అంజయ్య, సుపారీ ముఠా సభ్యులు డోలకొండ శ్రీకాంత్, శివరాత్రి బాషా అలియాస్ భాస్కర్‌లను అరెస్టు చేశారు. వారి నుంచి ఒక కారు, మూడు సెల్‌ఫోన్లు, రూ.15 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం సాయంత్రం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ కేసు వివరాలను వెల్లడించారు.

**పోచన్నపేట శివారులో కిడ్నాప్ చేసి...**

అంజయ్యకు, రామకృష్ణయ్యకు మధ్య భూముల విషయంలో గొడవలు ఉన్నాయి. దీనిపై కక్షగట్టిన అంజయ్య.. రామకృష్ణయ్యను హత్య చేయడానికి సిద్ధమయ్యాడు. 2022 జూలైలో జలంధర్ అనే వ్యక్తితో కలసి కారుతో ఢీకొట్టి చంపేందుకు విఫలయత్నం చేశాడు. ఇటీవల తనకు పరిచయమున్న దండుగుల తిరుపతి అనే వ్యక్తితో రూ.8 లక్షలు సుపారీ ఇస్తానని, రామకృష్ణయ్యను చంపాలని ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీనికి అంగీకరించిన తిరుపతి.. తనకు సమీప బంధువులైన డోలకొండ శ్రీకాంత్, శివరాత్రి బాషా అలియాస్ భాస్కర్, దండుగుల రాజులతో కలసి రామకృష్ణయ్య హత్యకు ప్లాన్ చేశాడు. తిరుపతి, శ్రీకాంత్, బాషా, దండుగుల రాజు నలుగురూ కలసి ఈ నెల 15న సాయంత్రం ఒక కారు అద్దెకు తీసుకుని పోచన్నపేట శివారులో మాటు వేశారు. బచ్చన్నపేట నుంచి పోచన్నపేటకు వెళ్తున్న రామకృష్ణయ్యను బలవంతంగా కారులోకి ఎక్కించుకొని, చిన్నరామన్చర్ల శివారుకు తీసుకువెళ్లారు. సుమారు 6.30 గంటల సమయంలో టవల్ మెడకు బిగించి రామకృష్ణయ్యను హత్య చేశారు. మృతదేహాన్ని కారు డిక్కీలో పెట్టుకుని.. చంపక్‌హిల్స్ ప్రాంతానికి వెళ్లి, అక్కడి ఓ క్వారీ నీటిగుంటలో పడవేశారు. హత్య జరిగే నాటికి అంజయ్య ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా రూ.2 లక్షల వరకు నిందితులకు ముట్టజెప్పాడు.

జిల్లా వార్తలు

## కల్యాణ పుష్కరిణికి పూర్వ వైభవం

- నిపుణుల కమిటీ సభ్యుల నియామకం
- పానకాలస్వామి కొండపైకి రోప్‌వే ఏర్పాటుకు చర్యలు
- కనకదుర్గ సన్నిధి నుంచి నృసింహుని గుడికి బస్ సర్వీసులు
- దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మురుగుడు, ఎమ్మెల్యే ఆర్కే, దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ

**మంగళగిరి:** మంగళగిరి లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానానికి చెందిన పెదకోనేరు (కల్యాణ పుష్కరిణి)కి పూర్వ వైభవం తీసుకువస్తామని, నిపుణుల కమిటీని నియమించి వారి సలహాలు, సూచనలతో కోనేరు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని దేవదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే), ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, దేవస్థాన ఈఓ అన్నపురెడ్డి రామకోటిరెడ్డితో కలసి ఆయన ఆదివారం లక్ష్మీనృసింహస్వామి, రాజ్యలక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద కోనేరు అభివృద్ధి పనులను పరిశీలించారు. దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ 108 దివ్య క్షేత్రాల్లో అతి ముఖ్యమైన దివ్య క్షేత్రం మంగళగిరి లక్ష్మీ నృసింహస్వామి దివ్యక్షేత్రమన్నారు. దేవస్థానానికి చెందిన పెద కోనేరు ఒక చారిత్రాత్మకమైనదని, అటువంటి కోనేరు అభివృద్ధిపై సమీక్ష నిర్వహించామన్నారు. పెదకోనేరును రూ.1.50 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, అందులో భాగంగా దేవదాయ ధర్మాదాయ శాఖ రూ.కోటి కేటాయించగా దేవస్థానం రూ.50 లక్షల నిధులను కేటాయించిందని వివరించారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో కోనేరు అభివృద్ధి పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పెదకోనేరు మెట్లు ఎంతో పాతవని, కొన్నేళ్ల క్రితం పిడుగుపాటుకు కొన్నిమెట్లు మరమ్మతులకు గురైనట్లు తెలిపారు. కోనేరు అభివృద్ధి కోసం నిపుణుల కమిటీని నియమించి వారి సలహాలు, సూచనలతో ముందుకువెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కోనేరు అభివృద్ధికి సంబంధించి అంచనాలు మించిన నేపథ్యంలో రివైజ్డ్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. దేవస్థానం చారిత్రాత్మక, ఆధ్యాత్మిక నేపథ్యం దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని, అందులో భాగంగా వాహనాల పార్కింగ్‌కు దేవదాయ శాఖకు చెందిన భూమిని కేటాయిస్తామని పేర్కొన్నారు. కొండపై వేంచేసియున్న పానకాల లక్ష్మీ నృసింహస్వామి వారి సన్నిధికి రోప్‌వే ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న కాలంలో తిరుపతి తరహాలో కోనేరులో స్వామి వారి చక్ర స్నానాలతో పాటు అన్ని రకాల ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. విజయవాడ కనకదుర్గ గుడి నుంచి మంగళగిరి నృసింహుని ఆలయానికి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్ సర్వీసులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అవసరమైతే దేవదాయ శాఖ ఆధ్వర్యంలోనే బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. దేవదాయశాఖలో తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దేవాలయాలకు ఉన్న 3.80 లక్షల ఎకరాల భూముల్లో దాదాపు 15–20వేల ఎకరాల భూములు కోర్టుల పరిధిలో ఉన్నాయని, కోర్టు ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు. దేవదాయ ఆస్తుల పరిరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. కామన్ గుడ్ ఫండ్ కింద రాష్ట్ర వ్యాప్తంగా 618 దేవాలయాలను అభివృద్ధి చేశామని, దేవాలయాల అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు.

## పెద్దాసుపత్రికి జీవసత్వాలు

### గుంటూరు జీజీహెచ్‌కు అత్యాధునిక పరికరాలు

- రూ.60 కోట్ల పరికరాలు పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ఆపరేషన్లు



ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు శ్రీనివాసరావు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం అన్నవరం గ్రామానికి చెందిన ఇతను లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. నెలరోజులుగా కడుపునొప్పి, తీవ్ర వాంతులు, ఇతర అనారోగ్య కారణంతో బాధపడుతూ గుంటూరు జీజీహెచ్‌కు మే 17న వచ్చాడు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు పరీక్షలు చేసి రక్తనాళాలు, ప్యాంక్రియాస్ ఉబ్బి ఉండటం, ఫ్లీహదమని సూడో ఎమ్యూరిజం ఉండటాన్ని గుర్తించి మే 24న అత్యాధునిక ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ పరికరంతో కోత, కుట్లు లేకుండా ఆపరేషన్ చేసి, వ్యాధి నుంచి విముక్తి చేశారు.



జీజీహెచ్‌కు మంజూరు చేసిన రూ. 18 కోట్ల విలువ చేసే లీనియర్ యాక్సిలేటర్



రూ. 2 కోట్లు ఖరీదు చేసే యూరాలజీ వైద్య పరికరం

**గుంటూరు మెడికల్:** రాష్ట్రంలో పేదల పెద్దాసుపత్రిగా పేరుగడించిన గుంటూరు జీజీహెచ్‌ను గత ప్రభుత్వాలు విస్మరించాయి. దాంతో గత ప్రభుత్వాల హయాంలో ఎలుకల కరిచి పసికందు మరణించిన సంఘటన, సెల్‌ఫోన్ వెలుతురులో ఆపరేషన్లు చేసిన ఘటనలు చోటు చేసుకున్నాయి. నేడు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక ఎన్నడూలేని విధంగా రూ.కోట్ల విలువ చేసే వైద్య పరికరాలు ఆస్పత్రికి వచ్చాయి. కార్పొరేట్ ఆస్పత్రుల కంటే దీటుగా నేడు జీజీహెచ్ వైద్యులు ఆపరేషన్లు చేస్తున్నారు.

**రూ.60 కోట్ల పరికరాలు**

గుంటూరు జీజీహెచ్ 1954లో ప్రారంభమైంది. ఏడు జిల్లాలకు చెందిన రోగులు చికిత్స కోసం వస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక గుంటూరు జీజీహెచ్‌లో కని, విని, ఎరుగని రీతిలో రూ.60 కోట్ల విలువ చేసే 500 రకాల వైద్య పరికరాలు నాలుగేళ్ల కాలంలో జీజీహెచ్‌కు వచ్చాయి. ముఖ్యంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం జీజీహెచ్‌కు రోగుల ప్రాణాలు కాపాడే వెంటిలేటర్లు వందల సంఖ్యలో వచ్చాయి.


**అన్ని వైద్య విభాగాలకు...**

జీజీహెచ్‌లో ప్రతి వైద్య విభాగానికి అత్యాధునిక వైద్య పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసింది. అంతర్జాతీయ చికిత్స ప్రమాణాలు పాటించేలా జీజీహెచ్‌లోని నాట్కో క్యాన్సర్ సెంటర్‌కు రూ.18 కోట్లు ఖరీదు చేసే లీనియర్ యాక్సిలేటర్ పరికరాన్ని, రూ.4 కోట్లు ఖరీదు చేసే బ్రాకీ థెరపీ వైద్య పరికరాన్ని ప్రభుత్వం అందించింది. ఈ వైద్య పరికరాల ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులకంటే దీటుగా జీజీహెచ్‌లోని క్యాన్సర్ సెంటర్‌లో అత్యాధునిక వైద్య సౌకర్యాలతో ముందస్తుగానే క్యాన్సర్ నిర్ధారణ చేయడంతోపాటు, స్పెషాలిటీ చికిత్సలు అందిస్తున్నారు. యూరాలజీ వైద్య విభాగంలో రూ.2 కోట్ల ఖరీదు చేసే ఈఎస్‌డబ్ల్యూఎల్ వైద్య పరికరాన్ని ప్రభుత్వం అందజేసింది. ఈ పరికరంలో ద్వారా కిడ్నీలో రాళ్లను ఆపరేషన్ లేకుండా గన్ ద్వారా పేల్చి బయటకు పౌడర్ రూపంలో తీస్తున్నారు. ప్రభుత్వం అందించిన వైద్య పరికరాలతో ఈఎన్‌టీ వైద్య విభాగంలో పుట్టుకతో వినికిడి సమస్యలకు రూ.18 లక్షలు ఖరీదు చేసే కాక్లియర్ ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నారు. జీజీహెచ్‌లో 1500 పడకలకు రూ.3 కోట్లతో ఆక్సిజన్ సౌకర్యం కల్పించారు. రూ.కోటి ఖరీదుచేసే ఆక్సిజన్ ప్లాంట్లను నాలుగు నిర్మించారు. ఇలా రూ.లక్షలు ఖరీదు చేసే విలువైన పరికరాలను నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం జీజీహెచ్‌కు అందజేసింది.

**భవన నిర్మాణాలకు నిధులు**

గత ప్రభుత్వాల కాలంలో నిర్లక్ష్యానికి గురై కేవలం శిలాఫలకాలకే అంకితమైన మాతా శిశు సంరక్షణ (ఎంసీహెచ్) వార్డు నిర్మాణ పనులు ఈ ప్రభుత్వ కాలంలో ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం రూ. 80 కోట్లతో ఎంసీహెచ్ వార్డు నిర్మాణం చేసేందుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేసింది. నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రికి, వైద్య కళాశాలకు రూ.500 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయడంతోపాటు, పలు నూతన భవనాల నిర్మాణాలకు సైతం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పారామెడికల్, నాల్గోతరగతి ఉద్యోగాలు 123, స్టాఫ్‌నర్సుల పోస్టులు 250 మంజూరు చేసి భర్తీచేసింది.

**జీజీహెచ్‌కు స్వర్ణయుగం**



గత ప్రభుత్వాలు చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జీజీహెచ్‌కు కోట్లాది రూపాయలు ఖరీదు చేసే వైద్య పరికరాలు మంజూరు చేసింది. జీజీహెచ్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనా కాలం స్వర్ణయుగంగా పేర్కొనవచ్చు. వైద్య పరికరాలు అందించి వైద్య సిబ్బంది, వైద్యుల పోస్టులు భర్తీ చేయడం కాకుండా నూతనంగా పోస్టులు సైతం ముఖ్యమంత్రి మంజూరు చేశారు.

– డాక్టర్ నీలం ప్రభావతి, జీజీహెచ్ సూపరింటెండెంట్

## కుల రాజకీయాలకు చంద్రబాబు కుట్ర

- జగనన్న పాలనలో బీసీ కులాలకు అధిక ప్రాధాన్యం
- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్



మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్ చిత్రంలో ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు

**చెరుకుపల్లి(రేపల్లె):** కుల రాజకీయాలతో లబ్ధిపొందేందుకు కుట్రలు చేయడం టీడీపీ అధినేత చంద్రబాబుకు, ఆ పార్టీ ఎమ్మెల్యేలకు అలవాటేనని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. మండలంలోని ఉప్పాలవారిపాలెం గ్రామంలో ఇటీవల హత్యకు గురైన అమర్‌నాథ్ కుటుంబ సభ్యులను ఆదివారం జోగి రమేష్ పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. అమర్‌నాథ్ మృతిని అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ధిపొందేందుకు చంద్రబాబు కుట్రలకు తెరలేపడం, ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ప్రవర్తన సిగ్గుచేటని పేర్కొన్నారు. దురదృష్ట ఘటనలకు అడ్డుపెట్టుకొని చంద్రబాబు కులాల రంగుపూయడం మానుకోవాలని హితవుపలికారు. గౌడ కులస్తులను, బీసీలను చంద్రబాబు గతంలో ఎలా మోసం చేశారో అందరికీ తెలుసని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాల అమలులో కులాలు చూడడం లేదని స్పష్టం చేశారు. సంక్షేమ ప్రభుత్వంపై చంద్రబాబు అండ్ కో బురద జల్లేందుకు యత్నిస్తోందని, ఇందులో కుల సంఘాల నాయకులు పావులుగా మారకూడదని హితవుపలికారు. బీసీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యమిస్తున్నారని, అందరూ అండగా నిలవాలని కోరారు. అమర్‌నాథ్ మృతి తర్వాత ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు ఆ కుటుంబానికి అండగా నిలిచారని గుర్తు చేశారు. ఘటన జరిగిన వెంటనే పోలీసులను అప్రమత్తం చేయటంతోపాటు బాధిత కుటుంబానికి అండగా నిలిచారన్నారు. అమర్‌నాథ్ హత్య అమానుషమని పేర్కొన్నారు.

**కుట్రలకు ప్రతిరూపం అనగాని : మోపిదేవి**

టీడీపీ అధికారంలో ఉండగా గుడ్డికాయలంకకు చెందిన గౌడ కులానికి చెందిన వ్యక్తిని పోలీసులు లాకప్ డెత్‌చేస్తే ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌కు తొత్తుగా పనిచేస్తున్న సీఐని రక్షించి బాధిత కుటుంబానికి అన్యాయం చేయటం రేపల్లె నియోజకవర్గ ప్రజలు మరువలేదని ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు గుర్తుచేశారు. పేటేరులో గౌడ కులానికి చెందిన వ్యక్తిని హత్య చేస్తే నేరస్తులకు అండగా నిలిచిన చరిత్ర అనగాని సత్యప్రసాద్‌దని పేర్కొన్నారు. అడవులదీవి గ్రామంలో గౌడ కులానికి చెందిన వ్యక్తిని హత్య చేస్తే హత్య బాధ్యులైన వారికి సహకరించింది అనగాని కాదా అంటూ ప్రశ్నించారు. అలాగే ఇటీవల పట్టణంలో టీడీపీకి చెందిన కౌన్సిలర్‌ను ఆ పార్టీ నాయకులే హత్య చేస్తే హంతలకు వెన్నెదన్నుగా నిలిచిన నీచ సంస్కృతి అనగానిదని ధ్వజమెత్తారు. అమర్‌నాథ్ హత్య పాశవిక చర్యని, నిందితులపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారయంత్రాగాన్ని కోరినట్టు మోపిదేవి వివరించారు. కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, నాయకులు కామినేని కోటేశ్వరరావు, బొర్రా శ్రీనివాసరావు, చెన్ను కోటేశ్వరరావు, తాతా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 8న ఎస్టీ ఉద్యోగుల సమ్మేళనం

**ఎస్టీ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు దేవరకొండ వెంకటేశ్వర్లు**

**గాంధీనగర్(విజయవాడసెంట్రల్):** ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో జూలై ఎనిమిదో తేదీన ఎస్టీ ఉద్యోగుల సమ్మేళనం జరుగుతుందని ఎస్టీ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు దేవరకొండ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎస్టీ ఆదివాసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కొంత మంది ఉన్నత స్థాయి అధికారులు కనీసం ఉద్యోగ సంఘ నాయకులకు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదన్నారు. ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులతో అనుచితంగా వివక్షపూరితంగా వ్యవహరిస్తున్న వారి వివరాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసి సమర్పిస్తామన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమరగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన బదిలీల్లో కూడా ఎస్టీ ఉద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీల పదోన్నతులకు అడ్డుగా ఉన్న అడక్వసి రీచ్ అనే పదాన్ని జీఓ నంబర్ 2 నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సమ్మేళనం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సమావేశంలో కృష్ణా జిల్లా అధ్యక్షులు దేవరకొండ సాంబశివరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కూతాడి శివ బాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**సాత్విక్-చిరాగ్ నెగ్గిన టైటిల్స్**

| ఏడాది | టోర్నీ | టోర్నీ స్థాయి |
|---|---|---|
| 2018 | హైదరాబాద్ ఓపెన్ | సూపర్-100 |
| 2019 | థాయ్‌లాండ్ ఓపెన్ | సూపర్-500 |
| 2022 | ఇండియా ఓపెన్ | సూపర్-500 |
| 2022 | ఫ్రెంచ్ ఓపెన్ | సూపర్-750 |
| 2023 | స్విస్ ఓపెన్ | సూపర్-300 |
| 2023 | ఇండోనేసియా ఓపెన్ | సూపర్-1000 |

**ఇతర ఫలితాలు**

| | | |
|---|---|---|
| 2018 | కామన్వెల్త్ గేమ్స్ | రజతం |
| 2022 | కామన్వెల్త్ గేమ్స్ | స్వర్ణం |
| 2022 | ప్రపంచ చాంపియన్‌షిప్ | కాంస్యం |
| 2023 | ఆసియా చాంపియన్‌షిప్ | స్వర్ణం |
| 2022 | థామస్ కప్ | టీమ్ స్వర్ణం |

**3** ఇండోనేసియా ఓపెన్ టైటిల్ భారత ప్లేయర్లకు దక్కడం ఇది మూడోసారి. మహిళల సింగిల్స్‌లో సైనా (2009, 2010, 2012), పురుషుల సింగిల్స్‌లో శ్రీకాంత్(2017) టైటిల్స్ గెలిచారు.

“ టోర్నీ విజయంకంటే ఆరోన్-యిక్‌లను ఓడించడమే గొప్పగా అనిపిస్తోంది. గతంలో గెలుపునకు చేరువగా వచ్చి కూడా ఓడిపోయాం. ఈసారి పక్కా ప్రణాళికతో వచ్చి ఫలితం సాధించాం. ఇలాంటి విజయాలకు ఇది ఆరంభం మాత్రమే. ఇకపై మరిన్ని పెద్ద టోర్నీల్లో గెలవాలి. గత రెండు టోర్నీల్లో వైఫల్యాల తర్వాత ఆత్మవిమర్శ చేసుకున్నాం. ఈసారి బాగా ఆడకపోతే తొలి రౌండ్‌లోనే ఓడిపోవచ్చు. అందుకే కోచ్‌లు, ఫిజియో, ట్రైనర్ల సహకారంతో చాలా కష్టపడ్డాం. గోపీ సర్ చాలా రోజుల తర్వాత మా మ్యాచ్‌కు వచ్చారు. ఆయన అక్కడ ఉండటం మా ఉత్సాహాన్ని పెంచింది. ఇండోనేసియాలో గెలుపు అంత సులువు కాదు. దిగ్గజాలంతా బరిలోకి దిగుతారు. ఒకప్పుడు ఈ టోర్నీలో ఆడితే చాలనుకునే రోజునుంచి చాంపియన్‌గా నిలవడం వరకు ఇదో సుదీర్ఘ ప్రయాణం.

–సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి

# అపూర్వ జోడీ... అద్భుత విజయం



**ఇండోనేసియా ఓపెన్ డబుల్స్ విజేతగా సాత్విక్-చిరాగ్ ద్వయం**

**ఈ ఘనత సాధించిన తొలి భారతీయ జోడీగా గుర్తింపు**

**ఫైనల్లో ప్రపంచ చాంపియన్ జంటపై విజయం**

**కెరీర్‌లో తొలిసారి సూపర్-1000 టైటిల్ కైవసం**

**రూ. 75 లక్షల 77 వేల ప్రైజ్‌మనీ సొంతం**

జకార్తా వేదికగా ఆదివారం అద్భుతం చోటు చేసుకుంది. గతంలో ఏ భారతీయ బ్యాడ్మింటన్ జోడీకి సాధ్యంకాని ఘనతను సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం సుసాధ్యం చేసి చూపించింది. ప్రతిష్టాత్మక ఇండోనేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీలో ఈ భారత జంట తొలిసారి విజేతగా అవతరించింది. తద్వారా డబుల్స్ విభాగంలో ఈ ఘనత సాధించిన మొదటి జోడీగా కొత్త చరిత్ర సృష్టించింది. గత ఐదేళ్లుగా అంతర్జాతీయ బ్యాడ్మింటన్‌లో తమ విజయాలతో భారత డబుల్స్ విభాగానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన సాత్విక్-చిరాగ్ జోడీ తాజా గెలుపుతో తమ స్థాయిని మరింత ఎత్తుకు పెంచుకుంది. క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్ జంటను ఓడించి సంచలనం సృష్టించిన సాత్విక్-చిరాగ్... ఫైనల్లో ప్రస్తుత ప్రపంచ చాంపియన్ జోడీని కూడా బోల్తా కొట్టించి ఔరా అనిపించింది.

జకార్తా: నిరీక్షణ ముగిసింది. డబుల్స్ విభాగంలో భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఖాతాలో తొలిసారి వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీ టైటిల్ చేరింది. ప్రతిష్టాత్మక ఇండోనేసియా ఓపెన్ మరోసారి భారత్‌కు కలిసొచ్చింది. గతంలో సైనా నెహ్వాల్, కిడాంబి శ్రీకాంత్ సింగిల్స్ విభాగాల్లో విజేతగా నిలువగా... పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం మొదటిసారి చాంపియన్‌గా అవతరించింది. తమ కెరీర్‌లో ఫైనల్ చేరుకున్న తొలి సూపర్-1000 టోర్నీలోనే సాత్విక్-చిరాగ్ ద్వయం టైటిల్ సాధించడం విశేషం. ఆదివారం జరిగిన ఫైనల్లో ప్రపంచ ఆరో ర్యాంక్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి 21-17, 21-18తో ప్రపంచ మూడో ర్యాంక్ జంట, ప్రస్తుత ప్రపంచ చాంపియన్స్‌గా ఉన్న ఆరోన్ చియా-సో వుయ్ యిక్ (మలేసియా)పై గెలుపొందింది. ఈ మ్యాచ్‌కు ముందు 2017 నుంచి ఇప్పటి వరకు ఆరోన్ చియా-సో వుయ్ యిక్‌లతో ఎనిమిదిసార్లు తలపడిన సాత్విక్-చిరాగ్‌లకు ఎనిమిదిసార్లూ ఓటమి ఎదురుకాగా... తొమ్మిదో ప్రయత్నంలో తొలిసారి ఈ మలేసియా టాప్ జోడీపై గెలిచారు.

విజేతగా నిలిచిన సాత్విక్-చిరాగ్ జోడీకి 92,500 డాలర్ల (రూ. 75 లక్షల 77 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 12,000 ర్యాంకింగ్ పాయింట్లు... రన్నరప్ ఆరోన్ చియా-సో వుయ్ యిక్ జంటకు 43,750 డాలర్ల (రూ. 35 లక్షల 84 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 10,200 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

**పక్కా వ్యూహంతో...**

గతంలో మలేసియా జోడీ చేతిలో ఎదురైన ఎనిమిది పరాజయాలను విశ్లేషించి ఈసారి ఎలాగైనా నెగ్గాలనే పట్టుదలతో భారత జోడీ బరిలోకి దిగింది. ఎలా ఆడితే తమ ప్రత్యర్థి జంట ఆట కట్టించే అవకాశముందో అదే రకంగా సాత్విక్-చిరాగ్ ద్వయం ఆడింది. సుదీర్ఘ ర్యాలీలను ఆడుతూనూ పదునైన స్మాష్ షాట్‌లతో వాటికి ఫినిషింగ్ టచ్ ఇచ్చి సాత్విక్-చిరాగ్ సత్తా చాటుకున్నారు. తొలి గేమ్ ఆరంభంలో ఒకదశలో 3-7తో వెనుకబడిన సాత్విక్-చిరాగ్ నెమ్మదిగా తేరుకున్నారు. వరుసగా ఆరు పాయింట్లు గెలిచి 9-7తో ఆధిక్యంలోకి వచ్చారు. అనంతరం మలేసియా జోడీ స్కోరును 9-9 వద్ద సమం చేసినా... సాత్విక్-చిరాగ్ తమ వ్యూహాలకు మరింత పదును పెట్టి ప్రత్యర్థి జంటపై ఒత్తిడి పెంచి వరుసగా మూడు పాయింట్లతో 12-9తో మళ్లీ ఆధిక్యంలోకి వచ్చారు ఆ తర్వాత భారత జోడీ ఈ ఆధిక్యాన్ని కాపాడుకొని తొలి గేమ్‌ను దక్కించుకుంది. రెండో గేమ్‌లో స్కోరు 8-7 వద్ద సాత్విక్-చిరాగ్ వరుసగా మూడు పాయింట్లు గెలిచి 11-7తో... ఆ తర్వాత స్కోరు 14-11 వద్ద ఈసారి వరుసగా నాలుగు పాయింట్లు నెగ్గి 18-11తో ఆధిక్యాన్ని పెంచుకున్నారు. చివర్లో 20-14 వద్ద వరుసగా సాత్విక్-చిరాగ్ వరుసగా నాలుగు పాయింట్లు కోల్పోయి ఆధిక్యం 20-18కి తగ్గడంతో ఒత్తిడికి లోనయ్యారు. అయితే మలేసియా జోడీ అనవసర తప్పిదంతో భారత జోడీకి ఒక పాయింట్ రావడంతో విజయం ఖాయమైంది.

**వరల్డ్ టూర్ టోర్నీలు అంటే...**

ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) వరల్డ్ టూర్‌ను ఆరు స్థాయిలుగా విభజించారు. ఏడాదిలో నాలుగు సూపర్-1000 టోర్నీలు (ఒక్కో టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీ: 12 లక్షల 50వేల డాలర్లు), ఆరు సూపర్-750 టోర్నీలు (ఒక్కో టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీ: 8 లక్షల 50 వేల డాలర్లు), ఏడు సూపర్-500 టోర్నీలు (ఒక్కో టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీ: 4 లక్షల 20 వేల డాలర్లు)...11 సూపర్-300 టోర్నీలు (ఒక్కో టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీ: 2 లక్షల 10 వేల డాలర్లు) ఉంటాయి. వీటితోపాటు సీజన్ ముగింపు టోర్నీ వరల్డ్ టూర్ ఫైనల్స్ (మొత్తం ప్రైజ్‌మనీ: 20 లక్షల డాలర్లు) కూడా జరుగుతుంది. దాంతోపాటు సూపర్-100 టోర్నీలు (ఒక్కో టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీ: 1 లక్ష డాలర్లు) కూడా నిర్వహిస్తారు. టోర్నీ స్థాయిని బట్టి ర్యాంకింగ్ పాయింట్లలో, ప్రైజ్‌మనీలో తేడా ఉంటుంది. సూపర్-1000 టోర్నీలలో అత్యధిక పాయింట్లు, అత్యధిక ప్రైజ్‌మనీ లభిస్తుంది.

# మరింత ఎత్తుకు...

- మేటి జోడీగా ఎదిగిన సాత్విక్-చిరాగ్
- అంతర్జాతీయ టోర్నీల్లో మంచి ఫలితాలు
- ఒలింపిక్స్ పతకమే లక్ష్యంగా ముందుకు

అంతా బాగుంది కానీ ఆరోన్ చియా-సో వుయ్ యిక్ జోడీపై ఎప్పుడు గెలుస్తారు?... గత నెలలో ఆసియా చాంపియన్‌షిప్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ విజేతగా నిలిచిన తర్వాత భారత డబుల్స్ కోచ్ మథియాస్ బోను అడిగిన ప్రశ్న ఇది! 'త్వరలోనే' అంటూ చిరునవ్వుతో బో దీనికి సమాధానమిచ్చాడు. ఆ సమయంలో అతనిలో ఆత్మవిశ్వాసం చూస్తే ఫలితం రాబట్టగలడనిపించింది. నిజంగానే నెల రోజులకే అతను ఆశించిన విజయం దక్కింది. వారిద్దరి ఆట గత కొంత కాలంగా ఎంత మెరుగైందో తెలిసిన కోచ్‌గా, వారిపై ఉన్న నమ్మకంతో మథియాస్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఇప్పటికే ఎనిమిదిసార్లు ఓడిన ప్రత్యర్థిపై సాత్విక్-చిరాగ్ మరో ప్రయత్నంలోనైనా గెలవగలరా అనిపించిన పరిస్థితి అది. కానీ భారత ద్వయం అద్భుత ఆటతో తమ కోచ్ కోరికను నెరవేర్చారు. గత ఐదేళ్లుగా అంతర్జాతీయ సర్క్యూట్‌లో నిలకడగా రాణిస్తూ వరుస విజయాలు సాధిస్తూ వచ్చిన ఈ జోడీ ఇప్పుడు మరో ప్రతిష్టాత్మక టోర్నీలో సత్తా చాటింది. కొన్నాళ్ల క్రితమే కెరీర్‌లో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా నాలుగో స్థానానికి చేరిన భారత జంట స్థాయికి తగ్గ ప్రదర్శనతో చెలరేగుతోంది.

- 2019లో థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్-500 టోర్నీ గెలవడంతో సాత్విక్-చిరాగ్ బీడబ్ల్యూఎఫ్ వేదికపై ప్రధాన ఆకర్షణగా మారారు. అయితే కోవిడ్, తదనంతర పరిణామాల్లో చాలా మంది లాగే వీరిద్దరి ఆట కూడా లయ తప్పింది. దాంతో చెప్పుకోదగ్గ విజయాలు దక్కలేదు. ముఖ్యంగా 2021లో ఎన్నో అంచనాలు పెట్టుకున్న టోక్యో ఒలింపిక్స్‌లో వీరు నిరాశపర్చారు. కనీసం క్వార్టర్ ఫైనల్‌కు కూడా చేరలేకపోయారు. అయితే ఆ తర్వాత ఈ భారత జోడీ తీవ్రంగా శ్రమించింది. ముఖ్యంగా ఎండ్‌గేమ్‌లో తమకు ఇబ్బందిగా మారిన ఆటను మెరుగుపర్చుకోవడంతో పాటు మానసికంగా కూడా దృఢంగా మారింది. ఒకప్పుడు ఒత్తిడిలో ఒక పాయింట్ కోల్పోతే ఆ తర్వాత వరుసగా 2-3 పాయింట్లు చేజార్చుకునేవారు. అలాంటి స్థితిని వీరు అధిగమించారు. దాంతో 2022లో విజయాలు నడిచొచ్చాయి. సూపర్-500, సూపర్-750 టోర్నీల్లో టైటిల్స్ సాధించిన ఈ జోడీ కామన్వెల్త్ గేమ్స్, థామస్ కప్‌లాంటి ఈవెంట్లలో కూడా స్వర్ణాలతో మెరిసింది. అన్నింటికి మించి ఏడాది క్రితం ఎక్కడ ఒలింపిక్స్ ఓడారో అదే టోక్యో వేదికపై వరల్డ్ చాంపియన్‌షిప్ సాధించిన పతకం వీరిద్దరి స్థాయిని మరింత పెంచింది.




ఫిజియో కిరణ్, చీఫ్ కోచ్ గోపీచంద్, ఫిట్‌నెస్ ట్రైనర్ గణేశ్, డబుల్స్ కోచ్ మథియాస్ బోలతో సాత్విక్-చిరాగ్

- భారత బ్యాడ్మింటన్ చరిత్రలో డబుల్స్ విభాగంలో గొప్ప ఘనతలు చాలా తక్కువగా నమోదయ్యాయి. గుత్తా జ్వాల-అశ్విని పొన్నప్ప వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సాధించిన కాంస్యమే అన్నింటికంటే మెరుగైన ప్రదర్శన. పురుషుల డబుల్స్‌లోనైతే అదీ లేదు. కానీ సాత్విక్-చిరాగ్ జత కట్టిన తర్వాత టోర్నీ ఏదైనా ఈ ఈవెంట్‌లో కచ్చితంగా పతకం మన ఖాతాలో చేరుతుందనే భరోసా పెరిగింది. ముఖ్యంగా డబుల్స్‌కు కూడా ప్రత్యేక కోచ్‌ను నియమించాలనే భారత బ్యాడ్మింటన్ సంఘం (బాయ్) నిర్ణయం వీరిద్దరికి ఎంతో మేలు చేసింది. సాత్విక్-చిరాగ్ విజయాల్లో కోచ్ మథియాస్ బో పాత్ర కూడా ఎంతో ఉంది. డెన్మార్క్‌కు చెందిన మాజీ ఆటగాడు ఒకప్పుడు డబుల్స్‌లో వరల్డ్ నంబర్‌వన్‌గా నిలిచాడు. టోక్యో ఒలింపిక్స్‌కు ముందు తాత్కాలికంగా మథియాస్ జట్టుకు కోచ్‌గా ఉన్నాడు కానీ ఆటగాళ్ల గురించి తెలుసుకునేందుకు కూడా అది సరిపోలేదు. ఒలింపిక్స్ తర్వాత సుమారు ఆరు నెలల పాటు మన జట్టుకు కోచ్ లేడు. అయితే చివరకు 'బాయ్' మళ్లీ మథియాస్‌నే సరైన వ్యక్తిగా భావించి 2022 ఏప్రిల్‌లో తీసుకు రాగా... ఆ తర్వాత భారత ద్వయం ఆట దూసుకుపోయింది.
- ఈ ఏడాది ఆరంభంలో గాయం కారణంగా సాత్విక్ రెండు నెలల పాటు ఆటకు దూరమయ్యాడు. ఆ సమయంలో ధ్రువ్ కపిలతో చిరాగ్ జత కట్టగా, సరైన ఫలితాలు రాలేదు. దీనిని బట్టి ఈ ద్వయం మధ్య 'బాండింగ్' ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. కోలుకున్న తర్వాత సాత్విక్-చిరాగ్ స్విస్ ఓపెన్ విజయంతో మళ్లీ దారిలోకి వచ్చారు. ఆసియా చాంపియన్‌షిప్‌లో స్వర్ణంతో ఆ జోరు కొనసాగగా... ఇప్పుడు సూపర్-1000లాంటి పెద్ద ఈవెంట్‌లో సాధించిన టైటిల్ వారి స్థాయిని మరింత పెంచింది. ఈ ఏడాది ఆసియా క్రీడలు ఉన్నాయి. సహజంగానే చైనా, మలేసియా, ఇండోనేసియాలాంటి పటిష్ట జట్ల నుంచి పోటీ ఎదురయ్యే అవకాశం ఉన్నా... తాజా ఫామ్‌ను బట్టి చూస్తే మరో పతకం ఖాయం. అయితే 'టోక్యో' గాయాలు మాన్పేందుకు 'పారిస్' పిలుస్తోంది. ఇదే దూకుడు, ఇదే తరహా ఆటను కొనసాగిస్తే 2024 పారిస్ ఒలింపిక్స్‌లో పతకం సాధించాలనే స్వప్నం సాకారం అయ్యేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయి. ఇకపై సాత్విక్-చిరాగ్ ఏకైక లక్ష్యం కూడా అదే అనడంలో సందేహం లేదు.

–సాక్షి క్రీడా విభాగం

## సీఎం వైఎస్ జగన్ అభినందన

సాక్షి, అమరావతి: ప్రతిష్టాత్మక ఇండోనేషియా ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్‌ను సాధించిన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్‌ను ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులో జరిగే టోర్నీల్లో సాత్విక్-చిరాగ్ జంట మరిన్ని విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## ప్రపంచ చాంపియన్‌షిప్‌కు మురళీ శ్రీశంకర్ అర్హత



భువనేశ్వర్: భారత స్టార్ లాంగ్‌జంపర్ మురళీ శ్రీశంకర్ ఆగస్టులో హంగేరిలో జరిగే ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించాడు. ఇక్కడ జరుగుతున్న జాతీయ సీనియర్ అంతర్ రాష్ట్ర అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో కేరళకు చెందిన శ్రీశంకర్ క్వాలిఫయింగ్ రౌండ్‌లో అర్హత ప్రమాణాన్ని (8.25 మీటర్లు) అధిగమించాడు. 24 ఏళ్ల శ్రీశంకర్ తొలి ప్రయత్నంలోనే 8.41 మీటర్ల దూరం దూకి తన అత్యుత్తమ వ్యక్తిగత ప్రదర్శన నమోదు చేయడంతోపాటు ఫైనల్‌కు చేరాడు. ఈ ప్రదర్శనతో శ్రీశంకర్ సెప్టెంబర్-అక్టోబర్‌లలో చైనాలో జరిగే ఆసియా క్రీడలకు కూడా అర్హత పొందాడు. మహిళల లాంగ్‌జంప్ ఈవెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భగవతి భవాని యాదవ్, కార్తీక, కుసుమ ఫైనల్‌కు అర్హత సాధించారు.

## సాయి కార్తీక్‌కు డబుల్స్ టైటిల్



సాక్షి, హైదరాబాద్: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) ఫ్యూచర్స్ టోర్నీలో హైదరాబాద్‌కు చెందిన గంటా సాయి కార్తీక్ రెడ్డి పురుషుల డబుల్స్ టైటిల్‌ను సాధించాడు. ఇండోనేసియా రాజధాని జకార్తాలో ఆదివారం జరిగిన డబుల్స్ ఫైనల్లో సాయి కార్తీక్ రెడ్డి-సిద్ధాంత్ భాటియా (భారత్) ద్వయం 6-7 (3/7), 7-5, 10-5తో 'సూపర్ టైబ్రేక్'లో సోరా ఫకుడా-తొమోహిర్ మసాబాయాషి (జపాన్) జోడీని ఓడించింది.

# చాంపియన్ భారత్

**ఇంటర్ కాంటినెంటల్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ**




భువనేశ్వర్: సొంతగడ్డపై మరోసారి సత్తా చాటుకున్న భారత ఫుట్‌బాల్ జట్టు నాలుగు దేశాల ఇంటర్ కాంటినెంటల్ కప్ టోర్నమెంట్‌లో చాంపియన్‌గా నిలిచింది. ఆదివారం కళింగ స్టేడియంలో జరిగిన ఫైనల్లో సునీల్ ఛెత్రి నాయకత్వంలోని భారత జట్టు 2-0 గోల్స్ తేడాతో లెబనాన్ జట్టుపై గెలిచింది. 2018లోనూ భారత జట్టు ఈ టైటిల్‌ను సాధించింది. లెబనాన్‌తో జరిగిన ఫైనల్లో భారత్ తరఫున కెప్టెన్ సునీల్ ఛెత్రి (46వ ని.లో), లాలియన్‌జులా చాంగ్తె (65వ ని.లో) ఒక్కో గోల్ చేశారు. లెబనాన్ జట్టుపై 46 ఏళ్ల తర్వాత భారత జట్టు గెలుపొందడం విశేషం. చివరిసారి భారత్ 1977లో ప్రెసిడెంట్స్ కప్ టోర్నీలో లెబనాన్‌పై 4-2 గోల్స్ తేడాతో నెగ్గింది. ఆ తర్వాత లెబనాన్‌తో భారత్ మరో ఆరు మ్యాచ్‌లు ఆడగా... మూడింటిలో ఓడి, మూడింటిని 'డ్రా' చేసుకుంది.

# 'యాషెస్' టెస్టుకు వర్షం దెబ్బ

**ఆస్ట్రేలియా 386 ఆలౌట్**



బర్మింగ్‌హామ్: ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య తొలి 'యాషెస్' టెస్టు మ్యాచ్ వర్షం బారిన పడింది. వాన కారణంగా మూడో రోజు కేవలం 32.4 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. ఆదివారం మ్యాచ్ నిలిచిపోయే సమయానికి ఇంగ్లండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 28 పరుగులు చేసింది. డకెట్ (19), క్రాలీ (7) ఒకే స్కోరు వద్ద పెవిలియన్ చేరగా...ప్రస్తుతం పోప్ (0), రూట్ (0) క్రీజ్‌లో ఉన్నారు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 311/5తో ఆట కొనసాగించిన ఆస్ట్రేలియా తమ తొలి ఇన్నింగ్స్‌లో 386 పరుగులకు ఆలౌటైంది. దాంతో ఇంగ్లండ్‌కు 7 పరుగుల అతి స్వల్ప ఆధిక్యం లభించింది. ఉస్మాన్ ఖ్వాజా (321 బంతుల్లో 141; 14 ఫోర్లు, 3 సిక్స్‌లు) తన స్కోరుకు మరో 15 పరుగులు జోడించగా, కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (38; 3 సిక్స్‌లు) రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో స్టువర్ట్ బ్రాడ్, రాబిన్సన్ మూడు వికెట్ల చొప్పున తీశారు.

# జింబాబ్వే, వెస్టిండీస్ శుభారంభం







హరారే: వన్డే ప్రపంచకప్ క్వాలిఫయింగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో జింబాబ్వే, వెస్టిండీస్ జట్లు శుభారంభం చేశాయి. ఆదివారం మొదలైన ఈ టోర్నీలో... గ్రూప్ 'ఎ' తొలి లీగ్ మ్యాచ్‌ల్లో జింబాబ్వే ఎనిమిది వికెట్ల తేడాతో నేపాల్ జట్టును ఓడించగా... వెస్టిండీస్ 39 పరుగుల తేడాతో అమెరికా జట్టుపై గెలిచింది. నేపాల్ నిర్దేశించిన 291 పరుగుల లక్ష్యాన్ని జింబాబ్వే 44.1 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి ఛేదించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' క్రెయిగ్ ఇర్విన్ (128 బంతుల్లో 121 నాటౌట్; 15 ఫోర్లు, 1 సిక్స్), సీన్ విలియమ్స్ (70 బంతుల్లో 102 నాటౌట్; 13 ఫోర్లు, 1 సిక్స్) అజేయ సెంచరీలతో జింబాబ్వే విజయంలో కీలక పాత్ర పోషించారు. ఇర్విన్, సీన్ విలియమ్స్ మూడో వికెట్‌కు అజేయంగా 164 పరుగులు జత చేశారు. అంతకుముందు నేపాల్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 290 పరుగులు చేసింది. ఓపెనర్ కుశాల్ భుర్తెల్ (95 బంతుల్లో 99; 13 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఒక్క పరుగు తేడాతో సెంచరీని చేజార్చుకోగా... ఆసిఫ్ షేక్ (100 బంతుల్లో 66; 7 ఫోర్లు) అర్ధ సెంచరీ చేశాడు. జింబాబ్వే బౌలర్ రిచర్డ్ ఎన్‌గరవా నాలుగు వికెట్లు తీశాడు.

**రాణించిన జాన్సన్**

వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 298 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన అమెరికా 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 258 పరుగులు చేసి ఓడిపోయింది. గజానంద్ సింగ్ (109 బంతుల్లో 101 నాటౌట్; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ సెంచరీ చేసినా ఫలితం లేకపోయింది. అంతకుముందు వెస్టిండీస్ 49.3 ఓవర్లలో 297 పరుగులకు ఆలౌటైంది. జాన్సన్ చార్లెస్ (66; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), షై హోప్ (54; 6 ఫోర్లు, 1 సిక్స్), రోస్టన్ ఛేజ్ (55; 4 ఫోర్లు, 1 సిక్స్), జేసన్ హోల్డర్ (40 బంతుల్లో 56; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీలు సాధించారు. నేడు జరిగే మ్యాచ్‌ల్లో యూఏఈతో శ్రీలంక; ఒమన్‌తో ఐర్లాండ్ తలపడతాయి.

# సెమీస్‌లో తెలుగు టాలన్స్



జైపూర్: ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పీహెచ్‌ఎల్)లో హైదరాబాద్‌కు చెందిన తెలుగు టాలన్స్ జట్టు తమ విజయపరంపర కొనసాగిస్తోంది. సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో తెలుగు టాలన్స్ జట్టు 26-25తో ఒక్క పాయింట్ తేడాతో గోల్డెన్ ఈగల్స్ ఉత్తరప్రదేశ్ జట్టుపై గెలిచింది. కంకణాల అభిషేక్ రెడ్డి యజమానిగా ఉన్న తెలుగు టాలన్స్ జట్టు ఈ విజయంతో పీహెచ్‌ఎల్‌లో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. గోల్డెన్ ఈగల్స్‌తో మ్యాచ్‌లో తెలుగు టాలన్స్ గోల్‌కీపర్ రాహుల్ విశేషంగా రాణించాడు. అతను ఏకంగా 24 సార్లు ప్రత్యర్థి ఆటగాళ్లుగోల్‌పోస్ట్‌పై కొట్టిన షాట్‌లను నిలువరించాడు. కైలాష్ పటేల్ ఐదు గోల్స్ సాధించడంతోపాటు 'మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్' అవార్డు గెల్చుకున్నాడు. ఎనిమిది మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న తెలుగు టాలన్స్ 12 పాయింట్లతో మహారాష్ట్ర ఐరన్‌మెన్ జట్టుతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉంది.

# అభిషేక్ 'పసిడి' గురి



మెడెలిన్ (కొలంబియా): తొలి రెండు ప్రపంచకప్ టోర్నీలకు భారత జట్టులోకి ఎంపిక కాలేకపోయిన భారత స్టార్ ఆర్చర్ అభిషేక్ వర్మ పసిడి పతకంతో పునరాగమనం చేశాడు. ఆర్చరీ సీజన్‌లోని మూడో ప్రపంచకప్‌లో అభిషేక్ వర్మ పురుషుల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో చాంపియన్‌గా నిలిచాడు. ఫైనల్లో అభిషేక్ వర్మ 148-146తో జేమ్స్ లుట్జ్ (అమెరికా)పై నెగ్గాడు. సెమీఫైనల్లో 148-143తో లుకాస్ అబ్రెయు (బ్రెజిల్)పై నెగ్గిన అభిషేక్... క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ నంబర్‌వన్ మైక్ ష్కాలెసర్ (నెదర్లాండ్స్)పై సంచలన విజయం సాధించాడు. ప్రపంచకప్ టోర్నీలలో అభిషేక్‌కిది మూడో వ్యక్తిగత స్వర్ణ పతకం. 2015, 2021లలో జరిగిన ప్రపంచకప్ టోర్నీల్లోనూ విజేతగా నిలిచాడు.

**స్టాక్ మార్కెట్లు** (శుక్రవారం ముగింపు)

| దేశీ సూచీలు | | |
|---|---|---|
| సెన్సెక్స్ ▲ | 467 | 63,385 |
| నిఫ్టీ ▲ | 138 | 18,826 |

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

| విదేశీ సూచీలు | | | |
|---|---|---|---|
| నాస్‌డాక్ | 13,690 | ▼ | 93 |
| డోజోన్స్ | 34,299 | ▼ | 109 |
| ఎఫ్‌టీఎస్‌ఈ 100 | 7,643 | ▲ | 14 |
| డాక్స్ | 16,358 | ▲ | 68 |
| షాంఘై | 3,273 | ▲ | 20 |
| నికాయ్ | 33,706 | ▲ | 221 |

• అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్



# వాణిజ్య ప్రాపర్టీకి యజమాని అవుతారా..!



- రూ.300తోనూ పెట్టుబడికి అవకాశం
- అందుబాటులో నాలుగు రీట్‌లు
- దీర్ఘకాలంలో వీటిలో మెరుగైన రాబడులు
- వీటితో రిస్క్‌లూ ఉన్నాయ్
- ప్రాపర్టీల ధరలు పడిపోవచ్చు
- ఆర్థిక సంక్షోభాల ప్రభావమూ ఉంటుంది
- అన్నీ తెలుసుకున్నాకే ముందుకు వెళ్లాలి

ప్రాపర్టీపై పెట్టుబడి పెట్టాలనే ఆసక్తి చాలా మందిలో ఉంటుంది. నివాసం కోసం కొనుగోలు చేసే ఇల్లు ఎప్పటికీ పెట్టుబడి కాబోదు. రాబడులు అందించేదే పెట్టుబడి అవుతుంది. ఆ విధంగా చూస్తే వాణిజ్య రియల్ ఎస్టేట్ పెట్టుబడి కిందకే వస్తుంది. మరి వాణిజ్య ప్రాపర్టీ కొనుగోలు చేయాలంటే రూ.కోట్ల పెట్టుబడి కావాలి. అంత పెట్టుబడి అందరికీ సాధ్యపడదు. రూ.కోట్లతో పని లేకుండా, వెయ్యి రూపాయలు ఉన్నా.. వాణిజ్య ప్రాపర్టీకి యజమానులను చేసేవే రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (రీట్/ఆర్‌ఈఐటీ)లు. ప్రతీ ఇన్వెస్టర్‌కు ఇవి అనుకూలమని చెప్పడానికి కుదరదు. కొందరికే అనుకూలం. రీట్‌లో పెట్టుబడితో ప్రయోజనం ఏ మేరకు? ఎవరికి అనువైనవో తెలియజేసే కథనం ఇది...

రియల్ ఎస్టేట్ అనేది భారతీయులకు ఎంతో ఇష్టమైన ప్రాధాన్య పెట్టుబడుల్లో ఒకటిగా ఉంటుంది. ఇల్లు లేదా ఫ్లాట్‌పైనే ఎక్కువ మంది ఇన్వెస్ట్ చేస్తుంటారు. ఎందుకంటే తమ బడ్జెట్ ధరలో ఇవి అందుబాటులో ఉంటాయి కనుక. అదే ఓ కమర్షియల్ షాప్ లేదా బిల్డింగ్ కొనుగోలు చేయాలంటే కొంచెం అధిక మొత్తం కావాల్సి వస్తుంది. వ్యక్తులు వాణిజ్య ప్రాపర్టీలపై తక్కువగా పెట్టుబడులు పెట్టడం వెనుక ఉన్న ప్రధాన కారణం ఇదే. అయినా కానీ, తమ శక్తికొద్దీ, తమ బడ్జెట్ పరిధిలోనే వాణిజ్య రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టుకోవాలని అనుకునే వారికోసం ఉద్దేశించినవి రీట్‌లు. ఇన్వెస్టర్లకు మరిన్ని సాధనాలను అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో సెబీ వీటికి అనుమతించింది. భారత స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో లిస్ట్ అయిన తొలి రీట్ 'ఎంబసీ ఆఫీస్ పార్క్స్'. రూ.4,750 కోట్లను సమీకరించి 2019 ఏప్రిల్‌లో ఇది లిస్ట్ అయింది.

## సానుకూలతలు..


అధిక రాబడులు ఇచ్చే వాణిజ్య రియల్టీలో స్వల్ప మొత్తం పెట్టుబడికి రీట్ వీలు కల్పిస్తుంది. కావాలంటే ఒక్క యూనిట్ కూడా కొనుగోలు చేసుకోవచ్చు. లిస్ట్ అయిన అన్ని రీట్‌లలో ఎంబసీ ఆఫీస్ పార్క్స్ రీట్ యూనిట్ ధర రూ.303గా ఉంది. అంటే రూ.303తో ఇందులో పెట్టుబడికి అవకాశం ఉంటుంది. రిటైల్ మాల్స్‌తో కూడిన నెక్సస్ సెలక్ట్ ట్రస్ట్ రీట్‌లో అయితే రూ.107తో ఒక యూనిట్ కొనుగోలు చేసుకోవచ్చు. అద్దె ఆదాయం రూపంలో రీట్‌లకు స్థిరంగా ఆదాయం వస్తుంటుంది. పన్నులు పోను 90 శాతం లాభాన్ని వాటాదారులకు పంపిణీ చేయాలనేది నిబంధన. కనుక ప్రతీ మూడు నెలలకు రీట్ యూనిట్ వాటాదారులకు ఆదాయం వస్తుంటుంది. కచ్చితంగా, నూటికి నూరు శాతం డివిడెండ్ వస్తుందన్న గ్యారంటీ ఉండదు. ఆర్థిక సంక్షోభ సమయాల్లో, ఇతర క్లిష్ట పరిస్థితుల్లో రాకపోవచ్చు. లేదా డివిడెండ్ ఆదాయం పంపిణీని తగ్గించొచ్చు. కానీ అవి తాత్కాలిక పరిణామాలే. రీట్‌లో ఇన్వెస్ట్ చేయడం వల్ల పెట్టుబడుల్లో వైవిధ్యం ఏర్పడుతుంది. ఇతర సాధనాలతో పాటు వీటికి కొంత కేటాయింపులు చేసుకోవడం ద్వారా వైవిధ్యం చేసుకోవచ్చు.

## ప్రతికూలతలు

స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో ట్రేడ్ అవుతుంటాయి కనుక రీట్‌లలో ముందుగా మార్కెట్ రిస్క్ ఉంటుందని గుర్తుంచుకోవాలి. అంతర్జాతీయ, జాతీయ పరిణామాల ప్రభావం ఈక్విటీ మార్కెట్లపై ఉన్నట్టే.. వీటి ధరల్లోనూ అస్థిరతలు ఉంటాయి. ఇతర షేర్ల మాదిరే డిమాండ్ సరఫరా వీటి యూనిట్ ధరలను నిర్ణయిస్తుంది. క్లియర్ టైటిల్ కాకపోతే రీట్‌లు న్యాయపరమైన వివాదాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. రీట్‌లలో ఉన్న ఒక పెద్ద ప్రతికూలత ఏమిటంటే, అవి కలిగి ఉన్న రియల్ ఎస్టేట్ ఆస్తుల విలువపైనే యూనిట్ నికర విలువ (ఎన్ఏవీ) ఆధారపడి ఉంటుంది. రియల్ ఎస్టేట్ ధరలు పడిపోతే, అది యూనిట్ ధరపైనా ప్రతిఫలిస్తుంది. దాంతో నష్టాలు ఎదుర్కోవాల్సి రావచ్చు. రియల్ ఎస్టేట్ ధరలు పడిపోతున్నాయని తెలిస్తే, వెంటనే పెట్టుబడులు వెనక్కి తీసుకోవాలి. పెట్టుబడి శ్రేణి ఆఫీస్ స్థలాలు డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోతే, స్వల్ప కాలం నుంచి మధ్య కాలానికి వాటి ఆస్తుల ధరల పెరుగుదలకు దారితీస్తుందని, ఇది కూడా ఒక రిస్కేనని అగర్వాల్ తెలిపారు. ఆఫీసు స్థలాలను లీజుకు ఇవ్వడం ద్వారా వచ్చే ఆదాయాన్నే రీట్‌లు వాటాదారులకు పంపిణీ చేస్తాయి. మరి రీట్‌ల నిర్వహణలోని ఆస్తుల్లో ఆక్యుపెన్సీ (భర్తీ) ఇక్కడ కీలకం అవుతుంది. కొంత స్థలం ఖాళీగా మిగిలిపోతే ఆ మేరకు ఆదాయం తగ్గిపోతుంది. అది డివిడెండ్ పంపిణీని ప్రభావితం చేస్తుంది. ప్రతికూల ఆర్థిక పరిస్థితులు, మార్కెట్ క్షీణత సందర్భాల్లో కార్యాలయ స్థలాలకు ఖాళీ ఏర్పడవచ్చు. చివరిగా రీట్‌లలో పెట్టుబడులకు తప్పనిసరిగా బ్రోకర్ వద్ద ట్రేడింగ్, డీమ్యాట్ ఖాతా కలిగి ఉండాల్సిందే.

## రాబడులు ఎలా..?

రీట్‌లో పెట్టుబడులపై రెండు రకాలుగా రాబడి ప్రయోజనానికి అవకాశం ఉంటుంది. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో యూనిట్ ధర వృద్ధి చెందడం ద్వారా పెట్టుబడి విలువ పెరుగుతుంది. యూనిట్ ధర పెరగడానికి రెండు అంశాలు దోహదం చేస్తాయి. ఆ రీట్ నిర్వహణలోని ఆస్తుల విలువ పెరగడం, ఆయా ఆస్తులపై అద్దె రాబడి పెరగడం యూనిట్ విలువను పెంచుతుంది. మరో రూపంలో ఇవి డివిడెండ్ చెల్లిస్తుంటాయి. కాకపోతే స్టాక్స్‌తో పోలిస్తే వీటిల్లో డివిడెండ్ పంపిణీ ఎక్కువగా ఉంటుంది. సెబీ నిబంధనల ప్రకారం రీట్‌లు తమ పోర్ట్‌ఫోలియోలో 80 శాతం ఆదాయాన్నిచ్చే ఆస్తులు కలిగి ఉండాలి. అంటే నిర్మాణం పూర్తయి క్రమం తప్పకుండా అద్దె ఆదాయం వచ్చేవి. మిగిలినవి నిర్మాణంలో ఉన్నవి కావొచ్చు. దీంతో 80 శాతం ఆస్తుల నుంచి వచ్చే ఆదాయాన్ని వాటాదారులకు పంపిణీ చేయడానికి వీలుంటుంది. రెంట్, లీజు ఆదాయానికి తోడు, రియల్ ఎస్టేట్ విలువ పెరగడం రూపంలోనూ యూనిట్‌దారులకు ఆదాయం వస్తుందని అనరాక్ క్యాపిటల్ సీఈవో, ఎండీ శోభిత్ అగర్వాల్ తెలిపారు.




## రీట్ అంటే..?

మ్యూచువల్ ఫండ్ మాదిరే రీట్ కూడా. ఒక ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ పథకం ఎన్నో స్టాక్స్‌లో పెట్టుబడులు పెడుతుంటుంది. కానీ, ఇన్వెస్టర్లకు షేర్లకు బదులు యూనిట్లను కేటాయిస్తుంటుంది. రీట్ కూడా వాణిజ్య రియల్ ఎస్టేట్ ప్రాపర్టీలపై పెట్టుబడులు పెడుతుంది. ఆయా ప్రాపర్టీలకు సంబంధించి యూనిట్లను కేటాయిస్తుంది. ఫండ్స్ నిర్వహణలో షేర్లు, ఈటీఎఫ్‌లు, బాండ్లు, సెక్యూరిటీలు ఉన్నట్టే, రీట్‌ల నిర్వహణలో రియల్ ఎస్టేట్ ఆస్తులు ఉంటాయి. ప్రస్తుతం మూడు రీట్‌లు అందుబాటులో ఉన్నాయి. ఎంబసీ ఆఫీస్ పార్క్స్, మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్స్, బ్రూక్‌ఫీల్డ్ రియల్ ఎస్టేట్ ట్రస్ట్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో లిస్ట్ అయి ఉన్నాయి. ఇవన్నీ వాణిజ్య ప్రాపర్టీల్లోనే ఇన్వెస్ట్ చేస్తాయి. ఈ మూడింటి నిర్వహణలో దేశవ్యాప్తంగా వివిధ పట్టణాల్లో 93 మిలియన్ చదరపు అడుగుల వాణిజ్య ఆఫీసు స్థలాలు ఉన్నాయి. "ఈ మూడు రీట్‌లు లిస్టింగ్ ధరతో పోలిస్తే ప్రీమియంలో ట్రేడ్ అవుతున్నాయి. వీటిల్లో రాబడులు, నగదు, డివిడెండ్ ఈల్డ్, క్యాపిటల్ వృద్ధి కలిపి వార్షికంగా 13–15 శాతం మధ్య ఉన్నాయి"అని కొలియర్స్ ఇండియా ఎండీ పీయూశ్ గుప్తా తెలిపారు. ఇవి వార్షికంగా 5–6 శాతం మధ్య రాబడిని త్రైమాసికం వారీగా యూనిట్‌దారులకు చెలిస్తున్నాయి. ఇవి కాకుండా రిటైల్ షాపులతో కూడిన మాల్స్‌ను నిర్వహించే నెక్సస్ సెలక్ట్ ట్రస్ట్ పేరుతో మరో రీట్ కూడా ఉంది.

## ఇన్వెస్టర్ల ముందున్న మార్గం?

రీట్‌లకు మంచి భవిష్యత్తు ఉంటుందని రియల్ ఎస్టేట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ప్రాపర్టీ మార్కెట్లలో గ్రేడ్ ఏ ఆఫీసు స్థలాలపై పెట్టుబడులు పెట్టేందుకు పోటీ పడుతున్నట్టు శోభిత్ అగర్వాల్ తెలిపారు. అలాగే, భవిష్యత్తులో మెరుగైన డివిడెండ్ ఆదాయానికి అవకాశం ఉంటుంది. రీట్‌ను వైవిధ్యానికి ఉపకరణంగా భావించి, తన మొత్తం పెట్టుబడుల్లో కొంత మేరకు వీటికి కేటాయించుకోవడాన్ని పరిశీలించొచ్చు. "మీ ఆర్థిక పరిస్థితులు అనుమతిస్తే మొత్తం పెట్టుబడిలో కొంత మొత్తాన్ని రీట్‌కు కేటాయించుకోవచ్చు. కానీ, ఒకరి మొత్తం పెట్టుబడుల్లో రియల్ ఎస్టేట్ లేదా రీట్ మాదిరి రియల్ ఎస్టేట్ సాధనాల్లో 10–30 శాతం మించి ఉంచకూడదు"అని సెబీ రిజిస్టర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్ సంజీవ్ గోవిల సూచించారు. రీట్‌లు మన దేశంలో కొత్త తరహా పెట్టుబడి సాధనాలు. కనుక వీటి రాబడులను స్టాక్ మార్కెట్ రాబడులతో పోల్చుకోకూడదు.

## రీట్ మ్యూచువల్ ఫండ్స్

రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌ల్లో వేటిని ఎంపిక చేసుకోవాలి, ఎప్పుడు వాటి నుంచి బయటపడాలి, తిరిగి ఎప్పుడు వాటిల్లో పెట్టుబడులు పెట్టాలనే విషయంలో రిటైల్ ఇన్వెస్టర్లకు అంతగా అవగాహన ఉండదు. అటువంటప్పుడు వీటిల్లో ఇన్వెస్ట్ చేసే ఫండ్స్ పథకాలను ఎంపిక చేసుకోవచ్చు. ప్రస్తుతం మూడు రకాల రీట్ మ్యూచువల్ ఫండ్స్ మన మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ కూడా రీట్ యూనిట్లలో పెట్టుబడులు పెడుతుంటాయి. కాకపోతే ఇవి మన మార్కెట్ ఒక్కటే అని కాకుండా ఇతర దేశాల మార్కెట్లలోని రీట్‌లలోనూ ఇన్వెస్ట్ చేయడాన్ని గమనించొచ్చు. అంటే వివిధ దేశాల రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు వర్గీకరించినట్టుగా అర్థం చేసుకోవాలి. కోటక్ ఇంటర్నేషనల్ రీట్ ఫండ్ ఆఫ్ ఫండ్ (ఎఫ్‌వోఎఫ్) ఇందులో ఒకటి. దేశంలో రీట్ ఆధారిత తొలి మ్యూచువల్ ఫండ్ పథకం ఇది. 2020 డిసెంబర్‌లో మొదలైంది. రూ.100 కోట్లను సమీకరించింది. ఈ పథకం భారత్‌తో పాటు సింగపూర్, ఆస్ట్రేలియా, హాంగ్‌కాంగ్‌లోనూ ఇన్వెస్ట్ చేస్తుంది. గడిచిన ఏడాది కాలంలో 7 శాతం నష్టాలను ఇచ్చింది. పీజీఐఎం ఇండియా గ్లోబల్ సెలక్ట్ రియల్ ఎస్టేట్ సెక్యూరిటీస్ ఎఫ్‌వోఎఫ్ మరొక పథకం. ఈ పథకం తన పెట్టుబడులు తీసుకెళ్లి పీజీఐఎం గ్లోబల్ సెలక్ట్ రియల్ ఎస్టేట్ సెక్యూరిటీస్‌లో ఇన్వెస్ట్ చేస్తుంది. 12 దేశాల్లోని రీట్‌లలో ఈ పేరెంట్ ఫండ్ ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ పథకం గత ఆరు నెలల్లో 2 శాతం రాబడులు ఇస్తే, ఏడాది కాలంలో రాబడి సున్నాగా ఉంది. మహీంద్రా మనులైఫ్ ఆసియా పసిఫిక్ రీట్ ఎఫ్‌వోఎఫ్ పథకం 2021 సెప్టెంబర్‌లో మొదలైంది. ఈ పథకం తన పెట్టుబడులు తీసుకెళ్లి మనులైఫ్ గ్లోబల్ ఫండ్ ఆసియా పసిఫిక్ రీట్ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ పథకం గత ఏడాది కాలంలో 5 శాతం నష్టాలను ఇచ్చింది. ఈ మూడు ఫండ్ రీట్‌లలో ఏడాది కాలంలో ఎలాంటి రాబడులు లేవు. కనుక వీటిల్లో పెట్టుబడులు పెట్టే ముందు ఇన్వెస్టర్లు మరికొంత కాలం పాట వేచి చూడడమే సరైనది అవుతుంది. వీటికి బదులు లిస్టెడ్ రీట్‌లు కాస్త మెరుగ్గా కనిపిస్తున్నాయి.

# పన్ను వసూళ్లు 11% అప్

### ఏప్రిల్–జూన్‌లో రూ. 3.80 లక్షల కోట్లు




**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ 17 నాటికి నికరంగా ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 11.18 శాతం పెరిగి రూ. 3.80 లక్షల కోట్లకు చేరాయి. అడ్వాన్స్ ట్యాక్స్ వసూళ్లు పెరగడం ఇందుకు దోహదపడినట్లు ఆర్థిక శాఖ తెలిపింది. జూన్ 17 నాటికి ఏప్రిల్–జూన్ త్రైమాసికానికి సంబంధించి అడ్వాన్స్ ట్యాక్స్ వసూళ్లు గతేడాది ఇదే వ్యవధితో పోలిస్తే 13.70%పెరిగి రూ. 1,16,776 కోట్లకు చేరాయి. నికరంగా వసూలైన రూ. 3,79,760 కోట్ల ప్రత్యక్ష పన్నుల్లో కార్పొరేషన్ పన్నులు రూ. 1,56,949 కోట్లు, వ్యక్తిగత ఆదాయ పన్నులు రూ. 2,22,196 కోట్లు ఉన్నాయి. జూన్ 17 నాటికి రీఫండ్‌లు 30% పెరిగి రూ. 39,578 కోట్లుగా నమోదయ్యాయి.

**జీఎస్‌టీ రిటర్నులకు అదనపు ధ్రువీకరణలు!**

కాగా పన్ను ఎగవేతలు, నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) క్లెయిమ్‌లకు అడ్డుకట్ట వేసేలా జీఎస్‌టీ రిటర్నుల ఫైలింగ్ విధానంలో మరిన్ని ధ్రువీకరణలను అమలు చేయాలన్న సీబీఐసీ ప్రతిపాదనను జూలై 11న జరిగే సమావేశంలో జీఎస్‌టీ కౌన్సిల్ పరిశీలించే అవకాశాలు ఉన్నాయి. సీనియర్ ప్రభుత్వాధికారి ఒకరు ఈ విషయం తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలోనూ అలాగే రిటర్ను దాఖలు చేసేటప్పుడు కూడా అదనంగా ధ్రువీకరణ నిబంధనలను ప్రవేశపెట్టాలని కేంద్రీయ పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు నిర్ణయించినట్లు వివరించారు.

| కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో) | |
|---|---|
| **19-6-2023** | |
| విశాఖ | 550–00 |
| చిత్తూరు | 593–00 |
| ఈస్ట్, వెస్ట్ గోదావరి | 515–00 |
| విజయవాడ | 515–00 |
| రిటైల్ ధర (డజను) | 72.00 |
| **18-6-2023 ఫామ్ ధర...** | |
| హైదరాబాద్ | 525–00 |
| వరంగల్ | 527–00 |
| రిటైల్ ధర | 5.85 |

## డీసీబీ బ్యాంక్ — ఐడీబీఐ క్యాపిటల్ — కొనొచ్చు

**ప్రస్తుత ధర: రూ. 118**

**టార్గెట్: రూ. 150**

**ఎందుకంటే:** ప్రయివేట్ రంగ సంస్థ డీసీబీ బ్యాంక్ ఆస్తుల(రుణాలు) నాణ్యత త్రైమాసికవారీగా మెరుగుపడుతూ వస్తోంది. స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 3.6 శాతం నుంచి 3.2 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పీఏలు సైతం 1.4 శాతం నుంచి 1 శాతానికి దిగివచ్చాయి. త్రైమాసిక ప్రాతిపదికన పునర్వ్యవస్థీకరించిన నికర స్టాండర్డ్ బుక్ రూ. 1,630 కోట్ల నుంచి వెనకడుగు వేసి రూ. 1,550 కోట్లకు పరిమితమైంది. అయితే బ్యాంకింగ్ పరిశ్రమలో ఇది అధికమే అయినప్పటికీ డిపాజిట్లు వార్షిక ప్రాతిపదికన 19 శాతం వృద్ధిని అందుకున్నాయి. క్రెడిట్(రుణ) వృద్ధి సైతం పటిష్టస్థాయిలో 18 శాతంగా నమోదైంది. ఇక నికర వడ్డీ ఆదాయం(ఎన్ఐఐ) 28 శాతం జంప్ చేసింది. ఇందుకు మార్జిన్లు 0.25 శాతంమేర బలపడటం సహకరించింది.




ఈ బాటలో నికర లాభం 25 శాతం ఎగసింది. మొండి రుణాలకు కేటాయింపులు(ప్రొవిజన్లు) 22 శాతం తగ్గడం ఇందుకు దోహదపడింది. ఆదాయ వ్యయ(సీ/ఐ) నిష్పత్తి వార్షిక పద్ధతిలో 60 శాతం, త్రైమాసికంగా 64 శాతానికి చేరింది. ఇందుకు వడ్డీయేతర ఆదాయం పుంజుకోవడం తోడ్పాటునిచ్చింది. బ్యాంక్ యాజమాన్యం సమీప భవిష్యత్‌లో సీ/ఐను 55 శాతం లేదా అంతకంటే దిగువకు చేర్చాలని భావిస్తోంది. సగటు ఆస్తుల వ్యయ నిష్పత్తిని 2.4 శాతానికి చేర్చే లక్ష్యంతో ఉంది. బ్రాంచీల విస్తరణ మందగించనున్న అంచనాల నేపథ్యంలో సమీప కాలానికి 25–30 బ్రాంచీలను జత కలుపుకునే వీలుంది. వచ్చే ఏడాది ఏప్రిల్‌కల్లా ప్రస్తుత ఎండీ పదవీ కాలం ముగియనుంది. అయితే బోర్డు స్థాయిలో అంతర్గత చర్చల ద్వారా అధికారుల ఎంపికలో విజయవంత విధానాలను అవలంబిస్తోంది.

## కర్ణాటక బ్యాంక్ — ఆనంద్ రాఠీ రీసెర్చ్ — కొనొచ్చు

**ప్రస్తుత ధర: రూ. 155**

**టార్గెట్: రూ. 192**

**ఎందుకంటే:** ప్రయివేట్ రంగ సంస్థ కర్ణాటక బ్యాంక్ మార్జిన్లు మెరుగుపడటంతోపాటు.. పుంజుకున్న ఫీజు ఆదాయం పటిష్ట నిర్వహణా పనితీరుకు దారిచూపాయి. మార్చితో ముగిసిన గతేడాది చివరి త్రైమాసికం(జనవరి–మార్చి)లో ఆదాయ వ్యయ(సీ/ఐ) నిష్పత్తి దాదాపు 45 శాతానికి దిగివచ్చింది. నికర వడ్డీ మార్జిన్లు(ఎన్ఐఎం) 0.62 శాతం బలపడి 3.81 శాతాన్ని తాకాయి. ఇందుకు రుణ వడ్డీ రేట్ల పెంపు సవరణలతో మెరుగుపడిన ఈల్డ్స్‌తోపాటు.. సానుకూలంగా మారిన డిపాజిట్ వ్యయ(సీడీ) నిష్పత్తి తోడ్పాటును అందించింది. నిలకడైన బ్యాంకింగ్ ప్రాతిపదికన నికర వడ్డీ మార్జిన్లు 3.5 శాతం స్థాయిలో నిలవగలవని అంచనా. అయితే ఆస్తుల(రుణాలు) నాణ్యత స్వల్పంగా నీరసించడంతో స్లిప్పేజీలు రూ. 590 కోట్లకు చేరాయి. ఇది రుణాలలో 3.9 శాతంకాగా.. అంచనాలను మించాయి.




ప్రధానంగా పునర్వ్యవస్థీకరించిన రుణాల(లోన్ బుక్) నుంచి అధిక స్లిప్పేజీలు నమోదుకావడం ప్రభావం చూపింది. అయితే పటిష్టస్థాయిలో రికవరీలు, అప్‌గ్రేడ్స్ వసూళ్లు పుంజుకునేందుకు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నాయి. వార్షికంగా పునర్వ్యవస్థీకరించిన స్టాండర్డ్ బుక్ 22.2 శాతం క్షీణించి రూ. 3,200 కోట్లకు పరిమితమైంది. ప్రత్యేక నమోదు ఖాతాలు(ఎస్ఎంఏ) 2.5 శాతం దిగువకు చేరాయి. చాలావరకూ మొండి రుణాల పునర్వ్యవస్థీకరణ జరగడంతో ఇకపై స్లిప్పేజీలు తగ్గే అవకాశముంది. రెండేళ్ల(2024, 2025)లో స్థూల మొండిబకాయిలు(జీఎన్‌పీఏలు) 3 శాతం దిగువకు చేరవచ్చని అంచనా. రుణ వృద్ధి ఊపందుకోవడం, వీటి వ్యయాలు తగ్గడం వంటి సానుకూలతల కారణంగా ఆర్‌వోఏ 1 శాతానికి ఎగువన నిలిచే వీలుంది.

**గమనిక:** ఈ కాలమ్‌లో షేర్లపై ఇచ్చిన సలహాలు, సూచనలు, వివిధ బ్రోకరేజ్ సంస్థలు వ్యక్తం చేసిన అభిప్రాయాలు మాత్రమే

# ఏ వయసుకు సొంతిల్లు సమకూర్చుకోవాలి..?


మా చిన్నారిని ఉన్నత విద్య కోసం విదేశాలకు పంపిద్దామన్నది నా భవిష్యత్తు ఆలోచన. రూపాయి మారకం విలువను హెడ్జ్ చేసుకునేందుకు ఇప్పటి నుంచే అంతర్జాతీయ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసుకోవచ్చా? పెట్టుబడుల కాలవ్యవధి 21 ఏళ్లు.
– ప్రవీణ్ షా

ఐదు, పదేళ్ల క్రితం డాలర్‌తో రూపాయి మారకం విలువ నుంచి చూస్తే ఇప్పటికి చాలా వరకు క్షీణించినట్టు గుర్తించొచ్చు. కానీ, ఆర్థిక వ్యవస్థ పరంగా పెద్దగా మారిందేమీ లేదు. వడ్డీ రేట్ల పరంగా అంతరం ఉంటున్నందున రూపాయి విలువ క్షీణత కొనసాగుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని మీ చిన్నారి విదేశీ విద్య కోసం పొదుపు చేద్దామనుకుంటే అందుకు అంతర్జాతీయ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసుకోవడం సరైనది. సామర్థ్యం, దీర్ఘకాలంలో మెరుగైన రాబడులను ఇచ్చే పథకంలోనే ఇన్వెస్ట్ చేసుకోవాలి. మరింత మెరుగైన రాబడులను ఇచ్చే దేశీ మ్యూచువల్ ఫండ్ పథకంలో ఇన్వెస్ట్ చేసుకుంటే మరింత మొత్తం సమకూరొచ్చు. కనుక మెరుగైన రాబడులను ఇవ్వలేని విదేశీ పథకాన్ని ఎంపిక చేసుకుంటే అనుకున్న లక్ష్యం నెరవేరకపోవచ్చు. కనుక అంతర్జాతీయ ఫండ్ ఎంపిక కీలకమని తెలుసుకోవాలి.

నా వయసు 22 సంవత్సరాలు. అద్దె ఇంట్లో ఉంటున్నాను. ఏ వయసుకు సొంతిల్లు సమకూర్చుకోవాలి?
– రషీద్

సొంతిల్లు విషయంలో అందరికీ సరిపోయే ఏకైక ప్రామాణిక పరిష్కారం ఉందని అనుకోవడం లేదు. కాకపోతే ఇంటి కొనుగోలు నిర్ణయాన్ని తీసుకునే ముందు పరిగణనలోకి తీసుకోవాల్సిన కొన్ని అంశాలున్నాయి. ఇవి సరైన నిర్ణయం తీసుకునేందుకు సాయపడతాయి. చాలా మందికి సొంతిల్లు ఆర్థికంగా అతిపెద్ద ఖర్చుతో కూడుకున్నది అవుతుంది. ఇంటి రుణం పేరుతో అతిపెద్ద ఆర్థిక బాధ్యత వచ్చి పడుతుంది. ప్రతీ నెలా నిర్ణీత మొత్తం చొప్పున (ఈఎంఐ) చాలా ఏళ్లపాటు చెల్లించాల్సి వస్తుంది. అందుకే ఈ నిర్ణయానికి వచ్చే ముందు ఆర్థికంగా ఏ మేరకు స్థిరపడ్డామన్నది ప్రతీ ఒక్కరూ ఆలోచించుకోవాలి. తమ ఉద్యోగం లేదా వృత్తి జీవితంలో స్థిరత్వం గురించి స్పష్టతకు రావాలి. అప్పుడే తన ఆదాయంపై అంచనాకు రావచ్చు. వృత్తిపరంగా స్థిరత్వాన్ని సాధించారా? లేదంటే వచ్చే రెండు మూడేళ్లలో ఆ స్థాయికి చేరుకుంటామని భావిస్తున్నారా? ఈ విషయంలో స్పష్టత అవసరం. రెండో అంశం.. ఈఎంఐ కట్టాలన్న లక్ష్యంతో వ్యయాలను పూర్తిస్థాయిలో తగ్గించుకునే పరిస్థితి తెచ్చుకోవద్దు. మీ ఆదాయంలో ఈఎంఐ మూడింట ఒక వంతును మించకపోవడం సహేతుకమైనది. అప్పుడే ఇతర వ్యయాలను ఎదుర్కోవడానికి మీకు వెసులుబాటు ఉంటుంది. అంతేకాదు, ఇతర జీవిత లక్ష్యాలకూ కొంత ఆదా చేసుకోగలరు. నెలవారీ వేతనంలో ఈఎంఐ పరిమాణం ఎంతన్నది ముఖ్యమైనది. మీకున్న రుణ పరపతి ఏ మేరకు, బ్యాంక్ బ్యాలన్స్ ఏ మేరకు? అన్న అంశాలను రుణమిచ్చే సంస్థలు చూస్తాయి. వీటి ఆధారంగా రుణ రేటును నిర్ణయిస్తాయి. రుణ పరపతి మెరుగ్గా ఉంటే, ఆకర్షణీయమైన రేటుకే గృహ రుణం అందుకోవచ్చు. ఇక ఇంటిని కొనుగోలు చేయడం అన్నది ఒక్క ఆర్థికపరమైన నిర్ణయమే కాదు. ఇందులో జీవిత భాగస్వామి ప్రాధాన్యాన్ని చాలా మంది పరిగణనలోకి తీసుకుంటారు. కనుక దంపతులు ఇద్దరూ కలసి తమ జీవిత లక్ష్యాలు, ఎక్కడ స్థిరపడాలి, ఎటువంటి ఇల్లు కొనుగోలు చేయాలన్న అంశాలను నిర్ణయించుకోవాలి.

**Q & A**




ధీరేంద్ర కుమార్
సీఈవో, వ్యాల్యూ రీసెర్చ్

# ఎన్‌పీఎస్ నుంచి నెలవారీ ఆదాయం

- సిస్టమ్యాటిక్ విత్‌డ్రాయల్ ఆప్షన్
- సెప్టెంబర్ నాటికి తీసుకొస్తాం
- పీఎఫ్ఆర్‌డీఏ చైర్మన్ మహంతి

**న్యూఢిల్లీ:** నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) కింద క్రమం తప్పకుండా ఉపసంహరణ ప్లాన్ (ఎస్‌డబ్ల్యూపీ)ను ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి తీసుకురానున్నట్టు పింఛను నిధి నియంత్రణ, అభివృద్ధి సంస్థ చైర్మన్ దీపక్ మహంతి తెలిపారు. దీంతో 60 ఏళ్లు నిండిన తర్వాత పెన్షన్ ఖాతాదారులు అప్పటి వరకు సమకూరిన నిధి నుంచి కావాల్సినంతే ఉపసంహరించుకోవచ్చని పేర్కొన్నారు. "ఈ ప్రతిపాదన పురోగతి దశలో ఉంది. దాదాపు వచ్చే త్రైమాసికం చివరి నాటికి ఈ పథకంతో ముందుకు వస్తాం"అని మహంతి చెప్పారు. ప్రస్తుతం ఎన్‌పీఎస్ పథకంలో 60 ఏళ్లు నిండిన వారు అప్పటి వరకు సమకూరిన మొత్తం నుంచి 60 శాతాన్ని ఉపసంహరించుకుని, మిగిలిన 40 శాతంతో యాన్యుటీ ప్లాన్ తీసుకోవాలనే నిబంధన అమల్లో ఉంది. అంతేకానీ, నెలవారీ ఇంత చొప్పున తీసుకునే అవకాశం లేదు. సిస్టమ్యాటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్ ను అమల్లోకి తీసుకొస్తే అప్పుడు పింఛనుదారులు నెలవారీ లేదా మూడు నెలలు, ఆరు నెలలు, ఏడాదికొకసారి.. వీటిల్లో తమకు అనువైన ఆప్షన్ ఎంపిక చేసుకుని, క్రమం తప్పకుండా ఆదాయం పొందొచ్చు. ఇలా 75 ఏళ్లు వచ్చే వరకు తీసుకోవడానికి పీఎఫ్ఆర్‌డీఏ అవకాశం కల్పించనుంది. "నా నిధిపై మంచి రాబడులు వస్తున్నప్పుడు ఆ మొత్తాన్ని ఎందుకు కొనసాగించకూడదు. ఎందుకు యాన్యుటీ తీసుకోవాలనే అభ్యర్థనలు వస్తున్నాయి"అని మహంతి తెలిపారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తే, యాన్యుటీని వాయిదా వేసుకోవచ్చని, దీనివల్ల తర్వాత అధిక మొత్తంలో పింఛను వస్తుందని చెప్పారు. తాము తీసుకురాబోయే మార్పుతో, చందాదారులు 40 శాతం నిధితో డిఫర్డ్ యాన్యుటీని ఎంపిక చేసుకుని, మిగిలిన 60 శాతం ఫండ్‌ను క్రమం తప్పకుండా వెనక్కి తీసుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు.




Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.


SETTING A NEW
STANDARD OF EXCELLENCE
in JEE Advanced 2023
50 YEARS OF BRILLIANCE
ALL INDIA RANK 10
G.SAATVIK
R. 236195100 (R)
ALL INDIA RANK 26
J.SHASHIVARDHAN
R. 236193237 (R)
ALL INDIA RANK 42
P.SREEKARI
R. 236193002 (R)
ALL INDIA RANK 42
B.SAMEETH
R. 236193170 (R)
ALL INDIA RANK 87
B.SONU SREE
R. 236193170 (R)
ALL INDIA RANK 114
L.VISHAL
R. 236194087 (R)
ALL INDIA RANK 135
B.NITHISH
R. 236193050 (R)
ALL INDIA RANK 164
C.SONIKA
R. 236199145 (R)
ALL INDIA RANK 168
B.ABHIRAM NAIK
R. 236198118 (R)
ALL INDIA RANK 253
A.MANIDEEP REDDY
R. 236193370
ALL INDIA RANK 264
SHAIK ABDUL SAMEER
R. 236023004 (R)
ALL INDIA RANK 266
K.SHREE VARSHITH
R. 236195240 (R)
ALL INDIA RANK 272
S.DATTU
R. 236159390 (R)
ALL INDIA RANK 303
J.SANJAY
R. 236133638 (R)
ALL INDIA RANK 369
K.NITHIN NAIK
R. 236163134 (R)
ALL INDIA RANK 392
V.DEEKSHITH REDDY
R. 236195063
ALL INDIA RANK 396
G.PRAVEEN
R. 236199053 (R)
ALL INDIA RANK 430
PRUTHVIRAJ TEJAVATH
R. 236176046 (R)
ALL INDIA RANK 445
B.SAHARSH
R. 236202093 (R)
ALL INDIA RANK 604
J.CHANDRA SHEKAR
R. 236128283 (R)
ALL INDIA RANK 631
B.NITHIN
R. 236134779 (R)
ALL INDIA RANK 732
J.SHAVAN KUMAR
R. 236159169 (R)
ALL INDIA RANK 780
A.AJAY
R. 236134271 (R)
ALL INDIA RANK 880
B.THARUN
R. 236193217 (R)
ALL INDIA RANK 951
SHAIK KODURU ASIF
R. 236023016 (R)
ALL INDIA RANK 973
K.BHAVESH CHANDRA
R. 236201058 (R)
LONG TERM JEE (ADVANCED) ADMISSIONS ARE IN PROGRESS 2023-24
HYDERABAD: 8886322296, 9121307474, 9290684090, 9154174318 | WARANGAL: 9642117378 | VIJAYAWADA: 8142111302 | VIZAG: 9052222274, 9154854707 | GUNTUR: 9154854694 | TIRUPATI: 9154854699 | NELLORE: 9154854696 | ANANTHAPURM: 9154854691 | KURNOOL: 9154854695 | NIZAMABAD: 9642117110 | SRIKAKULAM: 9154854697 | BHIMAVARAM: 9642223762, 7331122579 | RAJAHMUNDRY: 9154854693 | KARIMNAGAR: 9642117367 | NALGONDA: 9573927070 | ONGOLE: 8712609156 | KHAMMAM: 9121155002 | ADILABAD: 9154854690 | KOTHAGUDEM: 9154854692 | NIRMAL: 9642117835 | HOSAPETE: 9154854713.
SR Educational Academy
TELANGANA • ANDHRA PRADESH • KARNATAKA

# సాక్షి
## విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

సోమవారం। 19। జూన్। 2023






**భక్తిశ్రద్ధలతో చండీ హోమం**
రామవరప్పాడు: స్థానిక వెంకమ్మ పేరంటాలమ్మ ఆలయంలో ఆదివారం చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 15 మంది దంపతులు హోమంలో పాల్గొన్నారు.



**లక్ష్మీనృసింహస్వామి సేవలో..**
మంగళగిరి: స్థానిక లక్ష్మీనృసింహస్వామి, రాజ్యలక్ష్మి అమ్మవారిని దేవదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ హనుమంతరావు దర్శించుకున్నారు.

**నేడు స్పందన**
గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి స్పందన కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు ఓ ప్రకటనలో తెలిపారు. మండల, డివిజన్ స్థాయిలోనూ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## న్యూస్‌రీల్

### దుర్గమ్మ సన్నిధిలో వరుణ జపాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): లోక సంరక్షణార్థం, సర్వ మానవాళి సంపూర్ణ ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ ఆదివారం దుర్గమ్మ సన్నిధిలో సూర్యోపాసన సేవ, వరుణ జపాలు జరిగాయి. తొలుత అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని రాజగోపురం వద్ద సూర్యభగవానుడి చిత్రపటానికి ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సూర్య నమస్కారాలు, సూర్యోపాసన సేవ నిర్వహించగా, పలువురు ఉభయదాతలు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. సేవలో పాల్గొన్న ఉభయదాతలకు ప్రత్యేక క్యూలైన్ మార్గం ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతించారు. అలాగే ప్రకృతి శాంతించాలని, ఎండ వేడిమి తగ్గి వర్షాలు కురవాలని సంకల్పిస్తూ ఆదివారం దుర్గమ్మ సన్నిధిలో వరుణ జపాలు, రుద్రపారాయణ జరిపించారు. దేవదాయ శాఖ మంత్రి సత్యనారాయణ, దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు విరాట పర్వం పారాయణ, వరుణ జపాలు, రుద్ర పారాయణ చేసినట్లు ఆలయ అర్చకులు పేర్కొన్నారు.

### తిరుపతమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు



పెనుగంచిప్రోలు: స్థానిక తిరుపతమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ కనిపించింది. అమ్మవారి దర్శనానికి వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ క్యూలైన్లు, పరిసరాలు కిక్కిరిశాయి. వేకువజాము నుంచే భక్తులు పాలు, పొంగళ్లతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు మధ్యాహ్న సమయంలో మునేరు అవతల మామిడి తోటల్లో సేద తీరారు. భక్తులకు ఆలయంలో మజ్జిగ పంపిణీ చేశారు.

### ఐటీఐలో 64 మందికి సీట్ల కేటాయింపు



మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో అడ్మిషన్లకు కౌన్సెలింగ్ ఆదివారం జరిగింది. 2023–24 విద్యా సంవత్సరానికిగానూ ఈ ప్రక్రియను నగరంలోని రమేష్ ఆసుపత్రి రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలో నిర్వహించారు. మొత్తం 64 మంది విద్యార్థులకు వివిధ ట్రేడ్‌లలో సీట్లను కేటాయించామని ఐటీఐ కౌన్సెలింగ్–2023 ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ ఎం.కనకారావు చెప్పారు. శుక్ర, శనివారాలు (16, 17 తేదీల్లో) నిర్వహించిన కౌన్సెలింగ్‌కు హాజరు కాని వారి కోసం ఈ జనరల్ కౌన్సెలింగ్ నిర్వహించామని కనకారావు వివరించారు.

### సుబ్బారాయుడి సన్నిధిలో నిత్యాన్నదానానికి విరాళం



మోపిదేవి(అవనిగడ్డ): స్థానిక శ్రీవల్లీదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి విజయవాడ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ సూరికూచి కుమార్ రూ. 2,11,116లను విరాళంగా అందజేశారు. ఆదివారం సాయంత్రం ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఈ విరాళాన్ని ఆలయ ఏసీ ఎన్ఎస్ చక్రధరరావుకు అందజేశారు. ఆయన వెంట డెప్యూటీ తహసీల్దార్ శివరామప్రసాద్, వీఆర్‌వో వెంకటరమణ ఉన్నారు.

**భక్తుల రద్దీ..**
దేవస్థానానికి ఆదివారం రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచే క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. నాగపుట్ట, నాగమల్లి వృక్షం, పొంగళిశాల వద్ద భక్తుల రద్దీ ఏర్పడింది. ఆలయ ఏసీ ఎన్ఎస్ చక్రధరరావు ఆధ్వర్యంలో ఆలయ సూపరిటెండెంట్ బొప్పన సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# డిగ్రీ ప్రవేశాలకు వేళాయె

**నేటి నుంచి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం**
- 19 నుంచి 24 వరకూ ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌కు అవకాశం
- జూలై 3న సీట్ల కేటాయింపు
- జూలై 4న తరగతులు ప్రారంభం
- ఉమ్మడి కృష్ణాజిల్లాలో సుమారు 35 వేల డిగ్రీ సీట్లు



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఉమ్మడి కృష్ణా జిల్లాలో డిగ్రీ కోర్సుల అడ్మిషన్లకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో ఈ ప్రక్రియను ప్రభుత్వమే నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలో సుమారు 35 వేల సీట్లకు సంబంధించిన అడ్మిషన్ల ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానుంది. కాగా మన జిల్లాలో ఈ ఏడాది నుంచి నాలుగేళ్ల డిగ్రీ అందుబాటులోకి వస్తోంది.

**ముందుగానే అడ్మిషన్లు..**
ఇంటర్మీడియెట్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు ఇంజినీరింగ్ లేదా డిగ్రీ లేక మెడిసిన్ వంటి కోర్సులను చేయటం పరిపాటి. ఇంజినీరింగ్ కోర్సులకు సంబంధించిన ఏపీ ఈఏపీ, నీట్, జేఈఈ అడ్వాన్స్ వంటి ప్రవేశ పరీక్షల ఫలితాలు ఇప్పుడిప్పుడే వరుసగా విడుదలవుతున్నాయి. అదేవిధంగా ఇటీవలే ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షల ఫలితాలు సైతం విడుదలయ్యాయి. తాజాగా డిగ్రీలో చేరేందుకు ఇంటర్మీడియెట్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ పరిధిలోని ఏపీ ఉన్నత విద్యా మండలి డిగ్రీ కోర్సులు అడ్మిషన్లకు ఆదివారం అధికారికంగా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

**నేటి నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్**
- ఉన్నత విద్యామండలి చేపట్టిన డిగ్రీ కోర్సుల అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా జిల్లాలోని వివిధ కళాశాలల్లో చేరేందుకు ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకూ విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా తమకు కావాల్సిన కోర్సులను ఎంపిక చేసుకోవచ్చు.
- వెబ్ ఆప్షన్ల ద్వారా రాష్ట్రంలోని వారికి కావాల్సిన వివిధ కళాశాలలను సైతం ఎంపిక చేసుకోవచ్చు. ఆ వివరాలను ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.
- ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకూ స్పెషల్ కేటగిరి పరిశీలన విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తారు.
- అలాగే ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకూ వెబ్ ఆప్షన్లకు సంబంధించిన విద్యాశాఖ పరిశీలన చేయనుంది.
- జూలై మూడో తేదీన వెబ్ ఆప్షన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు ఉన్నత విద్యామండలి సీట్లను కేటాయిస్తుంది.
- జూలై నాలుగో తేదీన విద్యార్థులు ఎలాట్‌మెంట్ జరిగిన కళాశాలల్లో రిపోర్ట్ చేయటమే కాకుండా అదే రోజు తరగతులను సైతం ప్రారంభించాలని ఉన్నత విద్యామండలి తన నోటిఫికేషన్‌లో పేర్కొంది.

**కృష్ణా వర్సిటీ పరిధిలో 130 కళాశాలలు**
ఎన్టీఆర్, కృష్ణాజిల్లాలో కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలోకి వస్తాయి. కృష్ణా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా సుమారు 140 కళాశాలలు కొనసాగుతున్నాయి. ఆయా కళాశాలల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీసీఏ, బీబీఏ, బీబీఎం, ఐహోటీ తదితర కోర్సుల్లో సుమారు 35 వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా బీఏలో 20 రకాల కాంబినేషన్లు, బీకాంలో మరో 20 కాంబినేషన్లు, బీఎస్సీలో 40 కాంబినేషన్లకు సంబంధించిన కోర్సులను ఆయా కళాశాలలు ఆఫర్ చేస్తున్నాయి. ప్రధానంగా పూర్వ కాలంలో ఉన్న కాంబినేషన్లకే కాకుండా కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్స్, బయోటెక్నాలజీ వంటి రంగాలకు సంబంధించి ప్రస్తుతం డిమాండ్ ఉన్న విభిన్న రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

**నాలుగేళ్ల డిగ్రీ కోర్సులు..**
కేంద్రం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానంలో భాగంగా కృష్ణా విశ్వవిద్యాలయం తన అనుబంధ కళాశాలల్లో ఈ ఏడాది నుంచి నాలుగేళ్ల డిగ్రీ కోర్సులను ప్రారంభించింది. అందులో భాగంగా, బీఏ, బీకాం, బీఎస్సీల్లోని వివిధ కోర్సుల్లో ఆనర్స్‌ను అందిస్తున్నాయి. అందులో విద్యార్థులకు నాలుగేళ్ల పాటు ఆయా కోర్సులను అందిస్తాయి. అలాగే విద్యార్థుల సౌకర్యార్థం మధ్యలో ఆ కోర్సులు చదువుతూ ఆగిపోయి అప్పటి వరకూ జరిగిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి వివిధ రకాల సర్టిఫికెట్లను అందించేందుకు ఉన్నత విద్యామండలి కసరత్తు చేస్తోంది.

### 21న డిగ్రీ ఆనర్స్‌పై అవగాహన

విజయవాడలోని కేబీఎన్ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన డిగ్రీ ఆనర్స్, సింగిల్ మేజర్ సబ్జెక్ట్‌పై అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు తెలిపారు. నూతన విద్యా విధానంలో భాగంగా 2023–2024 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ ఆనర్స్ సబ్జెక్ట్‌లను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. నాలుగేళ్ల డిగ్రీ కోర్సుతో పాటు అనేక నూతన మార్పులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు 21వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు కళాశాల ప్రాంగణంలో అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రామ్మోహనరావు ముఖ్యఅతిథిగా హాజరై నూతన విద్యా విధానంపై అవగాహన కల్పిస్తారని వివరించారు.

## కృష్ణా జిల్లా ఒలింపిక్ సంఘం ఎన్నిక



ఉమ్మడి కృష్ణాజిల్లా ఒలింపిక్ సంఘానికి ఎన్నికైన ప్రతినిధులు

విజయవాడ స్పోర్ట్స్: ఉమ్మడి కృష్ణాజిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎస్.బ్రహ్మాజీరావు, కార్యదర్శిగా పి.పద్మజాబాల ఎన్నికయ్యారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జిల్లా ఒలింపిక్ సంఘ ఎన్నికలు ఆదివారం జరిగాయి. సంఘ కోశాధికారిగా వై.వి.ఎస్.ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కె.రాజేంద్రప్రసాద్, కె.దామోదరరావు, సంయుక్త కార్యదర్శులుగా పి.సత్యనారాయణరాజు, ఏపీ రాజు, అసోసియేట్ సంయుక్త కార్యదర్శిగా ఇ.సులోచన, కార్యవర్గ సభ్యులుగా పి.గౌరీకృష్ణ, ఎండీ ఖాజాకరీం, ఎం.వంశీకృష్ణప్రసాద్, పవన్‌కుమార్, జి.రవిశంకర్, టి.శ్రీనివాసరావు, ఆర్.సురేష్‌బాబు, వై. చెంచుబాబు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధి ఎన్.సుబ్బారావు వ్యవహరించారు. జిల్లా సంఘానికి నూతనంగా ఎన్నికైన ప్రతినిధులను ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం అభినందించారు. ఈ నెలలో జిల్లాలో ఒలింపిక్ రన్‌ను వైభవంగా నిర్వహిస్తామని జిల్లా సంఘం నూతన అధ్యక్షుడు బ్రహ్మాజీ ఈ సందర్భంగా వెల్లడించారు.

## 53 ఎంఈవో–2 పోస్టులు భర్తీ



కౌన్సెలింగ్‌కు హాజరైన గ్రేడ్-2 హెచ్‌ఎంలు

పెడన: ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఖాళీగా ఉన్న 53 ఎంఈవో–2 పోస్టులను భర్తీ చేయడానికి జిల్లా విద్యాశాఖ జెడ్పీ హైస్కూల్స్‌లోని గ్రేడ్–2 హెచ్‌ఎంలకు కౌన్సెలింగ్ నిర్వహించింది. ఆదివారం కంకిపాడు మండలం గోసాలలోని శ్రీవైభవ్ కాంప్లెక్స్(శ్రీ చైతన్య జూనియర్ కళాశాల)లో ఈ కౌన్సెలింగ్ ప్రక్రియ జరిగింది. గ్రేడ్–2 సీనియార్టీ జాబితాలోని తొలి 185 మందిని కౌన్సెలింగ్‌కు పిలువగా వీరిలో 42 మంది మాత్రమే విల్లింగ్ ఇచ్చారు. 143 మంది నాట్ విల్లింగ్ ఇచ్చారు. దీంతో 42 ఎంఈవో–2 పోస్టులు భర్తీ అవ్వగా ఇంకా 11 ఖాళీలున్నాయి. ఈ 11 పోస్టులను భర్తీ చేయడానికి సీనియార్టీ జాబితాలోని గ్రేడ్–2 హెచ్‌ఎంలను 186 నుంచి 285 వరకు అంటే వంద మందికి సమాచారం ఇచ్చి కౌన్సెలింగ్‌కు రావాల్సిందిగా అప్పటికప్పుడు ఆదేశించారు. దీంతో మిగిలిన 11 ఎంఈవో–2 పోస్టులు కూడా ఖాళీలు భర్తీ అయ్యాయి. ప్రక్రియను నోడల్ అధికారి, కృష్ణా డీఈవో తాహెరా సుల్తానా, ఏడీ ఆజీజ్, సూపరింటెండెంటు పవన్, ఏఎస్‌వో అశోక్‌చక్రవర్తి పర్యవేక్షించారు.

# సీట్లు లేవ్!

**ఫలితాలకు సై.. సర్కారు బడికి జై**



6వ తరగతి అడ్మిషన్‌ల కోసం బారులుతీరిన విద్యార్థుల తల్లిదండ్రులు

ఆటోనగర్(విజయవాడతూర్పు): ప్రభుత్వ బడిలో చేరండి అంటూ ఉపాధ్యాయులు రోడ్ల వెంబడి తిరగడం మనకు తెలుసు. విద్యార్థులు లేక బోసిపోయిన సర్కారు స్కూళ్లను మనం చూశాం. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. ప్రైవేటు వద్దు.. సర్కారు పాఠశాలే ముద్దు అనే స్థితి వచ్చింది. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ బడిలో అడ్మిషన్ల కోసం బారులు తీరుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. సర్కారు బడి గేట్లకు 'సీట్లు లేవు' అనే బోర్డులు దర్శనం ఇస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంస్కరణలతోనే ఇది సాధ్యమైంది.

**ఆ స్కూల్లో సీటు.. హాటు కేకు..**
విజయవాడలోని 14 డివిజన్‌లో గోవిందరాజు ధర్మ ఈనాం ట్రస్టు నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి అడ్మిషన్లకు తీవ్ర పోటీ నెలకొంది. ప్రస్తుతం ఈ పాఠశాలలో ఆరో తరగతి నుంచి 10వ తరగతి వరకూ 1285మంది విద్యార్థులు ఉన్నారు. స్కూళ్ల ప్రారంభమైన ఐదు రోజుల్లో ఒక్క ఆరో తరగతిలోనే 100 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చారు. ఇంకా అడ్మిషన్లు కావాలని విద్యార్థుల తల్లిదండ్రులు రోజూ పడిగాపులు కాస్తున్నారు. అయితే ఆ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రస్తుతానికి అడ్మిషన్ల ప్రక్రియను నిలుపుదల చేసినట్లు ప్రకటించారు.



గోవిందరాజు ధర్మఈనాం ట్రస్టు నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాల

**ఎందుకు అడ్మిషన్లు నిలిపివేశారంటే..**
ఇదే పాఠశాలలో ప్రైమరీ పాఠశాల కూడా ఉంది. దీనిలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకూ 700 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఒక్క ఐదో తరగతిలోనే 280 మంది ఉన్నారు. వీరందరూ అదే పాఠశాలలోని ఉన్నత పాఠశాలలోనే ఆరో తరగతికి ప్రమోట్ అవుతున్నారు. దీంతో ఈ 280మందితో పాటు ఇప్పటికే వచ్చిన అడ్మిషన్లు 100 కలిపి 380 మందికి ఆరో తరగతి విద్యార్థుల సంఖ్య చేరుతోంది. గతేడాది ఆరో తరగతి విద్యార్థుల సంఖ్య 287 మాత్రమే. దీంతో ప్రస్తుతానికి అడ్మిషన్లు నిలిపివేశారు.

**ఎందుకింత డిమాండ్..**
ఈ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు మెరుగైన ఫలితాలు రాబడుతున్నారు. ప్రభుత్వం సౌకర్యాలు మెరుగు పరచడంతో పాటు నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం.. ఉపాధ్యాయులు కూడా సహకరించడంతో ఈ ఏడాది 10వ తరగతిలో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ పాఠశాలలో మొత్తం 210 మంది పదో తరగతి పరీక్షలకు హాజరవగా 198మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 500పైగా మార్కులు 46మందికి వచ్చాయి. అలాగే 550పైగా మార్కులు వచ్చినవారు 15 మంది ఉన్నారు.

**సీట్లు లేవంటున్నారు..**



గోవిందరాజు ప్రాథమిక పాఠశాలలో అడ్మిషన్ దొరకడంలేదు. వారం తర్వాత చెబుతామని అంటున్నారు. మా పాప హాసినీని ప్రైవేట్ పాఠశాలలో 5వ తరగతి వరకూ చదివించా. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు బాగున్నాయి. మంచి ఫలితాలు వస్తుండటంతో ఇక్కడ చేర్పిద్దామని తీసుకొచ్చా. సీటు దొరకుతుందో లేదో చూడాలి.

– ఎస్. మాధవరావు, విద్యార్థి తండ్రి, యనమలకుదురు

**గతేడాది కంటే అధికంగా..**



ప్రాథమిక పాఠశాలలో చదివిన వారందరికీ హైస్కూల్‌లో అడ్మిషన్ ఇవ్వాలి. కొత్తగా ఆరో తరగతికి ఇప్పటికే 100 మంది దరఖాస్తు చేసుకున్నారు. గతేడాది 287మందికి అడ్మిషన్ ఇచ్చాం. ఈ ఏడాది ఆ సంఖ్య 380కి చేరింది. ఇంకా తల్లిదండ్రులు వస్తూనే ఉన్నారు. అందుకే ప్రస్తుతానికి అడ్మిషన్లను నిలిపివేశాం. ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం.

– ఎం శ్రీనివాసరావు హెచ్‌ఎం

## ప్రాథమిక చికిత్సే ఊపిరి

- సిద్ధార్థ వైద్య కళాశాలలో ఎన్ఈఎల్ఎస్ స్కిల్ సెంటర్
- బీఎల్ఎస్, ఏఎల్ఎస్, సీపీఆర్‌లపై శిక్షణ
- రూ. 2.60 కోట్ల వ్యయంతో ఏర్పాటు
- వారంలో అందుబాటులోకి రానున్న శిక్షణ కేంద్రం
- 'సాక్షి'తో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కంచర్ల సుధాకర్



అత్యాధునికంగా రూపుదిద్దుకున్న ఎన్ఈఎల్ఎస్ స్కిల్ సెంటర్

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రాణాపాయంలో ఉన్న వారికి తక్షణం అందించే ప్రాథమిక చికిత్సే వారికి 'ఊపిరి'గా మారి ప్రాణాలను నిలుపుతుంది. సకాలంలో అందించే బేసిక్ లైఫ్ సపోర్టు(బీఎల్ఎస్), అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్టు(ఏఎల్ఎస్), కార్డియో పల్మనరీ రీససిటేషన్(సీపీఆర్)లతో మరణాలను 30 శాతం వరకూ నివారించవచ్చన్నది వైద్య నిపుణుల అంచనా. దీంతో ఆ విధానాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం కూడా బీఎల్ఎస్, ఏఎల్ఎస్, సీపీఆర్ విధానాలపై అవగాహన కలిగించడానికి అత్యంత ప్రాధాన్యమిస్తోంది. దీనిలో భాగంగా సిద్ధార్థ వైద్య కళాశాలలో అత్యాధునిక సౌకర్యాలతో నేషనల్ ఎమర్జెన్సీ లైఫ్ సపోర్టు స్కిల్ సెంటర్ (ఎన్ఈఎల్ఎస్) సిద్ధమైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కంచర్ల సుధాకర్ 'సాక్షి'కి తెలిపారు.

**రూ. 2.60 కోట్లతో వసతులు**
నేషనల్ ఎమర్జెన్సీ లైఫ్ సపోర్టు(ఎన్ఈఎల్ఎస్) స్కిల్ సెంటర్‌లో రూ. కోటితో సౌకర్యాలు కల్పించారు. సిద్ధార్థ వైద్య కళాశాల భవనం మూడో అంతస్తులో రూ. 1.40 కోట్లతో నూతన భవనాలు నిర్మించారు. అనంతరం శిక్షణకు డెమో పరికరాలకు రూ. 1.20 కోట్లు వెచ్చించారు. అత్యాధునిక వసతులతో పది రూమ్‌లు, హాల్, కిచెన్‌ను అందుబాటులోకి తెచ్చారు. బీఎల్ఎస్, ఏఎల్ఎస్, సీపీఆర్ విధానాలకు అవసరమైన పరికరాలను అందుబాటులోకి తెచ్చారు. వారంలో ఈ స్కిల్ సెంటర్‌ను ప్రారంభించనున్నారు.

**ఎంబీబీఎస్, నర్సింగ్, పారామెడికల్ సిబ్బందికి శిక్షణ**
స్కిల్ సెంటర్‌లో తొలుత ఎంబీబీఎస్ విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బందికి శిక్షణ ఇస్తారు. వారు చదువుకునే సమయంలో పొందిన శిక్షణతో పాటు, అదనంగా బీఎల్ఎస్, ఏఎల్ఎస్, సీపీఆర్‌పై ప్రాక్టికల్‌గా డెమో చేయిస్తారు. వాటితో పాటు ఐవీ నీడిల్ ఎలా అమర్చాలి, ఇంక్యుబేషన్, యూరినరీ ట్యూబ్స్ వేయడం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.

**ఇతర శాఖల వారికి..**
వైద్య రంగంలో పనిచేసే వారితో పాటు పోలీస్, అగ్నిమాపక సిబ్బందితో పాటు, ఇతర విభాగాలకు బీఎల్ఎస్, సీపీఆర్ విధానాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ శిక్షణ ఇస్తారు. వారికి మూడు రోజుల నుంచి వారం పాటు శిక్షణ ఉంటుంది.

**నిపుణుల పర్యవేక్షణ**
బీఎల్ఎస్, ఏఎల్ఎస్, సీపీఆర్ విధానాలపై నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ ఇస్తారు. ఎనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ టి.సూర్యశ్రీ, పాథాలజీ ప్రొఫెసర్ డాక్టర్ అన్నపూర్ణ పర్యవేక్షణలో శిక్షణ కొనసాగుతుంది. బీఎల్ఎస్, సీపీఆర్ చేయడంతో ప్రాణాపాయంలో ఉన్న 30 శాతం మంది ప్రాణాలు కాపాడవచ్చు. ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగించడానికి ప్రభుత్వం శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. వారం రోజుల్లో ప్రారంభం కానుంది.

–డాక్టర్ కంచర్ల సుధాకర్, ప్రిన్సిపాల్, సిద్ధార్థ ప్రభుత్వ వైద్య కళాశాల

## దుర్గగుడి అర్చకులకు ప్రత్యేక విధులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించే పవిత్ర సారె, శాకంబరీదేవి ఉత్సవాలలో అర్చకులకు ఆలయ ఈవో భ్రమరాంబ ప్రత్యేక విధులను కేటాయించారు. పవిత్ర సారెను పురస్కరించుకొని మహా మండపం ఆరో అంతస్తులో ఉత్సవ మూర్తి వద్ద నాలుగు షిఫ్టులలో అర్చకులకు విధులను కేటాయించగా, మొదటి బ్యాచ్‌లో బి. ప్రవీణ్, పీవీ రఘునాథ శర్మలకు, రెండో బ్యాచ్‌లో ఐపీ రాజశేఖర్, యూవీఎస్ఎం శాస్త్రిలకు, మూడో బ్యాచ్‌లో యజ్ఞనారాయణ శర్మ, కె. శేఖర్‌లకు, శంకరమంచి శ్రీనివాసు, కలపతపు పవన్‌కుమార్‌లకు విధులు కేటాయించారు. వేద పండితులు వి. రామనాథ ఘనాపాటి, కూచిభట్ల నరసింహమూర్తి, సన్నిధానం భావన్నారాయణ, ఆర్‌వీఎస్ యాజులు, ఇంకొల్లు రామకృష్ణ, వీరభొట్ల ఫణి, చిట్టి చంద్రశేఖర్‌లతో పాటు పలువురి సిబ్బందికి విధులు కేటాయించారు. శాకంబరీదేవి ఉత్సవాలలో అలంకారం నిమిత్తం కేఎస్‌వీడీ ప్రసాద్, యు. మురళీధర శాస్త్రి, ఎల్. భవానీ ప్రసాద్, సీహెచ్ పిచ్చయ్య శాస్త్రిలకు విధులు అప్పగించారు. మహా మండపం ఆరో అంతస్తులో ఉత్సవ మూర్తి అలంకరణను ఉండి శ్రీనివాసశాస్త్రి, డీపీఎస్ రమేష్‌లు చూసుకోవాల్సి ఉంది.

## జేఈఈలో సత్తా

**ఆలిండియా స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఉమ్మడి జిల్లా విద్యార్థులు**

మొగల్రాజపురం/నందిగామ/పెనమలూరు: జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఉమ్మడి కృష్ణా జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. ఆదివారం విడుదలైన ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణానికి చెందిన చల్లా ఉమేష్ వరుణ్ ఓపెన్ కేటగిరీలో 179వ ర్యాంకు సాధించాడు. ఈ విద్యార్థి ఇటీవల విడుదలైన ఏపీఈఏపీ ఫలితాల్లో ఇంజినీరింగ్ విభాగంలో రాష్ట్రంలో మొదటి ర్యాంక్ సాధించిన సంగతి తెలిసిందే. అలాగే గత నెలలో విడుదలైన తెలంగాణ ఎంసెట్‌లో కూడా స్టేట్ మూడో ర్యాంకు సాధించాడు. అలాగే కృష్ణా జిల్లా కానూరుకు చెందిన దాసరి వీర వెంకట అభినవతేజ 245వ ర్యాంకు సాధించాడు. వీరవెంకట అభినవతేజ తండ్రి దాసరి లోకేశ్వరరావు విజయవాడలో అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ అధికారిగా పని చేస్తున్నారు. తల్లి పర్వత వెంకటలక్ష్మి గన్నవరంలో సీడీపీవోగా పని చేస్తున్నారు. ఏపీ ఈఏపీ సెట్‌లో 23వ ర్యాంకు, తెలంగాణ ఎంసెట్‌లో 62వ ర్యాంకు వచ్చింది. ఐఐటీ ఖరగ్‌పూర్‌లో కంప్యూటర్ సైన్స్ చేయాలన్నదే లక్ష్యమని అభినవతేజ తెలిపారు. అదే విధంగా విజయవాడలోని శారదా కళాశాల విద్యార్థులు జి. తేజస్వికి ఎస్సీ కేటగిరీలో 120, పి. ఆనందరాజ్‌కు ఎస్టీ కేటగిరీలో 210వ ర్యాంకు వచ్చింది.



ఉమేష్ వరుణ్(179వ ర్యాంకు)



అభినవతేజ(245వ ర్యాంకు)



తేజస్వి(120వ ర్యాంకు)



పి.ఆనంద్‌రాజ్(210వ ర్యాంకు)

## క్లుప్తంగా

### జూలై 1న అరుణాచలం-కంచి ప్రత్యేక బస్సు

గన్నవరం: ఆర్టీసీ డిపో నుంచి జూలై 1న అరుణాచలం–కంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నడపనున్నట్లు డీఎం పి. శివాజీ ఆదివారం తెలిపారు. జూలై 1వ తేదీ రాత్రి 7 గంటలకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి బస్సు బయలుదేరి 2వ తేదీ ఉదయం శ్రీకాళహస్తి ఆలయానికి చేరుకుంటుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం కాణిపాకం విఘ్నేశ్వరస్వామి ఆలయ దర్శనం, భోజన ప్రసాదం తర్వాత సాయంత్రం శ్రీపురంలోని గోల్డెన్ టెంపుల్ దర్శనం, రాత్రికి అరుణాచలం చేరుకుంటుందన్నారు. జూలై 3 పౌర్ణమి రోజు ఉదయం గిరి ప్రదక్షిణ, స్వామివారి దర్శనం, సాయంత్రం కంచి కామాక్షి అమ్మవారి దర్శనం తర్వాత బస్సు రాత్రికి తిరిగి బయలుదేరి 4వ తేదీ ఉదయం 11 గంటలకు గన్నవరం చేరుకుంటుందన్నారు. ఈ యాత్ర టిక్కెట్ ధరను రూ. 2,900గా నిర్ణయించామని పేర్కొన్నారు.

### గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుడివాడరూరల్: గూడ్స్ రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి (40) మృతి చెందిన ఘటన గుడివాడ రైల్వే స్టేషన్‌లో ఆదివారం చోటుచేసుకుంది. వ్యక్తి పట్టాలు దాటుతుండగా స్టేషన్‌కు వస్తున్న గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఆచూకీ తెలిసిన వారు రైల్వేపోలీస్ స్టేషన్ ఎస్ఐ 9440627570 నంబర్లో సంప్రదించాలి.





# రాంప్రసాద్‌కు కన్నీటి వీడ్కోలు



రాంప్రసాదు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న గుడివాడ, గన్నవరం ఎమ్మెల్యేలు కొడాలి నాని, వల్లభనేని వంశీ



రాంప్రసాదు కుమారుడు రామును పరామర్శిస్తున్న మంత్రి జోగి, మాజీ మంత్రి పేర్ని నాని తదితరులు

పెడన:వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, కృష్ణా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక మామ ఉప్పాల రాంప్రసాద్‌కు ఆదివారం కన్నీటి వీడ్కోలు పలికారు. ఉప్పాల రాంప్రసాద్ (60) అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ శనివారం రాత్రి విజయవాడలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో కన్నుమూశారు. ఆయన భౌతికకాయాన్ని శనివారం రాత్రే స్వగ్రామైన పెడన మండలం కూడూరు పంచాయతీ కృష్ణాపురానికి తరలించారు. ఈయనకు భార్య నాగమణి, ఇద్దరు కుమార్తెలు అనురాధ, అనిత, కుమారుడు రాము ఉన్నారు. రాము భార్య ఉప్పాల హారిక ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్. రాంప్రసాద్ ఆకస్మిక మృతి పట్ల పెడన నియోజకవర్గంతో పాటు కైకలూరు నియోజకవర్గ ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి నివాళులర్పించారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, పెడన కౌన్సిలర్లు గంగయ్య, గోపీ, పార్టీ నాయకులు దివాకర్ తదితరులు నివాళులర్పించిన అనంతరం శనివారం రాత్రి నుంచి ఆదివారం సాయంత్రం అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్నారని తెలిసి అధికారులంతా అప్రమత్తమయ్యారు. కృష్ణాపురం గ్రామంలోనే హెలిప్యాడ్ నిర్మించారు. హెలిప్యాడ్ నుంచి కాన్వాయ్‌లో రాంప్రసాద్ నివాసానికి చేరుకుని కుటుంబసభ్యులను పరామర్శించారు. సీఎంతో పాటు మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి పాల్గొని రాంప్రసాదుకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శాసనమండలి చైర్మన్ మోషేను రాజు, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, సీఎం ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం తదితరులు రాంప్రసాద్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని)తో పాటు ఆయన తనయుడు పేర్ని కిట్టు, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌తో పాటు ఆయన తనయుడు జోగి రాజీవ్, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ఎమ్మెల్యేలు కొడాలి నాని, కొక్కిలిగడ్డ రక్షణ నిధి, సింహాద్రి రమేష్, కైలే అనిల్‌కుమార్, దూలం నాగేశ్వరరావు, వల్లభనేని వంశీలున్నారు. ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, తిరువూరు నియోజకవర్గ పరిశీలకులు పడమట సురేష్, టీడీపీ మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి కాగిత కృష్ణప్రసాద్‌లున్నారు. పెడన, కైకలూరు నియోజకవర్గాలలోని ఎంపీపీలు, సర్పంచులతో పాటు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని జెడ్పీటీసీలు నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ రాజాబాబుతో పాటు డీఐజీ అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ జాషువా, డీఎం అండ్‌హెచ్‌వో గీతాబాయి, జెడ్పీ సీఈవో జ్యోతి బసు, డెప్యూటీ సీఈవో శ్రీనివాసరావు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# ఆర్యవైశ్యులంతా ఎమ్మెల్యే వెలంపల్లి వెంటే...

స్పష్టం చేసిన ఆర్యవైశ్య సంఘం, వాణిజ్య విభాగాల ప్రతినిధులు



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పశ్చిమ నియోజకవర్గంలో ఆర్య వైశ్యులంతా వెలంపల్లి శ్రీనివాసరావుకు వ్యతిరేకమని కొన్ని మీడియా సంస్థలు, కొందరు స్వార్థపరులు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు తెలిపారు. నియోజకవర్గంలోని ఆర్యవైశ్యులంతా వెలంపల్లి శ్రీనివాసరావు వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. ఆదివారం విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఆర్యవైశ్య సంఘం, వాణిజ్య విభాగాల ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఆర్యవైశ్యులు వెలంపల్లికి వ్యతిరేకమంటూ వచ్చిన వార్తలను ఖండించారు. ఇటీవల భవానీపురంలో జరిగిన సమావేశానికి తమకు ఎటువంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ఆ సమావేశానికి హాజరుకాని వారిని కూడా హాజరైనట్లు చిత్రీకరించి తప్పుడు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. వాస్తవానికి ఆ సమావేశం ఒక సంఘం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో ఎటువంటి రాజకీయ అంశాలు చర్చకు రాలేదన్నారు. కొందరు తమ స్వార్థ రాజకీయాల కోసం తప్పుడు ప్రచారం చేసి ఆర్యవైశ్యుల ఐక్యతను దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దూండీ రాకేష్ అనే వ్యక్తి తీరును ఆయా సంఘాల ప్రతినిధులు తప్పుబట్టారు. ఐరన్ హార్డ్‌వేర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వక్కలగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులంతా ఐక్యంగా ఉన్నామని ప్రకటించారు. కొందరు తమపై దాడులు జరుగుతున్నాయని, రక్షణ లేదని చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. ఆర్యవైశ్యుల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. విజయవాడ నగరంలో వ్యాపారులకు నిరంతరం అండగా ఉండే వ్యక్తి వెలంపల్లి అని పేర్కొన్నారు. 47వ డివిజన్ కార్పొరేటర్ చటర్జీ, వాణిజ్య విభాగం రీజినల్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, వస్త్రలత ప్రెసిడెంట్ ఓలేటి జగన్‌మోహన్ రావు, కృష్ణవేణి మార్కెట్ ప్రెసిడెంట్ బచ్చు ప్రసాద్, గుడివాడ నరేంద్ర పాల్గొన్నారు.

# చెరకు 'రసం' పీల్చేస్తున్నాయ్

- ఫైరుపై ఎర్రనల్లి, తెల్లదోమ దాడి
- ఉధృతంగా ఫైరును ఆశించి పంటకు నష్టం
- రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలంటున్న శాస్త్రవేత్తలు



సాగులో ఉన్న చెరకు పైరును పరిశీలిస్తున్న సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ డి.సుధారాణి

కంకిపాడు: చెరకు పైరును రసం పీల్చే పురుగు పీల్చేస్తుంది. వాతావరణ పరిస్థితుల మార్పులతో పురుగు మధ్యస్థం నుంచి ఉధృతి చెంది పంటపై విపరీతంగా దాడి చేసి నష్టాన్ని కలిగిస్తుంది. పురుగును సకాలంలో గుర్తించి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో దిగుబడులపై ప్రభావం పడుతుందని అంటున్నారు ఉయ్యూరు చెరకు పరిశోధన స్థానం శాస్త్రవేత్తల బృందం.

**జిల్లాలో చెరకు పరిస్థితి...**

ఉమ్మడి కృష్ణా జిల్లాలో రైతులు చెరకు సాగు చేస్తున్నారు. 5 వేల ఎకరాల్లో పిలక తోటలు, 7500 ఎకరాల్లో మొక్క తోటలు సాగవుతున్నాయి. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పంటకు రసం పీల్చే పురుగు ఆశించినట్లు రైతులు గుర్తించారు. దీంతో ఉయ్యూరు చెరకు పరిశోధన స్థానం కీటక నివారణ విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ డి.సుధారాణి నేతృత్వంలో సిబ్బంది ఇటీవల క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. జిల్లాలోని కపిలేశ్వరపురం, పైడికొండలపాలెం, వీరంకిలాకు, కంకిపాడు ప్రాంతాల్లో చెరకు పైర్లను బృందం సందర్శించింది. మధ్యస్థం నుంచి ఉధృత స్థాయిలో రసం పీల్చే పురుగులు దాడి చేస్తున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా ఎర్రనల్లి, తెల్లదోమ బారిన పడి పంటకు నష్టం వాటిల్లుతున్నట్లు నిర్ధారణకు వచ్చారు.

**పురుగు ఉధృతికి కారణాలు ఇవే...**

ఎర్రనల్లి వేసవి కాలంలో వాన జల్లులు పడినప్పుడు కలిగే ఒరుపు వల్ల ఉధృతి అధికమవుతుంది. వాతావరణ పరిస్థితుల్లో కలుగుతున్న మార్పులతో పురుగు ఉధృతి అధికమై పంట నష్టం శాతం పెరుగుతుంది. దీంతో పాటుగా పొలం చుట్టూ ఉన్న గట్లను శుభ్రం చేయకుండా వదిలేస్తే కలుపు జాతి మొక్కల ద్వారా పంటను పూర్తిగా ఆశించి నష్టాన్ని కలిగిస్తుంది.

**ఈ చర్యలతో రసం పీల్చే పురుగుల ఆటకట్టు..**

- నల్లి ఆశించిన మొక్కను గుర్తించి మొవ్వులో ఉన్న 8 ఆకులు మినహా మిగిలిన వాటిని తీసి తగలపెట్టాలి.
- ఈ పురుగు గడ్డి జాతి మొక్కలపై కూడా ఆశిస్తుంది. గట్లపై కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలి.
- పురుగు నివారణకు కరిగే గంధకం పొడిని 3 గ్రాములు/ డైమిథోయేట్ 1.7మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి ఆకులు అడుగు భాగం బాగా తడిచేటట్టు పిచికారీ చేయాలి.
- ఎర్రనల్లి ఉధృతి అధికంగా ఉన్న చోట్ల ప్రాపగ్రేట్ రసాయనాన్ని 2.0 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- తెల్లదోమ ఉధృతి మధ్యస్థంగా ఉన్నట్లు గుర్తించారు. పురుగులు ఆకు అడుగు భాగం నుంచి రసాన్ని పీల్చుట వల్ల ఆకులు తొలుత పసుపు రంగులోకి మారి, తదుపరి నారింజ రంగుకు, మారి ఎండిపోతాయి. నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.25మిల్లీలీటర్లు/ఎసిటామిప్రిడ్ 0.25 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**సస్యరక్షణతో దిగుబడులు కాపాడుకోవచ్చు**



ప్రస్తుతం పంటపై రసం పీల్చు పురుగులైన ఎర్రనల్లి, తెల్లదోమ ఉధృతి కనిపిస్తుంది. గ్రామాల్లో పర్యటించినపుడు సమస్య గుర్తించాము. నివారణ చర్యలను రైతులకు తెలియజేశాం. సస్యరక్షణ చర్యలు ఎంతో ముఖ్యం. నిర్లక్ష్యం వహిస్తే దిగుబడులపై ప్రభావం పడుతుంది. పంటను పరిశీలించి ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు తీసుకుంటే నష్టాలను అధిగమించి పంటను కాపాడుకోవచ్చు.

డాక్టర్ డి.సుధారాణి, సీనియర్ శాస్త్రవేత్త

# జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులకు ర్యాంకులు



విజయవాడలో విజయోత్సవ ర్యాలీ చేస్తున్న దృశ్యం

మొగల్రాజపురం/కంకిపాడు:విజయవాడలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్, నగరంలోని గాయత్రి–శ్రీభాస్కర్ భవన్‌లో చదువుకున్న విద్యార్థులు జేఈఈ–2023 అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ప్రతిభ చూపి ఉత్తమ ర్యాంకులు పొందారని చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మద్దినేని మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థి రమేష్ సూర్య తేజ (చిత్తూరు)కి ఆలిండియా ఓపెన్ కేటగిరిలో–2వ ర్యాంకు, శ్రీచైతన్య గాయత్రి–శ్రీభాస్కర్ భవన్‌లో చదువుకున్న దాసరి సాకేత్ నాయుడు–12వ ర్యాంకు, దుగ్గినేని వెంకట యుగేష్–18వ ర్యాంకు, వెలగల ధీరజ్ సాధిక్ రెడ్డి–38వ ర్యాంకు, దుంపల ఫణీంద్రనాథ్‌రెడ్డి–65వ ర్యాంకు, నిమ్మకాయల ధర్మతేజ–81వ ర్యాంకు, నంద్యాల ప్రిన్స్ బ్రహ్మంరెడ్డి–97వ ర్యాంకు పొందారని పేర్కొన్నారు. విజయవాడలోని శ్రీచైతన్య విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీల్లో అత్యధిక మంది విద్యార్థులు సీట్లు పొందుతున్నారన్నారు. ర్యాంకులు పొందిన విద్యార్థులను అభినందించారు.

**శ్రీచైతన్య విద్యాసంస్థల సిబ్బంది విజయోత్సవ ర్యాలీ**

జేఈఈ–2023 అడ్వాన్స్‌డ్ పరీక్షా ఫలితాల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించినందుకు ఆదివారం శ్రీ చైతన్య విద్యాసంస్థల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కలిసి నగరంలోని ప్రధాన రహదారులపై విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. మొగల్రాజపురం, బందరు రోడ్డు, ఏలూరు రోడ్డు ప్రాంతాల్లో ర్యాలీ సాగింది. ఐఐటీ, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్, నీట్ వంటి పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారని అధ్యాపకులు చెప్పారు.

# గీతంలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): జాతీయ నూతన విద్యా విధానాన్ని అనుసరించి గీతం డీమ్డ్ యూనివర్సిటీలో 2023–24 విద్యా సంవత్సరం నుంచి నాలుగేళ్ల డిగ్రీ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు విశ్వ విద్యాలయ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. హోటల్ డీవీ మానర్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖపట్నం, హైదరాబాద్‌లలో ప్రాంగణాలు కలిగిన గీతం ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్చర్, మెడికల్, పారా మెడికల్, ఫార్మసీ, ఫిజియోథెరపీ వంటి వృత్తి విద్యా కోర్సులతో పాటు, బీఎస్సీ, బీఏ, బీకామ్ వంటి డిగ్రీ కోర్సులను అందిస్తోందని తెలిపారు. వివిధ స్కూల్స్ కింద (స్కూల్ ఆఫ్ సైన్స్, స్కూల్ ఆఫ్ బిజినెస్, స్కూల్ ఆఫ్ లా, స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్) ఆఫర్ చేస్తున్న డిగ్రీ కోర్సులను నూతన విద్యా విధానానికి అనుగుణంగా నిపుణుల సహకారంతో ఉన్నతంగా రూపొందించామని పేర్కొన్నారు. ఆయా కోర్సుల్లో ప్రవేశాలకు గీతం అడ్మిషన్ టెస్ట్ (గాట్–2023) నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ కలిగిన వారికి స్కాలర్‌షిప్స్ అందిస్తున్నామన్నారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ శ్రీకొండ మాట్లాడారు.

# వేర్వేరు ఘటనల్లో విద్యుత్‌షాక్‌తో ఇద్దరు మృతి

కోనేరుసెంటర్:విద్యుత్ షాక్‌కు గురై ఓ లైన్‌మెన్ మృతి చెందిన ఘటనపై చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెడన మండలం పుల్లపాలెం గ్రామానికి చెందిన గూడవల్లి పవన్‌కుమార్ (29) విద్యుత్‌శాఖలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం ఉయదం పరాసుపేట సెంటర్‌కు సమీపంలోని ఓ రెస్టారెంట్‌కు ఆనుకుని ఉన్న విద్యుత్ స్తంభం వద్ద మరమ్మతులు చేసేందుకు పవన్‌కుమార్ నాగరాజు అనే మరో లైన్‌మెన్‌తో కలిసి వెళ్లాడు. స్తంభం ఎక్కిన పవన్‌కుమార్ రిపేర్ చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. ఒక్కసారిగా స్తంభంపై నుంచి కిందికి పడిపోయాడు. పక్కనే ఉన్న నాగరాజు స్థానికుల సహాయంతో పవన్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం మచిలీపట్నం సర్వజన ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతని పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సలహా మేరకు కుటుంబ సభ్యులు పవన్‌కుమార్‌ను మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని ఓ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పవన్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు విజయవాడ వెళ్లి కుటుంబసభ్యుల నుంచి వివరాలు నమోదు చేసుకుని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

**బెంగాల్‌వాసి మృతి...**

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్):సింగ్‌నగర్ ఆర్‌యూబీ (రైల్వే అండర్ బ్రిడ్జి) పనుల వద్ద విద్యుత్ షాక్ తగిలి వెస్ట్ బెంగాల్‌కు చెందిన కూలి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వెస్ట్‌బెంగాల్ ప్రాంతానికి చెందిన చిన్మోయ్ ముండా (40) రైల్వే కాంట్రాక్టర్ వద్ద పనులు చేస్తుంటాడు. ఇతనికి భార్య మానిక్, నలుగురు ఆడపిల్లలు ఉన్నారు. సింగ్‌నగర్ ఇందిరానాయక్‌నగర్ వద్ద ఆర్‌యూబీ నిర్మాణ పనులు చేయాల్సి ఉండడంతో కొన్ని రోజుల క్రితం నగరానికి వచ్చిన ఆయన ఇక్కడే పనులు చేస్తున్నాడు. రోజులానే ఈ నెల 16వ తేదీన నూతనంగా నిర్మించిన ఆర్‌యూబీ గోడకు వాటరింగ్ చేసేందుకు మోటార్ స్విచ్ వేద్దామని కరెంట్ బాక్స్ దగ్గరకు వెళ్లగా ప్రమాదవశాత్తూ విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. దీంతో స్థానికులు చికిత్స నిమిత్తం 108 ద్వారా ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించగా అతను మరణించినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న మృతుడి భార్య మానిక్ ఆదివారం ప్రభుత్వ హాస్పటల్‌కు వచ్చి పోలీసులకు జరిగిన విషయాన్ని తెలిపింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకూ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చెదల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య

మధురానగర్(విజయవాడసెంట్రల్):మనుమలపై బెంగతో తాత చెదల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన గుణదల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గుణదల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... లెనిన్‌నగర్‌కు చెందిన బుధవారపు తిరుపతిరావు (57)కు ముగ్గురు సంతానం. పెద్ద కుమారుడు కరోనా సమయంలో చనిపోయాడు. దీంతో కోడలు పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. కన్న కొడుకు మృతి చెందటంతో పాటు మనుమళ్లు దూరం కావటంతో కొన్ని రోజులుగా ఇంట్లోనే ఉంటున్నారు. ఈ నెల 15వ తేదీన చెదలకు కొట్టే మందును తిరుపతిరావు తాగాడు. దీంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. తిరుపతిరావు రెండో కుమారుడు దినేష్‌కుమార్ ఫిర్యాదు మేరకు గుణదల పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్జిత సేవలకు పోటెత్తిన ఉభయదాతలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



శ్రీచక్రనవార్చనలో ఉభయదాతలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ):ఆదివారం జ్యేష్ఠ బహుళ అమావాస్య గడియలతో ఇంద్రకీలాద్రిపై ఆది దంపతులకు నిర్వహించిన పలు ఆర్జిత సేవల్లో ఉభయదాతలు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు. తెల్లవారుజామున అమ్మవారి అంతరాలయంలో నిర్వహించే ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవార్చన, శాంతి కళ్యాణం, చండీహోమం, మృత్యుంజయ హోమాల్లో పెద్ద ఎత్తున ఉభయదాతలు పాల్గొన్నారు. ఉదయం ఆరు గంటల నుంచి ప్రారంభమైన భక్తుల రద్దీ మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగింది. ఘాట్‌రోడ్డు, మహా మండపం లిఫ్టు, మెట్ల మార్గం ద్వారా కొండపైకి చేరుకున్న భక్తులు సర్వ దర్శనం, రూ. 100, రూ.300, రూ.500 టికెట్లు కొనుగోలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి భక్తుల రద్దీ అధికం కావడంతో ఆలయ ఈఈ కోటేశ్వరరావు, ఎల్.రమ అంతరాలయం వద్ద క్యూలైన్లను పర్యవేక్షించారు. ఉదయం 10 గంటల నుంచే ఎండ వేడి అధికం కానుండటంతో భక్తులకు అమ్మవారి దర్శనం త్వరత్వరగా అయ్యేలా క్యూలైన్లు ముందుకు జరిగేలా చర్యలు చేపట్టారు. రూ. 300 క్యూలైన్‌లో భక్తులు అధికంగా ఉండటంతో వారికి ముఖమండప దర్శనం కల్పించారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు భక్తుల రద్దీ కొనసాగగా, ఆ తర్వాత కాసింత తగ్గుముఖం పట్టింది. తిరిగి సాయంత్రం అమ్మవారి పంచహారతుల సేవలో భక్తులు అధికంగా పాల్గొన్నారు. చండీ హోమంలో రికార్డు స్థాయి ఉభయదాతలు హాజరయ్యారు. మల్లేశ్వర స్వామి వారి ఆలయం సమీపంలోని యాగశాలలో నిర్వహించిన చండీహోమంలో 300 మందికి పైగా పాల్గొన్నారు. హోమం అనంతరం ఉభయదాతలకు ఆశీర్వచనం అందచేసి, అమ్మవారి దర్శనానికి అనుమతించారు.

# రెవెన్యూశాఖలో బదిలీలపై హర్షం

కోనేరుసెంటర్(మచిలీపట్నం): రెవెన్యూ శాఖలో బదిలీలపై ఉన్న నిషేధాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎత్తివేస్తూ సాధారణ బదిలీలకు అవకాశం కల్పించడంతో రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోన ఆంజనేయ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం జీఓ నంబర్ 71, 5 ద్వారా వీఆర్వోలుగా రాష్ట్రంలో ప్రొబేషన్ పూర్తి చేసుకుని విధులు నిర్వహిస్తున్న గ్రేడ్ 1, గ్రేడ్ 2, ప్రమోటర్ వీఆర్‌ఓలకు బదిలీల్లో అవకాశం కల్పించినప్పటికీ కొన్ని జిల్లాల్లో అధికారులు చిన్నచిన్న సాంకేతిక సమస్యలను చూపి బదిలీల విషయంలో జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని జిల్లాల్లో కలెక్టర్లు బదిలీల ఉత్తర్వులు జారీ చేసి వారం రోజులు అయినప్పటికీ స్థానికంగా ఉన్న తహసీల్దార్లు కొంతమంది అక్కడ పనిచేస్తున్న వీఆర్వోలను రిలీవ్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు జిల్లా, మండల కమిటీల ద్వారా రాష్ట్ర సంఘం దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్వోల బదిలీల విషయంలో జిల్లా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేయాలని, జీఓ నంబర్ 166 ప్రకారం వెంటనే గ్రేడ్ 2 వీఆర్వోలకు గ్రేడ్ వన్ ప్రమోషన్ కల్పించాలని కోరారు.

## క్లుప్తంగా

### మూడు నెలలకొకసారి రక్తదానం చేయండి



కృష్ణలంక(విజయవాడతూర్పు): మూడు నెలలకొకసారి రక్తదానం చేయొచ్చని ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రంజిత చెప్పారు. సీఐటీయూ ఉద్యమనేత వర్సా సత్యనారాయణ శత జయంతి సందర్భంగా సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. డాక్టర్ రంజిత మాట్లాడుతూ రక్తదానం ఆపదలో ఉన్న వారి ప్రాణాల రక్షణకే కాదు, రక్తదాతల ఆరోగ్యానికి కూడా మంచిదని తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అజయ్‌కుమార్ మాట్లాడుతూ సామాజిక సేవల్లోనూ సంఘం ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా 23 మంది రక్తదానం చేశారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.వి.నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సన్మార్గంలో నడవాలి

గుణదల (విజయవాడ తూర్పు): సన్మార్గంలో నడుచుకునే భక్తులు దేవుని ప్రేమలో జీవిస్తారని గుణదల మేరీమాత పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజ్ అన్నారు. పుణ్యక్షేత్ర ప్రధానాలయంలో ఆదివారం సమష్టి దివ్యబలిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ బైబిల్ గ్రంథంలో దేవుడు ఆజ్ఞాపించిన నిబంధనల ప్రకారం నడుచుకోవాలని వివరించారు. అనంతరం సమష్టి దివ్యబలి పూజ సమర్పించి భక్తులకు స్త్రప్రసాదాన్ని అందజేశారు. విశ్వాసులు కొండపై కొలువు దీరిన మరియమాతను దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. శిఖరాగ్రాన ఉన్న ఏసుక్రీస్తు సిలువ వరకు కాలినడకన చేరుకున్నారు. ఆలయ గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

### యోగాతో ఆహ్లాదం, ఆరోగ్యం



లబ్బీపేట(విజయవాడతూర్పు): మానసిక ఆహ్లాదం, శారీరక ఆరోగ్యానికి యోగా తోడ్పడుతుందని ఫెర్టికేర్ ఐవీఎఫ్ సెంటర్ ఆపరేషన్స్ ఏజీఎం అనూష అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం ఆ సంస్థలో యోగా జుంబా ఈవెంట్ నిర్వహించారు. ఉమెన్స్ డెంటల్ కౌన్సిల్, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కోస్టల్ ఏపీ బ్రాంచ్‌లతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనూష మాట్లాడుతూ మానసిక వత్తిడిని అధిగమించి జీవితంలో విజయం సాధించడానికి యోగా, జుంబా ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ప్రత్యూష, రామ్ సునీల్ తదతరులు పాల్గొన్నారు.

### 400 మందికి ఉచిత వైద్యపరీక్షలు



మధురానగర్(విజయవాడసెంట్రల్): ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యకర జీవనం సాగించాలని గుండె వైద్యనిపుణులు డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు సూచించారు. దుర్గాపురం విజయ్ నర్సింగ్ స్కూల్‌లో ఆదివారం పెద్దేశ్వర్ హార్ట్ కేర్ సెంటర్, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తరచూ వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యం అందించాలనే ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా తాము ఖరీదైన పరీక్షలను అనుభవజ్ఞులైన వైద్యులతో ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం 400 మందికి ఉచితంగా గుండె పరీక్షలు, బీపీ, షుగర్, ఈసీజీ గుండె స్కానింగ్ (ఎకో) చేసి మందులు పంపిణీ చేశారు.

### కొత్త రాజకీయ పార్టీ పెడతాం

**సామాజిక వేత్త రామచంద్ర యాదవ్**

గుణదల (విజయవాడ తూర్పు): ఏపీలో నూతన రాజకీయ పార్టీని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నామని సామాజిక వేత్త బోడే రామచంద్ర యాదవ్ తెలిపారు. గుణదల రింగ్ రోడ్డు సమీపంలోని ది వెన్యూ ఫంక్షన్ హాలులో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ప్రజలకు ఏ మాత్రం న్యాయం చేయలేదన్నారు. ముఖ్యంగా టీడీపీ హయాంలో అభివృద్ధి శూన్యమని చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రజలను కేవలం ఓటు బ్యాంక్ గానే పరిగణించారన్నారు. కుటుంబ, కుల రాజకీయాలకు స్వస్తి పలికే సమయం వచ్చిందని, అందుకే రాష్ట్రంలో నూతన రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే నెల 23న ప్రజా చైతన్య వేదికపై పార్టీని ప్రకటించనున్నట్లు స్పష్టం చేశారు.

# స్కూల్ సమస్యలకు చెక్



బీఎస్‌ఆర్‌కే పాఠశాలలో రంగురంగుల బెంచీలు



సిద్ధమైన మరుగుదొడ్లు

- బీఎస్‌ఆర్‌కే మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు వసతుల ఏర్పాటు
- రూ.రెండున్నర కోట్లతో నాడు–నేడు పనులు
- తుది దశకు చేరుకున్న పనులు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయి. నాడు–నేడు పనుల్లో భాగంగా అభివృద్ధి పనులు చకచకా చేస్తున్నారు. విద్యార్థుల కోసం సకల సౌకర్యాలు అమరుస్తున్నారు. దీనికి నిదర్శనం మొగల్రాజపురం జమ్మిచెట్టు సెంటర్‌లోని బోయపాటి శివరామకృష్ణయ్య మునిసిపల్ పాఠశాల. ఇక్కడ వసతులు కల్పిస్తూ హై స్కూల్లో సమస్యలకు చెక్ పెట్టారు. రెండున్నర కోట్ల రూపాయల వ్యయ అంచనాతో ఈ పాఠశాలలో నాడు–నేడు పథకం రెండో దశలో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రస్తుతం ఇవన్నీ తది దశలో ఉన్నాయి.



స్కూల్ కారిడార్‌లో అమర్చిన టైల్స్

#### 14 అదనపు తరగతి గదులు

ఈ పాఠశాలలో ఎలిమెంటరీ, హైస్కూల్ విద్యార్థులు మొత్తం 1100 మంది ఉన్నారు. స్కూల్లో ఇప్పటి వరకు 25 తరగతి గదులు మాత్రమే ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యకు తగినన్ని తరగతి గదులు లేక ఒకే గదిలో రెండు లేదా మూడు సెక్షన్ల విద్యార్థులను కలిపి కూర్చోపెట్టేవారు. దీంతో ఉపాధ్యాయుడు చెప్పే పాఠం అందరికి వినిపించేది కాదు. విద్యార్థులపై పర్యవేక్షణ కూడా సాధ్యం అయ్యేది కాదు. నాడు–నేడులో భాగంగా ఈ పాఠశాలకు 14 అదనపు తరగతి గదులు మంజూరయ్యాయి. ప్రస్తుతం ఇవి అందుబాటులోకి రావడంతో అన్ని తరగతుల వారికి సరిపడా గదులు ఉన్నాయి. దీంతో ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడానికి అవకాశం ఉంటుంది.

#### మరిన్ని వసతులు

- తరగతి గదితో పాటుగా విద్యార్థులు కూర్చోవడానికి రంగు రంగుల బెంచీలు రెడీ అయ్యాయి. ప్రతి తరగతి గదిలో గ్రీన్ బోర్డులు, లైట్లు, ఫ్యాన్లు అమర్చనున్నారు.
- విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా వంట చేయడానికి ప్రత్యేకంగా గదిని నిర్మించారు. గతంలో పాఠశాల ఆవరణలోనే చెట్టు కింద వంట చేసేవారు.



పూర్తైన ప్రహరీ

- పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మాణంతో పాటు ఐరన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. దీంతో పక్కన ఉన్న ప్రైవేటు భవనాల నుంచి పాఠశాల ఆవరణలోకి రాత్రి వేళ యువకులు రాకుండా అడ్డుకట్ట వేశారు.
- విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అధునాతన సౌకర్యాలతో మరుగుదొడ్లు అందుబాటులోకి తెచ్చారు. మంచినీటి సౌకర్యానికి ఆర్‌ఓ ప్లాంట్ నిర్మించనున్నారు.
- పాఠశాల భవనంలోని తరగతి గదులకు టైల్స్ ఏర్పాటుచేశారు
- పాత తరగతి గదులకు ధ్వంసమైన కిటికీలను తొలగించి కొత్తవి అమర్చారు.

**అన్ని ఇబ్బందులు తొలగాయి**

నాడు నేడు పథకం ద్వారా రూ.2.5 కోట్లతో పనులు చేపట్టారు. ఎప్పటి నుంచో తిష్ట వేసిన సమస్యలు పరిష్కారమయ్యాయి. తరగతి గదుల సమస్యతో పాటు పాఠశాలలోని అన్ని ఇబ్బందులు తొలగాయి.

–కె.నాగరాజు, బీఎస్‌ఆర్‌కే హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు

## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో, సంతోషంగా ఉండాలని కోరుతూ అమ్మవారి సంబరం నిర్వహించామని దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు పేర్కొన్నారు. బ్రాహ్మణ వీధిలో దేవస్థాన పరిపాలన భవనం ఆవరణలోని జమ్మిచెట్టు వద్ద దేవతా మూర్తులకు చైర్మన్ కర్నాటి రాంబాబు కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి, ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని పూలు, పండ్లు, పూజా సామగ్రి, పసుపు, కుంకుమ, చీర సమర్పించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కట్టా సత్తెయ్య, చింకా శ్రీనివాసులు, దేవిశెట్టి బాలకృష్ణ, చింతా సింహాచలం, బచ్చు మాధవీ కృష్ణ, కేసరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి పూజా సామగ్రిని తీసుకెళ్తున్న దుర్గగుడి కమిటీ చైర్మన్ రాంబాబు

## కరివేపాకుతోటవాసుల కరెంట్ కష్టాలకు చెక్

ఆటోనగర్(విజయవాడతూర్పు): కరివేపాకుతోట వాసుల కరెంట్ కష్టాలు తీరాయి. ఈప్రాంతంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేయడంతో వీరి సమస్యలకు చెక్ పడింది. అయ్యప్పనగర్‌లోని కరివేపాకుతోట ప్రాంతంలో కొన్నినెలలుగా విద్యుత్ సమస్యలు ఎదురవుతున్నాయి. రోజూ రాత్రి సమయాల్లో కరెంట్ పోతోంది. తరచూ ట్రిప్ అవుతుండటంతో ట్రాన్స్‌ఫార్మర్ డౌన్ అయ్యేది, విద్యుత్ సమస్యతో పిన్న, పెద్ద ఇబ్బంది పడేవారు. ఈ సమస్యను వైఎస్సార్ సీపీ 'తూర్పు' ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌కు స్థానికులు తెలపడంతో సమస్యకు పరిష్కారం లభించింది. విద్యుత్ ఉన్నతాధికారుల దృష్టికి దేవినేని అవినాష్ తీసుకెళ్లారు. దీంతో గతంలో కంటే రెట్టింపు కెపాసిటీ కలిగిన కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేయడంతో విద్యుత్ వెతలు తొలగాయి. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన అవినాష్, 12వ డివిజన్ ఇన్‌చార్జి మాగంటి నవీన్‌కుమార్, మహమ్మద్ రిజ్వాన్ తదితరులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



కరివేపాకుతోట ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

## అమర గాయకులకు స్వరనీరాజనం

విజయవాడ కల్చరల్: సునీల్ ఆర్కెస్ట్రా అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో ఆదివారం అమర గాయకులకు స్వరనీరాజనం, ఫాదర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మధుర గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు, బాలసుబ్రహ్మణ్యం, పిఠాపురం నాగేశ్వరరావు, మాధవపెద్ది సత్యం ఆలపించిన గీతాలను గాయకుడు సునీల్ ఆధ్వర్యంలో పలువురు గాయనీగాయకులు చిత్ర గీతాలను ఆలపించారు. వివిధ రంగాలకు చెందిన మారేపల్లి జోషి, జ్ఞానకిషోర్, డేవిడ్‌రాజు, ప్రవాసాంధ్ర గాయని సింధు, పరచూరి విజయలక్ష్మి పాల్గొన్నారు. గాయకునిగా విశిష్టసేవలను అందించిన సునీల్‌కు అమెరికాకు చెందిన ప్రైవేట్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసిన సందర్భం పురస్కరించుకుని సంస్థ నిర్వాహకులు ఆత్మీయంగా సత్కరించారు.

– స్వరరాగార్చన ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానందం కళావేదిక మీద ఆదివారం నిర్వహించిన ఆపాత మధురాలు ఆకట్టుకున్నాయి.



హనుమంతరాయ గ్రంథాలయంలో చిత్ర గీతాలు ఆలపిస్తున్న గాయనీ గాయకులు

## సామాజిక వికాసానికి వాసవి సేవలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): సమాజానికి వాసవి సంస్థలు అందిస్తున్న సేవలు అమోఘమని వాసవీ క్లబ్స్ ఇంటరేషనల్ అంతర్జాతీయ మాజీ కార్యదర్శి పాత సుదర్శన్ అన్నారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం, ఇటీవల జాతీయ స్థాయిలో బహుమతులు పొందిన సభ్యుల అభినందన కార్యక్రమం ఆదివారం కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాత సుదర్శన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వాసవీ క్లబ్స్ వివిధ రూపాల్లో సామాజిక వికాసానికి పాటుపడుతున్నాయన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు వివిధ రకాల సేవలందిస్తున్నాయన్నారు. వాసవీ సంస్థల నిర్వాహకులు మరింత ఐక్యంగా, విస్తృత కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజంలోకి వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల జాతీయ స్థాయిలో జరిగిన వాసవీ క్లబ్ సభ్యుల క్రీడా పోటీల్లో ప్రతిభ చూపి బహుమతులు సాధించిన సభ్యులను అభినందించారు. షటిల్, చెస్ పోటీల్లో ప్రథమ బహుమతులు పొందారని జిల్లా గవర్నర్ మిత్తింటి శారద వివరించారు. జిల్లా పరిధిలోని వివిధ క్లబ్‌ల కార్యవర్గాలు వారివారి పరిధుల్లో నిర్వహించిన కార్యక్రమాల నివేదికలను అందించారు. కార్యక్రమంలో క్లబ్స్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు నందిపాటి శ్రీనివాసరావు, అంతర్జాతీయ సంయుక్త కార్యదర్శి బొడ్డు శ్రీనివాసరావు, క్లబ్ ప్రముఖులు గద్దం పవన్‌కుమార్, ఇమ్మిడిశెట్టి సురేష్‌బాబు, అనంతుల ఇందిర, కేఎల్వీ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడల్లో బహుమతులు సాధించిన సభ్యులను అభినందిస్తున్న అతిథులు

### 'కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి'

కృష్ణలంక(విజయవాడతూర్పు): రాష్ట్రంలో ఉన్న 2.95 లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్, టీచర్స్, వర్కర్స్ జేఏసీ చైర్మన్ ఎ.వి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ గవర్నర్‌పేటలోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర సదస్సు జరిగింది. కార్యక్రమంలో జేఏసీ సెక్రటరీ జనరల్ ఎం.బాలకాశి, వైస్ చైర్మన్‌లు ఇ.విజయకుమార్ రాజు, విజయ్, నూర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### భారాలను వ్యతిరేకిద్దాం

కృష్ణలంక(విజయవాడతూర్పు): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ గవర్నర్‌పేటలోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం విద్యుత్ చార్జీల పెంపుదలను వ్యతిరేకిస్తూ సదస్సు జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోపుతున్న భారాలను వ్యతిరేకంగా ఉద్యమిద్దామని నేతలు వామపక్షాల నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు పి.ప్రసాద్, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మూర్తి, ఎంసీపీఐ(యు) నాయకుడు ఖాదర్ బాషా తదితరులు మాట్లాడారు.

### ప్రభుత్వ ఖాజీల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి

కృష్ణలంక(విజయవాడతూర్పు): ప్రభుత్వ ఖాజీల కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని ఏపీ ఖాజీల అసోసియేషన్ల జాయింట్ యాక్షన్ కమిటీ తీర్మానించింది. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో ఏపీ స్టేట్ ప్రభుత్వ ఖాజీల అసోసియేషన్, రాయలసీమ ఖాజీల వెల్ఫేర్ అసోసియేషన్, ఏపీ ఖుజాత్ కౌన్సిల్, ఏపీ స్టేట్ ప్రభుత్వ ఖాజీల కౌన్సిల్, ఏపీ స్టేట్ ఆర్‌టీ ఖాజీల అసోసియేషన్ ముఖ్య ప్రతినిధుల సమావేశం ఆదివారం జరిగింది.

ఈ సందర్భంగా అసోసియేషన్లు అన్నింటినీ కలిపి ఒక జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేశారు. జేఏసీ కన్వీనర్‌గా ఖాజీ డాక్టర్ ముఫ్తీ ఖలీల్ అహ్మద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖాజీల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఖాజీలకు ప్రత్యేక భవనం ఏర్పాటుచేయాలని తదితర అంశాలపై కమిటీ సభ్యులు తీర్మానాలు చేశారు. ఖాజీ అసోసియేషన్ జేఏసీ నాయకులు ఖాజీ ముఫ్తీ ఖలీల్ అహ్మద్, ఖాజీ మౌలానా ముస్తాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### అత్యాధునిక వైద్య పరికరాలతో అమెరికన్ క్యాన్సర్ కేర్



లబ్బీపేట(విజయవాడతూర్పు): అత్యాధునిక వైద్య పరికరాలతో హెమటాలజీ, బోన్‌మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి చికిత్సలు అందించడానికి ఏర్పాటు చేసిన అమెరికర్ క్యాన్సర్ కేర్ ఆస్పత్రిని ఆదివారం ప్రారంభించారు. క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ బొబ్బా రవికిరణ్ ఆధ్వర్యంలో పుష్ప హోటల్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, గద్దె రామ్మోహన్, నగరంలోని పలువురు వైద్యులు పాల్గొన్నారు.క్యాన్సర్ చికిత్సలను ఆధునిక సౌకర్యాలతో ఆస్పత్రిని ఏర్పాటు చేసిన బొబ్బా రవికిరణ్‌ను వారు అభినందించారు. డాక్టర్ రవికిరణ్ మాట్లాడుతూ లుకేమియా, లింఫోమా, మల్టీపుల్ మైలోమ వంటి రక్తసంబంధిత వ్యాధులను అతి తక్కువ సమయంలో నిర్ధారించి చికిత్స అందించనున్నట్లు తెలిపారు.

## ఉచిత న్యాయ సేవలు అందిస్తాం

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఉచిత న్యాయ సేవలందిస్తామని జడ్జి కేవీ రామకృష్ణయ్య అన్నారు. విద్యాధరపురం కబేళా రోడ్డులోని ప్రభుత్వ బాలుర పరిశీలన గృహాన్ని (జువెనైల్ హోమ్) కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి కేవీ రామకృష్ణయ్య ఆదివారం సందర్శించారు. హోమ్‌లోని రికార్డులు పరిశీలించి పిల్లలతో ముచ్చటించారు. హోమ్‌లో సౌకర్యాలు, వారి సమస్యలు, వారికి కల్పించే న్యాయ సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పించారు.

అవసరమైన పిల్లలకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తామని చెప్పారు. తెలిసీ తెలియని వయసులో నేరాలకు పాల్పడటం సరి కాదని, ఆలోచించి అడుగు ముందుకు వేయాలని బాలురకు సూచించారు. హోమ్ నుంచి బయటకు వెళ్లిన తర్వాత నేరాలు, గొడవలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో మెలగుతూ సమాజంలో మంచి వ్యక్తిగా గుర్తింపు పొందాలని హితవు పలికారు. కార్యక్రమంలో జువెనైల్ హోమ్ పర్యవేక్షణాధికారి రామమోహన్‌రెడ్డి, ప్రొహిబేషన్ ఆఫీసర్ హసన్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న జడ్జి రామకృష్ణయ్య

## గురుపౌర్ణమి కరపత్రాల ఆవిష్కరణ

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో వచ్చే నెల 3వ తేదీ గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు మందిర గౌరవాధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి తెలిపారు. ముత్యాలంపాడులోని బాబా మందిరంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకల కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 3వ తేదీ సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు కాకడ హారతి, గణపతి పూజ, పుణ్యాహచనంతో గురుపౌర్ణమి వేడుకలు మొదలవుతాయన్నారు. ఉదయం 5 గంటలకు పంచామృతాలతో సహస్ర కలశాభిషేకం, మండపారాధన, మహన్యాస పారాయణం, పంచామృత సహస్ర కలశ ఆహ్వాన అభిషేకం, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం జరుగుతాయన్నారు. ఉదయం 11 గంటలకు పుష్పాలతో అర్చన, మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి మండలపర్తి సత్యశ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న గౌతంరెడ్డి

## ఆకట్టుకున్న నాట్య ప్రదర్శన

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ధర్మపథంలో భాగంగా ఆదివారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో పలువురు చిన్నారులు ప్రదర్శించిన భరత నాట్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని కళావేదికపై హైదరాబాద్‌కు చెందిన శ్రీనాట్య కళానికేతన్ బృందానికి చెందిన నృత్యకారులు పలు కీర్తనలకు భరత నాట్యం ప్రదర్శించారు. అనంతరం వారు దుర్గమ్మ దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదాలు అందజేశారు.



ఇంద్రకీలాద్రిపై కళావేదికలో నృత్య ప్రదర్శన

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 'శారద' ప్రతిభ

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): జేఈఈ–2023 (అడ్వాన్స్‌డ్) ప్రవేశ పరీక్షలో తమ విద్యాసంస్థలో చదివిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు పొందారని శారద విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు ఆదివారం ప్రకటనలో తెలిపారు. జి.తేజస్వి(120), పి.ఆనంద్‌రాజ్(210), ఎం.గణేష్ పవన్ గోకుల్(1292), కే.రేవంత్ బాబు(3227), డి.లిఖిత్ కిషోర్(3744), జీ.జయవర్ధిని(3788), హరి జోషిత(4668), మహమ్మద్ హర్షద్ ఆలీ(4451), ఎ.కీర్తి(4993), కె.సిద్ధార్థ(6222), ఎం.తేజోరామ విఘ్నేశ్వర్(7372), బి.సందీప్‌కుమార్(8688) ర్యాంకులు పొందారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించడం చాలా ఆనందంగా ఉందని విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి పేర్కొన్నారు. కళాశాల సలహాదారుడు ఈఎస్‌ఆర్‌కే.ప్రసాద్, జనరల్ మేనేజర్ జీవీ రావు, అధ్యాపకులు వారిని అభినందించారు.

## వయోవృద్ధ సేవలు నిరుపమానం

మధురానగర్(విజయవాడసెంట్రల్): వయోవృద్ధ చారిటబుల్ ట్రస్ట్ సేవలు నిరుపమానమని రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ జి.ఈశ్వర్ అన్నారు. దుర్గాపురం విజయ్ నర్సింగ్ స్కూల్లో ఆదివారం వయోవృద్ధ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన వయోవృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాలు నిండి, ఎవరూ పట్టించుకోని వయోవృద్ధులను గుర్తించి గత 192 నెలలుగా వారికి నిత్యావసర సరుకులు అందజేయడం, ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం అభినందనీయమన్నారు. వయోవృద్ధులను ఆదరించటం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించాలని సూచించారు. జైన్స్ అందిస్తున్న సేవలను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలని చెప్పారు. ఇంత మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్‌కు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. శ్రీ సంభవనాథ్ జైన్ శ్వేతాంబర్ మూర్తిపూజక్‌సంఘం సెక్రటరీ పన్నాలాల్ డీ జైన్ వయోవృద్ధ చారిటబుల్ ట్రస్ట్ సేవలను అభినందించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చల్లా హరికుమార్, వైస్ చైర్మన్ తేజ్‌రాజ్ సోలంకి ట్రస్ట్ ద్వారా అందజేస్తున్న సేవలు వివరించారు. అనంతరం దాత మహేంద్ర హోజరీ సెంటర్ సహకారంతో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు కార్యక్రమంలో మోడ్రన్ కేఫ్ అధినేత మురళీధర్, ట్రస్టీలు తట్టి అర్జునరావు, ఎన్వీయూ సతీష్‌కుమార్, కె. మధుసూదనరావు, పి.లక్ష్మీనరసింహారావు, వెంకటేష్ గోదావరి పాల్గొన్నారు.



వయోవృద్ధులకు నిత్యావసరాలు అందజేస్తున్న డాక్టర్ ఈశ్వర్, ట్రస్ట్ సభ్యులు, దాతలు

### యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

పాయకాపురం(విజయవాడరూరల్): యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి తోట శ్రీనివాస్ సూచించారు. స్టూడెంట్స్ కొపూకాన్ కరాటే క్లబ్, శారద కరాటే స్కూల్ కోచ్ బల్లం కిషోర్ ఆధ్వర్యంలో ఆదివారం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో 3కే రన్ జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డ్రగ్స్ రహిత ఏపీ దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. జీవితాలను అగాధంలోకి తీసుకెళ్లే మాదకద్రవ్యాలను దరిచేర్చుకోవదన్నారు. విద్యార్థులను, బల్లం కిషోర్‌ను శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో ఏపీ చీఫ్ ఎగ్జామినేర్ షిహాన్ టి.వాసు, కరాటే కోచ్ ఎం.కన్నా, స్థానిక నేతలు పాల్గొన్నారు.

### నేటి నుంచి ఎస్‌ఆర్‌ఆర్‌లో ఆన్‌లైన్ అడ్మిషన్లు

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఈనెల 19 నుంచి 24వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భాగ్యలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఆసక్తి అర్హత కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. కళాశాలలో హెల్ప్ డెస్క్‌ను సైతం ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.

సాక్షి ఫ్యామిలీ IV
సన్నిధి
విజయవాడ
సోమవారం ॥ 19-6-2023

మంచి మాట



# సాధించాల్సిన లక్షణం ఐకమత్యం

ఐకమత్యంతో ఉండడం, మానవులు కలిసికట్టుగా కార్యోన్ముఖులు అవడం, మనుషుల్లో సమానత్వం అనేవి ప్రస్తుత పరిస్థితిలో మన సంఘానికి, దేశానికి, ప్రపంచానికి ఎంతో అవసరం. నిజానికి ఇవి ప్రస్తుతానికి మాత్రమే కాదు, ఎప్పటికీ తప్పకుండా అవసరం అయినవే. వర్తమానంలోలాగానే గతంలోనూ ఇవి నిజాయితీగానూ, నిజంగానూ మనలో చోటుచేసుకోలేదు. అందుకే మన వర్తమానం ఉండాల్సినంత ఫలవంతంగానూ, విజయవంతంగానూ లేదు. ఈ క్షేత్రవాస్తవాన్ని తెలుసుకుని మనం వీటిని ఆవాహన చేసుకోవాలి.

వేద వాఙ్మయంలోని సూక్తాల్లో సంవనన సూక్తం ఒకటి. ఇది ఋగ్వేదానికి చెందినదిగా చెప్పబడింది. కలిసికట్టుగా ఉండడం, కార్యోన్ముఖత్వం, సమానత్వం వీటిని ఉద్దేశిస్తూ, ఉవాచిస్తూ, ఉద్బోధిస్తూ సనాతన సాహిత్యం ఈ సంవనన సూక్తం ద్వారా విశ్వమానవాళికి యుక్తమైన చింతనను అందజేస్తోంది. ఇకనైనా మనం ముందుకు వచ్చి దాన్ని అనుసరించాల్సి ఉంది.

'సంసమిద్యువసే వృషన్నగ్నే విశ్వాన్యర్య ఆ' అంటూ మంచిని కురిపించే దైవమైన అగ్నీ! విశ్వమంతా ఇక ఐకమత్యంతో ఉండేట్టు చెయ్యి అని ఐకమత్యం ఆవశ్యకతను గుర్తెరిగి సంవనన సూక్తం ప్రార్థన చేసింది. ఈ విశ్వంలోని మానవులకు ఉన్నం కాకుండా కావాల్సింది ఏమిటి? అది ఐకమత్యం కాకపోతే ఇంకేమిటి?? మనం ఆ ఐకమత్యాన్ని ఆకాంక్షించి సాధించాలి.

> ఆలోచనలు ఒకటైతే బలం అన్న సార్వజనీనమైన, సార్వకాలికమైన, సకల శ్రేయస్కరమైన చింతనను మనం మస్తిష్కాల్లో సమ్మిళితం చేసుకోవాలి; మన అస్తిత్వానికి ప్రశాంతతను సమకూర్చుకుని సుఖంగానూ, సంతోషంగానూ జీవించాలి.

ఐకమత్యం తరువాత విశ్వమానవుల్ని కలిసికట్టుగా కార్యోన్ముఖులు అవండి, కలిసికట్టుగా మాట్లాడండి, మీ మనసుల్లో కలిసిపోయిన ఒకే అవగాహన నెలకొనాలి; మొదట్లో దేవతోపాసనలో ఏవిధంగా భాగమయ్యారో అలా కలిసికట్టుగా ఉండండి అని సూచిస్తూ 'సంగచ్ఛధ్వం సం వదధ్వం సం వో మానాంసి జానతామ్ దేవా భాగం యథా పూర్వే సంజానానా ఉపాసతే' అని తెలియజెప్పింది సంవనన సూక్తం.

ఐకమత్యం, కలిసికట్టుగా పనిచెయ్యడం తరువాత మానవుల్లో ఉండాల్సింది సమానత్వం. అందుకే సమానో మన్త్రః సమితిః సమానీ సమానం మనః సహ చిత్తమేషామ్ సమానం మన్త్రమభి మన్త్రయే వః సమానేన వో హవిషా జుహోమి' అంటూ మంత్రం అందరికీ సమానం, సభలు సమానత్వంతో ఉండాలి. మీ ఆలోచనలూ, చిత్తమూ సమానంగా ఉండాలి, మీ కోసం సమానంగా మంత్రాన్ని అభిమంత్రిస్తాం, మీ కోసం సమానంగా ఆహుతుల్తో ఆరాధిస్తాం అని సంవనన సూక్తం ద్రష్టలు గట్టిగా చాటారు.

అంటరానితనమో, భేద చింతనో వేదంలోనూ, సనాతన సాహిత్యంలోనూ లేదు అన్న సత్యాన్ని ఈ మాటల ద్వారా సరిగ్గా అర్థం చేసుకున్నాక, చక్కగా ఆకళింపు చేసుకున్నాక 'సమానీ వ ఆకూతిః సమానా హృదయాని వః సమానమస్తు వో మనో యథా వః సుసహాసతి' అంటూ మీ తలపులు లేదా సంకల్పాలు ఒకటే అయి ఉండాలి, మీ హృదయాల భావాలు ఒకటే అయి ఉండాలి, మీ ఆలోచనలు ఒక్కటై ఉండనీ. ఇలా మీలో మంచితనం బలం నెలకొనాలి అని సంవనన సూక్తం చేసిన దిశానిర్దేశాన్ని మనం అవగతం చేసుకోవాలి; అటుపై ఆచరణలోకి ఆహ్వానించి దాన్ని అమలులో నిలపాలి.

ఒక కుటుంబంలోని, ఒక సమాజంలోని, ఒక దేశంలోని, ఒక ప్రపంచంలోని మనుషుల్లో ఐకమత్యం, కలిసికట్టుతనం, సమానత్వం ఈ మూడూ లేకపోవడంవల్ల జరుగుతున్న హానికి ప్రతి మనిషీ గురి అవుతున్నాడు; కలుగుతున్న నష్టానికి ప్రతి మనిషీ బలి అవుతున్నాడు. ఎప్పుడో కాదు ఇప్పటికి ఇప్పుడు ముమ్మాటికి ఆ మూడిటిని మనకు మనం అన్వయించుకోవాలి; ఉన్న, రానున్న ముప్పుల్ని లేకుండా చేసుకోవాలి. మునుపటి ప్రమాదాలకు ముగింపు పలికి ఐకమత్యం, కలిసికట్టుతనం, సమానత్వం వీటితో ప్రమోదంగా మనం మునుముందుకు సాగుతూ ఉండాలి.

– రోచిష్మాన్

గురువాణి

# నీ ఆకలి, నీ నిద్ర నీదే కదా... మరి..!!!

నీవు ఎదగలేకుండా పోవడానికి కారణం ఎవరు ? నీకు సలహాలిచ్చేవారికోసం, నీకు సహాయపడేవారి కోసం చూస్తున్నావా? నీకు బంధువులు లేరా? వాళ్ళు నిన్ను పట్టించుకోవడంలేదా? నీకు స్నేహితులు, శ్రేయోభిలాషులెవరూ లేరా? వారు నీకు మార్గదర్శనం చేయడం లేదా? లేక... నీకు శత్రువులు ఎక్కువగా ఉన్నారా? వాళ్లు నిన్ను ముందుకు పోనీయడం లేదా? అంటే ఎవరో రావాలనీ, వాళ్ళు నిన్ను జాగ్రత్తగా నడిపించాలనీ, నీ ప్రతి కష్టంలో వారు నీకు తోడుగా నిలబడి దిశానిర్దేశం చేయాలని నీవు కోరుకుంటున్నావని అర్థం... దీనికి జగద్గురువయిన కృష్ణ పరమాత్మ ఏమంటున్నాడో చూడండి...

''ఉద్ధరేద్ ఆత్మనాత్మానమ్ నాత్మానమ్ అవసాదయేత్, ఆత్మైవ హై ఆత్మనో బంధుర్ ఆత్మైవ రిపుర్ ఆత్మనః''

– అంటే నీకు నీవే బంధువువు, నీకు నీవే స్నేహితుడివి, నీకు నీవే శత్రువివి. నీకు ఆకలివేస్తే నీవే తినాలి, నీకు నిద్రవస్తే నీవే నిద్ర పోవాలి, నీకు దాహం వేస్తే నీవే నీళ్లు తాగాలి...అలాగే నీకు కష్టం వచ్చినప్పుడు, నీకు సమస్యలు ఎదురయినప్పుడు ఎవరో వస్తారని, నిన్ను కటాక్షిస్తారని, నిన్ను ఉద్ధరిస్తారని ఎదురు చూస్తూ కూచోవద్దు. బంధువులు, స్నేహితులు, శత్రువులు బయట లేరు... నీలోనే ఉన్నారు. నీవు వారిని గుర్తిస్తే... నీకు ఇక ఏ చింతా ఉండదు. నీ నిద్ర నీవు పోయినట్లుగానే, నీ ఆకలి నీవు తీర్చుకున్నట్లుగానే... నీ కష్టాన్ని కూడా నీవే తీర్చుకుంటావు.

భగవంతుడు మనకు కొన్ని అద్భుతమయినవి ఇచ్చాడు. భువనం.. ఈ ప్రపంచాన్ని ఇచ్చాడు. నీ జీవితం వర్ధిల్లడానికి ప్రకృతిని ఇచ్చాడు. నీకు ఆహ్లాదమయినవి చూసి సంతోషించడానికి కళ్ళు ఇచ్చాడు.. నీకు ఇష్టమయినవి వినడానికి చెవులిచ్చాడు. తాకి అనుభూతి చెందడానికి చర్మానికి స్పర్శనిచ్చాడు. వాసనలు చూడడానికి ముక్కు ఇచ్చాడు... ఇలా చాలా ఇచ్చాడు... ఇవన్నీ నీకోసం, నీవు అనుభవించడానికే ఇచ్చాడు... అయితే ఇవన్నీ ధర్మచట్రంలో ఇమిడేటట్టు చూసుకోమన్నాడు... అంతే.. అదే చేసెయ్... ఇవన్నీ వదిలేసి మనసు పక్క చూపులు చూస్తున్నదనీ, ఎటో లాగుతున్నదనీ విచ్చలవిడిగా పోతే ... నీలో ఉన్న శత్రువును... నీవే ఉత్సాహపరిస్తే... నీ పతనానికి నీవే దారి ఏర్పాటు చేసుకుంటున్నట్లు అవుతుంది.



పిల్లలను కూర్చోబెట్టుకుని వారికి మంచీ చెడూ ఎలా చెబుతుంటావో... నీ మనసుకు కూడా ప్రతిరోజూ, ప్రతి క్షణం అలా చెబుతూ ఉండు... అప్పుడది నీకు ఆత్మ బంధువుగా మారుతుంది. నీ శ్రేయస్సు కోరే నీ స్నేహితుడిగా, నీ శ్రేయోభిలాషిగా నీకు మార్గదర్శనం చేస్తుంది. నీ కంటికి కనురెప్ప ఉంది. అది నీ కంటిని ఎలా కాపాడుతుంటుందో నీ మనసును అనుక్షణం నీవు అలా కాపాడుతుండాలి. అదే నిన్ను నీవు ఉద్ధరించుకోవడం– అని పరమాత్మ గీతాబోధ చేసాడు. ఇంతకన్నా చెప్పడానికి ఎవరికయినా ఏముంటుంది.



బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

తాత్త్వికథ

# భాషా మాధుర్యం

ఆయన ఓ విశ్రాంత ఉపాధ్యాయుడు. ఢిల్లీలో స్థిరపడాల్సి వచ్చింది. ఖాళీగా ఉండటం దేనికని ఇంటి గేటుకు 'తెలుగు నేర్పించబడును' అని బోర్డు పెట్టించాడు.

'ఇక్కడెవరు తెలుగు నేర్చుకుంటారు? మీకు పిచ్చి కాకపోతేను...' అని కుటుంబ సభ్యులు ఆట పట్టించినా పట్టించుకోలేదు. ఆరు నెలలు గడిచినా ఎవ్వరూ రాలేదు. అయినా ఆయన నిరాశ చెందలేదు. ఎప్పుడో ఒక రోజు ఎవరో ఒకరు వస్తారని, తెలుగు నేర్చుకుంటారని ఆశగా ఉండేవాడు.

ఆయన అనుకున్నట్టుగానే ఒక రోజు సాయంత్రం పడవలాంటి కారు ఇంటి ముందర వచ్చి నిలుచుంది. అందులో నుంచి, మంచి పేరున్న ఓ వృద్ధ హిందీ రచయిత దిగాడు. తెలుగు నేర్పమని కోరాడు.



అందుకు సంతోషంగా సమ్మతిస్తూ ఎప్పుడెప్పుడు రావాలో, ఏయే పుస్తకాలు తెచ్చుకోవాలో...' లాంటివి చెప్పాడు తెలుగు పండితుడు.

అలాగేనని చెప్పి బయలుదేరుతున్న రచయితతో ''ఈ వయసులో మీకు తెలుగు నేర్చుకోవాలని ఎందుకు అనిపించింది?'' అని అడిగాడు.

''నేను ఈ మధ్యనే దక్షిణాది తీర్థయాత్రకు వెళ్ళాను. యాత్రలో భాగంగా తిరుమలకొండ కూడా వెళ్ళాను. అక్కడ వెంకటేశ్వర స్వామిని కీర్తిస్తూ రాసిన తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలు విన్నాను. గుండె లోలోతు పొరల్ని తాకాయి ఆ కీర్తనలు. తెలుగు భాష నేర్చుకుంటే అన్నమయ్య రచనల్ని మరింత లోతుగా పరిశీలించవచ్చని భావించాను. అందుకే మీ దగ్గర తెలుగు నేర్చుకోవాలనుకున్నాను'' అని బదులిచ్చాడు.

రచయిత మాటలు విన్న విశ్రాంత ఉపాధ్యాయుడి కళ్ళు తడి అయ్యాయి.

'అయ్యో... తెలుగువాడినై ఉండి నేను ఇప్పటివరకు అన్నమాచార్య కీర్తనలను ఆస్వాదించలేకపోయానే...' అని బాధ పడ్డాడు.

ఒకపక్క ఆ రచయితకు తెలుగు పాఠాలు చెబుతూనే అన్నమయ్య గ్రంథాలను చదవడం, వినడం ప్రారంభించాడు. అన్నమయ్య కీర్తనల్లోని మాధుర్యాన్ని ఆస్వాదించసాగాడు.

– ఆర్.సి. కృష్ణస్వామి రాజు

# సినిమా



రవితేజ

## గ్రీన్‌సిగ్నల్ ఇస్తారా?

రవితేజ యమా స్పీడ్‌గా సినిమాలు చేస్తున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రాలు 'టైగర్ నాగేశ్వరరావు' అక్టోబరు 20న, 'ఈగల్' జనవరిలో రిలీజ్ కానున్నాయి. అయితే ఈ చిత్రాల తర్వాత రవితేజ ఏ దర్శకుడితో సినిమా చేస్తారు? అనే చర్చ కొంతకాలంగా ఇండస్ట్రీలో వినిపిస్తోంది. గోపీచంద్ మలినేని, అనుదీప్ వంటి దర్శకుల పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే తాజాగా జీవీఆర్ వాసు చెప్పిన ఓ స్టోరీ లైన్‌కు రవితేజ ఇంప్రెస్ అయ్యారని, పూర్తి కథ విన్న తర్వాత ఈ ప్రాజెక్ట్‌పై తుది నిర్ణయం తీసుకుంటారనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మించనుందనే ప్రచారం కూడా జరుగుతోంది. మరి.. జీవీఆర్ వాసు కథకి రవితేజ ఫైనల్ గ్రీన్ సిగ్నల్ ఇస్తారా? లేదా? వేచి చూడాలి.

## వారికి కాజల్ ఓ ఉదాహరణ

– దర్శకుడు శేఖర్ కమ్ముల

''మగధీర' సినిమాలో మిత్రవిందగా కాజల్ ఎలా ఉన్నారో ఇప్పుడూ అలానే ఉన్నారు. పెళ్లి చేసుకున్న తర్వాత కూడా హీరోయిన్స్ వారి కెరీర్‌ను కొనసాగించవచ్చనడానికి కాజల్ ఓ ఉదాహరణగా నిలుస్తున్నారు. 'సత్యభామ' సినిమా గ్లింప్స్ బాగుంది.. టీమ్‌కు ఆల్ ది బెస్ట్'' అని దర్శకుడు శేఖర్ కమ్ముల అన్నారు. కాజల్ అగర్వాల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'సత్యభామ'. అఖిల్ డేగల దర్శకత్వంలో అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాస రావు తక్కలపెల్లి నిర్మిస్తున్నారు. నేడు (సోమవారం, జూన్ 19) కాజల్ బర్త్ డే. ఈ సందర్భంగా ఆదివారం 'సత్యభామ' సినిమా గ్లింప్స్‌ని శేఖర్ కమ్ముల విడుదల చేశారు. కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ– ''తెలుగుచిత్ర పరిశ్రమ నాకు ఇల్లులాంటింది. తెలుగు ఆడియన్స్ బెస్ట్. వారి ప్రేమ, ప్రోత్సాహం వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నా'' అన్నారు. ''నా తొలి సినిమాకు హీరోగా నిలిచిన కాజల్‌గారికి ధన్యవాదాలు'' అన్నారు అఖిల్ డేగల. ''మంచి చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తాం'' అన్నారు శ్రీనివాస్, బాబీ. ఈ కార్యక్రమంలో స్క్రీన్‌ప్లే, చిత్ర సమర్పకుడు శశికిరణ్ తిక్క, కథారచయితలు రమేష్, ప్రశాంత్, కెమెరామేన్ మోహిత్ కృష్ణ, క్రియేటివ్ ప్రొడ్యూసర్ రాజీవ్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.



● శశికిరణ్, అఖిల్, శేఖర్ కమ్ముల, కాజల్, శ్రీనివాస రావు, బాబీ



● మహేశ్‌బాబు

## నాన్‌స్టాప్‌గా నలభై రోజులు!

'గుంటూరు కారం' సెట్స్‌లోకి మహేశ్‌బాబు మరోసారి అడుగుపెట్టడానికి ఇంకాస్త సమయం పట్టేలా ఉంది. మహేశ్ బాబు, దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న తాజా చిత్రం 'గుంటూరు కారం'. హారిక అండ్ హాసినీ క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. కాగా ఈ సినిమా తాజా షెడ్యూల్ చిత్రీకరణ ఈ నెల రెండో వారంలో ప్రారంభం కావాల్సి ఉంది. కానీ జూలై మొదటి వారంలో ప్రారంభించాలని యూనిట్ భావిస్తోందని ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. అలాగే జూలైలో ప్రారంభమయ్యే కొత్త షెడ్యూల్ చిత్రీకరణ నాన్‌స్టాప్‌గా దాదాపు 40రోజులకుపైగా జరుగుతుందనే టాక్ కూడా వినిపిస్తోంది. ఈ చిత్రాన్ని సంక్రాంతి సందర్భంగా జనవరి 13న విడుదల చేయనున్నట్లు గతంలో మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

## హారర్ సినిమాలు చేయకూడదనుకున్నా

– నందితా శ్వేత



● అనూప్, నందితా శ్వేత, శంకర్, శంకర్ మార్తాండ్

''హారర్ చిత్రాల్లో నటించకూడదనుకున్నాను. కానీ 'ఓ మంచి ఘోస్ట్' సినిమా కథ నచ్చడంతో చేశాను. ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది'' అని హీరోయిన్ నందితా శ్వేత అన్నారు. శంకర్ మార్తాండ్ దర్శకత్వంలో నందితా శ్వేత, 'వెన్నెల' కిశోర్, 'షకలక' శంకర్, నవమి గాయక్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఓ మంచి ఘోస్ట్'. అభినిక ఐనాభాతుని నిర్మించారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'పాప నువ్వు తోపు..' పాట లిరికల్ వీడియోను విడుదల చేశారు. సింహాచలం లిరిక్స్ అందించిన ఈ పాటను బాలసూరన్న పాడారు. ఈ పాట విడుదల వేడుకలో శంకర్ మార్తాండ్ మాట్లాడుతూ–''హారర్ అండ్ కామెడీ నేపథ్యంలో రూపొందిన చిత్రం 'ఓ మంచి ఘోస్ట్'. హారర్ కథలకు మ్యూజిక్ చాలా ముఖ్యం.. అనూప్‌గారు ప్రాణం పెట్టి ఈ సినిమాకు సంగీతం అందించారు'' అన్నారు. ''ఓ పాప నువ్వు తోపు..' పాట ఆకట్టుకుంటుంది'' అన్నారు అనూప్ రూబెన్స్.

## మా నాన్న సూపర్ హీరో!



● సుధీర్‌బాబు

'మా నాన్న సూపర్ హీరో' అంటున్నారు సుధీర్ బాబు. 'లూజర్' వెబ్‌సిరీస్ ఫేమ్ అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో సుధీర్‌బాబు హీరోగా రూపొందుతున్న చిత్రానికి 'మా నాన్న సూపర్ హీరో' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ మూవీలో ఆర్నా హీరోయిన్. సీఏఎం ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి వి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆదివారం (జూన్ 18) ఫాదర్స్ డే సందర్భంగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు మేకర్స్. ''తండ్రీకొడుకుల ప్రేమ, అనుబంధాలకు నిజమైన అర్థాన్ని తెలియజేసేలా 'మా నాన్న సూపర్ హీరో' ఉంటుంది. త్వరలోనే ఈ సినిమాను విడుదల చేస్తాం'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రంలో రాజు సుందరం ఓ కీలక పాత్రలో నటిస్తూనే, కొరియోగ్రాఫర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సాయిచంద్, సాయాజీ షిండే, శశాంక్, ఆమని, హర్షిత్ రెడ్డి తదితరులు నటిస్తున్న ఈ సినిమాకు సంగీతం: జై క్రిష్, కెమెరా: సమీర్ కల్యాణి.

## ఇదేం జీవితం?



● రామకృష్ణ గౌడ్, సాయిప్రసన్న, శ్రీకాంత్

శ్రీకాంత్ గుర్రం, సాయిప్రసన్న జంటగా ఎస్ఎస్ శాన్నీ దర్శకత్వంలో 'ఇది ఏం జీవితం రా అయ్యా' సినిమా ప్రారంభమైంది. బొక్కిసం భూలక్ష్మి నిర్మిస్తున్నారు. హీరో హీరోయిన్లపై చిత్రీకరించిన తొలి సన్నివేశానికి నిర్మాత ప్రతాని రామకృష్ణ గౌడ్ క్లాప్ ఇచ్చారు. ''మిడిల్ క్లాస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రమిది. రాజమండ్రి సమీపంలో షూటింగ్ జరుగుతుంది'' అన్నారు ఎస్ఎస్ శాన్నీ.

## రాకేష్ మాస్టర్ ఇకలేరు

తెలుగు చలన చిత్రపరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖ నృత్య దర్శకుడు ఎస్.రామారావు అలియాస్ రాకేష్ మాస్టర్(53) ఆదివారం మృతిచెందారు. వారం క్రితం ఓ సినిమా షూటింగ్ కోసం విశాఖపట్నం, భీమవరం వెళ్లి వచ్చిన ఆయన అప్పటినుంచి అనారోగ్యం పాలయ్యారు. ఆదివారం రక్త విరోచనాలు కావడంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి ప్రాంతంలో రాకేష్ మాస్టర్ జన్మించారు. ఆయన అసలు పేరు ఎస్.రామారావు. 10 ఏళ్ల వయస్సులో డిస్కో డాన్స్ చూసి డ్యాన్సర్‌గా మారాలనుకున్నారు. కానీ, ఎక్కడ నేర్చుకోవాలి? ఎవరు నేర్పుతారు? అని తెలియక టీవీలో వచ్చే పాటలను చూసి డ్యాన్స్ నేర్చుకున్నారు. ఆ తర్వాత తిరుపతి టౌన్‌కి వెళ్లి ఓ డ్యాన్స్ స్కూల్ ప్రారంభించారు. తొలిరోజుల్లో కేవలం రూ.5 ఫీజుతో డ్యాన్స్‌లో శిక్షణ ఇచ్చేవారు. కొన్ని రోజుల తర్వాత సినిమా అవకాశాల కోసం చెన్నై వెళ్లారు. చాన్స్‌లు రాకపోవడంతో మళ్లీ తిరుపతికి వచ్చి డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్‌ను నడిపారు. ఆ తర్వాత ముక్కు రాజు మాస్టర్ దగ్గర కొంతకాలం పనిచేశారు రాకేష్ మాస్టర్. 'ఆట', 'ఢీ' లాంటి డ్యాన్స్ రియాలిటీ షోల ద్వారా డ్యాన్స్ మాస్టర్‌గా కెరీర్‌ను మొదలు పెట్టారాయన. 'ఢీ' షోలో బషీర్ అనే కుర్రాడికి మాస్టర్‌గా వ్యవహరిస్తున్న సమయంలో ఆ షోకి ఓ జడ్జిగా వ్యవహరించిన ప్రముఖ డ్యాన్స్ మాస్టర్, నటుడు ప్రభుదేవాతో 'తెలుగు తెలిసిన వాళ్లే జడ్జిలుగా ఉండాలి' అంటూ కామెంట్స్ చేసి, వార్తల్లో నిలిచారు రాకేష్ మాస్టర్. వేణు తొట్టెంపూడి హీరోగా నటించిన 'చిరునవ్వుతో' లో 'నిన్నలా మొన్నలా లేదురా..' పాటతో సినిమాల్లో కొరియోగ్రాఫర్‌గా తొలి అవకాశం అందుకున్నారాయన. ఆ తర్వాత 'లాహిరి లాహిరి లాహిరిలో, దేవదాసు, సీతారామరాజు, యువరాజు, గర్ల్ ఫ్రెండ్, బడ్జెట్ పద్మనాభం, మనసిచ్చాను, సీతయ్య, అమ్మో పోలీసోళ్లు' వంటి దాదాపు 1500 చిత్రాలకుపైగా కొరియోగ్రఫీ చేశారు రాకేష్ మాస్టర్. 'గ్లోబల్ పీస్ యూనివర్సిటీ' నుంచి డాక్టరేట్‌ను అందుకున్నారాయన. ప్రభాస్ వంటి పలువురు హీరోలకు డ్యాన్స్‌లో శిక్షణ ఇచ్చారు. టాలీవుడ్‌లోని పలువురు స్టార్ హీరోలందరికీ కొరియోగ్రఫీ చేసిన ఘనత ఆయన సొంతం. ప్రస్తుతం తెలుగులో అగ్ర కొరియోగ్రాఫర్లుగా ఉన్న శేఖర్ మాస్టర్, జానీ మాస్టర్ రాకేష్ మాస్టర్ శిష్యులే కావడం విశేషం. ఓ టీవీ చానల్‌లో ప్రసారం అవుతున్న షోలో పలు స్కిట్లు చేసి, బుల్లితెర ప్రేక్షకుల్ని తనదైన శైలిలో నవ్వించారు రాకేష్ మాస్టర్. కొంతకాలంగా ఆయన సినిమాలకు దూరంగా ఉన్నారు. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండేవారు. యూట్యూబ్ చానల్స్ వేదికగా పలువురు సెలబ్రిటీలపై వివాదాస్పద ఇంటర్వ్యూలు ఇచ్చి ఇటీవల మళ్లీ ట్రెండ్ అయ్యారాయన. వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో వారి అభిమానుల నుంచి రాకేష్ మాస్టర్‌కి, ఆయన కుటుంబానికి బెదిరింపులు వచ్చేవి. ఈ కారణంగా ఆయన కుటుంబానికి దూరంగా అబ్దుల్లాపూర్‌మెట్‌లోని ఓ అనాథ ఆశ్రమంలో ఉంటూ వచ్చారు. ఆయనకు భార్య లక్ష్మి, కుమారుడు చరణ్‌తేజ్, కుమార్తె శ్రీజ ఉన్నారు. రాకేష్ మాస్టర్ మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు తమ సంతాపం తెలిపారు. కాగా హైదరాబాద్‌లోని బోరబండలో నేడు రాకేష్ మాస్టర్ అంత్యక్రియలు నిర్వహించనున్నారు.



### మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తోనే..

''ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు రాకేష్ మాస్టర్‌ని గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. డయాబెటిక్ పేషెంట్ కావడం, సివియర్ మెటబాలిక్ ఎసిడోసిస్ కావడంతో మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ అయి సాయంత్రం 5గంటలకు మృతి చెందారు'' అని గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజారావు మీడియాకు తెలిపారు.

## సంక్రాంతికి జాతర



● ప్రజ్వల్

కన్నడ నటుడు దేవరాజ్ పెద్ద కుమారుడు ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటించనున్న చిత్రం 'జాతర'. ఉదయ్ నందనవనమ్ దర్శకత్వంలో వర్ధమాన్, లోటస్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకాలపై గోవర్ధన్ రెడ్డి నిర్మించనున్న ఈ సినిమా షూటింగ్ ఆగస్టులో ప్రారంభంకానుంది. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ–''జాతర'కి మంచి కథ కుదిరింది. ప్రజ్వల్‌కి స్క్రిప్ట్ నచ్చడంతో వెంటనే ఓకే చెప్పేశారు. బి. వాసుదేవ్ రెడ్డి కథకు ఉదయ్ నందనవనమ్ ఇచ్చిన ట్రీట్మెంట్, స్క్రీన్ ప్లే 'జాతర' స్క్రిప్ట్‌ను మరింత కొత్తగా మార్చాయి. హైదరాబాద్, బళ్లారి లొకేషన్స్‌లో చిత్రీకరణ జరుపుతాం'' అన్నారు. ''ఈ సినిమాలో ప్రేమ కథ ఎంత అందంగా ఉంటుందో, నేపథ్యం కూడా అంతే కొత్తగా ఉంటుంది. ప్రస్తుతం నటీనటుల ఎంపిక జరుగుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమా విడుదల చేస్తాం'' అన్నారు ఉదయ్ నందనవనమ్. పాన్ ఇండియా చిత్రంగా రూపొందనున్న ఈ మూవీకి సంగీతం: భీమ్స్ సిసిరోలియో.